సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16 వెల: ₹ 6.50
సంపుటి: 18
సంచిక: 331
శనివారం 21-2-2026

'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండుగ రోజు'

జోయాలుక్కాస్
వరల్డ్స్ ఫేవరేట్ జ్యువెలర్

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఏ ఆల్ ఉమెన్ ఐ ఇంటెలిజెన్స్

'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనేది సిలికాన్ వ్యాలీ వాసుల, బడా కంపెనీల వ్యవహారం' అన్నట్లుగా ఉండేది ఒకప్పటి పరిస్థితి. కాలం మారింది. మారుమూల పల్లెలోని పార్వతమ్మకు కూడా ఇప్పుడు 'ఏ.ఐ.'పై ఆసక్తి పెరిగింది. స్వయం సహాయక బృందాల నుంచి వ్యాపారాన్ని లాభాల బాటలోకి తీసుకువెళ్లాలనుకునే చిన్న స్థాయి మహిళా వ్యాపారుల వరకు ఏ.ఐ. సాంకేతికతపై ఆసక్తి చూపుతున్నారు. 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ -2026' అనేది సాంకేతిక దిగ్గజాల సదస్సు మాత్రమే కాదు, సామాన్య మహిళలు సైతం ఆసక్తి చూపే సదస్సు అయింది...

వివిధ రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎలాంటి మార్పులు తేనున్నది ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ హైలెట్ చేసింది. అట్టడుగు స్థాయిలో మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ విషయంలో భాష, మార్కెట్ యాక్సెస్, పరిమిత వనరులలాంటి అడ్డంకులను అధిగమించడంలో గ్రామీణ మహిళలకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగపడుతోంది.

బహుళ ప్రయోజన శిక్షణ

'షీ లీడ్స్ భారత్'లాంటి ఏఐ ఇన్నోవేటివ్ ప్లాట్‌ఫామ్‌లు గ్రామీణ ప్రాంతాలలోని చిరు మహిళా వ్యాపారులు ఆదాయాన్ని మరింత పెంచుకోవడానికి సంబంధించి మెరుగైన శిక్షణ ఇస్తున్నాయి. మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో 25,000 మంది మహిళా వ్యాపారవేత్తలకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో శిక్షణ ఇస్తోంది షీ లీడ్స్. ఎలాంటి వస్తువులకు అధిక డిమాండ్ ఉందో గుర్తించడం నుంచి వాటికి సరియైన ధరలను నిర్ణయించడం, కస్టమర్‌ల సంఖ్యను ఎలా పెంచుకోవాలి, కీలకమైన వ్యాపార సవాళ్లను ఎలా అధిగమించాలి... మొదలైన విషయాలను తెలుసుకోవడానికి, 'మేరీ సహేలి' యాప్‌లో విలీనం చేసిన ఏఐ సాధనాలను ఉపయోగించుకోవడానికి తద్వారా మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుంది.

'మహిళల నేతృత్వంలోని గ్రామీణ సంస్థలను బలోపేతం చేయడానికి, ఏఐకి సంబంధించిన బాధ్యతాయుతమైన, ఆచరణాత్మక ఉపయోగాల అవగాహనకు ఈ శిక్షణ ఉపయోగపడుతుంది' అంటుంది షీ లీడ్స్ భారత్.

గల్లీ నుంచి దిల్లీ వరకు

ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసి జిల్లా నవహాని పూర్ గ్రామానికి చెందిన రుచిసింగ్ స్వయం సహాయక బృందంలో సభ్యురాలు. స్మార్ట్‌ఫోన్ ల నుంచి ఏఐ-ఎనేబుల్డ్ ప్లాట్‌ఫామ్‌ల వినియోగం వరకు ఎంతోమంది మహిళలకు రోల్ మోడల్‌గా నిలిచింది. దేశవ్యాప్తంగా రుచిసింగ్‌లాంటి మహిళలకు దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులోని విశేషాలు ఆసక్తికరంగా మారాయి. 'ఏఐ సమ్మిట్'లో తమకు ఉపయోగపడేవి ఏమైనా ఉన్నాయా అని తెలుసుకునే ప్రయత్నాలు చేశారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్-ఆమె

దిల్లీలో జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ -2026లో వివిధ రంగాలకు చెందిన మహిళలు వివిధ అంశాలపై తమ గళాన్ని వినిపించారు. ఈ సదస్సులో 'ఏఐ కాలంలో మహిళలకు ఎదురవుతున్న భద్రతా సమస్యలు-డిజిటల్ ప్రపంచంలో అసమానతలు'... మొదలైన వాటి గురించి నటి, రచయిత్రి సోహా అలీఖాన్ ప్రసంగించారు. ఏఐ టూల్స్ విస్తృతస్థాయి ఉపయోగాలతో పాటు దుర్వినియోగాన్ని కూడా ఆమె ప్రస్తావించారు.

'ఏఐ సాంకేతికత వల్ల ఫేక్ ఇమేజ్‌లను సృష్టించడం నుంచి డాటా దుర్వినియోగం వరకు హానికరమైన పనులు అత్యంత వేగంగా జరుతున్నాయి' అని ఏఐలోని ప్రతికూలతల గురించి ప్రస్తావించారు సోహా అలీఖాన్. 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై భయాలు, అపోహలు ఉన్నాయి. అవి నిజం కాదు' అంటూ వైద్య రంగానికి ఏఐ సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్.

ఏఐ... ఎన్నో ద్వారాలు!

లక్షలాది మంది భారతీయ మహిళలు వినడానికి, నేర్చుకోవడానికి, పని చేయడానికి టెక్నాలజీ ఎన్నో అవకాశాలను కల్పిస్తోంది. ఆ అవకాశాలను వినియోగించుకోవాలంటే ఆన్‌లైన్ సురక్షితమని మహిళలు భావించాలి. ఏఐతో దేశవ్యాప్తంగా మార్పులు వస్తున్నాయి. యువతులు ఆన్‌లైన్‌లో వ్యాపారాలు చేస్తున్నారు. బాలికలు వీరి విజయగాథల నుంచి స్ఫూర్తి పొందుతున్నారు. వ్యాపార రంగంలో మాత్రమే కాదు సృజనాత్మకతకు సంబంధించి కూడా మహిళలకు ఏఐ ప్లాట్‌ఫామ్‌లు ఎన్నో ద్వారాలు తెరుస్తున్నాయి. మహిళా సాధికారతకు ఆన్‌లైన్ టూల్స్ కొత్త దారులు చూపుతున్నాయి. ఇప్పుడు ఎటు చూసినా ఏఐ అన్నట్లుగా ఉంది పరిస్థితి. అయితే సమాజంలో ఉండే అసమానతలు డిజిటల్ ప్రపంచంలో ప్రతిఫలిస్తున్నాయి. డిజిటల్ ప్రపంచంలో స్త్రీ, పురుషులకు సమాన అవకాశాలు ఉండాలి.

- సోహా అలీఖాన్, నటి, రచయిత్రి

పవర్ హిట్టర్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది సాంకేతికతను మాత్రమే కాదు వ్యూహాలు, నాయకత్వం, నిర్ణయాలకు సంబంధించిన అంశాలను కూడా పునర్నిర్వచిస్తోంది. ఏఐ అనేది టీ 20 క్రికెట్‌లో 'పవర్ హిట్టర్'లాంటిది. టీ 20 మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ 40 బంతుల్లో 77 పరుగులు చేసిన ఇన్నింగ్స్‌ను చూశారు. ఇలాంటి పవర్ హిట్టరే ఏఐ. సంస్థలు పని చేసే విధానాన్ని పునర్నిర్వచించే సామర్థ్యం ఏఐకి ఉంది. ఏఐ వల్ల అభివృద్ధి చెందడం మాత్రమే కాదు కొత్త శక్తితో, కొత్త దారులలో సంస్థలు పయనిస్తాయి. వ్యాపార నమూనాలు మారుతాయి. వ్యక్తులు గతంలో కంటే ఎక్కువ నైపుణ్యంతో పనిచేస్తారు. ఏఐ సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తుంది అనేది ముఖ్యం కాదు ఎంత బాధ్యతతో ఉందనేది ముఖ్యం. బాధ్యతాయుతమైన ఏఐ అనివార్యం.

- రోహిణి నాడర్ మల్హోత్రా,
చైర్‌పర్సన్, హెచ్‌సీఎల్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్... అనివార్యం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది వైద్యుల అవసరాన్ని లేకుండా చేసేది కాదు. వైద్యుల భారాన్ని తగ్గించేది. ఏఐ సాంకేతికతపై రకరకాల భయాలు, అపోహలు ఉన్నాయి. అయితే ఇది నిజం కాదు. వైద్య సమాజానికి ఏఐ సాంకేతికత అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. నిపుణులు కాని వారు ఏఐ నుండి ఎంతో నేర్చుకోవచ్చు. ఉన్నతస్థాయికి చేరుకోవచ్చు. మన దేశంలోని విస్తారమైన జనాభా, ప్రాంతాల మధ్య వైవిధ్యాలు, వైరుధ్యాలు, గ్రామీణ-పట్టణ విభజన, సవాళ్లు విసురుతున్న అంటువ్యాధులు... ఈ నేపథ్యంలో సాంకేతికత, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనివార్యమైన సహాయకారిగా మారుతోంది. రోగ నిర్ధారణ నుంచి చికిత్స వరకు ఆరోగ్య సంరక్షణ ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తుంది.

- అనుప్రియ పటేల్, కేంద్రమంత్రి

● హ్యూమరమరాలు

భేతాళుడు నాన్‌స్టాప్‌గా నవ్వించాడు!

పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టుపై నుంచి శవాన్ని కేర్‌ఫుల్‌గా దించి, భుజాన వేసుకొని కేర్ హాస్పిటల్ సందులోనుంచి ఎప్పటిలాగే మౌనంగా పంజాగుట్ట శ్మశానం వైపు నడక సాగించాడు. అప్పుడు శవంలోని భేతాళుడు ... 'రాజా, నీ పట్టుదల ఎంతో మెచ్చుకోదగినది. కొన్ని దశాబ్దాలుగా నేను ఏదో ఒక కథ చెప్పి క్లైమాక్స్‌లో ప్రశ్న అడగడం, చెప్పకపోయావో నీ తల పగిలిపోతుందని వార్నింగ్ ఇవ్వడం, నువ్వు భయపడినట్లు నటించడం... ఇవన్నీ ఎందుకు చెప్పు, ఈసారి నేను చెప్పడం కాదు నువ్వే చెప్పు' అన్నాడు భేతాళుడు.

'నాకు కథలు రావు. జోక్స్ వస్తాయి. చెప్పమంటావా ... హీ... హీ...' అని నవ్వాడు విక్రమార్కుడు. 'నవ్వాల్సింది నువ్వు కాదు... వినే నేను. సరే చెప్పేయ్' అన్నాడు భేతాళుడు. అప్పుడు ముచ్చటగా మూడు జోకులు చెప్పాడు విక్రమార్కుడు.

జోక్ నెం:1 సమయం రాత్రి ఒంటిగంట. దేవడోస్ ఎప్పటిలాగే ఊగుతూ తూగుతూ వెళుతున్నాడు. ఒక పోలీస్ అడ్డుకొని...'ఇంత రాత్రి ఎక్కడికి వెళుతున్నావు?' అని గద్దించాడు. 'మందు తాగడం వల్ల కలిగే నష్టాల గురించి ఉపన్యాసం వినడానికి వెళుతున్నాను' అని చెప్పాడు డోస్. 'ఇంత రాత్రిపూట ఎవరు ఉపన్యాసం ఇస్తారు?' అని ఆశ్చర్యంగా అడిగాడు పోలీస్. 'ఇంట్లో నా భార్య' అని వినయంగా చెప్పాడు దేవ డోస్.

జోక్ నెం: 2 ఒక తాగుబాబు ఒక హోటల్‌కు వెళ్లి 'హోటల్లో వే..డి వే...డిగా ఏముంది?' అని అడిగాడు. 'సూప్' అన్నాడు సర్వర్. 'అంతకంటే వే...డిగా ఏముంది?' అడిగాడు బాబు. 'వేడి వేడి నీళ్లు' అన్నాడు సర్వర్. 'అంతకంటే...వే...డిగా ఏముంది?' అడిగాడు బాబు. 'పొయ్యిలో నిప్పులు ఉన్నాయి' అన్నాడు సర్వర్. 'గుడ్...ప్లేట్ నిప్పులు పట్రా' అని ఆర్డర్ ఇచ్చాడు బాబు. 'నిప్పులతో ఏం చేసుకుంటారండీ!' ఆసక్తిగా అడిగాడు సర్వర్. 'సిగరెట్ కాల్చుకోవాలి. త్వరగా పట్రా' అని జేబులో నుంచి సిగరెట్ పాకెట్ తీశాడు తాగుబాబు.

జోక్ నెం: 3 అర్ధరాత్రి తరువాత బార్ నుంచి ఇంటికి వచ్చిన లిక్కర్ చెంగప్ప తలుపులు దబాదబా బాదడం మొదలుపెట్టాడు. చెంగప్ప భార్య తలుపులు తీసింది. 'ఎవరు మీరు. నా ఇంట్లో మీకేం పని?' గద్దించాడు చెంగప్ప.

భార్య: నన్నే గుర్తు పట్టలేదా? ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం కూడా గుర్తులేదా?

లిక్కర్ చెంగప్ప: సారీ డియర్.. మందుకొడితే కొన్ని విషాదాలు మరిచిపోతాను...

●●●

'రాజా విక్రమార్కా. వృథా ప్రయత్నం చాలా డెడికేటెడ్‌గా చేశావు. కాని ఒక్క జోక్‌కూ నవ్వు రాలేదు' నిష్ఠూరాలాడాడు భేతాళుడు. విక్రమార్కుడు బుర్ర గోక్కున్నాడో లేదో, బుర్రకు సుమారు రెండు అడుగుల ఎత్తులో మెరుపులాంటి ఐడియా మెరిసింది. వెంటనే తన నడుం బెల్ట్‌లో నుంచి చిన్న సీసా తీశాడు.

'ఏమిటది?' అడిగాడు భేతాళుడు. జవాబు చెప్పకుండా ఆ సీసాలోని ద్రవాన్ని భేతాళుడి గొంతుకు రాశాడు విక్రమార్కుడు. ఇక అంతే... భేతాళుడు నాన్‌స్టాప్‌గా నవ్వుతూనే ఉన్నాడు!

'విక్రమార్కా...తెలిసో తెలియకో నీతో గేమ్స్ ఆడాను. నవ్వలేక చస్తున్నాను. నవ్వి నవ్వీ చస్తానేమోనని భయంగా ఉంది. ఇంతకీ ఈ మందు పేరేమిటి?' హ్హా హ్హా హ్హా అని నవ్వుతూనే అత్యంత భయంగా అడిగాడు భేతాళుడు. 'దీన్ని అమెజాన్‌లో కొన్నాను. ఈ సీసా పేరు.. నవ్వింత-తుళ్లింత-ఒళ్లంత (ఎన్‌టీవో). నవ్వను గాక నవ్వను అనుకునే నాన్‌లాఫర్స్ కోసమే దీన్ని ప్రత్యేకంగా తయారు చేశారు' అని చెప్పి భళ్లున నవ్వాడు విక్రమార్కుడు.

– యాకుబ్ పాష

సాక్షి సినిమా

● శ్రీ విష్ణు

మార్చిలో మృత్యుంజయ

శ్రీ విష్ణు హీరోగా హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో రూపొందిన ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ'. రెబా జాన్ హీరోయిన్‌గా నటించారు. రమ్య గుణ్ణం సమర్పణలో సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి ఈ సినిమాను నిర్మించారు. తొలుత 'మృత్యుంజయ'ని ఈ నెల 27న రిలీజ్ చేయాలనుకున్నారు. తాజాగా ఈ సినిమాను మార్చి 6న రిలీజ్ చేయనున్నట్లుగా మేకర్స్ తెలిపారు. ''రిలీజ్ డేట్ మారింది... థ్రిల్ కాదు'' అని ఈ సినిమా రిలీజ్ గురించి 'ఎక్స్'లో పేర్కొన్నారు శ్రీ విష్ణు. ''ఉత్కంఠభరితమైన కథాంశంతో ఈ చిత్రం ప్రేక్షకులను మెప్పిస్తుంది'' అని యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: కాలభైరవ.

● గోపి, నరేంద్ర రెడ్డి, శివాని, సుహాస్, వీకే నరేశ్, వంశీ నందిపాటి

వసూళ్లు చూసి నమ్మలేకపోతున్నాను

- సుహాస్

సుహాస్, శివానీ నాగారం జంటగా, వీకే నరేశ్ కీలక పాత్రలో నటించిన సినిమా 'హే బల్‌వంత్'. గోపీ అచ్చర దర్శకత్వంలో బి. నరేంద్ర రెడ్డి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 20న విడుదలైంది. బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ సినిమాను రిలీజ్ చేశారు. ప్రేక్షకుల నుంచి తమ సినిమాకి పాజిటివ్ రెస్పాన్స్ లభిస్తోందని యూనిట్ పేర్కొంది. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సక్సెస్‌మీట్‌లో సుహాస్ మాట్లాడుతూ– ''నా కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ ఈ సినిమాతో వచ్చింది. కలెక్షన్స్ చూస్తే నమ్మలేకపోతున్నాను. రాను రాను కలెక్షన్స్ మరింత పెరుగుతాయి'' అని అన్నారు. ''మా సినిమాను ప్రేక్షకులు థియేటర్స్‌లో చూసి, మమ్మల్ని సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాం'' అన్నారు గోపీ, నరేంద్ర. ''సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ లభిస్తోంది. ఈ వీకెండ్‌లో బ్రేక్ ఈవెన్ అవుతుందని ఆశిస్తున్నాను'' అన్నారు వంశీ నందిపాటి.

ఇట్స్ సుప్రీమ్ టైమ్

● కమల్‌హాసన్

ప్రభాస్ హీరోగా నటించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రం పాన్ ఇండియా హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకోన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషించారు. వైజయంతీ మూవీస్‌పై సి. అశ్వినీదత్ నిర్మించిన ఈ సినిమా 2024 జూన్ 27న విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ మూవీకి సీక్వెల్‌గా 'కల్కి 2898 ఏడీ 2' ఉంటుందని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మూవీ చిత్రీకరణను 2025లో ప్రారంభించేందుకు నాగ్ అశ్విన్ సన్నాహాలు చేశారు. అయితే ప్రీ ప్రొడక్షన్ పనులు ఆలస్యం కావడంవల్ల షూటింగ్ ఆరంభం కాలేదు. తాజాగా 'కల్కి 2898 ఏడీ 2' మూవీ షూటింగ్ ఆరంభం అయింది. హైదరాబాద్ సమీపంలోని శంకర్‌పల్లిలో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. 'కల్కి 2898 ఏడీ'లో సుప్రీమ్ యాస్కిన్ పాత్రలో నటించిన కమల్‌హాసన్‌పై సీన్స్ తెరకెక్కిస్తున్నారట నాగ్ అశ్విన్. శంకర్‌పల్లిలో వేసిన ప్రత్యేకమైన సెట్‌లో దాదాపు నెల రోజుల పాటు రెగ్యులర్ షూటింగ్ జరగనుందని సమాచారం. ఇదిలా ఉంటే... హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజి' మూవీ షూటింగ్‌లో పాల్గొంటున్న ప్రభాస్ మార్చిలో 'కల్కి 2898 ఏడీ 2' సెట్‌లోకి అడుగుపెడతారని తెలిసింది.

ఈసారి యుద్ధం వేరు

● యశ్

యశ్ హీరోగా నటిస్తున్న ద్విభాషా (కన్నడ, ఇంగ్లిష్) చిత్రం 'టాక్సిక్'. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది క్యాప్షన్. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో వెంకట్ కె. నారాయణ, యశ్ నిర్మిస్తున్న ఈ సినిమా మార్చి 19న విడుదల కానుంది. తెలుగులో 'దిల్' రాజు రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రాయ పాత్రలో యశ్, నాడియాగా కియారా అద్వానీ, మెల్లిసా పాత్రలో రుక్మిణీ వసంత్, గంగగా నయనతార, ఎలిజబెత్‌గా హ్యూమా ఖురేషీ, రెబెక్కాగా తారా సుతారియా నటిస్తున్నారు. శుక్రవారం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ''ఈసారి యుద్ధం వేరు... వాళ్ళ కుతంత్రాలు వేరు... అందరితో విరోధం పెట్టుకుని బతకలేవ్.. పట్టుదల వదిలేయ్.... గివ్ అప్ రాయ... ఇట్స్ ఓవర్', 'ఇట్స్ ఓవర్... వెన్ ఐ సే ఇట్స్ ఓవర్...' అన్న డైలాగ్స్ తెలుగు వెర్షన్ టీజర్‌లో ఉన్నాయి. గీతూ మోహన్‌దాస్‌తో కలిసి యశ్ కథ అందించిన ఈ సినిమాకు సంగీతం: రవి బస్రూర్.

నేను రెడీ పూర్తి

● హవీష్

హవీష్ హీరోగా తెరకెక్కుతోన్న 'నేను రెడీ' సినిమా చిత్రీకరణ పూర్తయింది. నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రంలో కావ్యా థాపర్ హీరోయిన్‌గా నటించారు. బ్రహ్మానందం, శ్రీలక్ష్మి, వెన్నెల కిషోర్, మురళీ శర్మ, గోపరాజు రమణ, హరితేజ, మహతి, రూపా లక్ష్మి ఇతర పాత్రలు పోషించారు. హార్నిక్స్ ఇండియా ఎల్‌ఎల్‌పీపై నిఖిల కోనేరు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శుక్రవారంతో పూర్తయినట్లు మేకర్స్ పేర్కొన్నారు. ''పూర్తి స్థాయి వినోదాత్మకంగా రూపొందిన చిత్రం 'నేను రెడీ'. నక్కిన త్రినాథరావు మార్క్ ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్‌గా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈ మూవీ సిద్ధం అయింది. పోస్టర్లు, టైటిల్, టీజర్ గ్లింప్స్‌తో ఇప్పటికే సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది. హవీష్ కెరీర్‌లో అద్భుతమైన వినోదాత్మక చిత్రంగా ఉండబోతోంది'' అని చిత్రయూనిట్ తెలిపింది. ఈ సినిమాకు సంగీతం: మిక్కీ జె మేయర్, కెమెరా: నిజార్ షఫీ.

ముక్కోణపు ప్రేమకథ

● పవన్, సుహాన

పవన్ మహావీర్, సుహాన హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ముక్కోణపు ప్రేమకథా చిత్రం 'అమ్మా... నాకు ఆ అబ్బాయి కావాలి'. శివాల ప్రభాకర్ దర్శకత్వంలో జి. శైలజా రెడ్డి నిర్మిస్తున్నారు. ''పాటల రికార్డింగ్ పూర్తయింది. గాయనీ గాయకులు చిత్ర, హరిణి, బృంద, అరుణ్, సాయి చరణ్, కృష్ణ తేజస్వి ఈ సినిమాలోని పాటలను పాడారు. నటుడిగా పవన్ మహావీర్‌కు ఉజ్వల భవిష్యత్ ఉంటుంది'' అన్నారు జి. శైలాజా రెడ్డి. ''తొలి షెడ్యూల్‌ను పట్టిసీమలో ప్రారంభించాం. నెక్ట్స్ షెడ్యూల్స్‌ని వైజాగ్, అరకు లొకేషన్స్‌లో ప్లాన్ చేశాం'' అని యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: సాయి కార్తీక్.

ఫ్యాషన్ డిజైనర్

● మంజునాథ్

'మా ఊరి ప్రేమకథ' మూవీ ఫేమ్ మంజునాథ్ హీరోగా కొత్త సినిమా ఆరంభం అయింది. అభిరామ్ గంటా దర్శకత్వంలో ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి క్రియేషన్స్‌పై వి.లక్ష్మీదేవి నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి కెమెరామెన్ శేఖర్ కెమెరా స్విచ్చాన్ చేయగా, హీరో మంజునాథ్ క్లాప్ కొట్టారు. మంజునాథ్ మాట్లాడుతూ– ''ప్రస్తుతం నేను చేస్తున్న 'రౌడీ విక్రమ్, పక్కా ప్రేమికుడు' సినిమాలు 90 శాతం చిత్రీకరణ పూర్తయ్యాయి. అభిరాం గంటా చెప్పిన ఈ చిత్రకథ నాకు బాగా నచ్చింది. ఈ మూవీలో ఫ్యాషన్ డిజైనర్‌గా నటిస్తున్నాను'' అని చెప్పారు. ''లవ్, కామెడీ, సస్పెన్స్, ఎమోషన్... వంటి కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి'' అన్నారు అభిరామ్ గంటా. ''ఏప్రిల్‌లో రెగ్యులర్ షూట్ ఆరంభిస్తాం'' అని వి.లక్ష్మీదేవి పేర్కొన్నారు. ఈ చిత్రానికి సహ నిర్మాత: యు. గోవింద రాజులు.

ఓటీటీ | ఇది చూడొచ్చు

వేడుకైన విషాదం

ఓటీటీలో ఇది చూడొచ్చు అనే ప్రాజెక్ట్స్ చాలా ఉంటాయి. ప్రస్తుతం స్ట్రీమ్ అవుతున్న వాటిలో తమిళ చిత్రం టీటీటీ ఒకటి. ఈ చిత్రం గురించి తెలుసుకుందాం.

ముహూర్తం... వేడుకతో కలిసే బంధానికైనా, వీడ్కోలుతో విడిచే అనుబంధానికైనా... దేనికైనా సరే మన సంస్కృతీ సంప్రదాయాలలో ముఖ్య భూమికగా నిలిచేది ముహూర్తం. మరీ ముఖ్యంగా ఈ ముహూర్త బలం ఎంత బలంగా ఉంటే అంత మంచిదని చాలా మంది నమ్మకం. ఆ నమ్మకం మీద ఎన్నో సినిమా కథలు గతంలో వచ్చాయి. కానీ వాటన్నిటికీ విభిన్నంగా వేడుకను, విషాదాన్ని కలిపి వినోదాత్మకంగా మన ముందుకు వచ్చిన సినిమా 'టీటీటీ'. నెట్‌ఫ్లిక్స్ వేదికగా తెలుగులోనూ స్ట్రీమ్ అవుతున్న ఈ తమిళ సినిమా పూర్తి పేరు 'తలైవర్, తంబి, తలైమైయిల్'. నితీష్ సహదేవ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జీవా హీరో. విశేషం ఏంటంటే... హీరోయిన్ లేని సినిమా ఇది. అయినా సినిమా మొత్తం సరదా సరదాగా సాగిపోతుంది. తాను అనుకున్న అంశంపైనే కథను నడిపిస్తూ ప్రేక్షకులకు కావాల్సిన వినోదాన్ని సహజత్వంతో వండి వార్చిన సినిమా ఇది. మన చుట్టూ ఇళ్ళలో జరిగే తంతును ఈ సినిమాలో మనం దగ్గరగా చూస్తున్న అనుభూతి కలుగుతుంది. 'టీటీటీ' సినిమా కథాంశానికొస్తే... జీవరత్నం ఆ ఊరి ప్రెసిడెంట్. రాబోయే ఎన్నికల్లోనూ మళ్ళీ తానే గెలవాలని ఊరి జనాల సమస్యలను కుటుంబ సభ్యుడిగా కలుపుగోలుతనంతో పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంటాడు. ఇదే సమయంలో ఊరి నీళ్ళ ట్యాంకు దరిదాపులో ఉండే ఇళవరసు కూతురు పెళ్ళిని బాగా జరిపించాలని తన భుజస్కందాలపై వేసుకుంటాడు జీవరత్నం. అంతా బాగుంది అనుకునే తరుణంలో... రేపు ఉదయం పెళ్ళి అనగా ఇళవరసు పక్కన ఉండే మణి వాళ్ళ నాన్న అకస్మాత్తుగా చనిపోతాడు. ఇళవరసు, మణి ఇళ్ళు పక్కపక్కనే ఉండడంతో సమస్య జటిలంగా మారుతుంది. పైగా మణికి, ఇళవరసుకు అస్సలు పడదు. సరిగ్గా రేపు ఉదయం 10.30 నిమిషాలకు తన తండ్రి అంత్యక్రియలు జరుపుతానని మణి, అదే ముహూర్తానికి తన కూతురు పెళ్ళి అదే ఇంట్లో జరుపుతానని ఇళవరసు పట్టుబడతారు. వాళ్ళిద్దరికీ సర్దిచెప్పడానికి జీవరత్నం పడే పాట్లు అన్నీ ఇన్నీ కావు. అనుకున్న ముహూర్తానికి జీవరత్నం చేసిన ప్రయత్నం ఏంటి? ఇళవరసు, మణిలో పంతం నెగ్గిందెవరు? అన్న సమాధానానికి 'టీటీటీ' చూడాల్సిందే. ఓ పక్క వేడుకను, మరో పక్క విషాదాన్ని రెండిటినీ బ్యాలెన్స్ చేస్తూ క్లైమాక్స్‌లో మంచి మెసేజ్ కూడా ఇచ్చిన సినిమా ఇది.

– హరికృష్ణ ఇంటూరు

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 331

శనివారం 21-2-2026

రాధ ఆల్‌రౌండ్‌ షో

మహిళల ఆసియాకప్‌ రైజింగ్‌ స్టార్స్‌..
టీ20 ఫైనల్లో భారత 'ఎ' జట్టు - 13లో

'సూపర్‌-8' సమయం

టీ20 ప్రపంచకప్‌లో
నేటి నుంచి కీలక మ్యాచ్‌లు - 13లో

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'పాక్స్‌సిలికా'లో భారత్‌ చేరిక

అమెరికా 'పాక్స్‌సిలికా' కూటమిలో భారత్‌ చేరింది. అరుదైన ఖనిజాలకు సంబంధించి సరఫరా వ్యవస్థల ఏర్పాటు దీని లక్ష్యం.

వివరాలు 6లో ▸



ఎస్‌ఐఆర్‌ కోసం 'జ్యుడీషియల్‌'

బెంగాల్‌లో ఎస్‌ఐఆర్‌ ప్రక్రియలో సహకరించడానికి జ్యుడీషియల్‌ అధికారులను నియమించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

వివరాలు 6లో ▸

ఏఐ సదస్సులో కలకలం

ఏఐ ఇంపాక్ట్‌ సదస్సులో ఎగ్జిబిషన్‌ హాల్‌ నంబర్‌-5 వద్ద యూత్‌ కాంగ్రెస్‌ కార్యకర్తలు నిరసన తెలపడం కలకలం సృష్టించింది.

వివరాలు 6లో ▸

ఏప్రిల్‌ 1 నుంచి నో క్యాష్‌

టోల్‌ప్లాజాల వద్ద ఇకపై వాహనదారుల నుంచి నగదు స్వీకరించరు. కచ్చితంగా ఫాస్టాగ్‌ ద్వారానే టోల్‌ ఫీజు చెల్లించాలి.

వివరాలు 6లో ▸

ట్రంప్‌ టారిఫ్‌లు చెల్లవ్‌!

అమెరికా సుప్రీంకోర్టు సంచలన తీర్పు

అధ్యక్షుడు డొనాల్డ్‌ ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ

ట్రంప్‌.. తగ్గేదేలే

ప్రపంచ దేశాలపై మరో 10 శాతం టారిఫ్‌లు
సుప్రీంకోర్టు తీర్పు సిగ్గుచేటంటూ నిప్పులు
దేశానికే తలవంపులు తెచ్చారంటూ జడ్జిలపై ధ్వజం
టారిఫ్‌లు కొనసాగుతాయంటూ సంకేతాలు

2 లో

పన్ను విధింపు అధికారం కాంగ్రెస్‌దే
రాజ్యాంగం అధ్యక్షునికి ఆ అధికారమివ్వలేదు
టారిఫ్‌లకు ఐఈఈపీఏ చట్టాన్ని వాడటం చెల్లదు
6:3 మెజారిటీతో తీర్పు వెలువరించిన కోర్టు
దేశాలతో యుద్ధం చేస్తున్నారా అంటూ వ్యాఖ్యలు
సిగ్గుచేటైన తీర్పు అంటూ ట్రంప్‌ మండిపాటు

న్యూయార్క్‌/వాషింగ్టన్‌: రెండోసారి అధికారంలోకి వచ్చిన నాటినుంచీ ఎడాపెడా టారిఫ్‌లతో ప్రపంచ దేశాలన్నింటికీ వణుకు పుట్టించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రపంచ దేశాలపై ఆయన విధించిన అధిక టారిఫ్‌లను, ప్రతీకార సుంకాలను అమెరికా సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ అదనపు టారిఫ్‌ల వడ్డనకు 1977 నాటి ఇంటర్నేషనల్‌ ఎమర్జెనీ ఎకనామిక్‌ పవర్స్‌ యాక్ట్‌ (ఐఈఈపీఏ) చట్టాన్ని ట్రంప్‌ ఉపయోగించుకున్నారు. అది చెల్లబోదంటూ సుప్రీంకోర్టు కుండబద్దలు కొట్టింది. చట్టసభ అయిన కాంగ్రెస్‌ను కాదని అత్యవసర చట్టాన్ని అడ్డుపెట్టుకుని అధ్యక్షుడే ఇలా స్వయంగా ఏకపక్షంగా టారిఫ్‌లు విధించడం, వాటిలో మార్పుచేర్పులు చేయడం రాజ్యాంగవిరుద్ధమని స్పష్టం చేసింది. 'ఇలా అడ్డగోలు టారిఫ్‌లు విధించేందుకు ప్రపంచంలోని ప్రతి దేశంతోనూ అమెరికా యుద్ధమేమీ చేయడం లేదు!' అంటూ తీవ్రంగా ఆక్షేపించింది. ఈ మేరకు 9 మంది జడ్జిలతో కూడిన బెంచ్‌ 6:3 మెజారిటీతో శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ తీర్పుతో గత ఏడాది కాలంగా పలు దేశాలపై ట్రంప్‌ విధించిన టారిఫ్‌లలో

మిగతా 2వ పేజీలో ▶



పనిచేయని 'కల్తీ' కుతంత్రం!

సొంత కమిటీ ఘరూ!

సుప్రీంకోర్టును ధిక్కరిస్తూ చంద్రబాబు సర్కార్‌ ఏకసభ్య కమిటీ ఏర్పాటు

రిటైర్డ్‌ ఐఏఎస్‌ దినేశ్‌ కుమార్‌ నేతృత్వం
నెయ్యి కల్తీ దుష్ప్రచార కుట్ర బెడిసికొట్టడంతో బాబు కొత్త పథకం
శ్రీవారి ప్రసాదంలో జంతు కొవ్వు కలవలేదన్న ఎన్‌డీఆర్‌ఐ, ఎన్‌డీడీబీ
అదే విషయాన్ని స్పష్టం చేసిన సీబీఐ సిట్‌ చార్జ్‌షీట్‌
వైఎస్సార్‌సీపీ నేతలెవర్నీ చార్జ్‌షీట్‌లో పేర్కొనని సీబీఐ
దాంతో కొత్త కుట్రకు కూటమి ప్రభుత్వ బరితెగింపు
సిట్‌ సూచనలకు భిన్నంగా కమిటీ పరిధి పెంపు
అనుకూలంగా నివేదిక ఇప్పించుకోవచ్చని భావిస్తున్న బాబు బృందం
బెదిరించి అబద్ధపు వాంగ్మూలాల నమోదుకు పన్నాగం
వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులే లక్ష్యం...!?

2 లో

న్యూస్‌రీల్‌

హిందూ మహాసముద్ర సారథిగా భారత్‌

సముద్ర భద్రత, శాంతి స్థాపనలో భారత్‌ మరో కీలక మైలురాయిని చేరుకుంది. విశాఖలో జరుగుతున్న అయాన్స్‌ చీఫ్‌ ఆఫ్‌ నేవల్స్‌ కాంక్లేవ్‌లో భారత నౌకాదళం.. హిందూ మహాసముద్ర సారథిగా బాధ్యతలు స్వీకరించింది.

వివరాలు 5లో ▸

ఎత్తిపోతల పథకం రాయలసీమకు జీవనాడి

కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి సీమ ఎత్తిపోతల పథకం జీవనాడి వంటి ప్రాజెక్టు అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత సాకే శైలజానాథ్‌ అన్నారు. అలాంటి ప్రాజెక్టును తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చంద్రబాబు కుమ్మక్కై ఆపేయడం దారుణమన్నారు.

వివరాలు 10లో ▸

పాఠశాలల ఆవరణల్లో వాణిజ్య సముదాయాలా?

జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలల ఆవరణల్లో వాణిజ్య సముదాయాల నిర్మాణాలను నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

వివరాలు 3లో ▸

ఇద్దరు సలహాదారులకు కేబినెట్‌ హోదా

సాక్షి, అమరావతి: దేవదాయ శాఖ సలహాదారు సీహెచ్‌ సీతారామాంజనేయ ప్రసాద్, ప్రభుత్వ మాస్‌ కమ్యూనికేషన్‌ సలహాదారు పి. శ్రీధర్‌రావుకు కేబినెట్‌ హోదా కల్పిస్తూ సాధారణ పరిపాలన శాఖ (రాజకీయ) ముఖ్యకార్యదర్శి శ్యామలరావు ఉత్తర్వులిచ్చారు. ఇందుకు అనుగుణంగా వేతనం, అలవెన్సులు, సిబ్బంది, ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.



ఏపీ 2024 ఎన్నికల తీర్పు అత్యంత సందేహాస్పదం

టీడీపీ కూటమి అద్భుత విజయం వెనుక దుశ్చర్య ఉందా?

- సందేహాలను నివృత్తి చేయాల్సింది కేంద్ర ఎన్నికల సంఘమే.. ఒక ఓటరు.. 6 సెకన్లలో రెండు ఓట్లు వేయడం సాధ్యమా?
- పోలింగ్‌ కేంద్రాల వద్ద సాయంత్రం 5 నుంచి తెల్లవారుజామున 2 గంటల వరకూ ఏకంగా 9 గంటల పాటు ఓటర్లు క్యూలో నిల్చోగలరా?
- 'ది వైర్‌' వెబ్‌సైట్‌కు ప్రముఖ జర్నలిస్టు కరణ్‌థాపర్‌ ఇంటర్వ్యూలో సామాజిక, ఆర్థికవేత్త డాక్టర్‌ పరకాల ప్రభాకర్‌ పునరుద్ఘాటన
- సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల మధ్య ఒక్కో పోలింగ్‌ బూత్‌లో గంటకు సగటున ఏడుగురు ఓటు వేశారా?
- కానీ.. అదే రోజు రాత్రి 11.45 నుంచి తెల్లవారుజామున 2 గంటల వరకు ఒక్కో పోలింగ్‌ బూత్‌లో నిమిషానికి ముగ్గురు ఓటు వేశారా?.. దేశ చరిత్రలో ఏ ఎన్నికలోనూ ఇలా జరిగిన దాఖలాలు లేవు

10 లో



కరణ్‌థాపర్‌ | పరకాల ప్రభాకర్‌

- ఇదే టీడీపీ కూటమి 'అద్భుత' విజయానికి దారి తీసిందేమోనన్న కరణ్‌థాపర్‌
- ప్రజాస్వామ్యానికి ఎన్నికల ప్రక్రియే పునాది.. పోలింగ్‌ను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి
- తక్షణమే కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి ఏపీలో పోలింగ్‌ ప్రక్రియపై సందేహాలను నివృత్తి చేయాలని కరణ్‌థాపర్‌ డిమాండ్‌
- ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే స్పందించాలని సూచన

ఆ 'నెయ్యి'పై చర్చకు ససేమిరా

శుక్రవారం కూడా స్తంభించిన 'మండలి' సమావేశాలు

- ఉదయం, మధ్యాహ్నం సభ ప్రారంభమైనా జరిగింది ఆరు నిమిషాలే
- హెరిటేజ్‌ అనుబంధ ఇందాపూర్‌ డెయిరీ టీటీడీకి నెయ్యి సరఫరాపై చర్చకు వైఎస్సార్‌సీపీ పట్టు.. సభ్యుల వాయిదా తీర్మానాలను తిరస్కరించిన చైర్మన్‌
- ఆ అంశంపై చర్చకు పట్టుబడుతూ ప్లకార్డులతో పోడియం వద్ద నినాదాలు
- అభ్యంతరం తెలిపిన ఆర్థిక మంత్రి కేశవ్‌.. దూసుకెళ్లిన టీడీపీ సభ్యులు
- సభ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన మండలి చైర్మన్‌
- హెడ్‌సెట్‌ను టేబుల్‌పై విసిరి కొట్టిన మంత్రి పయ్యావుల

సాక్షి, అమరావతి: శాసన మండలి సమావేశాలు శుక్రవారం కేవలం ఆరు నిమిషాల్లోనే ముగిసినా, హెరిటేజ్‌–ఇందాపూర్‌ డెయిరీ బంధంపై దద్దరిల్లింది. ఈ అంశంపై చర్చకు ప్రభుత్వం వెనకాడుతోంది. తిరుమల శ్రీవారిని అడ్డుపెట్టుకుని ఇన్నాళ్లూ దుష్ప్రచారం చేసి, ఆనక దొరికిపోయిన చంద్రబాబు ఆ అంశం సభలో చర్చకు రాకుండా విఫలయత్నం చేస్తుండటం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో

మిగతా 10వ పేజీలో ▶

హెడ్‌సెట్‌ను విసిరేస్తున్న మంత్రి పయ్యావుల

చంద్రబాబు బూట్లు వేసుకొని వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని తీసుకెళ్తున్న ఫొటోను చూపిస్తున్న బొత్స

ఇందాపూర్‌ పేరెత్తితే పారిపోతున్నారు

- హెరిటేజ్‌తో ఉన్న సంబంధంపై చర్చకు సర్కారు వెనకడుగు
- టీటీడీ నిధుల దోపిడీ బాగోతం బయటకొస్తుందని బాబు భయం
- ఇందాపూర్‌-హెరిటేజ్‌ బంధంపై 'మండలి'లో చర్చ జరపాల్సిందే
- చెప్పులేసుకుని స్వామి వారి ఫొటోలు పట్టుకున్నామని మరో డైవర్షన్‌ డ్రామా
- కూటమి నాయకుల కుట్రలకు మండలి విపక్ష నేత బొత్స కౌంటర్‌

10 లో

ఉన్మాదానికి పరాకాష్ట..!

- కల్తీ కుట్ర బయటపడి.. ఇందాపూర్‌లో దొరికిపోయి.. మరో డైవర్షన్‌కు బాబు కుట్ర
- భారతీ సిమెంట్‌ పరిశ్రమ వద్ద తెలుగు తమ్ముళ్ల నిరసన
- 18 ఏళ్లుగా నడుస్తున్న కంపెనీ వద్ద ఎన్నడూ లేని ఆందోళన
- నిర్వాసితుల ముసుగులో టీడీపీ నాయకుల నాటకం

భారతీ సిమెంట్‌ పరిశ్రమ వద్ద ధర్నా చేస్తున్న టీడీపీ నాయకులు

సాక్షి ప్రతినిధి, కడప: కల్తీనెయ్యి దుష్ప్రచార కుట్ర బయటపడడం, హెరిటేజ్‌ – ఇందాపూర్‌ బంధం బట్టబయలు కావడంతో కన్నంలో దొరికిపోయిన దొంగలకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. దీన్నుంచి బయటపడడం కోసం బాబు అండ్‌ కో రకరకాల కుయుక్తులు ప్రదర్శిస్తోంది. ఉన్మాదం పరాకాష్టకు చేరుకుందా అన్నట్లు టీడీపీ పెద్దల ఆదేశాలతో తెలుగు తమ్ముళ్లు శుక్రవారం భారతీ సిమెంట్‌ కర్మాగారంపై పడ్డారు. కిలో నెయ్యి రూ. 300 నుంచి రూ. 658కి పెంచి హెరిటేజ్‌కు చెందిన ఇందాపూర్‌ డెయిరీకి

మిగతా 5వ పేజీలో ▶

ప్రేమ పేరుతో వంచన..

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

జూనియర్‌ విద్యార్థినిని ట్రాప్‌ చేసిన సీనియర్‌ విద్యార్థి

శారీరకంగా లొంగదీసుకుని.. రహస్యంగా వీడియోలు తీసి దుర్మార్గం
కాలేజీలో పలువురు విద్యార్థులకు వీడియోలు పంపించిన వైనం
చెప్పినప్పుడల్లా కోరిక తీర్చకపోతే వీడియోలు ఫేస్‌బుక్‌లో పెడతానంటూ బ్లాక్‌మెయిల్‌
మనస్తాపంతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని
గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలో దారుణం

తాడేపల్లి రూరల్‌: కామాంధుడి వికృతానికి రాష్ట్రంలో మరో విద్యార్థిని బలైంది. ప్రేమ పేరుతో వంచించిన సీనియర్‌ విద్యార్థి అఘాయిత్యాన్ని తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంది. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి పట్టణ పరిధిలో శుక్రవారం డిగ్రీ విద్యార్థిని ఉరేసుకుని ఉసురు తీసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లాకు చెందిన ఒక కుటుంబం పిల్లల్ని చదివించుకునేందుకు ఊరొదిలి తాడేపల్లి సమీపంలోని ఓ ఊరుకు వచ్చింది. భార్యాభర్తలు కూలినాలి చేసుకుంటూ

మిగతా 3వ పేజీలో ▶

ఎన్ని కేసులు పెట్టినా

తగ్గను..

- టీడీపీ పార్టీ పెద్దలు తన ఇంటిపై దాడి చేయించడమే కాకుండా.. మళ్లీ తనపైనే కేసులు పెట్టి అరెస్టు చేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. అధికార మదంతో టీడీపీ విర్రవీగుతోందన్నారు. తనపై ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదే లేదని స్పష్టం చేశారు.

3 లో

అంబటిపై మరో అక్రమ కేసు

- పోలీసుల అప్రజాస్వామిక తీరును ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సహా మరికొందరిపై రాజమహేంద్రవరం పోలీసులు అక్రమ కేసు నమోదు చేశారు.

మీరేం కంగారు పడకండి సార్‌! తిరుపతిలో 6, కాశిబుగ్గలో 9, సింహాచలంలో 10 మంది చనిపోతేనే మన బాబుగారు రాజీనామా మాట ఎత్తలేదు!!

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా.. మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 2125 9899

క్లుప్తంగా...

తప్పుడు కేసులపై ఆందోళన వద్దు

- వాటిని చట్టపరంగా ఎదుర్కొందాం
- అంబటి రాంబాబుకు వైఎస్ జగన్ భరోసా

సాక్షి, అమరావతి/గన్నవరం: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని నివాసంలో శుక్రవారం మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు కలిశారు. అక్రమ కేసుల్లో అరెస్టై రిమాండ్‌లో ఉన్న అంబటి రాంబాబు బుధవారం బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ జగన్‌ను కలిసి.. టీడీపీ రౌడీ మూకలు తన ఇంటిని ధ్వంసం చేసిన తీరు, హత్యాయత్నం, పోలీసుల నిర్లిప్త వైఖరి, కొందరు పోలీసు అధికారుల ఓవర్ యాక్షన్‌తో పాటు తనపై టీడీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల గురించి వివరించారు. వైఎస్ జగన్ స్పందిస్తూ.. తప్పుడు కేసులపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చట్టపరంగా ఎదుర్కొందామని భరోసా ఇచ్చారు. అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న కొందరు పోలీస్ అధికారుల తీరును వైఎస్ జగన్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల పక్షాన చేస్తున్న పోరాటంలో ఎదురయ్యే ఆటంకాలు, వేధింపులను దీటుగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలుద్దామన్నారు. పార్టీ నాయకులు, క్యాడర్ ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో ఎంపీ పిల్లి సుభాష్‌చంద్ర బోస్, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఉన్నారు.

వైఎస్ జగన్‌ను కలిసిన బ్రహ్మానందం

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలోని వీఐపీ లాంజ్ రూమ్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

వచ్చే మంగళవారం మళ్లీ రూ.3,100 కోట్ల అప్పు

- సెక్యూరిటీల వేలం ద్వారా అప్పు తీసుకోనున్న చంద్రబాబు సర్కారు
- నోటిఫై చేసిన ఆర్‌బీఐ
- ఈ నెలలో అప్పు చేయడం ఇది మూడోసారి

సాక్షి, అమరావతి: వచ్చే మంగళవారం చంద్రబాబు ప్రభుత్వం మళ్లీ అప్పు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీల వేలం ద్వారా రూ.3,100 కోట్లు అప్పు తీసుకోనుంది. 16 సంవత్సరాల కాల వ్యవధితో రూ.1,600 కోట్లు, 21 సంవత్సరాల కాల వ్యవధితో రూ.1,500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేయనున్నట్లు ఆర్‌బీఐ శుక్రవారం నోటిఫై చేసింది. ఈ నెల 3వ తేదీనే చంద్రబాబు సర్కారు రూ.3,300 కోట్లు అప్పు చేసింది. అలాగే, ఈ నెల 17న మరో రూ.500 కోట్లు అప్పు చేసింది. మళ్లీ వచ్చే మంగళవారం చేసే అప్పుతో కలిపి ఈ నెలలోనే చంద్రబాబు సర్కారు బడ్జెట్ పరిధిలో రూ.6,900 కోట్లు అప్పు చేసినట్లు అవుతుంది.

జనాభా లెక్కల సేకరణలో కలెక్టర్ల పాత్ర కీలకం

డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ వీవీఎల్ఎన్ శర్మ

సాక్షి, అమరావతి: జనాభా లెక్కల సేకరణలో జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులైన కలెక్టర్లది కీలకపాత్ర అని డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ వీవీఎల్ఎన్ శర్మ సూచించారు. జనాభా లెక్కల సేకరణ–2027పై ప్రిన్సిపల్ సెన్సస్ అధికారులతో రాష్ట్రస్థాయి సమావేశం శుక్రవారం వెలగపూడిలోని సచివాలయంలో జరిగింది. జనాభా లెక్కల సేకరణ–2027కు సంబంధించిన సన్నద్ధత, మాస్టర్ ట్రైనర్స్, ఫీల్డ్ ట్రైనర్ల ఖరారు, జిల్లా సెన్సస్ అధికారులు, చార్జి అధికారులకు శిక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో డాక్టర్ వీవీఎల్ఎన్ శర్మ మాట్లాడుతూ 2027లో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో ఉంటుందని తెలిపారు. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ (హెచ్ఎల్‌వో), రెండవ దశలో జనాభా గణన ఉంటుందని వివరించారు. తొలిసారిగా డిజిటల్ విధానంలో ఈ జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను చేపట్టనున్నట్లు తెలిపారు. వెబ్ పోర్టల్ ద్వారా ప్రజలు కూడా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకునే అవకాశం ఉందని చెప్పారు.

ట్రంప్ టారిఫ్‌లు చెల్లవ్!

▶ మొదటి పేజీ తరువాయి

చాలావరకు చెల్లకుండా పోయాయి. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా)'నినాదంతో రెండోసారి అధికార పగ్గాలు చేపట్టిన ట్రంప్, తన ఆర్థిక అజెండాకు టారిఫ్‌లనే ప్రధానాంశంగా మార్చుకోవడం తెలిసిందే. టారిఫ్‌లతో పలు దేశాలను బెదిరించి మరీ దార్లోకి తెచ్చుకుంటూ వచ్చారు. ఎమర్జెన్సీ అధికారాలను ఉపయోగించుకుని 2025 ఏప్రిల్ నుంచి కెనడా, చైనా, మెక్సికోలతో మొదలు పెట్టి పలు దేశాలపై వరుసగా టారిఫ్‌లు విధిస్తూ వచ్చారు. దీన్ని సవాలు చేస్తూ డెమొక్రటిక్ పార్టీ ఆధిపత్యంలోని పలు రాష్ట్రాలు కోర్టుకెక్కాయి. ఐఏపీఏలో టారిఫ్‌ల గురించిన ప్రస్తావనే లేదని, కనుక ట్రంప్ చర్యలు పూర్తిగా చట్టవిరుద్ధమని వాదించాయి. పలు వ్యాపార సంస్థలు కూడా వ్యక్తిగత హోదాల్లో సవాలు చేశాయి. వాటివల్ల ధరలు పెరిగి సామాన్యునిపైనే భారం పడుతుందని పేర్కొన్నాయి. వాటన్నింటినీ గత సెప్టెంబర్లో విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. ట్రంప్ అధిక టారిఫ్‌ల కారణంగా గత డిసెంబర్ నాటికే సుంకాల రూపంలో అమెరికాకు 133 బిలియన్ డాలర్ల మేరకు అధిక ఆదాయం లభించినట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి! తీర్పు నేపథ్యంలో దేశాలన్నీ ఈ అధిక టారిఫ్ మొత్తాలను తిరిగివ్వాల్సిందిగా అమెరికాను డిమాండ్ చేయవచ్చు. అందుకోసం అంతర్జాతీయ న్యాయస్థానం మెట్లెక్కే అవకాశం కూడా ఉంది. ఈ విషయమై పలు కంపెనీలు తీర్పుకు ముందే వ్యక్తిగత హోదాలో దావాలు వేశాయి కూడా. అవన్నీ తాజా తీర్పు పట్ల హర్షం వెలిబుచ్చాయి. వసూలు చేసిన అధిక మొత్తాలను తిరిగివ్వకపోతే కోర్టు తీర్పుకు అర్థమే ఉండదని సదరు కంపెనీలు అభిప్రాయపడ్డాయి. అయితే అధిక టారిఫ్ వసూళ్లను ఆయా దేశాలకు తిరిగి చెల్లించాలా, లేదా అన్న అంశంపై మాత్రం సుప్రీంకోర్టు తీర్పులో ఏమీ పేర్కొనలేదు. ఇది ట్రంప్‌కు కాస్త ఉపశమనం కలిగించే అంశమేనని భావిస్తున్నారు. కోర్టు తీర్పుపై వైట్‌హౌస్ ఇంకా అధికారికంగా స్పందించలేదు. అయితే, ఐఏపీఏ కాకుండా ఇతర చట్టాల కింద సుంకాలు విధించకుండా ట్రంప్‌ను తాజా తీర్పు నిరోధించబోదు. ఈ నేపథ్యంలో టారిఫ్‌ల విధివిధానాలను ఇతర చట్టాల కిందకు బదలాయించే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు ట్రంప్ యంత్రాంగం శుక్రవారం సంకేతాలిచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు అమెరికా స్టాక్‌మార్కెట్లో జోష్ నింపింది. తీర్పు నేపథ్యంలో పలు కీలక సూచీలు శుక్రవారం సానుకూలంగా స్పందించాయి. అమెరికాకు చెందిన పలు చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థలు కూడా తీర్పు పట్ల హర్షం వెలిబుచ్చాయి.

వాదోపవాదాలు

టారిఫ్‌లపై సుప్రీంకోర్టులో దాఖలైన ఈ కేసు విచారణకు ట్రంప్ చాలా ప్రాధాన్యమిస్తూ వచ్చారు. దీనిపై వెలువరించే తీర్పు అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైనది కానుందని ఆయన పలుమార్లు చెప్పుకొచ్చారు. ''సుంకాలకు వ్యతిరేకంగా తీర్పు వస్తే దేశానికి ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ! దేశ ఆర్థిక వ్యవస్థే పూర్తిగా పట్టాలు తప్పుతుంది''అని హెచ్చరించారు కూడా. కానీ అమెరికాలో ప్రజాభిప్రాయం కూడా ట్రంప్ టారిఫ్‌లకు అంత సానుకూలంగా లేదని పలు సర్వేల్లో వెల్లడవుతూ వచ్చింది. 1977 నాటి చట్టం ప్రకారం అత్యవసర సమయాల్లో దిగుమతులపై అదనపు పన్నులు విధించే అధికారం అధ్యక్షునికి ఉందన్నది ట్రంప్ యంత్రాంగం వాదన. దాన్ని పలువురు అధ్యక్షులు చాలాసార్లు ఉపయోగించుకున్నారని అధికారులు చెబుతూ వచ్చారు. సుప్రీంకోర్టులో న్యాయ శాఖ కూడా తాజాగా ఇదే వాదన వినిపించింది. దానితో కోర్టు ఏకీభవించలేదు. సుంకాల విధింపుకు ఆ చట్టాన్ని ఉపయోగించుకున్న తొలి అధ్యక్షుడు ట్రంపే కావడాన్ని ప్రధాన న్యాయమూర్తి రాబర్ట్స్ తన మెజారిటీ తీర్పులో ఉటంకించారు. ''గతంలో ఏ అధ్యక్షుడూ ఐఈఈపీఏ కింద సుంకాలను విధించలేదు. ఆ చట్టం ప్రకారం అధ్యక్షునికి అలాంటి అధికారం లేదనేందుకు ఇదే నిదర్శనం''అని ఆయన పేర్కొన్నారు. పన్నుల విధింపు అధికారాన్ని అమెరికా రాజ్యాంగం కాంగ్రెస్‌కు దఖలు పరిచిందని రాబర్ట్స్ పేర్కొన్నారు. అంతే తప్ప అధ్యక్షుని సారథ్యంలోని కార్యనిర్వాహక విభాగానికి ఆ అధికారాన్ని రాజ్యాంగ రూపకర్తలు ఎప్పుడూ అప్పగించలేదని స్పష్టం చేశారు. టారిఫ్‌లు పన్ను విధింపు కిందకే వస్తాయని గుర్తు చేశారు. ఏకపక్షంగా టారిఫ్‌ల విధింపు ద్వారా అమెరికా ఫెడరల్ చట్టాలను ట్రంప్ ఉల్లంఘించారని ఆయన తేల్చారు. ఈ మేరకు బెంచ్ తరపున రాబర్ట్స్ మెజారిటీ తీర్పు రాశారు. ముగ్గురు న్యాయమూర్తులు శామ్యూల్‌అలిటో, క్లారెన్స్ థామస్, బ్రెట్ కవనా మాత్రం మెజారిటీ తీర్పుతో విభేదించారు. టారిఫ్‌ల విధింపు సబబేనని పేర్కొన్నారు. వారి తరపున కవనా తీర్పు వెలువరించారు. ''టారిఫ్‌లు తెలివైన విధానం కావచ్చు, కాకపోవచ్చు. కానీ చరిత్రను చూసినా, గత ఉదంతాలను బట్టి చూసుకున్నా వాటి విధింపు పూర్తిగా చట్టబద్ధమే''అని ఆయన స్పష్టం చేశారు. ఆయా దేశాలు, కంపెనీల నుంచి వసూలు చేసిన అధిక టారిఫ్‌లను వాటికి తిరిగి చెల్లించాలా అన్నది చాలా సంక్లిష్టమైన అంశమని జడ్జి కవనా అభిప్రాయపడ్డారు. మెజారిటీ తీర్పులో దాని గురించి ఏమీ పేర్కొనకపోవడాన్ని తన తీర్పులో ఎత్తిచూపారు. అది అతి పెద్ద గందరగోళానికి దారి తీయవచ్చని కూడా అభిప్రాయపడ్డారు.

సుప్రీం తీర్పులో భారత్‌పై చమురు టారిఫ్ ప్రస్తావన

టారిఫ్‌లను సమర్థించిన జడ్జి బ్రెట్ కవనా, రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై ట్రంప్ 25 శాతం అదనపు సుంకాలను విధించిన వైనాన్ని తాను వెలువరించిన మైనారిటీ తీర్పులో ప్రస్తావించారు. ''రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి తెర దించేందుకు టారిఫ్‌లను కూడా ఒక మార్గంగా ట్రంప్ వినియోగిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌పై అదనపు టారిఫ్‌లు విధిస్తూ 2025 ఆగస్టు 6న నిర్ణయం తీసుకున్నారు. రష్యా చమురు కొనుగోళ్లను నిలిపేస్తామని భారత్ హామీ ఇచ్చిన మీదట ఫిబ్రవరి 6న వాటిని రద్దు చేశారు''అంటూ తీర్పులో ఉటంకించారు.

ట్రంప్ ముందు మరిన్ని... టారిఫ్ మార్గాలు!

సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలినా, దేశాలపై టారిఫ్‌ల విధింపుకు అధ్యక్షుడు ట్రంప్ ముందు ఇతర మార్గాలు లేకపోలేదు. ఇంటర్నేషనల్ ఎమర్జెనీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్ (ఐఏపీఏ) చట్టాన్ని టారిఫ్‌ల విధింపునకు ట్రంప్ ఉపయోగించుకున్నారు. దీనిప్రకారం టారిఫ్‌లు విధించేందుకు తనకు అపరిమితమైన అధికారముందని ఆయన వాదించారు. దాన్ని కోర్టు తోసిపుచ్చినా, ఇతర దేశాలపై టారిఫ్‌ల విధింపునకు మాత్రం ట్రంప్‌కు మరిన్ని మార్గాలు లేకపోలేదు.

- అసమంజసమైన, వివక్షాపూరిత వ్యాపార విధానాలు అవలంబించే దేశాలపై 1974 నాటి వర్తక చట్టంలోని సెక్షన్ 301 ప్రకారం అమెరికా ఎప్పటి నుంచో అదనపు టారిఫ్‌లు విధిస్తూ వస్తోంది. ట్రంప్ తొలిసారి అధ్యక్షునిగా ఉండగా ఈ సెక్షన్ కింద చైనా దిగుమతులపై భారీ టారిఫ్‌లు విధిస్తానంటూ బెదిరించారు కూడా.
- అదే చట్టంలోని సెక్షన్ 122 తదితరాల ప్రకారం ఇతర దేశాలపై 150 రోజుల పాటు 15 శాతం దాకా టారిఫ్‌లు విధించవచ్చు.
- జాతీయ భద్రతకు ముప్పుగా పరిగణించే పక్షంలో 1962 నాటి వర్తక విస్తరణ చట్టంలోని సెక్షన్ 232 కూడా టారిఫ్‌ల విధింపుకు వీలు కల్పిస్తోంది. ట్రంప్ తన తొలి హయాంతో పాటు ఇప్పుడు కూడా ఈ అధికారాలను విస్తారంగా ఉపయోగించారు.
- 1930 నాటి టారిఫ్ చట్టం ప్రకారం అమెరికా దిగుమతులపై వివక్ష చూపే దేశాలపై ఏకంగా 50 శాతం దాకా సుంకాలు విధించే అవకాశం ట్రంప్‌కు ఉంది. వీటిని స్మూత్–హాలే టారిఫ్‌లుగా పిలుస్తారు. 1930 నాటి ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని మరింత తీవ్రతరం చేశాయంటూ ఈ టారిఫ్‌లు చెడ్డపేరు మూటగట్టుకున్నాయి.

వారిని నియమించింది ట్రంపే

తనకు వ్యతిరేకంగా మెజారిటీ తీర్పు వెలువరించిన ఆరుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల్లో ఇద్దరిని నియమించింది ట్రంపే కావడం విశేషం. నీల్ గోర్సెచ్, అమీ కొనీ బారెట్‌లను ట్రంప్ తొలిసారి అధ్యక్షునిగా ఉండగా నియమించారు. వీరితో పాటు, టారిఫ్‌ల విధింపు చట్టబద్ధమేనంటూ మైనారిటీ తీర్పు రాసిన జస్టిస్ బ్రెట్ కవనాను నియమించింది కూడా ట్రంపే.

ఆ టారిఫ్‌లు కొనసాగుతాయి

1962 నాటి వర్తక విస్తరణ చట్టంలోని 232 సెక్షన్ ప్రకారం పలు దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌లకు సుప్రీంకోర్టు తాజా తీర్పు వర్తించదు. అవి యథాతథంగా కొనసాగుతాయి. ఈ చట్టం ప్రకారం పలు దేశాలపై స్టీలు, అల్యూమినియం, కలప, ఆటోమోటివ్ రంగం తదితరాలపై విధించిన టారిఫ్‌లపై తీర్పు ప్రభావం ఉండబోదు.

టారిఫ్ టైమ్‌లైన్

2025

- **జనవరి 20:** అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ రెండోసారి ప్రమాణస్వీకారం. కెనడా, మెక్సికోపై ఫిబ్రవరి 1 నుంచి 25 శాతం టారిఫ్‌లు విధిస్తానంటూ ప్రకటన
- **జనవరి 26:** వలసదారుల విమానాలను అనుమతించనందుకు కొలంబియాపైనా 25 శాతం టారిఫ్‌లు తప్పవని హెచ్చరికలు. దాంతో వాటిని తమ దేశంలోకి అనుమతించిన కొలంబియా.
- **ఫిబ్రవరి 1:** మెక్సికో, కెనడాలపై 10 శాతం, చైనా దిగుమతులన్నింటిపైనా 25 శాతం టారిఫ్‌లు.
- **ఫిబ్రవరి 4:** చైనా ఉత్పత్తులపై మరో 10 శాతం టారిఫ్‌లు. బదులుగా అమెరికాపైనా 15 శాతం టారిఫ్‌లు విధించిన చైనా.
- **ఫిబ్రవరి 10:** అమెరికాలో ప్రవేశించే స్టీలు, అల్యూమినియం ఉత్పత్తులపై 10 శాతం టారిఫ్‌లు నుంచి 25 శాతానికి పెంపు.
- **ఫిబ్రవరి 13:** తొలిసారిగా ప్రతీకార సుంకాలను ప్రకటించిన ట్రంప్. చైనా, కెనడా, మెక్సికోతో పాటు భారత్‌పైనా వాటిని విధిస్తామని హెచ్చరిక.
- **మార్చి 4:** కెనడా, మెక్సికోలపై 25 శాతం, చైనాపై 20 శాతం టారిఫ్‌లు అమల్లోకి. అమెరికాపై ప్రతీకార సుంకాలను ప్రకటించిన చైనా, కెనడా
- **మార్చి 26:** అమెరికాలోకి దిగుమతయ్యే ఆటో ఉత్పత్తులన్నింటిపైనా 25 శాతం టారిఫ్‌లు.
- **ఏప్రిల్ 2:** ఏకంగా 70కి పైగా దేశాలపై టారిఫ్‌ల విధింపు. ఏప్రిల్ 10 నుంచి దాదాపుగా ప్రతి దేశంపైనా 10 శాతం కనీస సుంకాలు. భారత్‌పై తొలిసారిగా 26 శాతం సుంకాలు. చైనాపై 34 శాతం, జపాన్‌పై 24 శాతం, ఈయూపై 20 శాతం.
- **ఏప్రిల్ 3:** అన్ని చైనా దిగుమతులపైనా 34 శాతం సుంకాలు. దాంతో ఆ దేశంపై ఏకంగా 104 శాతానికి చేరిన మొత్తం సుంకాలు. రెండు వారాల పాటు పరస్పర సుంకాలను విపరీతంగా పెంచుకుంటూ పోయిన అమెరికా, చైనా.
- **మే 23:** ఈయూ వస్తువులన్నింటిపైనా నేరుగా 50 శాతం టారిఫ్‌లు. రెండు రోజుల్లోనే ఉపసంహరణ.
- **మే 28:** దేశాలపై ట్రంప్ టారిఫ్‌లపై స్టే విధించిన యూఎస్ ట్రేడ్ కోర్టు.
- **మే 29:** ట్రేడ్ కోర్టు ఆదేశాలను పక్కన పెడుతూ టారిఫ్‌లను పునరుద్ధరించిన ఫెడరల్ అపీల్స్ కోర్టు.
- **జూన్ 3:** అమెరికాలోకి స్టీలు, అల్యూమినియం దిగుమతులపై టారిఫ్‌లు 25 నుంచి 50 శాతానికి పెంపు.
- **జూలై 6:** బ్రిక్స్ దేశాలపై 10 శాతం అదనపు టారిఫ్‌లు తప్పవని ట్రంప్ హెచ్చరికలు.
- **జూలై 7:** జపాన్, దక్షిణ కొరియా సహా 14 దేశాలపై 25 నుంచి 40 శాతం దాకా టారిఫ్‌లు.
- **జూలై 8:** అమెరికాలోకి రాగి దిగుమతులపై 50 శాతం సుంకాలు.
- **జూలై 10, 12:** కెనడాపై 35 శాతం, ఈయూపై 30 శాతం టారిఫ్‌లు.
- **జూలై 15:** పలు చిన్న దేశాలపై మరో 10 శాతం టారిఫ్‌లు.
- **జూలై 27:** ఈయూతో అమెరికా వాణిజ్య ఒప్పందం. టారిఫ్‌లు 15 శాతానికి తగ్గింపు.
- **జూలై 30:** భారత వస్తూత్పత్తులపై 25 శాతం సుంకాలు. బ్రెజిల్‌పై 50 శాతం బాదుడు.
- **జూలై 31:** 69 దేశాలపై 10 నుంచి 41 శాతం దాకా టారిఫ్‌లు.
- **ఆగస్టు 6:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై మరో 25 శాతం టారిఫ్‌లు.
- **సెప్టెంబర్ 25:** అన్ని దేశాలపైనా బ్రాండెడ్ డ్రగ్స్‌పై 100 శాతం, ట్రక్కులపై 25 శాతం టారిఫ్‌లు.

2026

- **ఫిబ్రవరి 2:** భారత్‌పై టారిఫ్‌లు 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గింపు. 25 శాతం చమురు టారిఫ్‌లు ఎత్తివేత
- **ఫిబ్రవరి 20:** దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు చెల్లబోవని అమెరికా సుప్రీంకోర్టు సంచలన తీర్పు

ట్రంప్.. తగ్గేదే లే

ప్రపంచ దేశాలపై మరో 10 శాతం టారిఫ్‌లు

సుప్రీంకోర్టు తీర్పు సిగ్గుచేటంటూ నిప్పులు

దేశానికే తలవంపులు తెచ్చారంటూ జడ్జిలపై ధ్వజం

టారిఫ్‌లు కొనసాగుతాయంటూ సంకేతాలు

వాషింగ్టన్: ప్రపంచ దేశాలపై తాను విధించిన టారిఫ్‌లు చెల్లవన్న అమెరికా సుప్రీంకోర్టు తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిప్పులు చెరిగారు. దాన్ని అత్యంత సిగ్గుచేటైన, తప్పుడు తీర్పుగా అభివర్ణించారు. ఆ తీర్పు ఇచ్చిన జడ్జిలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ''వాళ్లు పనికిమాలినవాళ్లు. దేశానికే తలవంపులు తెచ్చారు. దేశానికి ఏది మేలో అర్థం చేసుకుని ఆ దిశగా నిర్ణయం తీసుకునే ధైర్యం ఏ మాత్రమూ లేని ఆ జడ్జిలను చూసి ఎంతగానో సిగ్గుపడుతున్నా''అంటూ తూర్పారబట్టారు. శుక్రవారం తీర్పు వెలువడ్డ అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఆ తీర్పుపై విదేశీ ప్రయోజనాల ప్రభావముందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతో దేశాలన్నీ సంబరపడుతున్నాయంటూ వాపోయారు. ప్రపంచ దేశాలపై 10 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్టు ఈ సందర్భంగా ట్రంప్ ప్రకటించడం విశేషం. ''ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుంది. ఈ మేరకు ఉత్తర్వులపై త్వరలో సంతకం చేస్తా''అని చెప్పారు. తన వాణిజ్య అజెండాకు కోర్టు తీర్పు విఘాతం కలిగించబోదని స్పష్టం చేశారు. ''దేశ ఆదాయాన్ని పెంచేందుకు మరింత శక్తిమంతమైన మార్గాలెన్నో మాకు అందుబాటులో ఉన్నాయి. ఇకపై మరిన్ని టారిఫ్‌లు విధించగలను''అని చెప్పుకొచ్చారు. 1977 నాటి ఐఈఈపీఏ చట్టం ప్రకారం ట్రంప్ ఇప్పటిదాకా పలు దేశాలపై విధించిన టారిఫ్‌లు సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రద్దయినందున, వాటి స్థానంలో ఆయన తాజాగా ప్రకటించిన 10 శాతం టారిఫ్‌లు అమల్లోకి రానున్నాయి. 1974 నాటి వర్తక చట్టంలోని 122వ సెక్షన్ ప్రకారం ట్రంప్ వాటిని విధించారు. ఈ నిర్ణయానికి 150 రోజుల్లోపు కాంగ్రెస్ ఆమోదం పొందాల్సి ఉంటుంది. లేదంటే ఆ టారిఫ్‌లు అంతటితో రద్దవుతాయి.

పనిచేయని 'కల్తీ' కుతంత్రం!

సొంత కమిటీ షురూ!

సుప్రీంకోర్టును ధిక్కరిస్తూ చంద్రబాబు సర్కార్ ఏకసభ్య కమిటీ

సాక్షి, అమరావతి: శ్లేష్మంలో చిక్కుకున్న ఈగలాగా.. 'కల్తీ నెయ్యి' వివాదంలో చిక్కుకున్న చంద్రబాబు పెనుగులాడుతున్నారు. హెరిటేజ్ – ఇందాపూర్ బంధం బయటపడడం, నెయ్యి కాంట్రాక్టు కోసమే పవిత్రమైన తిరుమలేశుని లడ్డూ ప్రసాదానికి 'కల్తీ' మరక అంటించినట్లు బట్టబయలు కావడంతో బాబు అండ్‌కో కు కళ్లు బైర్లు కమ్మాయి. తమ కుట్ర బయటపడిపోవడం, మండలిలో ప్రతిపక్షం రోజూ చర్చకోసం పట్టుబడుతుండడం అధికార పక్షానికి మింగుడుపడడం లేదు. దాంతో ముందే వేసుకున్న పథకాన్ని అమలు చేయడం మొదలుపెట్టారు. లడ్డూ ప్రసాదం ప్రాశస్త్యానికి కళంకాన్ని ఆపాదిస్తూ తాము చేసిన దుష్ప్రచారానికి రాజముద్ర వేసేందుకు సొంతంగా ఏకసభ్య కమిటీ ఏర్పాటుచేసే కుట్రను చంద్రబాబు పట్టాలెక్కించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్‌కుమార్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన, చంద్రబాబుకు ఎంతో అనుకూలమైన అధికారిగా పేరుతెచ్చుకున్న దినేశ్‌కుమార్‌ని ఈ కార్యానికి ఎంచుకోవడం గమనార్హం. టీటీడీ నెయ్యి వ్యవహారంపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో సీబీఐ దర్యాప్తు సాగుతున్నా... కూటమి ప్రభుత్వం తమ సొంత కమిటీని ఏర్పాటు చేయడం విస్మయపరుస్తోంది. అంతేకాదు ఆ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వులు ప్రభుత్వ అసలు పన్నాగాన్ని బయటపెట్టాయి.

సిట్ లేఖ ముసుగు... రాజకీయ కక్ష సాధింపే లొసుగు

అప్పటి టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో ధర్మారెడ్డి, ఆర్థిక సలహాదారు, ముఖ్య గణాంకాధికారి(ఎఫ్ఏసీవో) బాలాజీలపై శాఖాపరమైన చర్యలు తీసుకునే విషయాన్ని పరిశీలించాలని సీబీఐ నేతృత్వంలోని సిట్ కొద్ది కాలం క్రితం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. టెండర్ల ప్రక్రియను అమలు చేయడంలో వైఫల్యాలపై వారి నుంచి వివరణ తీసుకోవాలన్నది ఆ లేఖ సారాంశం. కానీ చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ఈ లేఖను తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటోంది. తమ రాజకీయ కక్ష సాధింపునకు సిట్ లేఖను వాడుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఏకసభ్య కమిటీ పరిధిని గమనిస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతుంది. టెండర్ల ప్రక్రియ వ్యవహారాలపై దినేశ్ కుమార్ కమిటీ టీటీడీ అధికారులతోపాటు కమిటీ సభ్యులను కూడా పిలిచి విచారించ వచ్చని రాష్ట్రప్రభుత్వం పేర్కొంది. దీనిని చూస్తే కూటమి ప్రభుత్వ రాజకీయ కుట్ర అర్థం కావడం లేదూ?

జంతు కొవ్వు కలవలేదన్న క్లీన్ చిట్ తట్టుకోలేక కూటమి కొత్త కుతంత్రం

లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు ముఠా దుష్ప్రచారం బెడిసికొట్టడంతో కూటమి ప్రభుత్వం ఈ కొత్త కుతాంత్రానికి తెరతీసింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐ స్వతంత్ర సిట్ తమ చార్జ్‌షీట్‌ను నెల్లూరు న్యాయస్థానానికి ఇటీవల సమర్పించింది. లడ్డూ ప్రసాదం కోసం వినియోగించిన నెయ్యిలో జంతు కొవ్వు కలవలేదని అందులో స్పష్టం చేసింది. నాలుగు వేర్వేరు ట్యాంకర్ల నుంచి తీసిన శాంపిల్స్‌ను జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక ల్యాబరేటరీలలో సీబీఐ పరీక్షించింది. హర్యానాలోని నేషనల్ డెయిరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌డీఆర్ఐ), గుజరాత్‌లోని నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు(ఎన్‌డీడీబీ) ల్యాబ్‌లు ఆ శాంపిల్స్‌ను నిశితంగా పరీక్షించి వాటిలో జంతు కొవ్వు లేనే లేదని తేల్చిచెప్పాయి. ఆ రెండు ల్యాబ్‌ల నివేదికలను పొందుపరుస్తూ మరీ సీబీఐ నెల్లూరు న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేసింది. తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలవలేదని సాధికారికంగా ప్రకటించింది. అంతేకాదు ఈ వ్యవహారంలో అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తదితరులపై చంద్రబాబు చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమేనని కూడా సీబీఐ చార్జ్‌షీట్ పరోక్షంగా స్పష్టం చేసింది. వైవీ సుబ్బారెడ్డిగానీ ఇతర వైఎస్సార్‌సీపీ నేతలు ఎవర్నీ కూడా ఈ కేసులో నిందితులుగా చేర్చకపోవడం ఆ విషయాన్ని స్పష్టం చేసింది. దాంతో లడ్డూ ప్రసాదం ముసుగులో చంద్రబాబు చేసిందంతా రాజకీయ దుష్ప్రచారమేనన్నది నిర్ధారణ అయ్యింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తిరుమల శ్రీవారి భక్తులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తదితరులపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాల కోసం పవిత్రమైన తిరుమల ప్రసాదానికి కళంకం ఆపాదించేందుకు తెగబడతారా అని జాతీయస్థాయి మీడియా, విశ్లేషకులు టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. దాంతో బెంబేలెత్తిన చంద్రబాబు తమ కుట్రను కొనసాగించేందుకే ఏక సభ్య కమిటీని తెరపైకి తెచ్చారు. అందుకే నెయ్యి టెండర్ల ప్రక్రియకు సంబంధించి టీటీడీ బోర్డు సభ్యులు, ఇతర అధికారులను కూడా విచారించే అధికారం ఈ కమిటీకి ఉందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలోని సిట్ సమగ్రంగా దర్యాప్తు చేసి సమర్పించిన చార్జ్‌షీట్‌కు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అంటే సుప్రీం కోర్టునే ధిక్కరిస్తోందని పరిశీలకులు స్పష్టం చేస్తున్నారు.

ఇక 45 రోజుల హై డ్రామా..

లడ్డూ ప్రసాదంపై తమ దుష్ప్రచార రాద్ధాంతం మరో 45 రోజులపాటు కొనసాగించేందుకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. టీటీడీ నెయ్యి టెండర్ల ప్రక్రియపై టీటీడీ కమిటీ సభ్యులు, ఇతర అధికారులను విచారించేందుకు ఏకసభ్య కమిటీకి 45 రోజుల గడువు ఇచ్చింది. ఇప్పటికే నెయ్యి నాణ్యత అంశంతోపాటు టెండర్ల ప్రక్రియపై సీబీఐ సిట్ దర్యాప్తు చేసే నివేదిక సమర్పించింది. కాగా మళ్లీ ఏకసభ్య కమిటీ టెండర్ల ప్రక్రియపై విచారణకు ప్రభుత్వం అనుమతించడం విడ్డూరంగా ఉంది. తద్వారా పలువురు అధికారులు, నెయ్యి సరఫరా డెయిరీ ప్రతినిధులు, ఇతరులను విచారణ పేరుతో వేధించడమే ప్రభుత్వ లక్ష్యం. తాము కోరినట్టు వారితో అబద్ధపు వాంగ్మూలాలు నమోదు చేయించాలన్నది ప్రభుత్వ పెద్దల పన్నాగం. మద్యం విధానంపై అక్రమ కేసులో ఇదే రీతిలో బెదిరించి అబద్ధపు వాంగ్మూలాలు నమోదు చేసి అక్రమ కేసులతో వేధిస్తున్న విషయం తెలిసిందే. అదే రీతిలో తాము లక్ష్యంగా చేసుకున్న వైఎస్సార్‌సీపీ నేతలకు వ్యతిరేకంగా అబ్బద్ధపు వాంగ్మూలాలు ఇవ్వాలని అధికారులు, డెయిరీ ప్రతినిధులను బెదిరించేందుకు ఏక సభ్య కమిటీ రూపంలో అవకాశం కల్పించింది. అనుకున్నట్టు నివేదిక ఇప్పించుకోవాలన్నదే ప్రభుత్వ మొదటి లక్ష్యం. అనంతరం ఆ నివేదిక ఆధారంగా పోలీసులతో అక్రమ కేసు నమోదు చేయించి వైఎస్సార్‌సీపీ నేతలను వేధించాలన్నది అసలు లోగుట్టు. తద్వారా లడ్డూ ప్రసాదంపై తాము చేసిన దుష్ప్రచారాన్ని సాగదీస్తూ ఉండాలన్నది చంద్రబాబు ఉద్దేశం. తమ రాజకీయ కుట్రల కోసం తిరుమల శ్రీవారి ఆలయం, ప్రసాదం, సంప్రదాయాలపై విష ప్రచారం చేసేందుకు చంద్రబాబు పక్కా పన్నాగంతోనే తెగబడుతున్నారన్నది సుస్పష్టం.

క్లుప్తంగా...

పాఠశాలల ఆవరణల్లో వాణిజ్య సముదాయాలా..?

నిర్మాణాలను నిలిపివేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణల్లో వాణిజ్య సముదాయాల నిర్మాణాలను నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. చిత్తూరు జిల్లా, బైరెడ్డిపల్లి పాఠశాల వద్ద రూ.50 లక్షలతో, వి.కోట పాఠశాల వద్ద రూ.25 లక్షల అంచనా వ్యయంతో వాణిజ్య సముదాయాలను నిర్మించాలని అధికారులు నిర్ణయించారని, ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ 70 ఏళ్ల విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి సోమచంద్రరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై న్యాయమూర్తి జస్టిస్ న్యాపతి విజయ్ శుక్రవారం విచారణ జరిపారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కేజీ కృష్ణమూర్తి వాదనలు వినిపిస్తూ ఈ నిర్మాణాల వల్ల విద్యార్థుల చదువుపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. వాదనలు విన్న న్యాయమూర్తి నిర్మాణాలను చేపట్టవద్దని ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చారు. ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో తదితరులను ఆదేశించారు. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేశారు.

మాజీ మంత్రి అంబటితో సహా పలువురిపై అక్రమ కేసు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు, ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, మరి కొంతమందిపై రాజమహేంద్రవరం పోలీసులు కేసు నమోదు చేసినట్లు సీఐ బాజీలాల్ శుక్రవారం తెలిపారు. అంబటి రాంబాబు 18 రోజులు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉండి, గత బుధవారం బెయిల్‌పై విడుదలయ్యారు. అక్కడి నుంచి జక్కంపూడి రాజా ఇంటికి చేరుకుని, రాత్రి బస చేశారు. గురువారం ఉదయం కాన్వాయ్‌తో ఆయన గుంటూరు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. అంబటి వెనుక మూడు కార్లకు మించి ఉండకూడదని, రోడ్డు కం రైల్వే బ్రిడ్జిపై వెళ్లకూడదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అంబటి వాహనం వెనుక వెళ్తున్న పలు వాహనాలను అడ్డుకున్నారు. పోలీసుల అప్రజాస్వామిక తీరును నిరసిస్తూ జక్కంపూడి రాజాతో పాటు పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. సెక్షన్-30 అమలులో ఉందని, ర్యాలీలు నిర్వహించరాదని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో అంబటి, జక్కంపూడి రాజా తదితరులపై పలు సెక్షన్ల కింద అక్రమ కేసు నమోదు చేశారు.

బీసీలను టీడీపీ అణగదొక్కుతోంది

బీసీ మండల సేన అధ్యక్షుడు ఆలా వెంకటేశ్వర్లు

గుంటూరు మెడికల్: ప్రతిపక్షంలో ఉండగా బీసీల పార్టీ అని చెప్పుకునే టీడీపీకి అధికారంలోకి రాగానే బీసీలను అణగదొక్కటం పరిపాటిగా మారిందని బీసీ మండల సేన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మండిపడ్డారు. శుక్రవారం గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీవై పార్టీ గుంటూరులో నిర్వహిస్తోన్న బీసీ సింహ గర్జనకు చంద్రబాబు ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. బీసీలకు రాజ్యాధికారం దక్కే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

అట్టహాసంగా పోలీస్ టీ-20 టోర్నీ ప్రారంభం

సాక్షి, అమరావతి: దక్షిణాది రాష్ట్రాల పోలీసు టీ-20 క్రికెట్ పోటీలను మంగళగిరిలోని ఏపీ ఎస్పీ బెటాలియన్ మైదానంలో హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని క్రీడాపోటీలకు అమరావతి వేదికగా నిలుస్తుందన్నారు. డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ పోలీసు క్రీడా చరిత్రలో తొలిసారిగా ఈ పోటీలను డీడీ స్పోర్ట్స్ చానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయడం ప్రత్యేక ఆకర్షణ అన్నారు. ఈ నెల 24 వరకు నిర్వహించనున్న పోలీసు టీ-20 క్రికెట్ పోటీల్లో ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలైన పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవుల పోలీసు జట్లతో పాటు కేంద్ర సాయుధ బలగాలకు చెందిన ఎన్ఎస్‌జీ, ఐటీబీపీ జట్లు పాల్గొంటున్నాయి. కార్యక్రమంలో అదనపు డీజీ ఎన్.మధుసూదన్ రెడ్డి, ఐజీ కేవీ మోహన్ రావు, డీఐజీ అన్బురాజన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లోని 31 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. గురువారం అర్ధరాత్రి వరకు 57,682 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 27,020 మంది భక్తులు తలనీలాలు అర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.65 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలో దర్శనం లభిస్తోంది. దర్శన టికెట్లు లేని వారు స్వామిని దర్శించుకోవడానికి 12 గంటల సమయం పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన వారు 3 గంటల్లో స్వామిని దర్శించుకోగలుగుతున్నారు. సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు నిర్దేశించిన సమయానికి మాత్రమే క్యూలోకి వెళ్లాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. కేటాయించిన సమయానికంటే ముందు వెళ్లిన వారిని క్యూలోకి అనుమతించరని స్పష్టం చేసింది.

ప్రేమ పేరుతో వంచన.. డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

▶ మొదటి పేజీ తరువాయి

పిల్లల్ని చదివించుకుంటున్నారు. కుమారుడు విజయవాడలో చదువుతుండగా కుమార్తెను మంగళగిరిలోని ఓ డిగ్రీ కళాశాలలో చేర్చారు. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న ఈ విద్యార్థినిని అదే కాలేజీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్న యర్రబాలేనికి చెందిన రహీమ్ ప్రేమ పేరుతో లొంగదీసుకుని శారీరకంగా దగ్గరయ్యాడు. ఆ సమయంలో విద్యార్థినికి తెలియకుండా వీడియోలు తీశాడు. రహీమ్ ప్రవర్తనలో మార్పురావడంతో ఆ విద్యార్థిని అతడి ఫోన్ నంబర్‌ను బ్లాక్‌చేసింది. ఈ నేపథ్యంలో రహీమ్ తాను, ఆ విద్యార్థిని కలసి ఉన్న వీడియోను ఆమెకు వాట్సాప్ చేశాడు. ఈ పరిణామంతో దిక్కుతోచని ఆమె గతరాత్రి ఇంట్లో మౌనంగా ఉంది. ఏంజరిగిందని తండ్రి, అన్న అడగటంతో.. తాను ఒకరిని ప్రేమించానని, అతడు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని చెప్పింది. దీంతో కాలేజీకి వెళ్లవద్దంటూ మందలించిన తల్లి కుమార్తె వద్ద ఉన్న సెల్‌ఫోన్ తీసుకుంది. విద్యార్థిని వద్ద నుంచి స్పందన లేకపోవడంతో రహీమ్ కొన్ని వీడియోలను పలువురు విద్యార్థులకు పంపించాడు. పల్నాడు జిల్లా ఈపూరు మండలానికి చెందిన సీనియర్ విద్యార్థికి ఈ వీడియోలు పంపించినట్లు తెలియడంతో ఆ విద్యార్థిని తీవ్ర మనస్తాపానికి గురైంది. అవమానాన్ని తట్టుకోలేక శుక్రవారం ఇంట్లో సీలింగ్‌ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని మృతిచెందింది. పనికి వెళ్లిన తల్లి ఇంటికి వచ్చేసరికి విగతజీవిగా ఉరికి వేళ్లాడుతున్న కుమార్తె కనిపించింది. దీంతో గుండెలు పగిలేలా రోదిస్తూ భర్తకు, కుమారుడికి సమాచారం ఇచ్చింది. ఇంటికి వచ్చిన తండ్రి 'ఒకసారి నేనుమాట్లాడతాను. నువ్వు ఏమీ చేసుకోవద్దు. నిన్ను వేరే కాలేజీలో చేర్పిస్తాను' అని చెప్పినా ఇలా చేసుకున్నావేంటమ్మా అంటూ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు. కాలేజీలు, చదువులు బాగుంటాయని సొంత ఊరునుంచి ఇక్కడికి వచ్చి కూతుర్ని బలిచేసుకున్నానంటూ రోదిస్తున్నాడు. జరిగిన విషయాన్ని తాడేపల్లి ఎస్ఐ వెంకటసాయికుమార్‌కు వివరించాడు.

నెలరోజులుగా బ్లాక్‌మెయిల్

ఆ విద్యార్థినిని రహీమ్ నెలరోజులుగా బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు తెలిసింది. తోటి విద్యార్థుల వద్ద అది నా దగ్గరకు ఎందుకురాదు? నా కోరిక ఎందుకు తీర్చదో చూస్తాను.. అంటూ పలుమార్లు అశ్లీలంగా మాట్లాడాడని సమాచారం. గురువారం సాయంత్రం కూడా.. రేపు నాతో మాట్లాడుతుంది.. అంటూ తోటి విద్యార్థులతో చాలెంజ్ చేసిన రహీమ్ ఏకాంతంగా ఉన్న వీడియోలను ఆ విద్యార్థినికి పంపించినట్లు తెలిసింది. నాలుగు రోజులుగా వీడియోలను కాలేజీ విద్యార్థులు పలువురికి పంపించినట్లు తెలిసింది. కొందరు విద్యార్థుల ద్వారా అధ్యాపకులకు కూడా ఈ వీడియోలు షేర్ అయినట్లు సమాచారం. కనీసం అప్పుడైనా కాలేజీ యాజమాన్యం స్పందించి ఉంటే ఈ విద్యార్థిని ప్రాణాలు దక్కేవని భావిస్తున్నారు.

ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదేలే

- చంపితే సమాధి నుంచైనా సాధిస్తాను
- చంద్రబాబును వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- నన్ను అరెస్ట్ చేసి భౌతిక దాడికి పాల్పడ్డారు.
- రిమాండ్ రిపోర్టులోనూ అన్నీ పచ్చి అబద్ధాలే
- అధికారమదంతో టీడీపీ విర్రవీగుతోంది
- బాబు కమ్మని సర్కారుకు కాపుకాస్తున్న పవన్
- మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం

సమావేశంలో మాట్లాడుతున్న అంబటి రాంబాబు, చిత్రంలో పార్టీ నేతలు

పట్నంబజారు (గుంటూరు ఈస్ట్): అధికారమదంతో టీడీపీ విర్రవీగుతోందని, తన ఇంటిపై దాడి చేయించి తనపైనే కేసులు పెట్టి అరెస్టు చేసి భౌతిక దాడులకు ఆ పార్టీ పెద్దలు పాల్పడ్డారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. తనపై ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదే లేదని స్పష్టం చేశారు. శుక్రవారం గుంటూరులోని తన కార్యాలయంలో అంబటి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఒక మాజీ మంత్రిపై ఇంతటి దారుణమైన భౌతిక దాడులు, కుల రాజకీయాలు జరగడం రాష్ట్ర చరిత్రలో మున్నెన్నడూ చూడలేదన్నారు.

గోడ దూకి పారిపోవాలని సీఐ సలహా ఇచ్చారు

గతనెల 31న తన ఇంటిపై టీడీపీ గూండాలు దాడికి పాల్పడి విధ్వంసం సృష్టించారని, ఆ సమయంలో రక్షణగా నిలవాల్సిన పోలీసులు టీడీపీ మూకలను ప్రోత్సహించారని అంబటి విమర్శించారు. తన ఇంటిపై దాడికి టీడీపీ రౌడీలను తీసుకొచ్చిన గుంటూరు పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు తనను గోడ దూకి పారిపోవాలని ఉచిత సలహా ఇచ్చారని మండిపడ్డారు. చావనైనా చస్తాకానీ, గోడ దూకి మాత్రం వెళ్ళనని తేల్చిచెప్పానని పేర్కొన్నారు. ఆ తర్వాత బాధితుడినైన తనపైనే కేసు పెట్టి అరెస్టు చేసి లాకప్‌లో భౌతిక దాడికి యత్నించారని విమర్శించారు. రిమాండ్ రిపోర్టులోనూ అన్ని పచ్చి అబద్ధాలు రాశారని ధ్వజమెత్తారు. తాను కమ్మ సామాజిక వర్గాన్ని దూషించినట్లు సీఐ వంశీ తప్పుడు రాతలు రాశారని అంబటి మండిపడ్డారు. తన ఇద్దరు అల్లుళ్లు అదే సామాజిక వర్గానికి చెందినవారని, తాను ఒక కులాన్ని దూషించే వ్యక్తిని కానని స్పష్టం చేశారు. పోలీసుల సహకారంతో నన్ను చంపాలని చూశారని, ఎన్ని కేసులు పెట్టినా, ఎన్నిసార్లు జైలుకు పంపినా తాను భయపడనని, చంపితే సమాధి నుంచైనా సాధిస్తాను తప్ప, చంద్రబాబును వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

హీరో ఎవరో? విలన్ ఎవరో ప్రజలే తేలుస్తారు

టీడీపీ నేతలు గల్లా రామచంద్రరావు, అబ్బూరి మల్లి, రాయపాటి అమృతరావు, కనపర్తి శ్రీనివాసరావు, ఇసుక బుజ్జి, వందనాదేవి, గొనుగొండ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసుల ప్రోత్సాహంతోనే తన ఇల్లు, ఆఫీస్‌పై దాడి జరిగిందని, దీనిపై న్యాయపోరాటం చేస్తానని అంబటి స్పష్టం చేశారు. తనకు సినిమా చూపిస్తానని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారని, 18 రోజులు పెద్ద సినిమానే చూపించారని, మరి ఇందులో ఎవరు హీరో? ఎవరు విలన్ అనేది ప్రజలే తేలుస్తారని అంబటి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పెమ్మసాని తగిన మూల్యం చెల్లించుకునే రోజు వస్తుందని హెచ్చరించారు. తాను మాట తూలినందుకే దాడి జరిగిందంటున్న పవన్ కళ్యాణ్.. తిట్టడానికి ఆయనకు మాత్రమే లైసెన్సు ఉందనుకుంటున్నారని అంబటి ధ్వజమెత్తారు. గతంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలను కొడకల్లారా... అంటూ ఆయన బూతుపురాణం లంకించుకోలేదా అని ప్రశ్నించారు. తనను కాపు కాదన్న పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు కాపు నేత ముద్రగడ మీద దాడి జరిగినప్పుడు ఎక్కడ ఉన్నారని అంబటి నిగ్గదీశారు. బాబు కమ్మని ప్రభుత్వానికి పవన్ కాపు కాస్తున్నారని వ్యాఖ్యానించారు. తన ఇంటి మీదకు దాడికి వచ్చిన మహిళ వందనాదేవి ఏం మాట్లాడారో అందరూ చూశారని, ఆ తల్లికి వందనమని, తాను ఏనాడూ రౌడీయిజం చేయలేదని స్పష్టం చేశారు. అంబటిని ఎవరు తిట్టారో చూపించండి అని హోం మంత్రి అనిత వ్యాఖ్యానించారని, తన ఇంటిపై దాడి చేసిన వారెవరో.. తనను తిట్టిన వారెవరో ఆమెకు తెలియదా అని ప్రశ్నించారు. జైలు నుంచి బెయిల్‌పై విడుదలై గుంటూరు వస్తుంటే పోలీసులు అడుగడుగునా అడ్డు తగిలారని విమర్శించారు.

దళితుల చావులోనూ వివక్షేనా?

- అగ్రకులాలకు ఒక నీతి, మాదిగలకు మరో నీతా?
- టీఎం రమేష్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి
- ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు ఏపీ మాదిగ సంఘాల వినతి

ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌కు వినతిపత్రం ఇస్తున్న మాదిగ సంఘాల నేతలు

సాక్షి,అమరావతి: ''దళితుల చావులోనూ చంద్రబాబు సర్కారు వివక్ష చూపుతోంది. అగ్రకులాలకు ఒక నీతి, మాదిగలకు మరో నీతా? టీఎం రమేష్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి''అని ఏపీ మాదిగ సంఘాలు కోరాయి. రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్‌ను శుక్రవారం ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పేరిపోగు వెంకటేశ్వరరావు మాదిగ, బుంగ సంజయ్ మాదిగ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హత్యలను ఒకే దృష్టితో చూడకుండా, కులాన్ని బట్టి న్యాయం చేస్తూ దళితుల పట్ల వివక్ష చూపుతుందని ఆరోపించారు. టీఎం రమేష్ మాదిగ కుటుంబానికి కూడా అగ్రకులాలకు ఇచ్చినట్టే తక్షణమే కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, ఐదు ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. నిందితులను కఠినంగా శిక్షించేందుకు తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని కోరారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

లాడ్జిలో యువకుడు ఆత్మహత్య

ఇటీవల హైదరాబాద్‌లో ప్రేమికురాలి ఆత్మహత్య

యువకుడిపై జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు

ఆత్మహత్యకు పాల్పడ్డ శ్యాంకుమార్

భీమునిపట్నం: విశాఖ జిల్లా భీమిలిలోని ఓ లాడ్జిలో శుక్రవారం సాయంత్రం యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విశాఖ కోటవీధికి చెందిన రాజాన శ్యాంకుమార్ (26) హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అక్కడ యువతితో ప్రేమ సంబంధం ఉన్నట్లు సమాచారం. వ్యక్తిగత కారణాలతో ఇటీవల ఆ యువతి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో హైదరాబాద్‌లోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో శ్యాంకుమార్‌పై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో అతను అక్కడి నుంచి వచ్చేసి రెండు రోజుల కిందట భీమిలి బ్రాహ్మణ వీధిలోని లాడ్జిలో గది తీసుకుని ఉంటున్నాడు. శుక్రవారం గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తమ్ముడు జోసెఫ్ ఇచ్చిన సమాచారంతో ఎస్ఐ ఎన్.గౌరి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువికా-2026కు దరఖాస్తుల ఆహ్వానం



సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) పాఠశాల విద్యార్థుల కోసం ఏటా నిర్వహిస్తున్న యంగ్ సైంటిస్టు ప్రోగ్రాం-2026 (యువికా-2026)కు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. దేశవ్యాప్తంగా 8, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులు అర్హులని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈనెల 27 నుంచి మార్చి 31 వరకూ దరఖాస్తులు చేసుకోవచ్చు. ఏప్రిల్ 13న మొదటి జాబితా, 20న రెండో జాబితా విడుదల చేస్తారు. మే 11 నుంచి 22 వరకూ యువికా-2026 ప్రోగ్రాంకు హాజరయ్యే విద్యార్థులకు అంతరిక్ష - సాంకేతిక పరిజ్ఞానం మీద అవగాహన సదస్సులు, క్విజ్ పోటీలు నిర్వహిస్తారు.

కూటమి ప్రభుత్వంలో గాడి తప్పిన పాలన

- రాష్ట్రప్రజలు కష్టాల్లో ఉంటే పాలకులు గాల్లో విహరిస్తున్నారు
- సంక్షేమం ఊసే లేని కూటమి ప్రభుత్వ బడ్జెట్
- సంస్కరణలకు ఆద్యుడు వైఎస్ జగన్
- విధ్వంసానికి మారుపేరు చంద్రబాబు
- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకరరావు

సాక్షి,అమరావతి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన పూర్తిగా గాడి తప్పిందని, ప్రజల కష్టాలను పట్టించుకోకుండా ప్రభుత్వ పెద్దలు గాల్లో విహరిస్తున్నారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకరరావు ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైఎస్ జగన్ గురువారం తన ప్రెస్‌మీట్‌లో ఆధారాలతో చూపించిన లెక్కలకు సమాధానం చెప్పే దమ్ము ప్రభుత్వానికి ఉందా? అని నిలదీశారు. ఆ ప్రెస్‌మీట్‌ను ప్రతి ఒక్కరూ వీక్షించి, వాస్తవాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జగన్ ప్రజల కోసం సంస్కరణలు చేపడితే.. చంద్రబాబు మాత్రం అవినీతిపై ప్రశ్నిస్తున్న ప్రతి గొంతును నొక్కుతూ 'విధ్వంసకర పాలన' సాగిస్తున్నారని తేల్చి చెప్పారు. ప్రశ్నించిన వారిని అరెస్టు చేయడం, జైళ్లకు పంపడం తప్ప ఈ ప్రభుత్వానికి మరేమీ చేతకావడం లేదని మండిపడ్డారు. కానీ ప్రతి వారాంతం పాలకులు స్పెషల్ ఫ్లైట్లు, హెలికాప్టర్లలో విహరిస్తూ ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సంస్కరణలకు ఆద్యుడు వైఎస్ జగన్

'వైఎస్ జగన్ హయాంలో రైతులకు గిట్టుబాటు ధర మాత్రమే కాకుండా.. వారు ఇబ్బందులలో ఉంటే నష్టపోకుండా ఉండడానికి ఆర్బీకేలు ఏర్పాటు చేశారు. అదే విధంగా పేదింటి పిల్లలు ప్రపంచాన్ని ఏలడానికి అవసరమైన సంస్కరణలు విద్యావ్యవస్థలో తీసుకొచ్చారు. ప్రభుత్వ స్కూళ్లను నాడు-నేడు ద్వారా అద్భుతంగా తీర్చిదిద్దారు. రాష్ట్రంలో మహిళా సాధికారిత కోసం వారిపేరు మీద ఇళ్లపట్టాలతో పాటు అనేక సంక్షేమపథకాలు తీసుకొచ్చారు. గ్రామాల్లో మహిళలు చెబుతున్నారు.. మేం కూటమికి ఓట్లేయలేదు.. వాళ్లే వేసుకున్నారు అని. పరకాల ప్రభాకర్ వైర్‌కు రాసిన వ్యాసం, ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూల్లో కూడా పలు అనుమానాలు వ్యక్తం చేశారు' అని చెప్పారు.

బిల్‌గేట్స్‌ను ఎందుకు తెచ్చారు ?

'చంద్రబాబు ఆయనిచ్చిన హామీల అమలు గురించి అడిగిన ప్రతిసారీ విధ్వంసాన్నే ఎంచుకున్నారు. ప్రశ్నించిన ప్రతి గొంతును అరెస్టు చేసి జైళ్లకు పంపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక హాస్టళ్లలో ఉంటున్న 900 మంది పిల్లలు అనారోగ్యం పాలయ్యారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. పసిపిల్లలపై లైంగిక అకృత్యాలకు పాల్పడిన బిల్‌గేట్స్ లాంటి వ్యక్తిని ఎందుకు తీసుకొచ్చారు? రాష్ట్రం అధోగతి పాలవడానికి చంద్రబాబు వైఖరే కారణం' అని జూపూడి విమర్శించారు.

ఇద్దరు క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల అరెస్ట్

బ్యాంకు ఖాతాల్లోని రూ.1.64 కోట్లు సీజ్

రూ.34.65 లక్షల నగదు, రెండు కత్తులు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న నగదు, వస్తువులు పరిశీలిస్తున్న ఎస్పీ, ఏఎస్పీ

నెల్లూరు (క్రైమ్): ఆన్‌లైన్ యాప్‌లలో ఇన్వెస్ట్ చేస్తే అధికలాభాలు వస్తాయని నమ్మించి మోసగించారని అందిన ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇద్దరు బెట్టింగ్ నిర్వాహకులను అరెస్ట్ చేశారు. తీగ లాగితే డొంక కదిలిన చందాన క్రికెట్ బెట్టింగ్ వెలుగులోకి వచ్చింది. ఎస్పీ అజిత వేజెండ్ల శుక్రవారం వివరాలు వెల్లడించారు. నెల్లూరు ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ఓ వ్యాపారికి బుచ్చిరెడ్డిపాళెం రామకృష్ణానగర్‌కు చెందిన కె.వేణుగోపాల్‌తో పరిచయమైంది. ఆయన ఆన్‌లైన్ యాప్‌లలో ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని నమ్మించి ఓ ఫోన్ నంబర్ ఇచ్చాడు. అతని మాటలు నమ్మిన వ్యాపారి పలుమార్లు ఆ యాప్‌లో రూ.53 లక్షలు డిపాజిట్ చేశారు. రోజులు గడుస్తున్నా ఆదాయం రాకపోవడంతో వేణుగోపాల్‌ను బాధితుడు సంప్రదించగా కాలయాపన చేయడంతోపాటు ఇటీవల బెదిరించాడు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్ కె.సాంబశివరావు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. గురువారం రాత్రి బుచ్చిరెడ్డిపాళెంలోని ఇంటిపై దాడి చేసి వేణుతోపాటు అక్కడే ఉన్న బి.వెంకటరమణను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా క్రికెట్ బెట్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడు వేణుగోపాల్ అదే ప్రాంతానికి చెందిన మరో ఇద్దరు కలిసి రాధే ఎక్స్ఛేంజ్ యాప్ (ఆర్777) ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు, వెంకటరమణ బెట్టింగ్ తాలుకు నగదును తీసుకుని జూదరులకు ఇస్తున్నట్లు వెల్లడైంది. ఎవరైనా బెట్టింగ్ విషయంలో గొడవ చేస్తే కత్తులతో చంపుతామని నిందితులు బెదిరిస్తున్నట్లు తెలిసింది. వ్యాపారికి చెందిన నగదును సైతం నిందితులు బెట్టింగ్‌లో పెట్టినట్లు దర్యాప్తులో తేలింది. దీంతో పోలీసులు వేణుగోపాల్, వెంకటరమణను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.34,65,800 నగదు, ల్యాప్‌టాప్, టీవీ, 13 మొబైల్స్, రెండు కత్తులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల బ్యాంకు ఖాతాల్లోని రూ.1,64,74,600.60 నగదును సీజ్ చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎస్పీ వెల్లడించారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, నగర ఏఎస్పీ దీక్ష పాల్గొన్నారు.

ఈ ప్రపంచము నందు ఏయే వస్తువులున్నవో ఆ వస్తువులన్నియు పరమాత్మచే ఆవరింపబడియున్నవి. అనగా ఒక్కో దానియందును అతడున్నాడు. అతడు లేనిది యేదియు లేదు.
– ఈశావాస్యోపనిషత్తు

సాక్షి
శనివారం, 21 ఫిబ్రవరి 2026

ఇరాన్‌పై కయ్యానికి సై

గాజా ఇంకా తల్లడిల్లుతూనే ఉంది. ఉక్రెయిన్ వాసులు ఎప్పుడేమి ఉపద్రవం ముంచుకొస్తుందో తెలియక భయం భయంగా బతుకీడుస్తున్నారు. ఇవి సద్దుమణగకుండానే ఇరాన్‌పై సైనిక దురాక్రమణకు దిగి పశ్చిమాసియాలో మరో యుద్ధక్షేత్రాన్ని తెరవాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తహతహలాడుతున్నారు. మరో పదిరోజుల్లో యుద్ధం తప్పదని బెదిరిస్తున్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద విమాన వాహక నౌక యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్‌ను పశ్చిమాసియా దిశగా తరలిస్తున్నారు. ఇది 75 యుద్ధ విమానాలతో, అయిదువేలమంది బలగాలతో మధ్యశ్రేణి క్షిపణుల్ని ప్రయోగించటానికి అనువుగా ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే అరేబియా సముద్ర జలాల్లోని ఒమన్ తీరంలో మరో నౌక యూఎస్ఎస్ అబ్రహాం లింకన్ ఇరాన్ వైపు క్షిపణులు గురిపెట్టి సిద్ధంగా ఉంది. అమెరికాను ప్రతిఘటించటానికి ఆర్నెల్ల నుంచే ఇరాన్ సన్నాహాలు చేసుకుంటోంది. ఈ యుద్ధం దీర్ఘకాలంగా సాగటానికి అంచెలంచెల వ్యూహాన్ని సిద్ధం చేసి ఉంచింది.

ప్రపంచం దీన్నంతటినీ మౌనంగా వీక్షిస్తూ ఉండగలదా? ఇది అమెరికా సొంత వ్యవహారం కాదు. యుద్ధం వల్ల నష్టపడేది కేవలం ఇరాన్ ఒక్కటే కాదు. యుద్ధానికి అమెరికా చెబుతున్న కారణాలు హాస్యాస్పదంగా ఉన్నాయి. ఇరాన్ దగ్గర అణ్వాయుధానికి తోడ్పడే శుద్ధి చేసిన యురేనియం నిల్వలు పుష్కలంగా ఉన్నాయన్నది అందులో ఒకటి. ఇది ప్రపంచ శాంతికి ముప్పు తెస్తుందని అమెరికా వాదన. ఇజ్రాయెల్ దగ్గర అమెరికా మోహరించిన అణ్వాయుధాలున్నాయి. అది ఇరుగు పొరుగు దేశాలపై కోరుకున్నప్పుడల్లా దాడులు చేస్తోంది. గాజాను వల్లకాడు చేసింది చాలక, అక్కడి వార్తలు బయటి ప్రపంచానికి తెలియకుండా వందల సంఖ్యలో పాత్రికేయులను హతమార్చింది. అందుకే అక్కడేం జరుగుతున్నదో ప్రస్తుతం తెలియటం లేదు. ఇరాన్ వల్ల కనీసం గత పదేళ్లుగా పశ్చిమాసియాలోని ఏయే దేశాలకు ముప్పు వాటిల్లిందో, అదే కాలంలో ఇజ్రాయెల్ ఏమేం చేసిందో అమెరికా వెల్లడించాలి. ఇక మానవ హక్కుల ఉల్లంఘన సాకు అర్థరహితమైంది. తాను అక్రమ వలసదారుల పేరిట నిత్యం మానవ హక్కులను ఉల్లంఘిస్తూ, వేరెవరో ఆ పని చేస్తున్నారనే నైతిక హక్కు ఎక్కడిది? తన చెప్పుచేతల్లోని సౌదీ, యూఏఈ, ఖతార్ వంటి దేశాల మాటేమిటి? అక్కడ ప్రజాస్వామిక వ్యవస్థలు ఉనికిలో ఉన్నాయా? ఆ సంగతలా ఉంచి ఆ సాకుతో జోక్యం చేసుకోవటానికి అమెరికాకున్న అధికారం ఎక్కడిది? ఇరాన్ ప్రజలు యాభయ్యేళ్ల క్రితమే మహ్మద్ రెజాపెహ్లావీ వంటి నియంతను కూలదోసిన చరిత్ర గలవారు. ప్రస్తుత ఖమేనీ పైనా తిరగబడగల సత్తా ఉన్నవారు.

జెనీవాలో ఒకపక్క ఒప్పందం కోసం ఇరాన్‌తో చర్చలు సాగిస్తూ బలగాల మోహరింపు నీతిమాలినతనం. అలా చేస్తే పాదాక్రాంతమవుతుందని ట్రంప్ భ్రమపడుతున్నారు. నిత్యం యుద్ధాల్లో, ఆంక్షల్లో బతుకీడుస్తున్న ఇరాన్ కొత్తగా భయపడేదేమీ ఉండదు. గత ఏడాది 12 రోజుల యుద్ధంలో తేటతెల్లమైంది ఇదే. చివరకు అమెరికాయే కాల్పుల విరమణకు సిద్ధపడాల్సి వచ్చింది. యుద్ధమంటూ జరిగితే, అది దీర్ఘకాలం కొనసాగేలా ఇరాన్ చూస్తే ఇజ్రాయెల్ సహా అమెరికా మిత్రదేశాల ఆర్థిక వ్యవస్థలు కోలుకోలేని విధంగా దెబ్బతింటాయి. హోర్ముజ్ జలసంధి మూతపడితే బ్యారెల్ చమురు ధర ఒక్కసారిగా 80 డాలర్ల నుంచి దాదాపు 200 డాలర్లకు చేరువై, ప్రపంచ దేశాలన్నీ అధిక ధరలతో సతమతమవుతాయి. చమురు ఉత్పత్తులపై ఆధారపడే ప్లాస్టిక్, ఎరువులు, ఫార్మా రంగాల ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడుతుంది. వాటి ధరలు ఆకాశాన్నంటుతాయి. స్టాక్ మార్కెట్ల పతనం సరేసరి.

ఇరాన్‌పై దాడులకు తన సైనిక స్థావరం వాడుకోవద్దని బ్రిటన్ చెప్పింది. గల్ఫ్ దేశాలు, వేరే దేశాలు సైతం ఆ మాటే చెప్పాలి. రష్యా, చైనాలు సైతం ఇరాన్‌కు అనుకూలంగా ఈ వివాదంలోకి దిగితే ముమ్ముందు ఇది ప్రపంచయుద్ధంగా మారే ప్రమాదం కూడా లేకపోలేదు. అందుకే అమెరికా ప్రతినిధుల సభ మౌనం వహించకూడదు. దాని అనుమతి లేనిదే ట్రంప్ అడుగు ముందుకేయలేరు గనుక ఇది చాలా అవసరం. కాగల కార్యం ట్రంప్ నెరవేరుస్తారని కలగంటున్న డెమాక్రాట్లు మౌనం వీడకపోతే చరిత్ర క్షమించదు.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, **తిథి:** శు.చవితి ప.2.04 వరకు తదుపరి పంచమి, **నక్షత్రం:** రేవతి రా.8.21 వరకు తదుపరి అశ్విని, **వర్జ్యం:** ఉ.8.50 నుండి 10.22 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.6.34 నుండి 8.07 వరకు, **అమృత ఘడియలు:** సా.5.56 నుండి 7.30 వరకు.

సూర్యోదయం: 6.29
సూర్యాస్తమయం: 5.59
రాహుకాలం: ఉ.9.00 నుండి 10.30 వరకు
యమగండం: ప.1.30 నుండి 3.00 వరకు

సోషల్ టాక్

'మౌన' హింస

మైనారిటీలపై హింసను చూస్తూ మెజారిటీలు నిశ్శబ్దం వహిస్తే, హింసను శాశ్వతం చేసినట్లే! నిశ్శబ్ద ప్రేక్షకురాలిగా ఉండీ ఉండీ నేను అలసిపోయాను. ఏదైనా చేయకపోతే నేనూ సమస్యలో ఒక భాగం అవుతానని గ్రహించాను. హింసపై మీరూ మౌనం వీడండి.

– సృష్టి భక్షి, సామాజిక కార్యకర్త

యాత్ర

నేనెప్పుడూ ఒక చోట ఉండిపోను. ఏదో ఒక దాంట్లో చేరిపోను. ఒక కొత్త కంపెనీని నిర్మించటంలో సహాయ పడటం నాకు ఉత్తేజాన్ని ఇస్తుంది. కెరీర్‌ను మనం కనీసం ఓ చిన్న సైజు సాహస యాత్రగానైనా సాగించటంలో ఉండే ఆత్మసంతృప్తి సాటి లేనిది.

– డెన్నిస్ వుడ్‌సైడ్, సీఈవో, 'ఫ్రెష్ వర్క్స్'

స్వేచ్ఛ

స్వేచ్ఛ అంటే ఎవరి అనుమతి కోసమూ వేచి ఉండాల్సిన పని లేకపోవటం! ఇంటినీ, ఇంట్లోవారి కలల్నీ ఒకేసారి నడిపించే స్త్రీలో నిశ్శబ్ద శక్తి ఉంటుంది. నిర్బంధ ప్రపంచంలో మనుగడ సాగించటం ధైర్యం మాత్రమే కాదు, స్వేచ్ఛ కూడా!

– ఇందిరా డాంగీ, రచయిత్రి

అనుభవం

విజయం అనుభవం నుంచి వస్తుంది. అనుభవం చెడు అనుభవం నుండి వస్తుంది. ఒకటి గుర్తుంచుకోండి. మీకు ఓటమి భయం లేకపోతే మిమ్మల్ని ఎవరూ ఓడించలేరు. మీరు విఫలం కావచ్చు. కానీ చేతులు ఎత్తేయనంత వరకు మీరు విఫలం అయినట్లు కాదు!

– సందీప్ మాహేశ్వరి, మోటివేషనల్ స్పీకర్

ఐదేళ్లు



ఇరవై ఏళ్ల వయసులో ఉన్న వారి ఆశకు, నిరాశకు మధ్య ఐదేళ్ల వ్యవధి ఉంటుంది. ఈ ఐదు సంవత్సరాలలో ఒక యువకుడికి లేదా యువతికి ఉద్యోగం దొరకపోతే సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఇచ్చే శక్తిని వారు కోల్పోవటం మొదలవుతుంది. ఆ సమయంలోనే ధైర్యం అవసరం.

– ఎం.జె. అక్బర్, జర్నలిస్ట్

దుప్పటి

సాహిత్యం అనేది ప్రియమైన వారు ఉపయోగించిన వస్త్రాల ముక్కలతో తయారు చేసిన దుప్పటి లాంటిది. అందుకే అది వెచ్చగా ఉంటుంది. మూఢనమ్మకాలను చేరనీయకుండా, మత తత్వపు సర్పాలను దూరనివ్వకుండా మానవాళిని కాపాడటమే ఈ దుప్పటి పరమార్థం.

– జయంత్ కైకిని, కన్నడ కవి

బాధ్యత నిండిన భవిత కోసం...

విశ్లేషణ

కైలాశ్ సత్యార్థి

కృత్రిమమేధ (ఏఐ) ప్రపంచాన్ని సమ్మోహపరుస్తోంది. దాని ప్రభావంతో మానవ జీవితంలోని ప్రతి పార్శ్వమూ రూపాంతరం చెందుతోంది. మానవాళికీ, అవనికీ మేలు చేకూర్చగల గొప్ప సామర్థ్యం దానికి ఉందనడంలో సందేహం లేదు. అయితే, అది చూపగల ప్రభావాల గురించే తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా చాలామంది ఉపాధి కోల్పోతారని, తప్పుడు సమాచారం పెరుగుతుందని చెబుతున్నారు. మానవాళికి ఏఐ గొప్ప మేలు చేసినదవుతుంది, లేదా భయంకరమైన శత్రువుగా పరిణమిస్తుందని నేను భావిస్తున్నాను. ఏఐకి మార్గదర్శక సూత్రాలు లేదా నియంత్రణలు తీసుకురావాలనే ప్రయత్నం ఊపందుకుంది. నేను 'కరుణాపూరిత ఏఐ' అనే కొత్త భావనను పరిచయం చేయాలనుకుంటున్నాను. ఇది దయా గుణంలో ఏఐకి దారి చూపుతుంది. దాని గురించి మరింత వివరించే ముందు ఇపుడు ఎదురవుతున్న కొన్ని తీవ్రమైన సవాళ్లు ఏమిటో చూద్దాం.



◆ తన మార్గాన్ని నిర్ణయించుకోవడంలో మెషీన్ మెదడు యుక్తితో, వేగంతో వ్యవహరిస్తుంది. ఏఐ వెనుక ఉండే మానవ మనస్తత్వం మారకపోతే ఎటువంటి నియంత్రణనైనా అది పక్కన పెట్టి ముందుకు వెళ్ళిపోగలదు.

ఏఐ విసురుతున్న సవాళ్లు

ఒకటి – భారీ ప్రయోజనాలు పణంగా ఉన్న రేసులో ఏఐ అత్యంత శక్తిమంతమైన ఆయుధంగా పరిణమించింది. ఏఐ తెచ్చిపెట్టగల లాభాలు, అధికారం కోసం కొద్దిపాటి దేశాల మధ్య, దిగ్గజాల వంటి టెక్ కంపెనీలు, ప్రైవేటు సంస్థల మధ్య పోటీ మొదలైంది. సంపన్న దేశాలు, అభివృద్ధిలో ఇంకా అఆలు కూడా నేర్చుకోని దేశాల మధ్య అంతరం ఎక్కువగా ఉంది. ఏఐపై గుత్తాధిపత్యం సంపాదించినవాళ్లు రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థలపైన కూడా అసాధారణమైన పట్టును ప్రదర్శించ గలుగుతారు.

రెండు – ఏఐ ఇక ఎంతమాత్రం సాంకేతిక సాధనం కాదు. అది తనకుతాను మార్గదర్శనం చేసుకుని, సొంతంగా నిర్ణయాలు తీసుకునే స్వయం ప్రతిపత్తిగల ఏజెంట్‌గా పరిణమిస్తోంది. ఇపుడున్న మానవ పరిజ్ఞానాన్ని ఆధారం చేసుకుని ఏఐ సిస్టంలు సిద్ధమవుతున్నాయి. వీటిలో పక్షపాతపూరిత చారిత్రక కథనాలు, భ్రమలు, విశ్వాసాలు, అభూత కల్పనలు, అసత్యాలు కూడా ఉన్నాయి. తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ఏఐ ఆటోమేటిక్‌గా సృష్టించగలదు. మోసపూరిత చర్యలకు వెసులుబాటు కల్పించగలదు. విభేదాలను, విద్వేషాలను రెచ్చగొట్టగలదు. హింసకు కూడా ప్రేరేపించగలదు. మానవ సంభాషణలను ఏఐ సిస్టంలు తిమ్మిని బమ్మి చేయగలవు. బ్యాంకులను వంచించడం, డీప్ ఫేక్ పోర్నోగ్రఫీ, ఆత్మహత్యలకు పాల్పడుతున్న యువతతో సహా ఏఐ సంబంధిత నేరాలు ఒక్కటొక్కటిగా వెలుగు చూస్తున్నాయి.

మూడు – సమాజంపై సైకలాజికల్ ప్రభావం. ముఖ్యంగా ఏఐపై ఎక్కువగా ఆధారపడుతూ వస్తున్న యువత దాని ప్రభావానికి లోనవుతున్నారు. భవిష్యత్తులో వచ్చే సూపర్ ఇంటెలిజెన్స్ ఊహించనలవికానిది. తల్లిదండ్రులు, టీచర్లు, సహాధ్యాయులతో నామమాత్రపు చనువు, లేదా అసలేమీ పట్టనట్లుగా పెరిగే తరాన్ని ఊహించుకోండి. ఏఐ ప్రాథమిక రూపంపై ఆధారపడిన సోషల్ మీడియా ఎలాంటి ప్రతికూల ప్రభావాలు చూపుతోందో ఇప్పటికే మనం గమనిస్తున్నాం. కౌమారంలో ఉన్న ప్రతి ఆరుగురిలో ఒకరు మానసిక వైకల్య సమస్యలతో బాధపడుతున్నారు. ఒంటరితనం, మనోవ్యథ, ఆందోళనతో వారు సతమతమవుతున్నారు.

నాలుగు – సహజంగానే మెషీన్ మెదడు మానవ మెదడు కన్నా చురుకుగా పనిచేస్తుంది. ఏఐ వల్ల లాభాలు ఉత్తేజపరచేవిగానూ, వినోదపరచేవిగానూ కనిపిస్తున్నప్పటికీ, ఎవరు ఎవరిని అంతిమంగా నియంత్రిస్తారనే తాత్త్విక ప్రశ్న తలెత్తుతోంది. సామాజిక వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ, న్యాయం, పరిపాలనను కాపాడే నిర్ణయాలు ఎవరివవుతాయి? భావోద్రేకాలు, స్పందించే గుణం ఉన్న మానవ మెదళ్ళవా, లేక ఇతరుల బాధలను, కష్టాలను కనిపెట్టగల జీవశాస్త్ర సామర్థ్యం కొరవడిన కలనగణితాలవా?

కరుణ ఆధారంగా...

నైతికత, నియంత్రణలు ముఖ్యమే. కానీ, వాటికి పరిమితులున్నాయి. వాటిని సృష్టించేది, పర్యవేక్షించేది మనుషులే కదా! తన మార్గాన్ని నిర్ణయించుకోవడంలో మెషీన్ మెదడు యుక్తితో, వేగంతో వ్యవహరిస్తుంది. ఏఐ వెనుక ఉండే మానవ మనస్తత్వం మారకపోతే ఎటువంటి నియంత్రణనైనా అది పక్కన పెట్టి ముందుకు వెళ్ళిపోగలదు. కనుక, ఏఐ దిక్సూచి కరుణను ఆధారం చేసుకున్నదిగా ఉండాలి. కరుణను నేనొక విలువగానో, సద్గుణంగానో, బలహీనమైన మనస్కుల నుంచి వ్యక్తమయ్యేదిగానో, లేదా నైతిక నైరూప్య ఆలోచనగానో చెప్పడం లేదు. ఇతరుల బాధను చూసి అలాంటి కష్టం తనకూ రావచ్చుననే జ్ఞానంతో, ఎదుటి వ్యక్తిని దాన్నుంచి బయటపడేయడానికి కార్యాచరణకు దిగాలని ప్రోత్సహించే శక్తిగా చూస్తున్నాను. న్యాయం, సమానత్వం, శాంతి, స్వావలంబనను ఏర్పరచడానికి అటువంటి చోదక శక్తి అత్యవసరం.

మనసు లోపల ఉండే ఆర్ద్రతను కనిపెట్టవచ్చు. వ్యక్తులు, సంస్థలలో దానిని పెంపొందించవచ్చు. దీని నిమిత్తం మేమొక శాస్త్రీయ చట్రాన్ని అభివృద్ధి చేశాం. దానిని 'సత్యార్థి కంప్యాషన్ కోషియంట్'గా పిలుస్తున్నారు. యుక్తితోనే కాకుండా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించగల భవిష్యత్తుకు అది తోడ్పడగలదు. అందరూ పంచుకోవలసిన విలువలు, సంపద, బాధ్యత, జవాబు దారీతనంతో కూడిన ప్రపంచాన్ని అది స్వప్నిస్తోంది.

ఏఐని సృజించే, అమలుపరచే, దాన్నుంచి లబ్ధి పొందేవారిలో మనం దయా గుణాన్ని ప్రోత్సహించాలి. కరుణలో చైతన్యం, అనుసంధానమవడం, స్పందించడం, కార్యాచరణకు దిగడమనే నాలుగు కీలక కోణాలున్నాయి. మానవ, జీవావరణ సవాళ్ళను ఎదుర్కొనేందుకు ఆ నాలుగింటి గురించి ఏఐ అభివృద్ధిలో చొప్పించాలి. తొలుతటి ఆలోచన నుంచి తుది ఉత్పత్తి వరకు ఆ అంశాలను సమైక్యపరచాలి. సమస్య నిర్వచనం, వ్యూహం, డేటా సేకరణ, ఇంజనీరింగ్, మోడల్ డెవలప్‌మెంట్, మదింపు, పరీక్ష, డిప్లాయ్‌మెంట్, ఇంటెగ్రేషన్, నిర్వహణ... ఇలా అన్నింటిలోనూ ఆ నాలుగూ మమేకమవ్వాలి. ఈ విధానం కంప్యాషనేట్ ఏఐ అభివృద్ధికి దారి తీస్తుంది.

టెక్ కంపెనీలు, ఇన్వెస్టర్లు, ప్రభుత్వాలతో సహా ఈ విభాగంలో పాత్రధారులైన అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి తీరాలి. ఉమ్మడి శ్రేయస్సును ప్రాధాన్యంగా ఎంచుకోవాలి. ఋగ్వేదం 'సంగచ్ఛధ్వం, సంవదధ్వమ్, సం వో మనాంసి జానతామ్' అంటుంది. మనందరం కలిసి నడుద్దాం. ఉమ్మడి భాషను మాట్లాడుకుందాం. అందరి క్షేమం కోసం అందరం పంచుకునే విధంగా సమష్టిగా విజ్ఞానాన్ని సృష్టించుకుందాం అని దాని అర్థం.

వ్యాసకర్త నోబెల్ బహుమతి గ్రహీత

చీకటి రోజుల చేదు జ్ఞాపకాలు

వ్యూ పాయింట్:

పాడ్‌కాస్ట్: వైల్డ్ కార్డ్ విత్ రేచల్ మార్టిన్

అతిథి: మెలిందా ఫ్రెంచ్ (గేట్స్), బిల్ గేట్స్ మాజీ సతీమణి

హోస్ట్: రేచల్ మార్టిన్, సీనియర్ జర్నలిస్ట్, నేషనల్ పబ్లిక్ రేడియో

వివాహేతర సంబంధాల కోసం బిల్ గేట్స్, పేరు మోసిన లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్ సహాయం కోరేవారని 'యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్' తాజా విడతగా విడుదల చేసిన 'ఫైల్స్'లో వెల్లడైన నేపథ్యంలో, గేట్స్ మాజీ సతీమణి మెలిండా ఫ్రెంచ్‌తో ఎన్.పి.ఆర్. జర్నలిస్టు రేచల్ మార్టిన్ సంభాషించారు. గతాన్ని మరిచి ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నానని మెలిందా అన్నారు. ఎప్‌స్టీన్ బాధిత బాలికలకు న్యాయం జరగాలని కోరుకున్నారు.

మళ్లీ మళ్లీ అదే 'మురికి'లోకి!

''నేను నిజాయతీగా చెబుతున్నాను. ఈ ఫైల్లు (ఎప్‌స్టీన్ ఫైల్స్) మరికొన్ని విడుదలయ్యాయన్న వార్త విన్నప్పుడల్లా, అది నన్ను వ్యక్తిగతంగా తీవ్రమైన కలతకు గురి చేస్తోంది. అది నాకు కేవలం ఒక 'వార్త' మాత్రమే కాదు, నా జీవితంలోని అత్యంత చీకటి రోజులను గుర్తు చేసే ఒక చేదు అనుభవం. ప్రైవేటు సంభాషణల గురించి ఇప్పుడు వెలుగులోకి వస్తున్న ఈ ఆందోళనకరమైన ఆరోపణలు... నా వైవాహిక జీవితంలోని అత్యంత బాధాకరమైన క్షణాలను మళ్లీ నా కళ్ల ముందు ఉంచుతున్నాయి. ఇప్పుడిప్పుడే నేను ప్రశాంతమైన జీవితాన్ని అలవాటు చేసుకుంటున్న తరుణంలో, మళ్లీ అదే 'మురికి'లో నడవాల్సి రావడం భారంగా అనిపిస్తోంది.

సమాధానం ఆయనే చెప్పాలి!

''ఈ మురికిలోని దుర్భరమైన విషయం ఏమిటంటే,

మెలిందా

రేచల్ మార్టిన్

నాకు సంబంధం లేని వాటి గురించి వివరణ ఇవ్వవలసి రావటం! ఆ ప్రైవేటు సంభాషణల్లో లేదా సర్కిల్స్‌లో అసలు ఏం జరిగిందో నాకు కొంచెం కూడా తెలియదు. నా మాజీ భర్త మాత్రమే ఆ ప్రశ్నలకు బాధ్యత వహించాలి. ఆ ఆరోపణలకు, ఆ ప్రవర్తనకు సమాధానం చెప్పాల్సింది ఆయనే తప్ప నేను కాదు. వేరొకరి పాపాలను, లేదా భారాన్ని నా భుజాన మోయడం ఇక చాలనిపించే స్థితికి నేను చేరుకున్నాను.

వాళ్లది... నా కూతుళ్ల వయసు!

''నా మనోభావాల గురించి మీరు అడిగినప్పుడు, నా మనసులో పదే పదే మెదిలిన భావన... 'బాధ'. అది కేవలం బాధ మాత్రమే కాదు, మీరు నమ్మలేనంతటి లోతైన వేదన. నా భర్తకు సంబంధం ఉండటాన్ని (ఎప్‌స్టీన్‌తో) పక్కనపెడితే, ఎప్‌స్టీన్ వలలో చిక్కుకున్న ఆ బాలికలు అనుభవించిన నరకాన్ని చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. ఆ వయసులో ఉన్న నా కుమార్తెలు నా ఆలోచనల్లోకి వస్తున్నారు. ఏ అమ్మాయి కూడా అటువంటి పరిస్థితుల్లో ఉండకూడదు.

కలిసి నిర్మించుకున్న సౌధం

''ఈ ఫైళ్ల గురించి ఇప్పుడు వింటుంటే, నేను తీసుకున్న నిర్ణయం (భర్తతో విడిపోవటం) సరైనదేనని స్పష్టమవుతోంది. నిజానికి నేను వైవాహిక బంధం నుండి విడిపోవాలని కోరుకోలేదు. కానీ, అలా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. కాలక్రమేణా, అది మేము కలిసి నిర్మించుకున్న సౌధాన్ని పునాదులతో సహా వీడిపోవటమేనని అర్థం చేసుకున్నాను. నా ఆత్మగౌరవాన్ని, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆ బంధాన్ని తెంచుకోవడం అనివార్యం అయింది. నేను ఎంచుకున్న మార్గం – ఆ వాతావరణానికి దూరంగా వెళ్లడం! నా మానసిక మనుగడ కోసం నేను తీసుకోగలిగిన ఏకైక మార్గం అదే అని ఈ ఫైల్స్ పదే పదే నిరూపిస్తున్నాయి.

బాధను దిగమింగుకున్నా!

''ఈ వాస్తవాలు ఇంత భారంగా ఉన్నప్పటికీ, నేను ఒకటి మాత్రం స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. ఈరోజు నా జీవితంలో నేను ప్రశాంతమైన స్థితిలో ఉన్నాను. మళ్లీ సంతోషాన్ని వెతుక్కోవడం కోసం నేను ఉద్దేశపూర్వకంగానే బాధను దిగమింగాను. ప్రస్తుతం సమాజంలో ఒక ప్రక్షాళన జరుగుతోంది. అది గందరగోళంగా, బాధాకరంగా ఉన్నప్పటికీ, అది అవసరం కూడా! నా విషయానికొస్తే, నేను దాని నుండి ముందుకు సాగిపోయాను. నేను ఆ 'మకిలి' నుండి బయటపడ్డాను. బాధితులకు న్యాయం జరగాలని కోరుకుంటున్నాను.

❑ ఎడిటోరియల్ టీమ్

మాతృభాష మానవ హక్కు

ఇన్ బాక్స్

మాతృభాష అనేది కేవలం మాట్లాడుకునే సాధనం కాదు – అది మన అస్తిత్వానికి పునాది, సంస్కృతికి ప్రాణవాయువు. మాతృభాష ప్రశ్న ఎప్పుడూ వ్యక్తిగత భావోద్వేగాల వరకు మాత్రమే పరిమితం కాదు. అది మానవ హక్కుల ప్రశ్న. అదే సత్యాన్ని ప్రపంచానికి గుర్తు చేయడానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ఈ దినోత్సవం వెనుక ఉన్న చరిత్ర... భాష కోసం చెల్లించిన నెత్తుటి మూల్యాన్ని గుర్తు చేస్తుంది. 1952లో తూర్పు పాకిస్తాన్‌లో బెంగాలీ భాషకు అధికారిక గుర్తింపు కోరుతూ విద్యార్థులు ఉద్యమించి ప్రాణత్యాగం చేశారు. ఆ సంఘటన భాషా స్వేచ్ఛకు చిహ్నంగా నిలిచింది. అదే నేపథ్యంతో యునెస్కో 1999లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రకటించింది.

మానవ అభివృద్ధి ప్రయాణంలో అనేక భాషలు నిశ్శబ్దంగా అంతరించిపోతున్నాయి. వేలాది భాషలు ఉన్న ప్రపంచంలో కొద్ది భాషలే అధికార వ్యవస్థలను నియంత్రిస్తున్నాయి. విద్య, పరిపాలన, ఉపాధి రంగాల్లో ఆధిపత్య భాషల ప్రభావం పెరిగి, మాతృభాషలు తమ ప్రాభవాలను కోల్పోతున్నాయి. ఫలితంగా భాష ఆధారంగా అసమానతలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సంబరంగా కాకుండా ఒక హెచ్చరికగా నిలుస్తోంది. బహుభాషా వాదం, సమగ్ర విద్య, సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ఈ సంవత్సరం థీమ్ తాలూకు కేంద్ర భావన. అభివృద్ధి అనేది ఒకే భాష చుట్టూ తిరిగే ప్రక్రియ కాదని, భిన్న భాషలు సమాన గౌరవంతో సహ జీవనం చేసినప్పుడే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని ఈ థీమ్ స్పష్టం చేస్తోంది. ముఖ్యంగా విద్యారంగంలో మాతృభాష పాత్రను తిరిగి ఆలోచించా ల్సిన అవసరం ఉందని ఈ ఏటి థీమ్ సూచిస్తోంది.

తెలుగు సమాజానికి ఈ సందర్భం తీవ్రమైన ఆత్మపరిశీలనకు దారి తీస్తుంది. వేల సంవత్సరాల సాహిత్య సంప్రదాయం, పద్యకావ్యాల వైభవం, ఆధునిక సృజనాత్మక రచనల పరంపర కలిగిన భాష తెలుగు. అయినా నేటి పరిస్థితుల్లో తెలుగు మాధ్యమం పట్ల నిర్లక్ష్యం పెరుగుతోంది. ఆంగ్ల భాషే భవిష్యత్తు అనే అపోహతో మాతృభాషను తక్కువగా చూడటం జరుగుతోంది. ఇళ్లలో పిల్లలతో తెలుగులో మాట్లాడేందుకు కూడా వెనుకాడే పరిస్థితి ఏర్పడింది. ఇది భాషకు మాత్రమే కాదు, భావజాలానికి కూడా ముప్పుగా మారుతోంది. మాతృభాష అనేది గతానికి చెందిన జ్ఞాపకం కాదు, భవిష్యత్తును నిర్మించే సాధనం. భాషలు బతికితేనే సంస్కృతులు బతుకుతాయి. సంస్కృతులు బతికితేనే మానవత్వం నిలుస్తుంది. భాషల వైవిధ్యంలో ఐక్యతే నిజమైన బలం అని గుర్తు చేస్తోంది ఈ ఏటి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం.

– మర్రాపు వసుంధరా దేవి । టీచర్, రాజాం

ఆలస్యమే అమృతం!

డేటా పాయింట్

పెళ్లి కంటే కెరీర్‌లో స్థిరపడటమే ముఖ్యమని భారతీయ స్త్రీ పురుషులు భావిస్తున్నారు. అందుకే ఒకప్పుడు 27 ఏళ్లుగా ఉన్న సగటు వివాహ వయసు ఇప్పుడు 29 ఏళ్లకు చేరుకుందని వివాహ వేదిక 'జీవన్‌సాథీ' నిర్వహించిన 'ద బిగ్ షిఫ్ట్: హౌ ఇండియా ఈజ్ రీరైటింగ్ ద రూల్స్ ఆఫ్ పార్ట్‌నర్ సెర్చ్'లో వెల్లడైంది. 2016 నుంచి 2025 వరకు ఒక దశాబ్దంలో వచ్చిన ధోరణులను పరిశీలించి, రెండో వివాహానికి సుముఖంగా ఉన్నవారి సంఖ్య కూడా పెరుగుతోందని తెలిపింది.

వివాహ సగటు వయసు	పునర్వివాహానికి సిద్ధంగా ఉన్నవారు
2016 - 27 ఏళ్లు	2016 - 11 శాతం
2025 - 29 ఏళ్లు	2025 - 16 శాతం

దేవతలకు ప్రియుడు

జ్యోతిర్మయం

శరతల్పగతుడై ఉత్తరాయణ పుణ్యకాలం కోసం ఎదురు చూస్తున్న భీష్ముడికి, శరతల్పం వలన కలిగే బాధ లేకుండా చేసి సౌఖ్యాన్నిచ్చాడు శ్రీకృష్ణుడు. ధర్మరాజు తన తమ్ముళ్ళు, ద్రౌపది తోడు రాగా భీష్ముడి చెంత చేరి రాజ్యపాలనం గురించి, ధర్మవర్తనం గురించి తన సందేహాలను అడుగగా, ఆ సందేహాలను తీర్చసాగాడు భీష్ముడు. 'ఈ లోకంలో ధనవంతులు, ధనం లేనివారు అనే రెండు రకాల మనుషులు కనపడతారు. వీరిలో ఎవరు ఎక్కువ సుఖాన్ని అనుభవిస్తారు?' అని అడిగాడు ధర్మరాజు. ఆ ప్రశ్నకు భీష్ముడు 'డబ్బు కలిగి ఉండటం, డబ్బు లేకుండటం అనే రెండు లక్షణాలను త్రాసులో రెండు వైపులా పెట్టి తూస్తే, త్రాసు ముల్లు డబ్బు లేకపోవడం వైపునకే మొగ్గు చూపుతుంది. ధనవంతుడు తన డబ్బుకు, సంపదకు దొంగల వలన, తన అజాగ్రత్త వలన, మరేదైనా కారణం చేతనైనా హాని కలుగుతుందేమో అన్న భయంతో ఉంటాడు. డబ్బు కారణంగా ఒక్కొక్క సందర్భంలో కోపానికి లోనవుతాడు. లోభిగా మారతాడు. ఉన్న సంపదకు మరింత సంపదను జోడించాలనే ఆశ అతడిని స్థిరంగా ఉండనీయదు. ఇటువంటి స్థితి దుఃఖాన్ని కాక సుఖాన్ని ఇస్తుందా? నిర్ధనుడు ఎక్కడైనా సుఖంగానే ఉంటాడు. సుఖనిద్ర పోతాడు. అణకువతో మెలుగుతాడు. ఆ కారణం చేత అందరికీ ఇష్టుడవుతాడు. దేవతలకైనా నిర్ధనుడు ప్రియుడవుతాడు!' అని శమ్యాకుడు అనే శాంతి కాముకుడి మాటలను సమాధానంగా చెప్పి అతడు ఇంకా ఇలా అన్నాడని ఆంధ్రమహాభారతం, శాంతిపర్వం, చతుర్థాశ్వాసంలోని క్రింది పద్యం చెబుతుంది.

క. ధనవత్త్వము దుఃఖకరం / బని కని తత్కాంక్ష విడుచు నతని కధనతా
జనితాత్మాధీనత్వం / బనుపమ సౌఖ్యంబు సేయు నక్షీణముగన్. అధికంగా డబ్బు కలిగి ఉండటం దుఃఖానికి కారణమవుతుందని గ్రహించి, డబ్బు కోసం వెంపర్లాడే లక్షణాన్ని వదిలిపెట్టిన వ్యక్తి తన అధీనంలో తాను ఉంటాడు. ఈ ఆత్మాధీనత్వం అక్షీణమైన ఇహ పర సౌఖ్యానికి కారణమవుతుందని భీష్మ పితామహుడి వివరణ.

– భట్టు వెంకటరావు

క్లుప్తంగా...

గ్లోబల్ హెల్త్‌కేర్ డెస్టినేషన్‌గా భారత్

ఏఐఎంఎస్ఆర్ గ్రాడ్యుయేషన్ డేలో డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి

జ్యోతిప్రజ్వలన చేస్తున్న డా. ప్రతాప్ సి రెడ్డి

చిత్తూరు రూరల్ (కాణిపాకం): భారత్‌ను ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవల కేంద్రంగా తీర్చిదిద్దడమే అపోలో సంస్థ లక్ష్యమని అపోలో గ్రూప్ స్థాపకులు, చైర్మన్, డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి పేర్కొన్నారు. చిత్తూరులోని అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్)లో శుక్రవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే–2026 వేడుకలో ఆయన ప్రసంగించారు. వైద్య వృత్తి అత్యంత బాధ్యతతో కూడుకున్నదని, రోగుల పట్ల కరుణ, నిబద్ధతతో సేవలందించాలని యువ వైద్యులకు సూచించారు. అపోలో నుంచి ఏటా పెద్ద సంఖ్యలో నైపుణ్యవంతులైన వైద్యులు బయటకు రావడం గర్వకారణమన్నారు. అపోలో హాస్పిటల్స్‌ను ప్రపంచ స్థాయి వైద్య సంస్థగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. డా. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ చాన్సలర్ డా.పులాల చంద్రశేఖర్ మాట్లాడుతూ, వైద్యుల జీవితంలో క్లినికల్ నైపుణ్యం, కరుణతో కూడిన సేవా దక్పథం, నిరంతర అభ్యాసం కీలకమన్నారు.

ఆయేషా మీరా కేసు మూసివేత

- అంత్యక్రియల కోసం 27న తల్లిదండ్రులకు అవశేషాలు
- సీబీఐ కోర్టు ఆదేశాలు

ఆయేషా(ఫైల్)

విజయవాడ లీగల్: సంచలనం సృష్టించిన ఆయేషా మీరా హత్య కేసుకు సంబంధించి సీబీఐ అధికారులు దాఖలు చేసిన తుది నివేదికను పరిశీలించిన అనంతరం కేసును మూసివేస్తూ సీబీఐ కోర్టు న్యాయమూర్తి అన్నపూర్ణ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు ఆయేషా మీరా మృతదేహానికి రెండవసారి పోస్టుమార్టం నిర్వహించారు. గాంధీ ఆసుపత్రి వైద్యుల అభిప్రాయం తీసుకున్న అనంతరం ఆమె అవశేషాలను సీబీఐ కోర్టు ముందు ఉంచారు. తమ కుమార్తె అవశేషాలను అప్పగించాలని కోరుతూ ఆయేషా మీరా తల్లిదండ్రులు శంషాద్ బేగం, సయ్యద్ ఇక్బాల్ బాషా తమ న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ ద్వారా సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారించిన సీబీఐ కోర్టు తుది ఉత్తర్వులు జారీచేశారు. ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం బాధిత తల్లిదండ్రులు, సీబీఐ దర్యాప్తు అధికారి కోర్టు ముందు హాజరు కావాలని న్యాయమూర్తి ఆదేశించారు. కోర్టులో గుర్తింపు పంచనామా జరిపిన అనంతరం, అవశేషాలను ప్రాసిక్యూషన్ అవసరమైన భద్రత, తగిన వాహన సదుపాయం కల్పించి తల్లిదండ్రులతో పాటు వారి స్వస్థలమైన తెనాలికి పంపాలని కోర్టు సూచించింది. తెనాలిలోని శ్మశాన వాటికలో వారి మతాచారం ప్రకారం ఆయేషా మీరా అంత్యక్రియలు గౌరవప్రదంగా జరిగేలా సహకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ అంత్యక్రియల ప్రక్రియ మొత్తం సరైన పద్ధతిలో జరుగుతున్నట్లు రికార్డ్ చేయాలని కోర్టు స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ అధికారులు ఆ సమయంలో తప్పనిసరిగా హాజరు కావాలని జడ్జి ఉత్తర్వుల్లో నిర్దేశించారు.

ఏఐ సదస్సులో ఏడు ఒప్పందాలు

సాక్షి, న్యూఢిల్లీ/సాక్షి, అమరావతి: న్యూఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్–2006లో రాష్ట్ర ప్రభుత్వం ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది. శుక్రవారం సీఎం చంద్రబాబు సమక్షంలో ఐబీఎం సహా వివిధ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. అమరావతిలో క్వాంటం, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ (యూఎన్ఐసీసీ)తో.. క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీలో లక్ష మందికి శిక్షణ ఇచ్చేలా ఐబీఎంతో.. రాష్ట్రంలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుపై నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ (ఎన్ఐఈఎల్ఐటీ)తో ఒప్పందం చేసుకుంది. రాష్ట్ర స్థాయి ఏఐ టెక్ హబ్–5 లేయర్డ్ స్వదేశీ ఏఐ స్టాక్ నిర్మించేలా భారత్ జెన్-నెక్స్ జెన్-ఐబీఎంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఏపీలోని 50 ఉన్నత విద్యాసంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేలా ఏఐ అకాడమీ, ఏఐ శాండ్ బాక్స్ ఏర్పాటు చేసేందుకు కాలిబో ఏఐ సంస్థతో.. అమరావతి క్వాంటం వ్యాలీలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేసేలా వైజర్ సంస్థలతో.. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేలా ఐఐటీ మద్రాస్‌తో ఒప్పందం చేసుకుంది. అంతకు ముందు వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అడోబ్ సీఈవో శాంతనూ నారాయణ్, ఆటో డెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే, ఆరామ్కో ఇండియా డైరెక్టర్ అబ్దుల్ రెహ్మాన్ ఐతుకైర్, లెగో ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్‌తో భేటీ అయ్యారు.

హిందూ మహాసముద్ర సారథిగా భారత్

అయాన్స్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠి

25 సభ్యదేశాలు, 9 పరిశీలక దేశాల నౌకాదళాధిపతులు హాజరు

సాక్షి, విశాఖపట్నం: సముద్ర భద్రత, శాంతి స్థాపనలో భారత్ మరో కీలక మైలురాయిని చేరుకుంది. విశాఖపట్నంలో జరుగుతున్న 9వ ఇండియన్ ఓషన్ నేవల్ సింపోజియం (అయాన్స్) చీఫ్ ఆఫ్ నేవల్స్ కాంక్లేవ్‌లో భారత నౌకాదళం హిందూ మహాసముద్ర సారథిగా బాధ్యతలు స్వీకరించింది. హిందూ మహాసముద్ర తీరప్రాంత దేశాల మధ్య సమన్వయం, సముద్ర భద్రతే లక్ష్యంగా విశాఖపట్నంలో అయాన్స్ కాంక్లేవ్‌ని శుక్రవారం భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వాణిజ్యానికి హిందూ మహాసముద్ర ప్రాంతం వెన్నెముక వంటిదని చెప్పారు. ఇక్కడ శాంతిని కాపాడటం అన్ని దేశాల సామూహిక బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా సముద్రపు దొంగల బెడద, ప్రకృతి వైపరీత్యాలు, అక్రమ రవాణా వంటి ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవడానికి సభ్యదేశాల మధ్య సమాచార మార్పిడి చాలా కీలకమని సూచించారు. సురక్షితమైన, సుస్థిరమైన హిందూ మహాసముద్రం దిశగా భారత్ ఎప్పుడూ ముందుంటుందని, పొరుగు దేశాలకు భద్రత భాగస్వామిగా తనవంతు సహకారాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ కాంక్లేవ్ ద్వారా సభ్యదేశాల మధ్య పరస్పర నమ్మకాన్ని పెంచుకోవడంతో పాటు, సముద్రతీర రక్షణలో సరికొత్త సాంకేతికతను పంచుకోవాలని పిలుపునిచ్చారు. సదస్సులో భాగంగా అయాన్స్ చైర్మన్ బాధ్యతల్ని భారత్‌కు అప్పగిస్తూ తీర్మానం చేశారు. ఈ విషయాన్ని భారత నౌకాదళ డిప్యూటీ చీఫ్ వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తి అధికారికంగా ప్రకటించారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో స్థిరత్వం, భద్రత కోసం భారత్ మరింత క్రియాశీలకపాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. అయాన్స్ అధ్యక్షుడిగా భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ త్రిపాఠీ రెండేళ్ల పాటు బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠీ

వివిధ దేశాల నేవీ చీఫ్‌లతో చర్చలు

రెండు సెషన్లలో జరిగిన సదస్సులో కీలక అంశాలపై ఆయా దేశాల నేవీ చీఫ్‌లు చర్చలు జరిపారు. ముఖ్యంగా సముద్ర గస్తీ, మానవతా దృక్పథంతో చేపట్టే సహాయక చర్యలు, సముద్ర పర్యావరణ పరిరక్షణపై అవగాహన ఒప్పందాలపై చర్చించారు. నెదర్లాండ్స్ రాయల్ నేవీ డిప్యూటీ కమాండర్ రోబ్ డీవిట్ మాట్లాడుతూ హిందూ మహాసముద్ర ప్రాంతం యూరప్ ఆర్థికవ్యవస్థకు ఎంతో కీలకమన్నారు. సముద్రపు దొంగల బెడద తగ్గుముఖం పట్టినప్పటికీ, కొత్త ప్రాంతాల్లో తలెత్తుతున్న సవాళ్లు ఆందోళన కలిగిస్తున్నాయని, అన్ని దేశాల నౌకాదళాలు తమ అనుభవాలను పంచుకోవడం ద్వారానే వీటిని అరికట్టగలమని చెప్పారు. ఈ కాంక్లేవ్‌లో మొత్తం 25 సభ్యదేశాలు, 9 పరిశీలక దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కంటిపాపను కాటేసిన కామోన్మాదులు

కుమార్తెపై మూడు నెలలుగా కన్నతండ్రి లైంగికదాడి
ఇదే అదునుగా అర్ధరాత్రి వేళల్లో మేనమామ అఘాయిత్యం
విజయవాడ జక్కంపూడి కాలనీలో అమానుషం
స్నేహితురాలు, టీచర్ సాయంతో విషయం వెలుగులోకి
మద్యం మత్తులో దారుణానికి ఒడిగట్టేవారని వెల్లడి



చిట్టినగర్ (విజయవాడ పశ్చిమ): కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతండ్రి మానవ మృగంలా ప్రవర్తించాడు. చీకటి పడగానే కామపిశాచిలా మారిపోయి సొంత కుమార్తెపైనే కొన్నేళ్లుగా అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఇదే అదునుగా మేనమామ కూడా అర్ధరాత్రి వేళ బాలికపై లైంగికదాడికి పాల్పడేవాడు. కొన్నేళ్లుగా విజయవాడ జక్కంపూడి కాలనీలో సాగుతున్న ఈ దారుణ కీచకపర్వం బాధితురాలి స్నేహితురాలు, ఓ టీచర్ చొరవతో వెలుగుచూసింది. కామోన్మాదులు ఇద్దరికీ స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే ఈ అమానుష ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు రోడ్డు ప్రాంతానికి చెందిన ఓ కుటుంబం కొన్నేళ్ల కిందట జక్కంపూడి కాలనీకి వలస వచ్చింది. ఆ దంపతులకు ఓ ఆడపిల్ల సంతానం. భర్త పని చేయగా వచ్చిన డబ్బులతో మద్యం తాగి ఇంటిని పట్టించుకోకపోవడంతో భార్య వేరుగా వెళ్లిపోయింది. అప్పటి నుంచి బాలిక తండ్రి వద్దే ఉండిపోయింది. ఆ పాప ఆలనాపాలన స్థానికులతోపాటు మేనత్త చూసుకోవడంతో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటోంది. ఈ క్రమంలో రోజూ మద్యం తాగి ఇంటికి వస్తున్న తండ్రి కన్ను బాలికపై పడింది. ఆ బాలిక తండ్రి మూడు నెలల క్రితం చెల్లెలు వరసయ్యే బావమరిది భార్యతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆమె వారుంటున్న ఇంటి నుంచి దూరంగా వెళ్లిపోయింది. అప్పటి నుంచి మూడు నెలలుగా బాలికపై తండ్రి లైంగికదాడికి పాల్పడేవాడు. విషయం ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించేవాడు. ఇలా కొద్ది రోజులు గడిచిన తర్వాత అర్ధరాత్రి రెండు గంటల తర్వాత మేనమామ ఇంటికి వచ్చి బాలికపై అఘాయిత్యానికి పాల్పడేవాడు.

చీకటి పడేసరికి భయకంపితురాలు కావడంతో

రోజూ చీకటి పడేసరికి బాలిక కంగారుపడడం, భయం భయంగా ఉండడంతో అదే బ్లాక్‌లో నివసిస్తున్న స్నేహితురాలికి అనుమానం వచ్చి ఆరా తీసింది. దీంతో తనపై జరుగుతున్న అమానుషాన్ని బాధితురాలు చెప్పుకుని కన్నీరుమున్నీరుగా విలపించింది. వెంటనే ఆ స్నేహితురాలు గురువారం సాయంత్రం స్కూల్ టీచర్‌కు విషయం చెప్పడంతో ఆమె వెంటనే కృష్ణలంకలో ఉన్న సీడబ్ల్యూసీ అధికారులకు సమాచారం అందించారు. వారు శుక్రవారం ఉదయం జక్కంపూడి కాలనీకి వచ్చి బాలికను ప్రశ్నించగా, జరిగిన విషయం వాస్తవమేనని తేలింది. విషయం తెలుసుకున్న స్థానికులు ఆగ్రహంతో తమ మధ్యే ఉన్న మానవ మృగాలు తండ్రి, మేనమామకు దేహశుద్ధి చేశారు. ఇంతలో కొత్తపేట పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని బాలిక తండ్రిని, మేనమామను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాలికను ప్రజ్వల హోమ్‌కు తరలించారు. కొత్తపేట సీఐ కొండలరావు బాలిక నుంచి రిపోర్టు తీసుకున్నారు.

మహిళా పంచాయతీ కార్యదర్శిపై
టీడీపీ నేత పైశాచికత్వం

మానసికంగా, శారీరకంగా తీవ్ర వేధింపులు
ఏకవచనంతో సంబోధిస్తూ ఫొటోలు, వీడియోలు తీస్తూ రాక్షసానందం
లొంగకుంటే చిత్రహింసలు తప్పవని బెదిరింపులు
తాళలేక పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు
సామరస్యంగా సర్దుకుపోవాలని ఎంపీడీఓ హితబోధ!

పెద్దతిప్పసముద్రం: ఓ మహిళా పంచాయతీ కార్యదర్శిపై టీడీపీ నేత పైశాచికత్వం చూపిస్తున్నాడు. తనకు లొంగి చెప్పినట్టు నడుచుకోకుంటే చిత్రహింసలు తప్పవని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఏకవచనంతో సంబోధిస్తూ, ఫొటోలు వీడియోలు తీస్తూ రాక్షసానందం పొందుతున్నాడు. మానసిక, శారీరక వేధింపులు తాళలేక బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఫిర్యాదు ప్రకారం.. అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం మండలంలోని నవాబుకోటకు చెందిన టీడీపీ నాయకుడు దండుపల్లి మంజునాథ్ టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సచివాలయానికి వచ్చి అనధికారికంగా రికార్డులు పరిశీలిస్తున్నాడు, మహిళా పంచాయతీ కార్యదర్శి విధులకు ఆటంకం కలిగిస్తున్నాడు. తాను చెప్పినట్టు నడచుకోకుంటే ఇబ్బంది పడతావని బెదిరిస్తున్నాడు. ఫొటోలు, వీడియోలు చిత్రీకరించి లేనిపోని నిందలు వేస్తున్నాడు. ఏకవచనంతో సంబోధిస్తున్నాడు. సమాచార హక్కుచట్టం ద్వారా పంచాయతీకి మంజూరైన నిధులు, ఖర్చు చేసిన వివరాలు తీసుకుని సీఎంవో, కలెక్టర్, పీజీఆర్ఎస్‌లో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నాడు. ఆ వేధింపులు భరించలేక బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే కేసు వెనక్కి తీసుకుని సామరస్యంగా సర్దుకుపోవాలని ఎంపీడీవో ప్రతాప్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శికి హితబోధ చేసినట్టు సమాచారం.

రజకుల ‘చలో అసెంబ్లీ’

ఉండవల్లి సెంటర్‌లో అడ్డుకున్న పోలీసులు

తాడేపల్లి రూరల్: చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని, సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ రజక వృత్తిదారుల సంఘం శుక్రవారం ‘చలో అసెంబ్లీ’ నిర్వహించింది. అనంతరం గుంటూరు జిల్లా తాడేపల్లిలో 1వ వార్డు అంబేడ్కర్ విగ్రహం ఎదుట శాంతియుత ధర్నా చేపట్టింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన రజక వృత్తిదారులు తాడేపల్లిలోని బోసుబొమ్మ వద్ద నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ప్రదర్శన చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని, రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో రూ. వెయ్యికోట్లు కేటాయించాలని తదితర డిమాండ్లతో నినాదాలు చేశారు. సీఎం చంద్రబాబునాయుడుని కలిసేందుకు వెళుతున్న వారిని ఉండవల్లి సెంటర్‌లో తాడేపల్లి పోలీసులు అడ్డుకున్నారు. దీంతో నాయకులకు, పోలీసులకు వాగ్వాదం జరిగింది. పలువురిని అదుపులోకి తీసుకున్న తాడేపల్లి పోలీసులు తరువాత సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య, ప్రధాన ఉపాధ్యక్షుడు వల్లభాపురం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రజక కార్పొరేషన్‌కు ఏటా బడ్జెట్‌లో రూ.వెయ్యికోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లు దాటిన రజకులకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులను రజక యువతకు ఇచ్చి ఉపాధి కల్పించాలని తదితర డిమాండ్లు చేశారు.

దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు తన కుటుంబంతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, ఆలయ ఏఈవో వెంకటరెడ్డి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. – ఇంద్రకీలాద్రి (విజయవాడపశ్చిమ)

పంచారామ క్షేత్రంలో తెలంగాణ హైకోర్టు జడ్జి పూజలు

కాకినాడ జిల్లా సామర్లకోటలోని పంచారామ క్షేత్రం బాలాత్రిపుర సుందరీ సమేత కుమారరామ భీమేశ్వరస్వామి ఆలయంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నంది మండపం వద్ద వేద పండితులు ఆశీర్వదించగా, అధికారులు స్వామి వారి ఫొటో, ప్రసాదం అందజేశారు. – సామర్లకోట

వన్ మ్యాన్ కమిటీ
బాబు కొత్త నాటకమే

- **వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి భూమన ధ్వజం**
- **సుప్రీంకోర్టునూ అవహేళన చేసేలా చంద్రబాబు చర్యలు**
- **సీబీఐ దర్యాప్తుతో ఆటలు సాగకే మరో డ్రామా**
- **మమ్మల్ని దోషులుగా చిత్రీకరించే కుతంత్రం**

సాక్షి ప్రతినిధి, తిరుపతి: తిరుమల లడ్డూ ప్రసాదంపై రాజకీయ కుట్రలు ఫలించకపోవడంతో సీబీఐ సిట్ దర్యాప్తు తర్వాత కూడా వన్ మ్యాన్ కమిటీ పేరుతో సీఎం చంద్రబాబు కొత్త నాటకానికి తెర తీశారని టీటీడీ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబుకు సుప్రీంకోర్టు సహా ఏ వ్యవస్థపైనా నమ్మకం లేదని దీన్ని బట్టి మరోసారి తేలిపోయిందన్నారు. సిట్ రిపోర్ట్‌లో వైఎస్సార్ సీపీ నేతలకు క్లీన్ చిట్ లభించడంతో వారిని ఏదో విధంగా నెయ్యి వివాదంలో ఇరికించాలనే కొత్త కుట్రలకు దిగారని దుయ్యబట్టారు. బాబు ఇప్పటికైనా తప్పు ఒప్పుకుని శ్రీవారికి క్షమాపణలు చెప్పకుంటే ప్రజా కోర్టులో ఆయనకు శిక్ష తప్పదని హెచ్చరించారు. శుక్రవారం తిరుపతిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భూమన ఏమన్నారంటే..

‘సుప్రీం’ను అవహేళన చేసేలా బాబు కొత్త కమిటీ..

శ్రీవారితో బాబు చెలగాటం కొనసాగుతోంది. సుప్రీంకోర్టును కూడా అవహేళన చేస్తూ వన్ మ్యాన్ కమిటీని చంద్రబాబు ఏర్పాటు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ సిట్ ఏడాది పాటు సుదీర్ఘంగా 8 రాష్ట్రాల్లో విచారణ చేసి కోర్టుకు చార్జిషీట్ సమర్పించాక కూడా వన్ మ్యాన్ కమిటీని వేయడం హాస్యాస్పదంగా ఉంది. సంవత్సరం క్రితం వైకుంఠ ఏకాదశి రోజు దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటపై కూడా వన్ మ్యాన్ కమిటీని వేసి ఎవరిని శిక్షించాలో.. ఎవరిని రక్షించాలో ముందుగానే నిర్ధారించుకుని నివేదిక ఇప్పించుకున్నారు. ఇప్పుడు లడ్డూ ప్రసాదంపై రాజకీయ కుట్రకు పాల్పడి దేవుడి ఆగ్రహానికి గురై తగిన మూల్యం చెల్లిస్తున్నా తప్పు తెలుసుకుని లెంపలేసుకోకుండా ఎదురుదాడి కోసమే ఈ కమిటీ వేశారని అర్థమవుతోంది.

సీబీఐ దర్యాప్తులో ఆటలు సాగలేదని కొత్త డ్రామా

సీబీఐ సిట్ తన కనుసన్నల్లో దర్యాప్తు జరపలేదని, వైఎస్సార్‌సీపీ నేతల మీద, వైఎస్ జగన్ మీద నిందలు వేయలేదు కాబట్టి, తన కుట్రలు సాగలేదు కాబట్టి బాబు ఈ కమిటీని వేసినట్లు అర్థమవుతోంది. సీబీఐ సిట్ దర్యాప్తు చేసిన తర్వాత కూడా అదే అంశంపై మళ్లీ కమిటీ వేయడం ఆశ్చర్యకరం. సీబీఐ ఛార్జిషీట్ వేశాక ప్రభుత్వానికి కొన్ని సిఫార్సులు చేసిందని మంత్రులు కేబినెట్ సమావేశంలో చెప్పారు. వాటిని ఇప్పటివరకూ ప్రభుత్వం బయటపెటలేదు. మమ్మల్ని నిందితులుగా చేసేలా రాజకీయ కుట్రను మరింత సాగదీసేందుకే ఈ డ్రామా ఆడుతున్నారు. ఇది చంద్రబాబు మరో కొత్త నాటకం. తన చేతిలో ఉన్న మీడియా ద్వారా సొంతంగా విచారణ జరిపి, మమ్మల్ని దోషులుగా చూపించాలనే కుట్ర ఇది. శిక్షించే అధికారం న్యాయస్థానానిదా? చంద్రబాబుదా? ఈ నాటకానికి బదులు చంద్రబాబే తన నేతృత్వంలో వన్ మ్యాన్ కమిటీని వేసుకుని ఉంటే సరిపోయేది. ఆయనే దర్యాప్తు చేసి, దోషులుగా చూపించి తీర్పులు ఇచ్చేస్తే సరిపోయేది.

గుట్టురట్టుతో బాబుకు పూనకాలు..

కల్తీ నెయ్యి చంద్రబాబు బుర్రలోనే కాదు.. హెరిటేజ్‌లోనే ప్రారంభమయ్యిందనే రహస్యం శ్రీవారే బయటపెట్టారు కాబట్టే బాబుకు పూనకాలు వస్తున్నాయి. ప్రసాదంలో నిజంగానే కల్తీ జరిగి ఉంటే అందుకు మొదటి బాధ్యుడు చంద్రబాబే. ఎందుకంటే.. భోలే బాబా అనే సంస్థను తెచ్చింది చంద్రబాబే. ప్రీమియర్ డెయిరీ 2013–2019 మధ్య చంద్రబాబు హయాంలో అతి తక్కువ ధరకు 80 శాతానికిపైగా నెయ్యి సరఫరా చేసింది కాబట్టి దానిపై విచారణ చేయించాలని మేం అడిగాం. హెరిటేజ్, ఇందాపూర్, భోలేబాబాకు ఉన్న సంబంధాన్ని వైఎస్ జగన్ ఆధారాలతో సహా బయటపెట్టారు. హెరిటేజ్‌పై చంద్రబాబు మాకు నోటీసులు ఇవ్వడం కాదు. 20 లక్షల కేజీలకు కేఎంఎఫ్ నుంచి టెండర్ తీసుకుని 10 లక్షలు మాత్రమే సరఫరా చేశారు. సింగిల్ టెండర్ అయితే ఎల్–2కి ఎలా కేటాయిస్తారు? కిలో రూ.658కే ఇందాపూర్ సంస్థకు నెయ్యి టెండర్లు దక్కాయి. బాబు రాజకీయ అజెండాతో బురద జల్లేందుకు మినహా ఈ కమిటీ ఎందుకూ పనికి రాదు. టీటీడీలో బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలంటే అనిల్ సింఘాల్‌ను బదిలీ చేశారు. బాలాజీని సెలవు మీద పంపారు. మమ్మల్ని దోషులుగా నిలబెట్టాలని, వచ్చే 45 రోజులు పచ్చ మీడియాలో బాకాలు ఊదించుకోవడానికే ఈ కమిటీని ఏర్పాటు చేశారు.

ఉన్మాదానికి పరాకాష్ట..!

ఫ్యాక్టరీ ఎదుట ధర్నా చేస్తున్న టీడీపీ నాయకులు

▶ మొదటి పేజీ తరువాయి

టీటీడీ కాంట్రాక్టు కట్టబెట్టిన విషయం అందరికీ తెలిసిపోవడంతో డైవర్ట్ చేయడం కోసం టీడీపీ నాయకులు ఓ కొత్త నాటకాన్ని ప్రదర్శించారు. హెరిటేజ్ పేరు బయటకు రావడంతో జనం దృష్టిని మళ్లించడం కోసం ఆపసోపాలు పడ్డారు. 18 ఏళ్ల క్రితం పెట్టిన భారతీ సిమెంట్ కంపెనీ వద్ద నిర్వాసితుల ఆందోళన పేరుతో తెలుగు తమ్ముళ్లు నాటకమాడారు. పై నుంచి వచ్చిన ఆదేశాలతో టీడీపీ స్థానిక నాయకులు కొంతమందిని పోగేసి నల్లింగాయపల్లె పరిశ్రమ వద్ద ఆందోళనకు దిగారు. హైడ్రామా సృష్టించారు. దేవుడిని అడ్డం పెట్టుకుని ఈ కృత్రిమ ఆందోళనలు చూసి జనం ఆశ్చర్యపోయారు. చంద్రబాబు బృందం చూపిన ఈ నాటకాల బాటనే మిగిలిన వారు అనుసరిస్తే రేపు హెరిటేజ్ పరిస్థితి ఏమిటి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

నిర్వాసితులకు అదనపు పరిహారం, ఉద్యోగాలు..

భారతీ సిమెంటు కర్మాగారానికి అవసరమైన భూములను 2006లో సేకరించారు. ఎకరం రూ.1.5లక్షలతో కొనుగోలు చేశారు. 2010లో మరికొంత మంది రైతులు తమ భూములు తీసుకోవాలని అభ్యర్థిస్తే ఎకరం రూ.3.5లక్షలు చెల్లించి తీసుకున్నారు. అంతకు ముందు ఎకరం రూ.1.5లక్షలతో తీసుకున్న రైతులకు కూడా వారు కోరకపోయినా అదనంగా రూ.2లక్షలు చెల్లించారు. అంటే ప్రతి ఒక్క రైతు భూమి ఎకరాకు రూ.3.5లక్షలు చెల్లించారన్నమాట. పరిశ్రమ పూర్తయి 2009 నుంచి సిమెంటు ఉత్పత్తి జరుగుతోంది. పరిశ్రమకు భూములిచ్చిన 120 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు లభించాయి. ఉద్యోగాలు చేస్తున్నవారు సంతోషంగా ఉన్నారు. నిర్వాసితుల నుంచి ఎలాంటి సమస్య, ఆందోళనలేదు. ఇప్పటి వరకూ ఎలాంటి ఇబ్బందీ లేదు. కానీ కాలుష్యం పేరిట, ఉద్యోగాల పేరిట తెలుగుతమ్ముళ్లు ఇప్పుడు హడావుడి చేశారు. ఎప్పుడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఇలా హడావుడి చేస్తున్నారు అని స్థానికులు చర్చించుకోవడం కనిపించింది. సీఎంఓ డైరెక్షన్‌లో కమలాపురం తెలుగుతమ్ముళ్లు ఈ యాక్షన్ చేస్తున్నారని అక్కడివారు చర్చించుకోవడం కనిపించింది.

నకిలీ ఆధార్‌లతో తిరుమల గదుల దందా

ముగ్గురు అరెస్ట్

తిరుమల: తిరుమలలో గదుల కోసం భక్తులు పడుతున్న ఇబ్బందులను సొమ్ము చేసుకోవడమే లక్ష్యంగా.. నకిలీ ఆధార్ కార్డులతో గదులు పొందుతూ అధిక ధరలకు విక్రయిస్తున్న ముగ్గురిని శుక్రవారం పోలీసులు అరెస్టుచేశారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకున్నారు. అధికార వర్గాల కథనం ప్రకారం... మహారాష్ట్రలోని హింగోలి జిల్లాకు చెందిన గంగా ప్రసాద్ కేశవరావ్ ఖరోడే (34), వైఎస్సార్ జిల్లా బద్వేలుకు చెందిన వందవాసి దినేష్ (27), తెలంగాణ ఖమ్మంకు చెందిన పత్తిపాటి కిశోర్ కుమార్ (33) మొబైల్ ఫోన్ల ద్వారా ఆధార్ కార్డుల ఫోటోలు, నంబర్లు మార్ఫింగ్ చేసి నకిలీ కార్డులు తయారు చేసేవారు. ఆ కార్డులతో సీఆర్ఓ కార్యాలయంలో రూ.50 లేదా రూ.100 చెల్లించి గదులు పొందేవారు. అనంతరం టీటీడీ నిర్ణయించిన ధరల కంటే అధికంగా ఒక్కో గదిని రూ.1,000 నుంచి రూ.3,000 వరకు విక్రయించేవారు. ఒకే గదిని రెండు లేదా మూడుసార్లు వేర్వేరు భక్తులకు ఇచ్చి మోసం చేసిన ఘటనలు కూడా బయటపడ్డాయి. నిందితుల నుంచి ఆరు నకిలీ ఆధార్ కార్డులు, రెండు ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశాలు ఇచ్చారు.

నిందితులను చూపిస్తున్న పోలీసులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం. 41/ఎ.టి.ఓ./నిట్ నెం. 923 టు 933/2025-26 తేది : 19.02.2026
కార్యపాలక ఇంజినీరు, గ్రా.నీ.స. మరియు పారిశుద్ధ్య డివిజన్, బాపట్ల వారి కార్యాలయ పరిధిలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయిలకి సంబంధించి 11 పనులకు అంచనా విలువ : రూ. 198.99 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. ఇ-సైటు నందు ది. 26.02.2026 నుండి అందుబాటులో ఉండును. ఇతర వివరాలను www.apeprocurement.gov.inలో చూడగలరు.
సం/- కార్యపాలక ఇంజినీర్, గ్రా.నీ.స. మరియు పారిశుద్ధ్య డివిజన్, బాపట్ల
DIPR RO No. 19145/CL/Advt/1/1/2021-22, Dt : 20.02.2026

पीएम श्री केंद्रीय विद्यालय, नल्लपाडु, गुंटूर - 522005
PM SHRI KENDRIYA VIDYALAYA, NALLAPADU, GUNTUR
साक्षात्कार सूचना Walk-in- Interview
शैक्षणिक वर्ष 2026-27 के लिए विभिन्न पदों के लिए पैनल तैयार करने हेतु 28 फरवरी 2026 और 2 मार्च 2026 को साक्षात्कार आयोजित किए जाएंगे। Walk-in-Interviews will be conducted on 28th Feb. 2026 & 2nd March 2026, for preparation of Panel different posts for academic year 2026-27.

Date	Post and Subject
28.02.2026 (Saturday) (Timing :9:30 AM Onwards)	1.Balvatika Teachers 2.Primary Teachers 3.Sports Coach 4.Art & Craft Teacher 5.Computer Instructor 6. Special Educator (PRT & TGT) 7.Educational Counselor 8.Nurse 9.Telugu language Teacher 10. ATL Instructor
02.03.2026 (Monday) (Timing : 2:00 PM Onwards)	1. PGT (English, Hindi, Mathematics, Physics, Chemistry, Biology & Computer Science) 2. TGT (Hindi, English, Sanskrit, Mathematics, Science, & Social Science)

अधिक जानकारी के लिए स्कूल की वेबसाइट पर जाएं। For more details visit School website
https://guntur.kvs.ac.in/
तिथि /Date:.21.02.2026
प्राचार्य / PRINCIPAL

పాక్స్‌సిలికాలోకి భారత్

అరుదైన ఖనిజాల లభ్యతే లక్ష్యం
- ఏఐ సమర్థ వినియోగం కూడా
- ఏకస్వామ్యానికి చెల్లు: అమెరికా
- చైనానుద్దేశించి కీలక వ్యాఖ్యలు

శుక్రవారం ఢిల్లీలో ఏఐ సదస్సు వేదికగా జరిగిన పాక్స్ సిలికాన్ కార్యక్రమంలో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్, అమెరికా రాయబారి సెర్గియో గోర్ తదితరులు

న్యూఢిల్లీ: అమెరికా ఏర్పాటు చేసిన వ్యూహాత్మక పాక్స్‌సిలికా కూటమిలో భారత్ శుక్రవారం సభ్య దేశంగా చేరింది. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ ఇండియా ఇంపాక్ట్ సదస్సు ఇందుకు వేదికైంది. ఈ కార్యక్రమంలో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, అమెరికా ఆర్థిక శాఖ సహాయ మంత్రి జాకబ్ హెల్‌బర్గ్, భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ పాల్గొన్నారు. అరుదైన ఖనిజాలు, కృత్రిమ మేధ వినియోగానికి సంబంధించి విశ్వసనీయమైన సరఫరా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ఈ కూటమి ముఖ్యోద్దేశం. భారత్ నిర్ణయాన్ని అమెరికా స్వాగతించింది. మోదీ సర్కారు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుందని హెల్‌బర్గ్ అభినందించారు. ''అరుదైన ఖనిజ సరఫరా వ్యవస్థలపై ప్రస్తుతం కొందరి గుత్తాధిపత్యమే సాగుతోంది. ఇది ఆర్థిక ఒత్తిళ్లతో పాటు కొన్నిసార్లు బెదిరింపులకు కూడా దారి తీస్తోంది''అంటూ చైనా తీరును ఉద్దేశించి ఆయన ఆందోళన వెలిబుచ్చారు. ''మా సన్నిహిత మిత్ర దేశాలు నిత్యం ఇలాంటి బ్లాక్‌మెయిలింగ్‌ల బారిన పడుతుంటే మేం చూస్తూ ఉండిపోవాల్సి వస్తోంది. అవి ప్రగతి కోసం తమ సార్వభౌమత్వాన్ని కూడా పణంగా పెట్టాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఈ దుస్థితిని నివారించడంలో సిలికా కూటమిది కీలక పాత్ర కానుంది. ఎందుకంటే ఆర్థిక భద్రతే దేశ భద్రత'' అని అభిప్రాయపడ్డారు.

కూటమి మరింత బలోపేతం: గోర్

21వ శతాబ్దపు ఆర్థిక, సాంకేతిక ప్రపంచ క్రమాన్ని పాక్స్‌సిలికా కూటమి పునర్ నిర్వచిస్తుందని గోర్ జోస్యం చెప్పారు. భారత్ చేరికతో ఈ కీలక కూటమి మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ''కూటమిలో భారత్ చేరిక కేవలం లాంఛనప్రాయం కాదు. అది అత్యంత ఆవశ్యకమైన చర్య. అరుదైన ఖనిజాలు, ఏఐ రంగాల్లో ప్రత్యర్థులను సవాలు చేయగల అపారమైన నైపుణ్యం భారత్ సొంతం. కనుక టెక్నాలజీ రంగంలో భారత్, అమెరికా పరస్పర సహకారం అత్యంత కీలకం. రానున్న కొన్నేళ్లలో ఏఐ ఇన్నొవేషన్ తదితరాల్లో ఇది కీలక పాత్ర పోషించగలదు'' అని ఆయన చెప్పారు. ''ప్రత్యర్థుల నియమాలకు కట్టుబడతాలని ఆశించడం అత్యాశే అవుతుంది. శాంతి సాధన బలం, శక్తి సామర్థ్యాలతోనే సాధ్యం. ఈ విషయం భారత్‌కు బాగా తెలుసు'' అని గోర్ పేర్కొన్నారు. ''స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మొదలుకుని పాక్స్‌సిలికా దాకా భారత్, అమెరికా పరస్పర సహకారానికి ఆకాశమే హద్దు. నేను రాయబారిగా ఉండే మూడేళ్ల కాలంలో ద్వైపాక్షిక సంబంధాలను సరికొత్త శిఖరాలకు చేర్చేందుకు కృషి చేస్తా'' అని తెలిపారు. పలు అడ్డంకులను అధిగమించి, అపోహలను తొలగించుకుని మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నామని గుర్తు చేశారు.

కీలక నిర్ణయం: వైష్ణవ్

పాక్స్‌సిలికా కూటమిలో చేరికను భారత్ తీసుకున్న కీలక నిర్ణయంగా కేంద్ర మంత్రి వైష్ణవ్ అభివర్ణించారు. ఏఐ, అరుదైన ఖనిజాల రంగంలో సురక్షిత భవితకు ఇది బాటలు పరుస్తుందని అభిప్రాయపడ్డారు. సెమీ కండక్టర్ రంగంలో భారత్ శక్తి సామర్థ్యాలను నానాటికీ మరింతగా పెంచుకుంటోందని గుర్తు చేశారు. ''ప్రపంచంలోకెల్లా అత్యంత అధునాతన నానోమీటర్ చిప్స్‌ను భారత యువ ఇంజనీర్లే రూపొందిస్తున్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమకు ప్రస్తుతం కనీసం 10 లక్షల మంది వృత్తి నిపుణులు అవసరం. భారత్‌కు అతి పెద్ద అవకాశమిది'' అని పేర్కొన్నారు.

ఏమిటీ పాక్స్‌సిలికా?

ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, కంప్యూటర్ చిప్స్ మొదలుకుని స్వచ్ఛ ఇంధనం, ఏరో స్పేస్, ఆటోమోటివ్, రక్షణ రంగాల్లో అరుదైన ఖనిజాల పాత్ర అత్యంత కీలకమన్నది తెలిసిందే. అయితే ప్రపంచవ్యాప్తంగా వాటి నిల్వలు ప్రస్తుతానికి చైనాలో మాత్రమే అపారంగా ఉన్నాయి. దాంతో ఆ ఖనిజాల ఉత్పత్తి, ఎగుమతులపై కొన్నేళ్లుగా ఆ దేశ గుత్తాధిపత్యమే సాగుతోంది. అరుదైన ఖనిజాల వెలికితీతలో చైనా ఎవరికీ అందనంత దూరంలో ఉంది. ఇప్పటిదాకా కనీసం 2.7 లక్షల టన్నుల ఖనిజాలను వెలికితీసినట్టు అంచనా. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ 57 వేల టన్నుల అరుదైన ఖనిజాలను దిగుమతి చేసుకుంటే అందులో చైనా వాటాయే ఏకంగా 97 శాతం! ఏఐ ఆధారిత ప్రపంచంలో కీలకమైన ఈ అరుదైన ఖనిజాల తవ్వకం, వెలికితీత, అభివృద్ధి, సరఫరాలపై అదుపు సాధించే వారిదే పై చేయిగా నిలవనుంది. దాంతో ఈ విషయంలో చైనా పెత్తనానికి చెక్ పెట్టడమే లక్ష్యంగా గత డిసెంబర్‌లో పాక్స్‌సిలికా కూటమిని అమెరికా ఏర్పాటు చేసింది. పాక్స్ అంటే శాంతి, సుస్థిరత, ప్రగతికి సూచిక. సిలికాన్‌కు సిలికా ముడి ఖనిజమన్నది తెలిసిందే. అరుదైన ఖనిజాలకు సంబంధించి సభ్యదేశాలన్నీ ఆధారపడదగ్గ సరఫరా వ్యవస్థను నిర్మించుకోవడమే దీని లక్ష్యం. ఆ ఖనిజాల గుర్తింపు, వెలికితీత, శుద్ధీకరణ, సరఫరా, సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లలో వాటి వినియోగం... ఇలా అన్ని దశల్లోనూ కూటమి దేశాలు సమన్వయంతో పని చేయాలన్నది ఉద్దేశం. ఆస్ట్రేలియా, జపాన్, బ్రిటన్, దక్షిణ కొరియా, ఇజ్రాయెల్, నెదర్లాండ్స్, యూఏఈ, సింగపూర్, ఖతార్ ఇందులో సభ్యులుగా చేరాయి. భారత్‌లో ఏకంగా 85.2 లక్షల టన్నుల అరుదైన ఖనిజ నిక్షేపాలున్నట్టు అంచనా. ఈ నేపథ్యంలో పాక్స్‌సిలికా కూటమిలో చేరేలా భారత్‌ను ఒప్పించేందుకు అమెరికా ముమ్మరంగా ప్రయత్నిస్తూ వచ్చింది. గోర్ భారత రాయబారిగా వచ్చిన క్షణం నుంచే ఈ ప్రయత్నాలకు పదును పెట్టారు. తొలి రోజు బాధ్యతలు స్వీకరించినప్పుడే భారత్‌ను ఆయన కూటమిలోకి ఆహ్వానించారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

ఏప్రిల్ 1 నుంచి నో క్యాష్

ఫాస్టాగ్ లేదా యూపీఐ ద్వారానే టోల్ ఫీజులు: ఎన్‌హెచ్‌ఏఐ

న్యూఢిల్లీ: టోల్ ప్లాజాల వద్ద ఇకపై వాహనదారుల నుంచి నగదు స్వీకరించరు. వాహనాలకు కచ్చితంగా ఫాస్టాగ్ ఉండాల్సిందే. ఫాస్టాగ్ ద్వారానే దారిసుంకం(టోల్ ఫీజు) చెల్లించాలి. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ నిబంధనను పటిష్టంగా అమలు చేయబోతున్నట్లు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) ప్రకటించారు. ఒకవేళ ఫాస్టాగ్ లేకపోతే యూపీఐ ద్వారా ఫీజు చెల్లించవచ్చని వెల్లడించారు. అంటే గూగుల్ పే, ఫోన్‌పే లాంటివి ఉపయోగించవచ్చని సూచించారు. ఇకపై పూర్తిగా డిజిటల్ విధానంలోనే లావాదేవీలు జరుగుతాయని పేర్కొన్నారు. దీనివల్ల జాతీయ రహదారులపై టోల్‌ప్లాజాల కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని, పారదర్శకత పెరుగుతుందని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం 98 శాతం వాహనాలకు ఫాస్టాగ్‌లు ఉన్నాయి. మిగిలిన వాహనదారులు నగదు రూపంలో లోట్ ఫీజు చెల్లిస్తున్నారు. నగదు రూపంలో అయితే యూజర్ ఫీజు రెండింతలు చెల్లించాల్సి వస్తోంది. ఏప్రిల్ 1 నుంచి యూపీఏ ద్వారా చెల్లిస్తే ఇది కేవలం 1.25 రెట్లు అధికం కానుంది.

ఎస్ఐఆర్ కోసం జ్యుడీషియల్ అధికారులను నియమించండి

- కలకత్తా హైకోర్టుకు సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశం
- బెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల సంఘం మధ్య రగడ దురదృష్టకరం
- ఇరుపక్షాల మధ్య అపనమ్మకం నెలకొనడం సమంజసం కాదు

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో వివాదాస్పదంగా మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సుప్రీంకోర్టు అసాధారణ ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రక్రియలో ఎన్నికల సంఘానికి సహకరించడానికి జ్యుడీషియల్ అధికారులను(జిల్లా కోర్టు న్యాయమూర్తులు లేదా జిల్లా కోర్టు మాజీ న్యాయమూర్తులు) నియమించాలని కలకత్తా హైకోర్టుకు స్పష్టంచేసింది. ఎస్ఐఆర్ దరఖాస్తులపై వచ్చే అభ్యంతరాలను ఆయా జ్యుడీషియల్ అధికారులు పరిశీలిస్తారని పేర్కొంది. ఎస్ఐఆర్ విషయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల సంఘం మధ్య కొనసాగుతున్న రగడ పట్ల సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం, రాజ్యాంగబద్ధమైన సంస్థ మధ్య ఇలాంటి వివాదం ఏర్పడడం నిజంగా దురదృష్టకరమని పేర్కొంది. ఇరుపక్షాల మధ్య అపనమ్మకం నెలకొనడం సమంజసం కాదని అభిప్రాయపడింది. ఈ దురదృష్టకరమైన బ్లేమ్ గేమ్ ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని వెల్లడించింది. బెంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ సాఫీగా జరగాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ జస్టిస్ విపుల్ ఎం.పంచోలీ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం స్పష్టంచేసింది. ఎస్ఐఆర్ సక్రమంగా పూర్తికావడానికి వీలుగా ఆదేశాలు జారీ చేసింది. వేర్వేరు కారణాలు, నిబంధనల వల్ల ఓటు హక్కు కోల్పోయే జాబితాలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిశీలనకు, ఎన్నికల సంఘానికి సహకరించడానికి జ్యుడీషియల్ అధికారులను నియమించాలని పేర్కొంది.

అంతకు మించి మరో మార్గం లేదు

ఎస్ఐఆర్ కోసం ఎన్నికల సంఘానికి సహాయం అందించడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తగినంత మంది గ్రేడ్ 'ఏ' అధికారులను నియమించకపోవడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ప్రక్రియ సజావుగా ముందుకు సాగాలంటే కొందరు జ్యుడీషియల్ అధికారులను, మాజీ న్యాయమూర్తులను నియమించాలని కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్‌ను ఆదేశించింది. అదనపు జిల్లా జడ్జి, జిల్లా జడ్జి ర్యాంకు ఉన్న జ్యుడీషియల్ ఆఫీసర్లను నియమించాలని సూచించింది. అంతకంటే మరో మార్గం కనిపించడం లేదని పేర్కొంది. పేరు, వయసు వంటి వ్యత్యాసాల వల్ల ఓట్లు కోల్పోయే జాబితా ఉన్న వ్యక్తుల పెండింగ్ క్లెయిమ్‌లను వీరంతా క్షుణ్నంగా పరిశీలిస్తారని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం లేని పక్షంలో జ్యుడీషియల్ అధికారులను నియమించడం.. లేదా ఎన్నికల సంఘమే ఇతర రాష్ట్రాల నుంచి అధికారులను నియమించుకోవడం మినహా మరో మార్గం లేదని తేల్చిచెప్పింది. జ్యుడీషియల్ అధికారులకు తగిన భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించింది.

తుది ఓటర్ల జాబితా ప్రచురణకు అనుమతి

ఎస్ఐఆర్‌పై పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ అభ్యంతరాలను సుప్రీంకోర్టు ధర్మాసనం తిరస్కరించింది. ముందుగా నిర్ణయించిన డెడ్‌లైన్ ప్రకారమే ఈ నెల 28వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించడానికి ఎన్నికల సంఘానికి అనుమతి మంజూరు చేసింది. అవసరమైతే తర్వాత అనుబంధ జాబితాలు విడుదల చేయవచ్చని సూచించింది. ఫిబ్రవరి 28 తర్వాత కూడా అర్హులైన ఓటర్ల పేర్లను జాబితాలో చేర్చవచ్చని వెల్లడించింది. అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేసే తేదీ వరకూ కొత్త పేర్లను చేర్చి, అనుబంధ జాబితాలు విడుదల చేసినా ఎలాంటి అభ్యంతరం ఉండదని ధర్మాసనం స్పష్టంచేసింది. ఇదిలా ఉండగా, కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ శనివారం ఒక సమావేశం ఏర్పాటుకు ఆదేశాలిచ్చారు. బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, ఎన్నికల సంఘం అధికారి, అడ్వొకేట్ జనరల్, కేంద్ర ప్రభుత్వం అదనపు సొలిసిటర్ జనరల్, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఈ భేటీకి హాజరు కాబోతున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో సహకరించడానికి జ్యుడీషియల్ అధికారులను నియమించడంపై ఈ సమావేశంలో చర్చించబోతున్నారు.

ఏఐ సదస్సు ద్వారా 250 బిలియన్ డాలర్ల పెట్టుబడులు!

న్యూఢిల్లీ: ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు ద్వారా వివిధ దేశాల నుంచి 250 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడుల ప్రతిపాదనలు రాబట్టినట్లు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అలాగే మరో 20 బిలియన్ డాలర్ల మేర డీప్ టెక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రతిపాదనలు వచ్చాయన్నారు. ఈ సదస్సు పూర్తి స్థాయిలో విజయవంతమైందని శుక్రవారం హర్షం వ్యక్తంచేశారు. మౌలిక సదుపాయల రంగంలో ఈ పెట్టుబడులు రాబోతున్నాయని వెల్లడించారు. ప్రతిపాదిత ఢిల్లీ డిక్లరేషన్‌కు 70 దేశాలు ఇప్పటికే మద్దతు పలికాయని అన్నారు. శనివారం కల్లా ఈ సంఖ్య 80కి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. డిక్లరేషన్‌పై శనివారం సంతకాలు జరుతాయని వివరించారు. సదస్సును 5 లక్షల మందికిపైగా ప్రజలు సందర్శించారని చెప్పారు. కృత్రిమ మేధ(ఏఐ) రంగంలో భారతదేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచ దేశాలు గుర్తించాయని స్పష్టంచేశారు. ఢిల్లీ డిక్లరేషన్‌పై పూర్తి వివరాలను సదస్సు ముగిసిన తర్వాత బహిర్గతం చేస్తామని అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. ఇండియా ఏఐ మిషన్ 2.0లో భాగంగా 20 లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇవ్వబోతున్నట్లు స్పష్టంచేశారు.

ఐరాస ప్రధాన కార్యదర్శి గుటెరస్‌తో ప్రధాని మోదీ

సీఈఓలతో మోదీ భేటీ

పలువురు దేశాధినేతలతో కూడా

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం పలు టెక్నాలజీ, ఏఐ కంపెనీల సీఈఓలతో భేటీ అయ్యారు. 16 ఏఐ, డీప్‌టెక్ స్టార్టప్‌ల వ్యవస్థాపకులతో రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. కృత్రిమ మేధ సామర్థ్యాన్ని వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, ఉన్నత విద్య తదితర రంగాల్లో మరింత సమర్థంగా వినియోగించుకునే మార్గాలపై వారితో చర్చించారు. వీటితో పాటు పలు అంశాలపై తమ వ్యూహాలు తదితరాలను సీఈఓలు ప్రధానితో పంచుకున్నారు. వారంతా ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పాల్గొనేందుకు భారత్ వచ్చారు. అనంతరం శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిస్సనాయకె, స్లొవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని, మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, లీచెన్‌స్టెన్ రాకుమారుడు అలోయిస్‌తో మోదీ విడిగా సమావేశమయ్యారు. ఆయా దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలపై వారితో లోతుగా చర్చించారు. దిస్సనాయకెతో భేటీ అద్భుతంగా సాగిందని ప్రధాని పేర్కొన్నారు. ఇంధనం, మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, కీలక నైపుణ్యాలు, సంస్కృతి, బ్లూ ఎకానమీ, కనెక్టివిటీ వంటి పలు అంశాలపై లోతుగా చర్చించినట్టు తెలిపారు. ఇతర దేశాధినేతలతో భేటీలో కూడా పలు కీలకాంశాలు ప్రస్తావనకు వచ్చినట్టు వెల్లడించారు.

గుటెరస్‌తో సమావేశం

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్‌తో కూడా మోదీ సమావేశమయ్యారు. ఏఐ ప్రస్థానం, దాని ఫలాలు అన్ని దేశాలకు సముచితంగా అందడంలో ఐరాస పాత్ర తదితరాలపై ఆయనతో లోతుగా చర్చించారు. ఏఐ సాంకేతికతను ప్రపంచ ప్రగతి కోసం మరింత సమర్థంగా వినియోగించే విషయంలో భారత్ అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తుందని గుటెరస్‌కు హామీ ఇచ్చారు.

ఏఐ సదస్సులో కలకలం

టీ-షర్టులు విప్పేసి నిరసన
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం పట్ల యూత్ కాంగ్రెస్ కార్యకర్తల ఆగ్రహం
- 15 మంది నిరసనకారులను అరెస్టు చేసిన పోలీసులు

న్యూఢిల్లీ: ఇండియా కృత్రిమ మేధ(ఏఐ) ఇంపాక్ట్ సదస్సులో ఎగ్జిబిషన్ హాల్ నంబర్-5 వద్ద యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన తెలపడం కలకలం సృష్టించింది. శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో పదుల సంఖ్యలో కార్యకర్తలు ఇక్కడికి చేరుకున్నారు. హఠాత్తుగా టీ-షర్టులు విప్పేసి తమదైన శైలిలో నిరసన వ్యక్తం చేశారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఆయా టీ-షర్టులపై ముద్రించి ఉన్నాయి. అంతేకాకుండా భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫొటోలు కూడా ఉన్నాయి. 'ఎప్‌స్టీన్స్ ఫైల్స్', 'మోదీ రాజీపడ్డారు'అనే వాక్యాలు కూడా ముద్రించారు. నిరసన తెలియజేస్తున్న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను సదస్సుకు హాజరైన కొందరు ప్రతినిధులు ప్రశ్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను అడ్డుకున్నారు. దాదాపు 15 మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. తిలక్ మార్గ్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఉన్నతాధికారులు హెచ్చరించారు. నిరసనకారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఏఐ ఇంపాక్ట్ సదస్సు వేదిక వద్దకు రావడానికి వారు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్నారు. క్యూఆర్ కోడ్‌లు పొందారు. నినాదాలు రాసి ఉన్న టీ-షర్టులు ఎవరికీ కనిపించకుండా స్వెట్టర్లు ధరించారు. ప్రవేశద్వారం వద్ద క్యూఆర్ కోడ్‌లు స్కాన్ చేసి, వేదిక లోపలికి వచ్చాక స్వెట్టర్లు, టీ-షర్టులు తొలగించారు. ఈ మొత్తం వ్యవహారం ఏఐ ఇంపాక్ట్ సదస్సులో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

అన్యాయం జరుగుతుంటే చూస్తూ కూర్చోవాలా?

యూత్ కాంగ్రెస్ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ బడా దేశాల ఎదుట లొంగిపోయారని, మన దేశంలో వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని, మీడియా సైతం ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తోందని ఆక్షేపించింది. సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే అణచివేస్తున్నారని, వీధుల్లోకి వస్తే అరెస్టులు చేస్తున్నారని ఆరోపించింది. అందుకే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం పట్ల తమ వాదనను వినిపించడానికి ఏఐ ఇంపాక్ట్ సదస్సు వేదికను ఎంచుకున్నామని స్పష్టంచేసింది. ఈ సదస్సుకు తాము వ్యతిరేకం కాదని వెల్లడించింది. భారతదేశ ప్రయోజనాలను మోదీ ప్రభుత్వం పణంగా పెట్టడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని తేల్చిచెప్పింది. మన రైతులకు, యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుంటే చూస్తూ కూర్చోవాలా? అని ప్రశ్నించింది. భారతదేశం 140 కోట్ల మంది భారతీయులకు చెందుతుందని స్పష్టంచేసింది. మహాత్మాగాంధీ చూపిన మార్గంలోనే కాకుండా... సర్దార్ భగత్‌సింగ్ చూపిన మార్గంలోనూ నడవడం తమకు బాగా తెలుసని పేర్కొంది. 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ ముక్తాయింపునిచ్చింది.

శుక్రవారం ఏఐ సదస్సులో నిరసన తెలుపుతున్న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు

బుద్ధిలేని, సిగ్గులేని నిరసన: బీజేపీ

యూత్ కాంగ్రెస్ కార్యకర్తల నిరసనపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే.. మన దేశ ప్రతిష్టను ప్రపంచదేశాల ఎదుట నాశనం చేయడానికి కుట్రపూరితంగా అలజడి సృష్టించారని మండిపడింది. ఈ మేరకు బీజేపీ సీనియర్ నేత సంబిత్ పాత్రా శుక్రవారం ఎక్స్‌లో పోస్టుచేశారు. యూత్ కాంగ్రెస్ సభ్యులది నగ్నమైన, బుద్ధిలేని, సిగ్గులేని నిరసన అంటూ ఆక్షేపించారు. ఈ మొత్తం కార్యక్రమానికి రాహుల్ గాంధీ నివాసంలో రాహుల్, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ సమక్షంలో కుట్ర జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఒక ద్రోహి అంటూ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ సైతం పెద్ద ద్రోహి అంటూ ధ్వజమెత్తారు. మనదేశం ప్రగతి పథంలో దూసుకుపోతుండడం చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. యూత్ కాంగ్రెస్ నిరసనను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సైతం తప్పుపట్టారు. 140 కోట్ల మంది భారతీయులు తలదించుకొనే పని చేశారంటూ ఆరోపించారు. కాంగ్రెస్ అహంకారం, నిరాశ మరోసారి బయటపడ్డాయని అన్నారు. పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకులు సైతం తీవ్రంగా స్పందించారు. యూత్ కాంగ్రెస్ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశంలో యువతకు గాంధీ-వాద్రా కుటుంబం తక్షణమే క్షమాపణ డిమాండ్ చేశారు.

ఇక 'ఏలియన్' ఫైల్స్

గ్రహాంతవాసుల ఫైల్స్ విడుదల చేస్తాం: ట్రంప్ ● యూఎఫ్‌ఓల వివరాలు కూడా బహిర్గతం

వాషింగ్టన్: ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన ఫైల్స్ తాలూకు కలకలం సద్దుమణగకముందే ప్రపంచవ్యాప్తంగా అంతకుమించి ఆసక్తి రేపగల మరో ఫైల్స్ వెలుగులోకి రానున్నాయి. గ్రహాంతరవాసులు, అంతరిక్షానికి సంబంధించిన అంతు తెలియని విషయాల తాలూకు పరిశోధనల ఫైల్స్‌ను బహిర్గతం చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు! ఆ ఫైల్స్, వాటి తాలూకు వివరాలను విడుదల చేయాలని సంబంధిత ఫెడరల్ ఏజెన్సీలను ఆదేశిస్తానంటూ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఆయన పోస్ట్ చేశారు. ప్రజల్లో నెలకొని ఉన్న ఆసక్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. గ్రహాంతర జీవులు, గుర్తు తెలియని ఎగిరే వస్తువుల (యూఎఫ్ఓ) గురించి అత్యంత సంక్లిష్టమైన, చాలా ఆసక్తికరమైన, ముఖ్యమైన సమాచార ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేయాలని రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా, ఇతర సంబంధిత ఏజెన్సీల చీఫ్‌లను ఆదేశిస్తానంటూ ఆ పోస్ట్‌లో పంచుకున్నారు. గ్రహాంతరవాసుల ఉనికి నిజమేనంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఇటీవల ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఆ నేపథ్యంలో ట్రంప్ తాజా ప్రకటన వెలువడటం విశేషం. అయితే, ఒబామా అత్యంత రహస్యమైన సమాచారాన్ని బయటపెట్టారని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తద్వారా ఆయన భారీ తప్పిదానికి పాల్పడ్డారంటూ మండిపడ్డారు. పాడ్‌కాస్ట్ హోస్ట్ బ్రియాన్ టైలర్ కోహెన్ ఇటీవలే ఒబామాను ఇంటర్వ్యూ చేశారు. గ్రహాంతరవాసులు నిజంగా ఉన్నారా అని కోహెన్ ప్రశ్నించగా ఒబామా ఆసక్తికరంగా బదులిచ్చారు. ''ఈ విశ్వం చాలా పెద్దది. అనంత విశ్వంలో ఎక్కడో ఓ చోట జీవం ఉండే అవకాశం ఉంటుంది. కానీ సౌర వ్యవస్థల మధ్య చాలా దూరముంది. కనుక గ్రహాంతరవాసులు ఒకవేళ నిజంగానే ఉన్నా వారు మనల్ని సందర్శించే అవకాశం తక్కువ. అయితే నేను అధ్యక్షునిగా ఉండగా గ్రహాంతరవాసులు మనుషులను సంప్రదించారనే ఎలాంటి ఆధారాలూ దొరకలేదు'' అని ఆయన చెప్పుకొచ్చారు. గ్రహాంతరవాసులను పట్టి, అమెరికాలోని నెవడాలో ఏరియా 51గా పిలిచే అత్యంత రహస్య సైనిక స్థావరంలో బంధించి ఉంచారన్న వార్తలు కూడా నిజం కాదన్నారు. గ్రహాంతరవాసులు నిజంగా ఉన్నదీ లేనిదీ తనకూ తెలియదని ట్రంప్ కూడా గతంలో పలుమార్లు చెప్పారు.

దశాబ్దాల ఆసక్తి

గ్రహాంతరవాసుల ఉనికిపై మనుషుల ఆసక్తి ఇప్పటిది కాదు. వారు కనిపించారంటూ దశాబ్దాలుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. అయితే వాటిలో చాలావరకు పుకార్లుగానే మిగిలిపోయాయి. భూమికి అవతల జీవముందని ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలూ లభించలేదు. కాకపోతే అమెరికా గగనతలంపై ఎన్నోసార్లు ఫ్లయింగ్ సాసర్లు, యూఎఫ్ఓలు సంచరించాయనే వార్తలు చాలాసార్లు వచ్చాయి. గగనతలంలో గుర్తు తెలియని వస్తువులను చూశామంటూ పలువురు పైలట్లు ఎన్నోసార్లు చెప్పుకొచ్చారు. యూఎఫ్ఓలపై నాసా దశాబ్దాల పాటు ముమ్మరంగా పరిశోధనలు సాగించింది కూడా. అయితే గ్రహాంతరవాసులు ఉన్నట్లు తమ పరిశోధనల్లో తేలలేదని 2024లో ఓ నివేదికలో నాసా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

మాజీ యువరాజు ఆండ్రూ విడుదల

కొనసాగుతున్న పోలీసుల సోదాలు

లండన్: సెక్స్ రాకెట్ సూత్రధారి జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాలతోపాటు అధికార దుర్వినియోగం, దుష్ప్రవర్తన కేసులో అరెస్టయిన బ్రిటన్ మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్‌బాటన్-విండ్సర్ శుక్రవారం విడుదలయ్యారు. థేమ్స్ వ్యాలీ పోలీసులు ఆయనను 11 గంటలపాటు ప్రశ్నించారు. విడుదలైన అనంతరం ఆండ్రూ నార్‌ఫోక్‌లోని వుడ్‌ఫామ్ హోమ్‌కు చేరుకున్నారు. మరోవైపు ఆండ్రూపై దర్యాప్తు కొనసాగుతోంది. విండ్సర్ రాజప్రాసాదంలో ఆయన గతంలో నివాసం ఉన్న రాయల్ లాడ్జ్‌లో పోలీసులు శుక్రవారం సైతం సోదాలు నిర్వహించారు. ప్రభుత్వ కీలక సమాచారాన్ని, కొన్ని ట్రేడ్ రిపోర్టులను ఎప్‌స్టీన్‌కు చేరవేసిన కేసులో ఆండ్రూను గురువారం ఉదయం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. 66వ పుట్టిన రోజునాడే అరెస్టయ్యారు. ఆండ్రూకు సంబంధించిన ఒక నివాసంలో సోదాలు పూర్తయ్యాయని, మరో నివాసంలో ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. గత కొన్ని శతాబ్దాల్లో బ్రిటిష్ రాజకుటుంబంలో ఒక సభ్యుడు అరెస్టు కావడం ఇదే మొదటిసారి. ఈ వ్యవహారం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చివరిసారిగా 1554లో అప్పటి రాణి ఎలిజబెత్-1(ఎలిజబెత్ ట్యూడర్) తోబుట్టువు అరెస్టయ్యారు. మరోవైపు అధికార దుర్వినియోగం కేసులో మాజీ యువరాజు ఆండ్రూపై ఆరోపణలు రుజువైతే కఠిన శిక్ష పడే అవకాశం ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. అరెస్టు తర్వాత ఆండ్రూ ఇంకా స్పందించలేదు.

బ్రహ్మోత్సవాలు

నగరంపాలెం(గుంటూరు): స్థానిక కృష్ణనగర్ ఒకటో వీధిలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు.

నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్ యార్డులో శుక్రవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.7200, గరిష్ట ధర రూ.8800, మోడల్ ధర రూ.8000 వరకు పలికింది.

ప్రత్యేక అలంకరణలో కనకదుర్గమ్మ

పిడుగురాళ్ల: భవానీ నగర్‌లోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో దుర్గా మల్లేశ్వర స్వామివారి 16 రోజుల పండగ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (శని)	సహరి (ఆది)
గుంటూరు	6.26	5.18
నరసరావుపేట	6.20	5.15
బాపట్ల	6.18	5.13

ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి, పదవులు పొందడానికి ఏఎన్‌యు తాత్కాలిక పాలకులు అనుసరిస్తున్న విధానాలు విద్యావేత్తలను, మేధావులను సైతం విస్మయానికి గురిచేస్తున్నాయి. ఉన్నత ఉద్యోగం కోసం నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని తొలగిస్తే నేడు ఉద్యోగోన్నతి కోసం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఏఎన్‌యూ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల పేరుతో కొనసాగుతున్న భవనంపై డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును తొలగించి తమ నీచ బుద్ధిని చాటుకున్నారు.

ఉన్నత పదవుల కోసం మాజీ సీఎం విగ్రహం, పేర్లు తొలగిస్తూ కుట్ర రాజకీయాలు

విద్యార్థులను రెచ్చగొట్టి దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును తొలగించిన ఉన్నత విద్యావేత్తలు

ఏఎన్‌యూలో తారస్థాయికి చేరిన పచ్చ పిచ్చి..పైశాచిక ఆనందం

ఆచార్య దేఖో భవ

చూడు చూడు నాగార్జున విశ్వవిద్యాలయంలో పాలకుల వికృత చేష్టలు

ఏఎన్‌యూ(పెదకాకాని): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో కుళ్లు, కుట్ర రాజకీయాలకు తెరతీశారు. విద్యా శాఖ మంత్రి ప్రసన్నం కోసం పలువురు పాలకులు అడ్డగోలు నిర్ణయాలు తీసుకుంటూ పాట్లు పడుతున్నారు. పదవుల కోసం విగ్రహాల తొలగింపు, పేర్లు తొలగింపు వంటి కుట్ర రాజకీయాలు చేస్తూ ప్రభుత్వం కళ్ళకు గంతలు కడుతున్నారు. అవినీతి ఆరోపణల నుంచి ప్రభుత్వ పెద్దల దృష్టి మరల్చడానికి వర్సిటీలో కొందరు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. పలువురు టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థులు ఇంజనీరింగ్ కళాశాలకు మాజీ సీఎం వైఎస్సార్ పేరు మార్చాలని, అవినీతి కాంట్రాక్టర్‌ను తొలగించాలని బుధవారం ఇన్‌చార్జి వీసీ ఆచార్య కె. గంగాధరరావుకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసి 24 గంటలు కూడా గడవక ముందే గురువారం క్రేన్‌ను రప్పించి ఇంజనీరింగ్ కళాశాల భవన సముదాయంపై ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నేమ్ ప్లేటును తొలగించేందుకు అధికారులు తీసుకున్న నిర్ణయం వర్సిటీలో చర్చనీయాంశంగా మారింది.

డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు తొలగించడం బాధాకరం

ఈ విషయంపై మాజీ వీసీ ఆచార్య పి.రాజశేఖర్ మాట్లడుతూ ముఖ్యమంత్రిగా ఉండి ప్రమాదవశాత్తూ మరణించిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరును నాగార్జున విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలకు ఏర్పాటుచేయాలనే నిర్ణయం 2009 లోనే తీసుకున్నారు. అప్పుడు జరిగిన పాలక మండలి, అకడమిక్ సెనేట్ ముక్తకంఠంతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అప్పటి నిర్ణయమే కొనసాగుతుంది. ఒక యూనివర్సిటీకి పాలకమండలితో పాటు అకడమిక్ సెనెట్ కూడా ఎంతో కీలకమైనవిగా ఉంటాయి. ఆ నిర్ణయం అమలు పరచడం జరిగింది. ఇందులో ఎటువంటి రాజకీయ దురుద్దేశాలు లేవు. ఒక ముఖ్యమంత్రి చనిపోయినప్పుడు ఆయనను గౌరవించటంగా భావించి ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు కళాశాలకు ఆయన పేరు తొలగించటం బాధాకరం, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని అగౌరవపరచటంగా భావిస్తున్నానన్నారు. పేరు తొలగింపును ఖండించిన వారిలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైఎస్సార్ సీపీ విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షుడు పంతగాని రమేష్, అధ్యక్షుడు ఆసిఫ్, ఉపాధ్యక్షుడు పంతగాని చంద్, నాని, కృష్ణమోహన్ చంద్, విజయ్ ఉన్నారు.

మసకబారిన వర్సిటీ ప్రతిష్ట

- ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తాత్కాలిక పాలకుల పాలనలో తన ప్రాభవాన్ని కోల్పోతోంది. కొందరు తాత్కాలిక పాలకులు, అధికారులు వారికి అధికారం రాగానే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. వర్సిటీ హాస్టళ్లలో అపరిశుభ్ర ఆహారం పై విద్యార్థుల ఆందోళనలు, పరీక్షల నిర్వహణ, ఆయా పరీక్షలలో వందలాది మంది విద్యార్థులు ముందు ప్రకటించిన ఫలితాలలో ఫెయిల్ కావడం అదే విద్యార్థులు రీ వాల్యుయేషన్‌లో పాస్ కావడం వంటి గందరగోళ పరిస్థితులు, పరీక్షా ఫలితాల వెల్లడిలో సైతం లోపాలు లాంటి వాటితో వర్సిటీ ప్రతిష్ట మసకబారుతోంది.
- వర్సిటీ దూరవిద్యా కేంద్రం, పీజీ కోర్సుల విభాగం, పలువురు నిబంధనలకు విరుద్ధంగా విశ్రాంత సిబ్బంది నియామకం , వర్సిటీ నిధుల దుర్వినియోగం, వర్శిటీ వాహనాలపై ఇష్టానుసారం బిల్లులు, దూరవిద్య కేంద్రంలో వసూళ్లు, ఈపీఎఫ్ ,గ్రాట్యుటీ, నగదు చెల్లింపులలో ఆరోపణలు, పలు శాఖల వారు వర్సిటీ ఖాతాలను స్తంభింపజేసి, కోట్లాది రూపాయల బకాయిలను వసూలు చేయడం వంటి అవినీతి, అస్తవ్యస్త పాలనతో వర్సిటీ అధ్వానంగా తయారైంది.
- ఇప్పటికే ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో సైతం ఏఎన్‌యూ గతం కంటే 24 స్థానాలు దిగువకు పడిపోవడం అధికారుల, తాత్కాలిక పాలకుల డొల్లతనాన్ని బహిర్గతం చేసింది.

పథకం ప్రకారమే వైఎస్సార్ విగ్రహం తొలగింపు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కళాశాలలకు అనుమతులు ఇవ్వడంతో పాటు స్వహస్తాలతో ఆ భవనాలకు ప్రారంభోత్సవం చేసిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును కొన్ని దుష్టశక్తులు ఒక పథకం ప్రకారమే తొలగించాయి. ఏఎన్‌యూలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్సార్ విగ్రహం తొలగించి ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం ఆరాటపడిన కొందరు అధికారులు ఒక పథకం వేసినట్లు విశ్వసనీయ సమాచారం. 2024 జూన్ 10వ తేదీన ఐజేఎంలో జరిగిన వ్యూహరచన ప్రకారం టీఎన్‌టీయుసీ నాయకులు, అధ్యాపకులు మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్దకు చేరుకున్నారు. విగ్రహం ఎదుట ధర్నాలు, నిరసనలతో విగ్రహం తొలగించాలని నినాదాలు చేశారు. పట్టుమని పది మంది కూడా ఆ సమయంలో అక్కడ లేకపోయినా గంటల వ్యవధిలో అక్కడికి పొక్లయిన్ తెప్పించిన అప్పటి పాలకులు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని తొలగించారు.

వైఎస్సార్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న టీఎన్‌టీయూసీ నాయకులు, అధ్యాపకులు (ఫైల్)

న్యూస్‌రీల్

మిర్చి యార్డు చైర్మన్‌గా అప్పారావు బాధ్యతల స్వీకరణ

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్‌గా కుర్రా అప్పారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అలాగే యార్డు వైస్ చైర్మన్‌గా బిట్రగుంట మల్లిక, పాలకవర్గ సభ్యులుగా నక్కల వంశీకృష్ణ, కేవీ సత్యనారాయణ, ఎం.మంగ భాయ్, కె.వి జయలక్ష్మి, మొహమ్మద్ హఫీజ్, ఎం.సైదయ్య, షేక్ ఖాదర్ భాయ్, బి.జాన్ సైదా, డి.విజయమ్మ, చంద్రగిరి బాబు, ఐ.వెంకటలక్ష్మి, డి.భాగ్యారావు, కె.శ్రావణ కుమారిలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర(నాని), వ్యవసాయ మార్కెట్ కమిటీ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, మార్కెటింగ్ శాఖ ఏడీ సత్యనారాయణ చౌదరి, యార్డు కార్యదర్శి ఎ.చంద్రిక, పలువురు అధికారులు, పార్టీ నాయకులు కుర్రా అప్పారావును కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

తుల్జా భవానీ మునేశ్వరస్వామి ఆలయం ధ్వంసం

అచ్చంపేట: అచ్చంపేట మండలం పుట్లగూడెం గ్రామ సమీపంలోని అడవిలో 14వ శతాబ్దంలో నిర్మించిన తుల్జా భవానీ మునేశ్వర స్వామి వారి దేవాలయంపై మరోసారి గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి ఆనవాళ్లను తొలగించడం సంచలనంగా మారింది. ఈ సంఘటనను అఖిల భారతీయ గిరిజన వికాస్ పరిషత్ సంఘం ఉపాధ్యక్షుడు వాంకడోత్ శ్రీనివాస్ నాయక్, కార్యవర్గ సభ్యులు బాణవతు మురళి నాయక్, మూడవతు శివ నాయక్, గూగులోతు సీతారాం నాయక్ లు ఖండించారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన తుల్జా భవానీ అమ్మవారిని అచ్చంపేట, బెల్లంకొండ మండలాల్లోని గిరిజన తండాలకు సంబంధించి గిరిజనులు ఎక్కువగా పూజిస్తారన్నారు. చుట్టుపక్క గ్రామాల ప్రజలు పూజలు చేస్తుంటారని తెలిపారు. అలాంటి దేవాలయం గుర్తులను ఆనవాళ్లను చెరిపేసే ప్రయత్నం చేసిన దుండగులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

23న ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల



గోళ్ళపాడు (ముప్పాళ్ల): గోళ్ళపాడు గ్రామంలో వేంచేసియున్న ప్రసన్నాంజనేయస్వామి 34వ జయంతి తిరునాళ్ల ఈ నెల 23వ తేదీన జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. తిరునాళ్ళలో భాగంగా 21వ తేదీ తెల్లవారుజాము నుంచి ఆలయంలో హరే రామ నామ సంకీర్తన ఏకాహం, ప్రసన్నాంజనేయ స్వామి వారి గ్రామోత్సవం, 22న స్వామి వారికి సకల నదీజల పంచామృత స్నపన, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. సాయంత్రం లక్ష్మీనృసింహస్వామి కల్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. 23న హనుమద్దీక్ష విరమణ, సామూహిక ఆకు పూజలు, పొంగళ్ళు సమర్పణ, సాయంత్రం హనుమత్‌జ్యోతి దర్శనం, తిరునాళ్ల జరుగుతుందన్నారు.

వివక్ష లేకపోవడమే సామాజిక న్యాయం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్

మాట్లాడుతున్న సేవాధికార సంస్థ కార్యదర్శి

గుంటూరు లీగల్: కుల, మత, లింగ, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా మహిళలు, అణగారిన వర్గాలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రతి ఒక్కరికీ సమానమైన గౌరవం దక్కడం, ఏ రంగంలోనైనా వివక్ష లేకుండా సమాన హక్కులను కలిగి ఉండడమే సామాజిక న్యాయం అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ ఆధ్వర్యంలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవంపై న్యాయ విజ్ఞాన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రజలకు అందే న్యాయపరమైన హక్కుల గురించి వివరించారు. లోక్ అదాలత్ ద్వారా దీర్ఘకాలంగా ఉన్న న్యాయపరమైన సమస్యలను రాజీ దిశగా పరిష్కారం కోసం కృషి చేయడం , అవగాహనా సదస్సుల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు చట్టాలపరంగా జరిగే న్యాయాల గురించి తెలియజేస్తామన్నారు.

న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అమలులో ఉన్న, ప్రజలకు అందే పలు పథకాల గురించి వివరించారు. అట్టడుగు వర్గాల సాధికారతపై అవగాహన కల్పించారు. అర్హులైన వారికి అవసరమైన కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్, ఆధార్ కార్డు, అందించడంలో సహకరించాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ సలీం బాషా, డీసీపీఓ నుంచి విజయ్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ డీడీ చెన్నయ్య, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు, సీడబ్ల్యూసీ నుంచి ప్రమీల, డిస్ట్రిక్ట్ మిషన్ కో–ఆర్డినేటర్ శ్రీవాణి, సామాజిక న్యాయంపై అవగాహన కల్పించారు.

తొలిసారిగా నృసింహస్వామి రథోత్సవం రద్దు

మంగళగిరి టౌన్: దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి గాంచిన మంగళగిరిలో వేంచేసియున్న లక్ష్మీ నరసింహ స్వామి వార్ల దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 22 నుంచి మార్చి 5వ తేదీ వరకు నిర్వహించేందుకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 1వ తేదీన పొన్నవాహనం, 2వ తేదీ కల్యాణ మహోత్సవం జరగనుంది. 3వ తేదీన జరిగే రథోత్సవాన్ని రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఈవో సునీల్‌కుమార్ మాట్లాడుతూ మూడవ తేదీన మధ్యాహ్నం 3 గంటల నుంచి రథోత్సవాన్ని ప్రారంభించాల్సి ఉండగా చంద్ర గ్రహణం కారణంగా ఆగమ శాస్త్ర పెద్దలు నిర్ణయించిన మేరకు, వారి సూచనల మేరకు రద్దు చేస్తున్నామని, భక్తుల కోసం ఉదయం 7.30 నుంచి 8.30 గంటల వరకు స్వామి వారిని రథంపై నుంచే దర్శించేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఎప్పటిలాగే రథాన్ని అలంకరించి శాస్త్రోక్తంగా స్వామివారిని అధిష్ఠింపచేస్తామని పేర్కొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి వారి దివ్యరథోత్సవం (ఫైల్)

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): జిల్లాలో నేడు స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర (ఎస్ఏఎస్ఏ) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. ఈ మేరకు శుక్రవారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 'జీరో లిటర్ గవర్నెన్స్'థీమ్ తో కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో మున్సిపల్ , పంచాయతీ ఇతర శాఖలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రంలో శుభ్రతను ప్రోత్సహించేందుకు 'జీరో లిటర్ గవర్నెన్స్' థీమ్‌తో పూర్తిగా చెత్త లేని పరిసరాలను సాధించే లక్ష్యంతో రూపొందించారన్నారు. జీరో లిటర్ గవర్నెన్స్ అంటే రోజువారీగా వ్యర్థాల రహిత జీవన విధానం, సమాజంలో చెత్త నిర్మూలన, నిర్వహణ ద్వారా పరిసరాలను శుభ్రంగా మార్చవచ్చు అన్నారు. జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు , మండలాల్లో గ్రామ వార్డు స్థాయిలో పరిశుభ్రమైన వార్డు, గ్రామంపై అవగాహన కార్యక్రమాలు అన్ని శాఖల అధికారులు నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల్లోనూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛంద్రా –స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛతా కార్యక్రమాలను నిరంతరం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీనికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. పరిశుభ్రమైన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తుందని చెప్పారు. పరిశుభ్ర పరిసరాల వల్ల ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని పేర్కొన్నారు.

సచివాలయం తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

- గ్రామ సచివాలయాన్ని తరలించే ప్రయత్నం చేసిన అధికారులు
- మూడు ట్రాక్టర్లలో ఫర్నిచర్ నింపిన అధికారులు
- గ్రామస్తులు అడ్డుకోవటంతో పారిపోయిన ఎంపీడీవో, పోలీసులు
- అధికారం అండతో సచివాలయం తరలింపునకు ప్రయత్నం
- స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే తరలింపు
- పోలీసులతో గ్రామ ప్రజలను బెదిరించే ప్రయత్నం

ఎంపీడీవో, పోలీసులను అడ్డుకుని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

ట్రాక్టర్లలోకి ఎక్కించిన సచివాలయం సామగ్రిని దింపుతున్న ప్రజలు

గుంటూరు రూరల్: ఏడు సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు సేవలందిస్తున్న గ్రామ సచివాలయాన్ని మరో గ్రామానికి తరలించాలని ఎంపీడీవో, పోలీసులు చేసిన ప్రయత్నాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు. అధికారం అండతో గ్రామ సచివాలయాన్ని మరో గ్రామానికి తరలిస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే పెదనందిపాడు మండలం గిరిజవోలుగుంటపాలెం , అబ్బినేనిగుంటపాలెం గ్రామాలకు సంబంధించిన గ్రామ సచివాలయాన్ని గిరిజవోలుగుంటపాలెంలో ఏడు సంవత్సరాల కిందట రూ.40 లక్షలతో నూతన భవనాన్ని నిర్మించారు. రెండు గ్రామాలకు చెందిన ప్రజలు ఆ సచివాలయం ద్వారా ప్రభుత్వ సేవలు పొందుతున్నారు. ఎంపీడీవో పోలీసులను వెంటబెట్టుకుని మూడు ట్రాక్టర్లలో మధ్యాహ్న సమయంలో సచివాలయానికి చేరుకున్నారు. గ్రామ సచివాలయంలోని కంప్యూటర్లు, టేబుల్స్, కుర్చీలు తదితర సామగ్రిని ట్రాక్టర్లకు ఎత్తి తరలించే ప్రయత్నం చేశారు. విషయం తెలిసిన గ్రామస్తులు గ్రామ సచివాలయం వద్దకు చేరుకున్నారు. గ్రామ సచివాలయం సామగ్రిని ఎందుకు తరలిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. ఎంపీడీవో పొంతనలేని సమాధానం చెప్పగా గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామ సచివాలయాన్ని తరలిస్తే ఊరుకునేది లేదని గ్రామస్తులు స్పష్టం చేశారు. ఎంపీడీవో గ్రామస్తులను పోలీసులతో బెదిరించాలనే ప్రయత్నం చేశారు. కానీ గ్రామ ప్రజలు భయపడకుండా తమ గ్రామంలోని గ్రామ సచివాలయాన్ని తరలిస్తే ధర్నా చేస్తామని హెచ్చరించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అధికార పార్టీ నేతలు చేస్తున్న కుట్ర అంటూ నినాదాలు చేశారు. గిరిజవోలు గుంటపాలెంలో రెవెన్యూ ఎక్కువగా ఉండటంతో ఏడు సంవత్సరాల క్రితం సచివాలయాన్ని రెండు గ్రామాల ప్రజల సమ్మతితో నిర్మించారని, అప్పుడు లేని ఇబ్బంది నేడు ఎందుకు వచ్చిందని గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు. టీడీపీ ప్రజాప్రతినిధులు పోలీసులతో గ్రామ ప్రజలను బెదిరించి గ్రామ సచివాలయాన్ని ఏబీ పాలెంకు తరలించాలని కుట్రలు పన్నుతున్నారని గ్రామంలోని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని మహిళలు, ప్రజలు ఒక్కసారిగా సచివాలయం వద్దకు చేరుకోవటంతో ఎంపీడీవో, పోలీసులు అక్కడి నుంచి వెనుదిరిగారు. తమ గ్రామం నుంచి సచివాలయానిన తరలిస్తే చూస్తూ ఊరుకోమని గ్రామ ప్రజలు హెచ్చరించారు. ఎంపీడీవో, పోలీసులపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. అధికారుల అధికార దుర్వినియోగానికి నిరసనగా శనివారం గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేయనున్నట్లు తెలిపారు.



సచివాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న గ్రామ ప్రజలు

దుర్గమ్మ అన్నదానానికి రూ. 5 లక్షల విరాళం

రూ. 5 లక్షల విరాళాన్ని అందజేసిన గుంటూరు భక్తుడు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ అమ్మవారి నిత్యాన్నదానానికి గుంటూరుకు చెందిన ముప్పవరపు రమేష్‌కుమార్, మాధవి తమ కుమారుడు మెగా హర్ష పేరిట రూ. 5,01,116 విరాళాన్ని అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను ఆలయ అధికారి బహూకరించారు.

డిపోలు, గ్యారేజీల ప్రైవేటీకరణ విరమించాలి

ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద ధర్నా

ధర్నా నిర్వహిస్తున్న ఎస్‌డబ్ల్యూఎస్ నాయకులు

చీరాల:డిపోలు, గ్యారేజీల ప్రైవేటీకరణను విరమించాలని కోరుతూ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండులు, గ్యారేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న విద్యుత్ బస్సులను ఆర్టీసీ ద్వారా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్యారేజీలు, డిపోలు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం ద్వారా ఆర్టీసీ ఆస్తులను కోల్పోవడంతో పాటు వేల మంది కార్మికుల ఉపాధి, ప్రజల సౌకర్యం దెబ్బతింటుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినప్పటికీ అందుకు తగిన బస్సులు, సిబ్బందిని పెంచకుండా ఉన్న సిబ్బందిపై భారం మోపిందన్నారు. పెరుగుతున్న ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త బస్సులను ఆర్టీసీ యాజమాన్య నిర్వహణలో నడపాలని కోరారు. వేల పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీచేయకుండా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో సిబ్బందిని తీసుకునేందుకు ప్రయత్నం చేయడమే కాకుండా ప్రైవేటీకరించాలని చూడడం సరికాదన్నారు. జీఓ నెం.88ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే ప్రమాదాల తీవ్రత పెరుగుతుందని, ప్రయాణికుల భద్రత ఉండదన్నారు. చార్జీల భారం ప్రయాణికులపై పడుతుందన్నారు. ఎన్నికల ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. నాయకులు కేబీకే రెడ్డి, తులసిరావు, వైవీ రావు, వెంకటేశ్వర్లు, జయరావు, బాష, ఎస్ఆర్ఎం రావు, కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.మాణిక్యరావు, సీఐటీయూ అధ్యక్షకార్యదర్శులు ఎన్.బాబూరావు, ఎం.వసంతరావు, జేవీవీ నాయకులు నారపరెడ్డి ఉన్నారు.

మిర్చి యార్డు సమాచారం
(శుక్రవారం ధరలు)

వచ్చిన బస్తాలు	76,748
అమ్మకాలు	85,937
నిల్వ	17,482

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,500–20,000
నంబరు–5	13,500–22,000
341	14,000–23,000

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	13,000–19,500
నంబరు–5	13,000–20,500
341	14,000–22,500

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	13,000 – 17,500
బాడిగ–355	14,000 – 24,000
దేవనూరు డీలక్స్	15,500 – 24,500
ఆర్మూర్	13,000 – 16,500
తాలుకాయలు	8,000 – 11,500

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	13,000–17,000
బాడిగ – 355	14,000–23,000
తాలు	8,500 – 10,500

–కొరిటెపాడు (గుంటూరు)

పసుపు ధరలు
(శుక్రవారం)

యార్డుకు వచ్చిన బస్తాలు : 171

కొమ్ములు : 146 బస్తాలు (ధర రూ॥ల్లో)

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
10,001	11,600	11,600

కాయలు : 25 బస్తాలు

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
10,001	11,600	11,600

మొత్తం అమ్మకాలు : 531.75 క్వింటాళ్లు

–దుగ్గిరాల

క్లుప్తంగా

రేపు పారా బ్యాడ్మింటన్ ఎంపికలు

ఫిరంగిపురం: ఈ నెల 25, 26 తేదీల్లో విజయనగరంలో నిర్వహించే రాష్ట్ర పారా బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్‌నకు గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో 22న ఎంపికలు నిర్వహించనున్నారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జాయింట్ సెక్రటరీలు డాక్టర్ వై.శ్రీనివాసగౌడ్ , పి.వెంకటేశ్వర్లు సంయుక్తంగా ఈ మేరకు వివరాలు తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోపు తమ పేరును 70135 69514ను సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు.

నామినేషన్ల ఉపసంహరణ

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ శుక్రవారం జరిగిందని ఎన్నికల అధికారి సీహెచ్.శ్రీనివాస్ తెలిపారు. అనంతరం సెక్రటరీకి ఇద్దరు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌కు 11 మంది (పురుషులు), ముగ్గురు (మహిళలు) పోటీలో ఉన్నారని, వైస్ ప్రెసిడెంట్ (దామా మహేశ్వరరావు), జాయింట్ సెక్రెటరీకి (పాకనాటి ఉమామహేశ్వరరావు), ట్రెజరర్‌కి (కండె కాంతారావు)ల నామినేషన్లు ఒక్కొక్కటి ఉన్నాయని, పోటీ లేకుంటే ఎన్నిక ఏకగ్రీవమైనట్లు చెప్పారు. స్టేడియం పాలకవర్గ ఎన్నికలకు సంబంధించి సెకటరీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌కు మార్చి 1న ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణంలో ఉదయం 7 – మధ్యాహ్నం 2 గంటల వరకు లెక్కింపు, ఫలితాల వెల్లడి జరుగుతుందన్నారు.

ఇంజినీరింగ్ కాలేజీకి వైఎస్సార్ పేరును పునరుద్ధరించాలి

ఏఎన్‌యూ వీసీకి వైఎస్సార్ విద్యార్థి విభాగం వినతిపత్రం

వీసీకి వినతిపత్రం అందించిన అనంతరం మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం నాయకులు

ఏఎన్‌యూ (పెదకాకాని): ఏఎన్‌యూలోని ఇంజినీరింగ్ కళాశాలకు మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు తొలగించడం అన్యాయమని, తక్షణమే వైఎస్సార్ పేరును పునరుద్ధరించాలని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గురువారం ఇంజినీరింగ్ కళాశాలకు ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును తొలగించిన సంగతి తెలిసిందే. దీనిపై వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నాయకులు వర్సిటీ వీసీ ఆచార్య కె.గంగాధరరావు, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలంలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎ. రవిచంద్ర మాట్లాడుతూ... ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ కళాశాలకు 2009 లోనే వైఎస్ రాజశేఖర రెడ్డి పేరు పెట్టారన్నారు. అప్పటి వీసీ హరగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో 11 మందితో కమిటీ వేశారన్నారు. యూనివర్సిటీ పాలకమండలి సమావేశంలో, అకడమిక్ సెనెట్‌లోనూ ఏకగ్రీవ తీర్మానం చేసి ఇంజినీరింగ్ కాలేజీకి వైఎస్సార్ పేరు పెట్టారని గుర్తు చేశారు. పాలకమండలి తీర్మానం లేకుండా ఆ పేరు ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి వైఎస్సార్ పేరు తొలగించాలని చెప్పిందని వీసీ, రిజిస్ట్రార్ లు ఇరువురూ అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటన్నారు. వైఎస్సార్ పేరుంటే వెబ్ ఆప్షన్స్‌లో విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని ఉన్నతాధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కళాశాల కోడ్, లాంగ్ ఫార్మ్ రెండూ ఉంటాయని వీసీని ప్రశ్నించారు. పదేహేనేళ్లుగా లేని ఇబ్బంది ఇప్పుడు ఎలా వచ్చిందో చెప్పాలన్నారు. టీఎన్ఎస్ఎఫ్ నేతలు వినతి పత్రం ఇవ్వగానే వైఎస్సార్ పేరు ఎందుకు తొలగించారని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కళాశాలలను అనుమతులు ఇప్పించడంతోపాటు ఆయన స్వహస్తాలతో ప్రారంభించడంతో పాటు వాటి అభివృద్ధికి ప్రత్యేక సహకారం అందజేశారని గుర్తు చేశారని గుర్తు చేశారు.

రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్

రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ అరాచక పాలన చివరికి యూనివర్సిటీల్లో కూడా యథేచ్ఛగా కొనసాగుతోందని విమర్శించారు. వైఎస్సార్ పేరు ఇంజినీరింగ్ కాలేజీతోపాటు విద్యార్థులకు ఇచ్చే రిసెర్చ్ ఫెలోషిప్‌కి కూడా వైఎస్సార్ పేరు పెట్టారని గుర్తు చేశారు. తొలగించిన పేరుని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎన్‌యూ వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పంతగాని రమేష్, యూనివర్సిటీ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శివారెడ్డి, నాయకులు భాను కిరణ్, చందు, శ్రీనివాస్, అరుణ్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో నియామకాలు

పట్నంబజారు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాకు చెందిన పలువురిని పలు పదవుల్లో నియమిస్తూ.. ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు శుక్రవారం కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తాడికొండకు చెందిన రాయపూడి చైతన్య, జిల్లా క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి చుక్కా ఇమ్మానియేల్, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కార్యదర్శిగా ముక్కెర శివకృష్ణ, జిల్లా మైనారిటీ విభాగం కార్యదర్శిగా అవుతుల్లి షేక్ సైదా, ఇంటలెక్చువల్ ఫోరం జిల్లా కార్యదర్శి షేక్ రెహ్మతుల్లాలు నియమించారు. తాడికొండ నియోజకవర్గం మండల పార్టీ ఉపాధ్యక్షులుగా షేక్ మీరావలి, ఉడతా నాగరాజు, ఫిరంగిపురం మండలం ప్రధాన కార్యదర్శి సయ్యద్ మీరా లను నియమించారు.

అంబటికి ఎమ్మెల్సీ తోట పరామర్శ

మాజీ మంత్రి అంబటితో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తోట, ఆమంచి, సుధాకర్

నగరంపాలెం (గుంటూరు వెస్ట్) : మాజీ మంత్రి అంబటి రాంబాబు కార్యాలయం, ఇంటి వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు సృష్టించిన దమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. టీడీపీ మూకల విధ్వంస కాండలో ధ్వంసమైన గుంటూరు సిద్ధార్థ నగర్‌లోని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇల్లు, కార్యాలయాన్ని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, కాపు నాయకుడు దాసరి రాము శుక్రవారం సందర్శించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబుని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

■ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ అంబటి రాంబాబు ఇంటిపై వద్ద టీడీపీ మూకలు దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దమనకాండలు ఉధృతంగా చేస్తున్నారని మండిపడ్డారు. అంబటి రాంబాబుపై, ఇల్లు, కార్యాలయంపై జరిగిన హింసకాండను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.

■ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ అంబటి రాంబాబు ఇంటి వద్ద పోలీసులను అడ్డుగా పెట్టుకుని దాడి చేసే ప్రయత్నం చేయడంపై రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఇది రాష్ట్ర డీజీపీ అసమర్థత అని ఒప్పుకోవాలని అన్నారు. కనీసం అంబటి రాంబాబు ఇల్లు, కార్యాలయం వద్ద బందోబస్తుకు వచ్చిన ఒక్క పోలీస్‌నైనా సస్పెండ్ చేశారా అని ఆయన ప్రశ్నించారు.

■ నంబర్–1 టీవీ న్యూస్ ఛానల్ ఎండీ సుధాకర్ మాట్లాడుతూ అంబటి ఇంటి వద్ద జరిగిన విధ్వంసకాండపై సాక్షాత్తు గుంటూరు –2 టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి భర్త వచ్చి నిలబడడం ఏంటని అన్నారు. ఇప్పటి వరకు దీనిపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఏం మాట్లాడలేదని అన్నారు. అంబటి రాంబాబుకు కులమంతా అండగా ఉంటుందని, వైఎస్ఆర్‌సీపీ ముద్ర వేసినా భయపడేది లేదన్నారు. ఏ కాపు నాయకుడిపై దాడులు జరిగినా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తున్నామని చెప్పారు.

సమాన అవకాశాలతో సామాజిక న్యాయం

రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్) : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చెబుతున్న వికసిత్ భారత్‌లో రూ.20 లక్షల కోట్ల ఉద్దీపన పథకాలలో సామాజిక న్యాయం, పేదలకు స్థానం ఎక్కడుందో చూపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీపీఐ, ఏఐటీయూసీ జిల్లా సమితుల ఆధ్వర్యంలో గుంటూరు కొత్తపేటలోని మల్లయ్య లింగంభవన్‌లో సంపద పునఃపంపిణీతో సామాజిక, ఆర్థిక న్యాయం' అనే అంశంపై శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.

■ జనగణనతో పాటు కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని కోరుతూ 'మా వాటా– మాకివ్వండి' నినాదంతో వాడవాడలా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళి వారిని చైతన్యవంతులను చేయాలని, అందుకు సామాజిక వర్గాల ప్రయోజనాల కోసం పోరాడే ఉద్యమకారులు ఒకే వేదికపైకి రావాలని పిలుపునిచ్చారు.

■ జన విజ్ఞాన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ సామాజిక న్యాయం అమలులో కేరళ రాష్ట్రం ముందుందని, ఆ రాష్ట్రాన్ని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన రాష్ట్రాలు ముందుకు రావాలని అన్నారు.

■ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా నేటికి సామాజిక న్యాయం గురించి చర్చించుకోవడం శోచనీయమని అన్నారు.

■ ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాజిక న్యాయం రిజర్వేషన అంశం కాదని, అన్ని రంగాల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించటమే సామాజిక న్యాయమని అన్నారు.

■ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, బీసీ మహాసేన సభ రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వేల్పూరి నరసింహారావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సీపీఐ నగర సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి, సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ తదితరులు ప్రసంగించారు.

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం

- పీఏసీఎస్ ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మొవ్వా వెంకటేశ్వరరావు
- ఐదవ రోజుకు చేరిన పీఏసీఎస్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

నిరసన వ్యక్తం చేస్తున్న పీఏసీఎస్ ఉద్యోగులు

కొరిటెపాడు(గుంటూరు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార ఉద్యోగుల యూనియన్ల జేఏసీ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు, ఏసీబీ, గుంటూరు సిటీ బ్రాంచ్, కొరిటెపాడు, అమరావతి, పెదకూరపాడు, చేబ్రోలు బ్రాంచ్‌ల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు నిరవధిక సమ్మెలో భాగంగా గుంటూరు బ్రాడీపేటలోని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్(జీడీసీసీబీ) ప్రధాన కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పీఏసీఎస్ ఉద్యోగుల నిరవధిక సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది.

■ ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మొవ్వా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఖజానాకు భారం కాని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్షంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.

■ గత నాలుగు నెలలుగా శాంతియుతంగా నిరసనలు, ధర్నాలు చేపట్టినప్పటికి ప్రభుత్వం, అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం దుర్మార్గం అని అన్నారు.

■ జీవో నంబరు–36ను వెంటనే అమలు పరచాలని, ఉద్యోగుల గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేయాలని అన్నారు.

■ ప్రతి ఉద్యోగికి రు.5లక్షల వరకు ఆరోగ్యబీమా కల్పించాలని, 2019 తర్వాత సహకార సంఘాల్లో చేరిన సిబ్బందిని వెంటనే రెగ్యులర్ చేయాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచి సహకార ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గోగినేని కిషోర్, బాషా, మెట్టు శేషగిరిరావు, జగదీష్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు, నాగూల్ షరీఫ్ తదితరులు

గుంటూరు మెడికల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 8న ఏపీ ఎన్జీజీవోస్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో జిల్లాలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు మార్చి 3, 4 తేదీలలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎన్జీజీవోస్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. స్థానిక ఏపీ ఎన్జీజీవోస్ కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లాలోని మహిళ ఉద్యోగులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్యాంసుందర్ శ్రీనివాస్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ నాగూల్ షరీఫ్, జిల్లా ఉమెన్ వింగ్ ఛైర్ పర్సన్ ఎస్ కె తాజున్నీసా, కన్వీనర్ ఎం విజయలక్ష్మీ, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సెపక్ తక్రా విజేత యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల

సత్తెనపల్లి: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పురుషుల సెపక్ తక్రా పోటీలు పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని విద్యాకేంద్రం డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు.ఈ టోర్నమెంట్ లో మొత్తం 8 జట్లు పాల్గొనగా నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో పోటీలు జరిగాయి. విజేతగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సాధించగా ద్వితీయ స్థానాన్ని వాసవీ డిగ్రీ కళాశాల నరసరావుపేట సాధించింది అదే విధంగా తృతీయ స్థానాన్ని ప్రగతి డిగ్రీ కళాశాల సత్తెనపల్లి సాధించింది. విజేతలకు ఆచార్య నాగార్జున యూనివర్శిటీ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పి.పి.యస్పాల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు అందజేశారు. ఏజీకేఎం కళాశాల రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ దాసరి కోటేశ్వరరావు, సెలక్షన్ కమిటీ మెంబర్స్ ధనలక్ష్మీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సి.హెచ్.వెంకట్రావు, వై వేలంగిని రెడ్డి, సెక్రెటరీ శివరామకృష్ణ పాల్గొన్నారు.

గ్రామీణ డాక్ సేవకులు కీలకం

ఏర్పాట్లను పరిశీలిస్తున్న శ్రీదేవి తదితరులు

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్): ఈ నెల 22 వ తేదీన 'గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనం' నిర్వహించనున్నట్లు చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీదేవి తెలిపారు. గుంటూరు నగర శివారులో గల బొమ్మిడాల నగర్‌లో ఉన్న శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సొసైటీలో ఆదివారం జరగబోవు కార్యక్రమం ఏర్పాట్లను ఆమె శుక్రవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వేలాది గ్రామీణ డాక్ సేవకులను ఒకే వేదికపైకి తెచ్చి సేవలకు గుర్తింపు ద్వారా ప్రోత్సహించడం ఈ సమ్మేళనం లక్ష్యం అన్నారు. ఉత్తమంగా పనిచేసిన 10 మంది గ్రామీణ డాక్ సేవకులను సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ (గుంటూరు డివిజన్) యలమందయ్య , అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ (విజయవాడ) ఎస్. వీర నారాయణ, సూపరింటెండెంట్ పోస్టల్ స్టోర్స్ (విజయవాడ) రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండోనేషియా బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో లిఖిత విజయం

భారతదేశ పతాకంతో ముక్కపాటి లిఖిత

శావల్యాపురం: అంతర్జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో ముక్కపాటి లిఖిత విజయం సాధించినట్లు కోచ్ రాగుల రాధా కృష్ణమూర్తి శుక్రవారం తెలిపారు. ఈ నెల 14 నుంచి 19 వరకు ఇండోనేషియా దేశంలో జరిగిన అంతర్జాతీయ ఇండియా బాల్‌బ్యాడ్మింటన్ టెస్టు సిరిస్‌లో సీనియర్ విభాగంలో బాలికల పోటీల్లో విజయం సాధించి ప్రశంసా పత్రం, గోల్డ్ పతకం అందుకొని దేశ కీర్తి ప్రతిష్టలు పెంచిందన్నారు. కనమర్లపూడి గ్రామానికి చెందిన ముక్కపాటి లిఖిత శావల్యాపురం జడ్పీ ఉన్నత పాఠశాల్లో 10 తరగతి వరకు విద్యాభ్యాసం చేసింది. ప్రాథమిక దశ నుంచి విద్యతో పాటు అంచెంచెలుగా క్రీడల్లో రాణిస్తూ మండలస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎదిగింది. పల్నాడు జిల్లా నుంచి ఏకైక యువతిగా గుర్తింపు పొందింది. ఇండోనేషియా దేశం వెళ్లడానికి ఖర్చుల నిమిత్తం 1991–92 పదో పూర్వ విద్యార్థుల వ్యాయామ ఉపాధ్యాయులు పురిమెట్ల అజీం, కొర్నేమల్లి సాంబశివరావు గ్రామస్తులు, దాతలు, తన స్నేహితులు ప్రోత్సాహంతో ప్రవాసా భారతీయులు పోట్లూరు వాసి పూర్వ విద్యార్థి నన్నూరి రాఘవ తనవంతు సాయం అందజేశారు. తండ్రి కోటయ్య అనారోగ్యంతో మృతి చెందిగా, తల్లి మంచానికి పరిమితమైంది. తాతాయ్య–నాయనమ్మ తన అక్కయ్య కుటుంబ సభ్యులు ప్రోత్సాహంతో తాను అనుకున్న లక్ష్యాలను సాధిస్తోంది లిఖిత.

కెనరా బ్యాంక్ Canara Bank భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
రికవరీ సెక్షన్, జె.కె.సి. కాలేజీ రోడ్డు, 5వ లైను, విజయపురి, గుంటూరు-6. ఫోన్: 9492758257, 8019308696

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 13.03.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 13-03-2026, మ॥ 02:00 గం.ల నుండి సా॥ 04:00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పీఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 13.03.2026, మ॥ 12.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

కెనరా బ్యాంక్, గుంటూరు ఎసి కాలేజ్ బ్రాంచ్, ఫోన్: 94409 05165

1. ఋణగ్రహీత(లు): M/s. వెంకటేశ్వర కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: దానబోయిన శివయ్య.
తేది 31.01.2026 నాటికి బకాయి: రూ. 4,23,883.77/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
గుంటూరు, పాత గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పోతూరువారి వీధి, పార్క్ సెంటర్ దగ్గర, డి నెం.16–21–7, టి ఎస్ నెం.255, 256 వద్ద విస్తీర్ణం 105 చ॥గ॥లులోని రెసిడెన్షియల్ భవనం (గ్రౌండ్ ఫ్లోర్ + మొదటి అంతస్తు). అస్తి హద్దులు : ఉత్తరం : శ్రీ బ్రహ్మయ్య యొక్క ఆస్తి, దక్షిణం : శ్రీ వి. రాములు యొక్క ఆస్తి, తూర్పు : 1.5 చ॥గ॥లు రోడ్డు యొక్క ఉమ్మడి దారికి చెందిన ఆస్తి, పడమర : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు.

రిజర్వుధర రూ. 56,10,000/-	ధరావత్తు సొమ్ము రూ. 5,61,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.bank.in లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, గుంటూరు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ http://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 19-02-2026, ప్రదేశం: గుంటూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

BUILDING FOR SALE
■ 80 bed Hospital building for sale in old club road, Guntur, 5 storied With cellar, 15000sq ft built in area, contact 9394101911, 9346119595.

HOUSE FOR SALE
■ చీరాల కొత్తపేట RTC కాలనీలో 9సెంట్లు విస్తీర్ణములో కల 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. వివరాలకు నం॥ ✆ 91776 44898, 70933 21399.

LAND FOR SALE
■ మంగళగిరి మం॥ నవులూరు గ్రా॥ 280Y క్లియర్ టైటిల్ ప్లాట్ అమ్మకానికి కలదు. ఫోన్. 9920063735

TO-LET
■ IJM రెయిన్‌ట్రీ పార్కులో 5 B/R డూప్లెక్స్ విల్లా అద్దెకు. విశాలమైన లే-అవుట్, ప్రైవేట్ టెర్రస్, 24x7 భద్రత, VJA-GNT హైవే ప్రక్కన, నంబూరు ✆ 77024 75525.

SERVICES

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

WANTED
■ మెస్ ఇన్‌ఛార్జ్‌లు కావలెను. కనీసం మూడు సంవత్సరములు హోటల్ మరియు కాలేజీ మెస్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి. వంటకు ఉపయోగించే ఆధునిక పరికరాలు అయిన గ్యాస్ స్టీమ్ తరిగే పరికరాలు గ్రైండర్లు చపాతి తయారీ యంత్రాలు వాడటం తెలిసి ఉండాలి. పనిచేయు ప్రదేశం: గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ జీతము: 25,000/- వరకు ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. 8978480435

■ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు స్టోర్ కీపర్‌గా పనిచేయుటకు డిగ్రీ వుండి కంప్యూటర్ నాలెడ్జి ఉన్న పురుషులు కావలెను. జీతము: 15,000/- వర్క్ చేయు ప్లేస్: గుంటూరు, పెదపలకలూరు, ఫోన్ నెంబర్ : 8978480429

■ Wanted Experienced Accountant in a company at Autonagar, Guntur. Salary Package Follows Experience. 9063183834

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ లేడి టెలికాలర్స్, లేడీ మేనేజర్స్ జీతం+ ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥ 9398873045, 8801545629

■ ఇండస్ ఇండ్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ తెనాలి బ్రాంచ్‌కు మహిళా ఉద్యోగులు కావలెను. అర్హత: ఇంటర్, డిగ్రీ. వయస్సు: 21– 50, తెనాలికి 5.కి.మీ వారు. 9246417319

■ జయలక్ష్మి హోండా టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్. Sr అకౌంటెంట్స్, Jr అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సర్వీస్ అడ్వైజర్స్, PDI ఇంచార్జ్, PDI మెకానిక్స్, మెకానిక్స్ కావలెను. 96144 55555, 91526 55555

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజీలో ఉద్యోగ ఖాళీలు : సీనియర్ బ్యాచ్ ఇన్‌ఛార్జీలు. పురుషులు మాత్రమే. విద్యార్హత: ఇంటర్ నుండి డిగ్రీ వరకు వయస్సు: 25సంవత్సరాలు నుండి 45సంవత్సరాలు మధ్య ఉండవలెను. నెలకు 16000/- వరకు ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9248722246

■ ఆఫీస్ స్టాఫ్, నర్సెస్ (MPHW) కావలెను. కొత్త వారికి కూడా ప్రాధాన్యత. అహల్యా నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 92464 27459

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజీ నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10,000 నుండి 13000/- వరకు ఇవ్వబడును.(ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు : ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22సంవత్సరములపైన ఉండవలెను, వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 9248733340

■ గుంటూరు బస్‌స్టాండ్ ఎదురు Office నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Qul: 10th-డిగ్రీ, జీతం: 8500 - 9000/- టైం: 9.00 AM- 5.30 P.M. ✆99893 98775

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజీ నందు సీనియర్ సివిల్ ఇంజనీర్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 50,000/– నుండి 60,000/– వరకు ఇవ్వబడును. విద్యాఅర్హతలు: సివిల్ ఇంజనీరింగ్, వయస్సు 30సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించవగలరు. ఫోన్ నెంబర్ : 8978480429

■ Saripudi Suzuki, Guntur - Hiring Managers, Cashier, CRM, CRE's and Service Advisors, Both freshers and experienced candidates can apply. Attractive Salary + incentives. Interview on 23-02-2026. ✆ 7799960199, 149

■ శ్రీ లక్ష్మిహోంకేర్ సంస్థ Hyd నందు వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీ కేర్, ఇంటి/వంట పనికి స్త్రీ/పు. కావలెను. జీ: 18,000 to 30,000. రూం+మీల్స్ ఫ్రీ. 9347148051

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ. 100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించి పాఠకులు తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము. ప్రకటనదారులు ఇచ్చిన వివరాలతో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

కమలమ్మకు వేమారెడ్డి నివాళులు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ సెంటర్ కొత్తూరులో నివాసం ఉండే బందావు కమలమ్మ(70) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి కమలమ్మ నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు బందావు రుక్మాంగరెడ్డి, రామిరెడ్డి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

444 రోజులుగా కార్మికుల దీక్షలు

తాడేపల్లి రూరల్: ఎన్నికలకు ముందు నారా లోకేష్ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ డిమాండ్ చేశారు. శుక్రవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలను నాయకులు సాంబశివరావు, అంకయ్య, సుభాని, నాగేశ్వరరావు, గురవయ్యలతో కలిసి ప్రారంభించి కార్మికులకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కార్మికులు గత 444 రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్నా ప్రభుత్వంలో స్పందన రాలేదని విమర్శించారు. ప్రభుత్వం యాజమాన్యంతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. దీక్షల్లో పిచ్చయ్య, సుబ్బారావు, ఇశ్రాయేల్, యహోషువా, హగ్గయ్య కూర్చొన్నారు. కార్యక్రమంలో ఇమాంబి, శివకుమారి, శారద, శారమ్మ, సువర్ణకుమారి, రిబ్కా, డి.నాగేశ్వరరావు, ఏసోబు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

26న తుళ్లూరులో జాబ్ మేళా

తాడికొండ: ఈనెల 26వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి సంస్థ–శిక్షణ శాఖ, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సమన్వయంతో తుళ్లూరులోని స్కిల్ హబ్ కార్యాలయంలో ఏపీ సీఆర్డీఏ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు సీఆర్డీఏ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజధాని ప్రాంతంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళా గురువారం ఉదయం 10 గంటల నుంచి జరుగుతుందన్నారు. జాబ్‌మేళాలో సాండ్స్‌ప్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, మాస్కాఫ్ టెక్నాలజీస్, ఎకోమాక్ కన్‌స్ట్రక్షన్ కెమికల్ మాన్యుఫ్యాక్చరర్, ఎస్‌బీఐ కార్డ్స్, ఇన్నసోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్ఎంఎస్ కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్(టాటా ఎలక్ట్రానిక్స్), క్వెస్ కార్ప్ లిమిటెడ్ వంటి సంస్థలు పాల్గొంటున్నాయన్నారు. 10వ తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు మేళాలో పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు htt pr:// nai punyam.ap.gov.in వెబ్‌సైట్‌లో ముందుగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు శ్రీకర్ 99634 25999 నంబర్‌ను సంప్రదించాలని వివరించారు.

నేడు జగద్గురు శ్రీకంఠ శివాచార్యస్వామి జయంతి

తెనాలి: స్థానిక బుర్రిపాలెంరోడ్డులోని శ్రీఓంకారేశ్వరస్వామి దేవాలయంలో గతేడాది ప్రతిష్ఠించిన జగద్గురు జగద్గురు శ్రీకంఠ శివాచార్యస్వామి జయంతి వేడుకను శనివారం ఘనంగా నిర్వహించనున్నారు. కార్యక్రమ నిర్వాహకులు మామిళ్లపల్లి మృత్యుంజయప్రసాద్, ఆలయ ఈవో హరి ప్రసాద్‌లు శుక్రవారం కార్యక్రమం ఆహ్వానపత్రికను ఆవిష్కరించి, వివరాలను తెలియజేశారు. జగద్గురువు శ్రీకంఠ శివాచార్యస్వామి క్రీస్తుపూర్వం 1616 సంవత్సరానికి చెందినవారని మృత్యుంజయప్రసాద్ తెలిపారు. శనివారం జరగబో యేది స్వామివారి 3,642వ జయంతిగా చెప్పారు. ప్రపంచంలో శివాలయాల ప్రతిష్ఠాపనకు ఆయనే ఆద్యుడుగా చెబుతూ, శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శ్రీఓంకారేశ్వరస్వామి ఆలయంలో జయంతి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. పట్టణంలోని 11 శివాలయాల అర్చకులను ఆహ్వానించి, సత్కరిస్తామని చెప్పారు. పూర్ణాహుతి అనంతరం ఉదయం 11.30 గంటలకు ఆదిశైవ సంఘీయుల ఆత్మీయ సమావేశం ఉంటుందని వివరించారు.

మట్టి.. ప్రమాదాలకు అడ్డం పట్టి!

కొత్త బస్టాండ్ ఎదుట..

ఎన్ఆర్ఐ హాస్పిటల్ వద్ద..

ఎంటీఎంసీ పరిధిలో నేతన్న సర్కిల్, ఎన్ఆర్ఐ, కాళీమాత టెంపుల్, ఓల్డ్ బస్టాండ్, కొత్త బస్టాండ్, ఎయిమ్స్ రోడ్, డాన్‌బాస్కో స్కూల్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఈ క్రమంలో పనులను కాంట్రాక్టర్‌కు అప్పగించారు. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్ సిస్టమ్ ఏర్పాటు, సెంట్రల్ డివైడర్‌లో పోల్స్ ఏర్పాటు చేసేందుకు కాంట్రాక్టర్ మట్టిని తొలగించారు. కొన్ని ప్రాంతాల్లో తొలగించిన మట్టిని మరోచోటుకు తరలించారు. కాగా పలు ప్రాంతాల్లో మట్టిని అలాగే వదిలివేశారు. వారం గడుస్తున్నా మట్టిని ఇంతవరకు తొలగించకపోవడంతో అటుగా వెళుతున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని.. వెంటనే అధికారులు స్పందించి రోడ్డుపై అడ్డంగా ఉన్న మట్టిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

– మంగళగిరి టౌన్

ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద..

అంబేడ్కర్ సెంటర్‌లో..

నిర్మల ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు

మంగళగిరి టౌన్: మంగళగిరి మండల పరిధి ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాలలో సీఎస్ఐఆర్ సహకారంతో నిర్వహిస్తున్న రెండో ఇంటర్నేషనల్ సింపోజియం ఆన్ సబ్‌స్టైనబుల్ డ్రగ్ డిజైన్ అండ్ ఇన్నోవేటివ్ నానో పర్టిక్యులేట్ డెవలప్‌మెంట్ ప్రోటీన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ 2026 (ఎస్‌డీడీఎన్‌డీపీటీ2026) అంతర్జాతీయ సదస్సును శుక్రవారం నిర్వహించారు. నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ కె.గంగాధరరావు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సదస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు, ఫార్మా పరిశ్రమ శాస్త్రవేత్తలు సమర్పించిన తాజా సాంకేతికతలు, ఆవిష్కరణలు, పరిశోధనల రీసెర్చ్ ఆర్టికల్స్ సావనీర్‌లను ఆవిష్కరించారు. విద్యార్థులకు ఫార్మా రంగంలో సాంకేతికతలు, ఏఐ ఆధారిత అభివృద్ధిపై వివరించారు. సదస్సులో పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఔషధ రంగంలో సుస్థిర రూపకల్పన, నూతన ఆవిష్కరణలు అంతర్జాతీయ శాస్త్రీయ సహకారానికి ఈ సదస్సు వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.విద్యావతి, డాక్టర్ చందయ్య గొడుగు, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మలజ్యోతి, కళాశాల ప్రిన్సిపల్ పాములు రెడ్డి, ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ హరేకృష్ణ రాయ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రీసెర్చ్ ఆర్టికల్స్ సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ కె.గంగాధరరావు

రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి

మంగళగిరి టౌన్: ప్రభుత్వం ఏపీఎస్ ఆర్టీసీ రవాణా సంస్థను బలోపేతం చేయాలని ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళగిరి ఆర్టీసీ బస్టాండ్‌లో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. విద్యుత్ బస్సులను ప్రైవేటు ఆపరేటర్లకు అప్పగించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వ రవాణా రంగ సంస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో 3,000 కొత్త బస్సులు, 10 వేల సిబ్బంది నియామకాలు చేపట్టాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 12 ఆర్టీసీ డిపోలను ప్రైవేటీకరణ చేయాలనే యోచన విరమించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందపాటి శంకరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి నారాయణ, జోనల్ అధ్యక్షులు రమేష్, జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్, మంగళగిరి డిపో కార్యదర్శి నాగేశ్వరరావు, నాయకులు మనోజ్‌కుమార్, ఇస్సాకు, ప్రభాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి ఆర్టీసీ బస్టాండ్‌లో ధర్నా చేస్తున్న యూనియన్ నాయకులు

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 9, 10 తరగతుల విద్యార్థులకు శుక్రవారం కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ మానసిక శాస్త్ర నిపుణులు ప్రత్యూష సుబ్బారావు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గానూ 600 మార్కులు ఎలా తెచ్చుకోవాలి.. ఏ విధంగా కష్టపడి చదవాలో వివరించారు. విద్యార్థుల్లో స్వీయ మార్పు వస్తేనే ఉన్నత శిఖరాలకు చేరతారని పేర్కొన్నారు. గతేడాది ఉప్పుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన అంగటి పావని 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందిందని.. ఆ విద్యార్థినిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి విద్యార్థి అదే విధంగా చదవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప, ఉపాధ్యాయులు శ్రీరామచంద్రరెడ్డి, అనీలా సుల్తానా, సుబ్బలక్ష్మి, ఎన్.రవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సుబ్బారావు

పెండ్లి కుమారుడిగా భావనా ఋషి

మంగళగిరి పట్టణంలోని శ్రీ భద్రావతి సమేత భావనా ఋషి వారి దేవస్థానంలో స్థానిక పద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో శనివారం జరుగనున్న భావనా ఋషి స్వామివారి కల్యాణ మహోత్సవం సందర్భంగా శుక్రవారం స్వామివారిని పెండ్లి కుమారుడిగా అలంకరించారు. మంగళగిరిలోని రెండు రామమందిరాల వద్ద స్వామివారిని పెండ్లి కుమారుడిగా.. శ్రీ భద్రావతి దేవిని పెండ్లి కుమార్తెగా గావించి ఉత్సవాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పట్టణ పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షులు ధనుంజయరావు, గౌరవ అధ్యక్షులు చింతికింద్రి కనకయ్య, ప్రధాన కార్యదర్శి దామర్ల కుబేరస్వామి, కోశాధికారి గంజి రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

– మంగళగిరి టౌన్

విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

దుగ్గిరాల: విద్యుత్ లైన్‌ల మరమ్మతుల దృష్ట్యా దుగ్గిరాల, చింతలపూడి గ్రామాల్లో శనివారం ఉదయం 08.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.అనిల్‌బాబు శుక్రవారం తెలిపారు. ప్రజల, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

బడ్జెట్‌లో మైనార్టీలకు తీవ్ర అన్యాయం

దుగ్గిరాల: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ కేటాయింపులో ముస్లిం, మైనార్టీలకు తీరని అన్యాయం జరిగిందని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.సుభాని పేర్కొన్నారు. శుక్రవారం దుగ్గిరాల ముర్తుజానగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్షిక బడ్జెట్‌లో కేవలం రూ.6,090 కోట్లు మాత్రమే ప్రభుత్వం మైనార్టీలకు కేటాయింపు చేసిందన్నారు. ముస్లిం, మైనార్టీలకు 50 ఏళ్లకే సామాజి పింఛను ఇస్తామని వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం ఆ హామీని నీరుగార్చిందని మండిపడ్డారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పఠాన్ మస్తాన్ వలి సాహెబ్, షేక్. హుస్సేన్ సాహెబ్, పాల్గొన్నారు.

తాడికొండ నియోజకవర్గ అనుబంధ విభాగాల కార్యదర్శుల నియామకం

తాడికొండ: తాడికొండ నియోజకవర్గంలో అనుబంధ విభాగాల కార్యదర్శులు, మండల విభాగాల ఉపాధ్యక్షులను నియమిస్తూ వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు జిల్లా ఐటీ విభాగం జనరల్ సెక్రటరీగా రాయపూడి చైతన్య, జిల్లా ఆర్టిజన్ విభాగం జనరల్ సెక్రటరీగా చుక్కా ఇమ్మాన్యుయేల్, జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ సెక్రటరీగా ముక్కెర శివకృష్ణ, జిల్లా మైనార్టీ సెల్ సెక్రటరీగా అవుటుపల్లి షేక్ సాదిక్, జిల్లా ఇంటెలెక్చువల్ ఫోరం సెక్రటరీగా షేక్ రహంతుల్లాలను నియమించారు. మండల పార్టీ కమిటీలలో భాగంగా తాడికొండ మండల ఉపాధ్యక్షుడుగా షేక్ మీర్జావలి, మేడికొండూరు మండల ఉపాధ్యక్షుడుగా ఉడతా నాగరాజు, ఫిరంగిపురం మండల జనరల్ సెక్రటరీగా సయ్యద్ మీరాలను నియమిస్తూ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తాడికొండ: పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పొన్నెకల్లు గ్రామానికి చెందిన ముద్రబోయిన శ్రీనివాసరావు(55) 3 నెలలుగా పక్షవాతం కారణంగా బాధపడుతున్నారు. బాధను తట్టుకోలేక గురువారం గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు 108లో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా శుక్రవారం మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడి కుమారుడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ జోజి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కె.వాసు తెలిపారు.

హైకోర్టు ర్యాపిడ్ ఫౌండేషన్ పనుల పరిశీలన

తాడికొండ: రాజధాని ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న హైకోర్టు ర్యాపిడ్ ఫౌండేషన్ పనులను శుక్రవారం మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐకానిక్ భవనం నిర్మాణంలో ముఖ్యమైనది రాఫ్ట్ ఫౌండేషన్ అని, పనులను మొదలు పెట్టామని, దీనికి మొత్తం 65,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పడుతుందని, గతంలో 15,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ రాఫ్ట్ ఫౌండేషన్‌లో వాడారని అన్నారు. ఇప్పుడు 15,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ రాఫ్ట్ ఫౌండేషన్‌కి వాడుతున్నారన్నారు. రాఫ్ట్ ఫౌండేషన్ పూర్తి కావడానికి మూడు రోజులు పడుతుందని, మొత్తం 21 లక్షల చదరపు అడుగుల్లో హైకోర్టు నిర్మాణం ఉంటుందన్నారు. బేస్, గ్రౌండ్‌తో కలిపి 8 ఫ్లోర్లతో 52 కోర్టు హాల్‌లు ఉంటాయని, 2027 నాటికి పనులు పూర్తయ్యేలా జరుగుతున్నాయన్నారు. హైకోర్టు ఎత్తు 50.4 మీటర్లు ఉంటుందన్నారు. అమరావతిలో అధికారుల కోసం ఇండివిడ్యువల్ గృహాల నిర్మాణాలు, అపార్ట్‌మెంట్‌లు మొత్తం 4,026 ఫ్లాట్‌లు నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. మార్చి నెలాఖరుకు 3,500 పూర్తి చేసి నివాసం ఉండేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. 250 మీటర్లు ఎత్తు ఉండే అసెంబ్లీ, ఐకానిక్ టవర్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని, ఇచ్చిన మాట ప్రకారం వీటిని మూడేళ్లలో పూర్తి చేస్తామన్నారు.

రాష్ట్ర ఎస్టీ విభాగ అధ్యక్షులు సురేంద్రకు సన్మానం

తాడేపల్లి రూరల్: వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్టీ విభాగం (మైదాన ప్రాంతం) అధ్యక్షులు గుండా సురేంద్రకు శుక్రవారం తాడేపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఘన సన్మానం నిర్వహించారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన గుండా సురేంద్రను రాష్ట్ర ఎస్టీ విభాగ(మైదాన ప్రాంతం) అధ్యక్షులుగా నియమించారు. ఆయన తాడేపల్లి రావడంతో రాష్ట్ర ఎస్టీ సెల్ విభాగ ప్రధాన కార్యదర్శి చిన్నబోతుల దుర్గారావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి సురేంద్రకు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మేడ వెంకటేశ్వరావు(పండు), తాడేపల్లి పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు బాలసాని దేవసుందరి(అనిల్), మంగళగిరి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పాత్లావత్ దుర్గా నాయక్, పట్టణ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి సాతుపాటి రాహుల్, మండల ఎస్టీ సెల్ కార్యదర్శి కొండావత్ శ్రీకాంత్‌నాయక్, పార్టీ సీనియర్ నాయకులు పేరం శ్రీనివాసరావు, మానుపాటి ఆల్బర్ట్ తదితరులు పాల్గొన్నారు.

సురేంద్రను సన్మానిస్తున్న బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి

చేనేత సమస్యల పరిష్కారమే లక్ష్యం

మంగళగిరి టౌన్: పెండింగ్‌లో ఉన్న చేనేత సమస్యల పరిష్కారం, వృత్తికి భరోసా కల్పించడమే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళగిరిలో శుక్రవారం చేనేత గర్జన ప్రచార జాతను ప్రారంభించారు. ఈ యాత్రలో నేతన్నలు, చేనేత సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొని పట్టణంలోని ముఖ్య వీధుల్లో ప్రచారం నిర్వహించారు. చేనతల సమస్యలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. చేనేత రంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు. ముడిసరుకుల ధరలు పెరగడం, ఉత్పత్తులకు సరైన మార్కెట్ లేకపోవడం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు సకాలంలో అందకపోవడం వంటి సమస్యలతో నేతన్నలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించనున్న చేనేత గర్జనలో అన్ని ప్రాంతాల నేతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటాలని కోరారు. మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుంచి నేతన్న సర్కిల్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించనున్నామని వివరించారు. అనంతరం నేతన్న సర్కిల్ వద్ద సభ జరుగనున్నదని వెల్లడించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు, రవికుమార్, పిల్లలమర్రి బాలకృష్ణ, కోటేశ్వరరావు, వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార జాతలో మాట్లాడుతున్న నాయకులు

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ డాక్టర్ కృష్ణయ్య

మంగళగిరి టౌన్: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రానున్న తరాలకు కాలుష్య రహిత జీవనాన్ని అందించాలని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ డాక్టర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్రవారం పర్యావరణ కాలుష్యం –పరిరక్షణ అంశంపై సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌ను నియంత్రించడంతో సమస్య తీరిపోదని, మనిషి జీవన విధానం, అలవాట్లలో మార్పులు రావాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా విడనాడి పర్యావరణ హిత వస్తువులను వాడాలన్నారు. ఇంజినీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం వర్సిటీ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య సతీష్‌కుమార్, డీన్ డాక్టర్ సీవీ టామి, విభాగాధిపతి డాక్టర్ షాజీలు, సీఈఈ రాజశేఖర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ నజీమా బేగం, డాక్టర్ రంగభ్యాసం సిల్వసెంజియన్, జనరల్ మేనేజర్ పూళ్ల రమేష్, ఏజీఎం రాము తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో మొక్కలు నాటుతున్న డాక్టర్ కృష్ణయ్య

తాడేపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్పీ తనిఖీ

తాడేపల్లి రూరల్: గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శుక్రవారం తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిధికి సంబంధించిన భౌగోళిక మ్యాప్ పరిశీలన, ప్రాంతాల వారీగా కేసుల నమోదు వివరాలు, తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని సూచించారు. కేసుల నమోదు విధానాన్ని పర్యవేక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి నిరంతరం సక్రమంగా పనిచేసే విధంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గంజాయి, పేకాట, కోడిపందేలు వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయాలని, వాటి కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు, ఎస్ఐలు ఖాజావలి, సాయికిరణ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు నడుచుకోవాలి

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు, నృత్యాలు ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

తాడికొండ: తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు విద్యార్థులు నడుచుకుని ఉన్నత మార్గాలకు చేరాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో ఉద్ఘోష్–2కె26 జాతీయ క్రీడా, సాంస్కృతిక పోటీలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ, పలు పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించి జట్లను పరిచయం చేసుకున్నారు. అనంతరం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల ఆశయాలను గుర్తుంచుకుని చదువుకోవాలని సూచించారు. మరో అతిథి బెంగుళూరుకు చెందిన పై స్క్వేర్ టెక్నాలజీ ముఖ్య కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాసరాజు మాట్లాడుతూ.. విద్యార్థులకు టెక్నాలజీకి అనుకూలంగా కొత్త ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. వివిధ జిల్లాల ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు క్రీడా సాంస్కృతిక పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చలపతి విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు, కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.నాగ శ్రీనివాసరావు, డైరెక్టర్‌లు డి.వినయ్‌కుమార్, జి.సుబ్బారావు, డీన్ డాక్టర్ కె.కిరణ్ కుమార్, ప్రోగ్రాం కన్వీనర్‌లు డాక్టర్ పి.రత్నబాబు, జి.రామచంద్రరావు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

● ఏపీ 2024 ఎన్నికల తీర్పు

అత్యంత సందేహాస్పదం

టీడీపీ కూటమి అద్భుత విజయం వెనుక దుశ్చర్య ఉందా? ● సందేహాలను నివృత్తి చేయాల్సింది కేంద్ర ఎన్నికల సంఘమే

'ది వైర్' వెబ్‌సైట్‌కు ప్రఖ్యాత జర్నలిస్టు కరణ్‌థాపర్ ఇంటర్వ్యూలో సామాజిక, ఆర్థికవేత్త డాక్టర్ పరకాల ప్రభాకర్ పునరుద్ఘాటన


కరణ్‌థాపర్

పరకాల ప్రభాకర్

ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల తీర్పు అత్యంత సందేహాస్పదంగా ఉందని ప్రముఖ ఆర్థిక, సామాజికవేత్త డాక్టర్ పరకాల ప్రభాకర్ పునరుద్ఘాటించారు. కేంద్ర ఎన్నికల సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) అధికారికంగా విడుదల చేసిన పోలింగ్ డేటాను సమగ్రంగా విశ్లేషిస్తే.. 175 శాసనసభ స్థానాలకుగానూ 164 స్థానాల్లో.. 25 లోక్‌సభ స్థానాలకుగానూ 21 స్థానాల్లో టీడీపీ కూటమి గెలుపొందడానికి దారి తీసిన 'అద్భుతం' వెనుక ఉన్న దుర్మార్గం ఏమిటన్నది బట్టబయలు అవుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల పోలింగ్‌పై కేంద్ర ఎన్నికల సంఘం, ఏపీ సీఈవో మీడియా సమావేశాల్లో అధికారికంగా వెల్లడించిన సమాచారం, విడుదల చేసిన ప్రకటనలను ఆధారాలుగా చూపుతూ పరకాల ప్రభాకర్ రాసిన పరిశోధనాత్మక వ్యాసాన్ని దేశంలో ప్రముఖ వెబ్‌సైట్ 'ది వైర్' ప్రచురించింది. ఈ వ్యాసం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఇదే అంశంపై పరకాల ప్రభాకర్‌ను ప్రఖ్యాత జర్నలిస్టు కరణ్ థాపర్ ఇంటర్వ్యూ చేశారు. ''కేవలం ఆరు సెకన్లలో ఒక ఓటరు రెండు ఓట్లు (శాసనసభకు ఒకటి.. లోక్‌సభకు ఒకటి) వేయగలరా? మే 13న రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల వరకూ కేవలం 2.15 గంటల్లో 3,500 పోలింగ్ కేంద్రాల్లో ఏకంగా 17 లక్షల ఓట్లు పోలయ్యాయి.. అంటే ఒక నిమిషానికి ముగ్గురు ఓటర్లు ఓటు వేశారా? ముమ్మాటికీ ఇది అసాధ్యం. ఈ సందేహాలను నివృత్తి చేయాల్సింది ఎన్నికల సంఘమే. ప్రజాస్వామ్యానికి ఎన్నికల ప్రక్రియే పునాది. ఎన్నికల ప్రక్రియపై సందేహాలను నివృత్తి చేస్తేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ప్రజలకు విశ్వాసం కలుగుతుంది'' అని కరణ్‌థాపర్ స్పష్టం చేశారు. ఆ ఇంటర్వ్యూలో ముఖ్యాంశాలు ఇవీ..

కరణ్‌థాపర్

ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమి 175 శాసనసభ స్థానాలకుగానూ 164 స్థానాలు, 25 లోక్‌సభ స్థానాలకుగానూ 21 స్థానాల్లో విజయం సాధించడం ఆశ్చర్యం కలిగించింది. ఇంత అద్భుత విజయం ఎలా సాధ్యమైందని అనిపించింది. ది వైర్ వెబ్‌సైట్‌లో మీరు రాసిన పరిశోధనాత్మక వ్యాసం చదివాక ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం నివ్వెరపరిచింది. ఇంత మోసం జరిగిందా? ఏ ఆధారాలతో ఈ దుర్మార్గాన్ని బయటపెట్టారు?

పరకాల ప్రభాకర్

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల పోలింగ్‌పై కేంద్ర ఎన్నికల సంఘం, ఏపీ సీఈవో అధికారికంగా మీడియా సమావేశాల్లో వెల్లడించిన సమాచారం, విడుదల చేసిన ప్రకటనల ఆధారంగా.. వాటినే సాక్ష్యాధారాలుగా చూపుతూ ఈ వ్యాసం రాశా. కేంద్ర ఎన్నికల సంఘం, ఏపీ సీఈవో అధికారికంగా విడుదల చేసిన డేటాను ఒక్కసారి పరిశీలిస్తే.. మే 13న ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పోలింగ్ జరిగింది. మే 13న రాత్రి 11.45 గంటలకు 76.50 శాతం ఓట్లు పోలయ్యాయి. తెల్లవారుజామున 2 గంటల వరకూ పోలింగ్ జరిగినట్లు ఏపీ సీఈవో ప్రకటించారు. పోలింగ్ ముగిసే సమయానికి మొత్తం 80.66 శాతం ఓట్లు పోలయ్యాయి. అంటే.. మే 13న రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల వరకూ కేవలం 2.15 గంటల్లో 4.16 శాతం ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల్లో మొత్తం పోలైన ఓట్లు 3.33 కోట్లు. ఇందులో 4.16 శాతం అంటే 17 లక్షల ఓట్లు కేవలం 2.15 గంటల వ్యవధిలో పోలైనట్లు స్పష్టమవుతోంది. ఈ ఓట్లు మొత్తం 3,500 పోలింగ్ బూత్‌లలో పోలయ్యాయి. ఒక్కో బూత్‌లో సగటున 491 ఓట్లు పోలయ్యాయి. 2.15 గంటలు అంటే 135 నిముషాల్లో 491 ఓట్లు.. అంటే ఒక నిమిషానికి ముగ్గురు ఓటు వేశారు.

కరణ్‌థాపర్

శాసనసభ అభ్యర్థికి ఒక కంపార్ట్‌మెంట్‌లో ఓటు వేశాక వీవీ ప్యాట్ స్లిప్ రావడానికి 7 సెకన్లు.. లోక్‌సభ అభ్యర్థికి మరో కంపార్ట్‌మెంట్‌లో ఓటు వేశాక వీవీ ప్యాట్ రావడానికి మరో 7 సెకన్లు మొత్తం 14 సెకన్లు సమయం పడుతుంది. అంటే.. మిగతా 6 సెకన్లలో ఓటరు గుర్తింపు కార్డు చూపడం, దాన్ని పోలింగ్ అధికారి తనిఖీ చేయడం, ఓటరు జాబితాలో ఆయన పేరు టిక్ చేయడం, సంతకం లేదా వేలిముద్ర తీసుకోవడం, ఓటరు చేతి వేలిపై ఇంక్ పెట్టడం సాధ్యమయ్యే పనేనా? గతంలో ఏ ఎన్నికల్లోనూ ఇలా జరిగిన దాఖలాలు లేవు. ఇది నమ్మశక్యమేనా?

పరకాల ప్రభాకర్

నూటికి నూరుపాళ్లు 6 సెకన్లలో ఓటు వేయడం అసాధ్యం. మే 13న సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ అంటే మూడు గంటల్లో 0.08 శాతం ఓట్లు పోలయ్యాయి. అంటే కేవలం 34 వేల ఓట్లు మాత్రమే పోలయ్యాయి. మొత్తం 3,500 పోలింగ్ బూత్‌లలో 3 గంటల్లో 34 వేల ఓట్లు పోలయ్యాయి. అంటే గంటకు ఒక్కో పోలింగ్ బూత్‌లో సగటున 7 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. కానీ.. రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల వరకూ పోలింగ్ శాతం 4.16 శాతం పెరిగింది. అంటే 2.15 గంటల్లో 17 లక్షల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఒక్కో పోలింగ్ బూత్‌లో సగటున 491.. కొన్ని పోలింగ్ బూత్‌లలో 491 కంటే తక్కువ.. కొన్ని కేంద్రాల్లో 491 ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు పోలయ్యాయి. నిమిషానికి ముగ్గురు ఓటర్లు ఓట్లు వేశారు. ఇది అత్యంత సందేహాస్పదం.

కరణ్‌థాపర్

మే 13న సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ 3 గంటల్లో గంటకు ఒక్కో పోలింగ్ బూత్‌లో సగటున ఏడుగురు ఓటర్లు ఓటు వేశారా? ఇక అదే రోజు రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల వరకూ 2.15 గంటల్లో సగటున ఒక్కో పోలింగ్ బూత్‌లో 491 మంది ఓటు వేశారా? నిమిషానికి ముగ్గురు ఓటు వేశారా? ఇది అత్యంత అనుమానించదగ్గ అంశం. అద్భుత విజయం వెనుక దుర్మార్గం ఇదేనేమో?

పరకాల ప్రభాకర్

ప్రిసైడింగ్ ఆఫీసర్స్ హ్యాండ్ బుక్ ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయానికి క్యూలో ఉన్న ఓటర్లు అందరికీ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. నిర్దేశించిన తుది సమయానికి పోలింగ్ కేంద్రం గేట్లు మూసివేయాలి. క్యూలైన్‌లో ఉన్న ఓటర్లను చివరి వరకూ వీడియోగ్రఫీ తీయాలి. చివరి ఓటరు ఓటు హక్కు వినియోగించుకున్నాకే పోలింగ్‌ను ముగించాలి. కానీ.. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో సాయంత్రం 5.59 గంటలకు ప్రవేశించిన ఓటరు.. తెల్లవారుజామున 2 గంటల వరకూ అంటే ఎనిమిది గంటల పాటు క్యూలో నిల్చొని ఓటు వేయడానికి వేచి చూడగలరా? ఇది నమ్మశక్యం కాదు.

కరణ్‌థాపర్

పోలింగ్ రోజున సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకూ ఒక్కో పోలింగ్ బూత్‌లో గంటలో సగటున 7 మంది ఓటు వేశారు.. అదే రోజు రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల వరకూ ఒక్కో పోలింగ్ బూత్‌లో ఒక నిమిషంలో ముగ్గురు ఓటు వేశారు. ఇదెలా సాధ్యమో కేంద్ర ఎన్నికల సంఘం, ఏపీ సీఈవోకే తెలియాలి. ఇది అత్యంత సందేహాస్పదం.. ఇదే ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు తీవ్రమైన అనుమానాలను రేకెత్తించడానికి దారి తీసింది.

పరకాల ప్రభాకర్

ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కో పోలింగ్ బూత్ పరిధిలో సగటున 1,178 ఓట్లు ఉన్నాయి. ఇందులో ఒక్కో పోలింగ్ బూత్‌లో సగటున 892 ఓట్లు పోలయ్యాయి. అందులో పోలింగ్ రోజున రాత్రి 11.45 గంటల నుంచి తెల్లవారుజామున 2 గంటల వరకూ సగటున 491 ఓట్లు పోలయ్యాయి. ఇదే అత్యంత సందేహాస్పదం. అర్ధరాత్రి ఓట్ల మిస్టరీపై అనేక సందేహాలు ఉన్నాయి. ఇదే టీడీపీ కూటమి అద్భుత విజయానికి దారితీసింది.

కరణ్‌థాపర్

ది వైర్ వెబ్‌సైట్‌లో మీరు ఈ పరిశోధనాత్మక కథనాన్ని ఈనెల 14న రాశారు. ఈ కథనంలో వ్యక్తం చేసిన ప్రశ్నలను, అనుమానాలను కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారా? వాటిపై కేంద్ర ఎన్నికల సంఘం ఏమైనా స్పందించిందా?

పరకాల ప్రభాకర్

ది వైర్ వెబ్‌సైట్‌లో ఈ కథనాన్ని ప్రచురించక ముందే.. 20 రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై ఇవే సందేహాలు, అనుమానాలను వ్యక్తం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశా. దానిపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించలేదు. ఇదే కాదు.. మహారాష్ట్ర, హర్యానా, బిహార్ ఎన్నికల ప్రక్రియపై కూడా సాక్ష్యాధారాలతో సందేహాలను వ్యక్తం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి గతంలో లేఖలు రాశా. వాటిపై కూడా కేంద్ర ఎన్నికల సంఘం స్పందించలేదు. సందేహాలను నివృత్తి చేయలేదు. వాటి తరహాలోనే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పోలింగ్‌పై నేను లేవనెత్తిన సందేహాలు, అనుమానాలను కేంద్ర ఎన్నికల సంఘం నివృత్తి చేస్తుందని అనుకోను. కేంద్ర ఎన్నికల సంఘం యధావిధిగా మౌనం పాటిస్తోంది.

కరణ్‌థాపర్

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పోలింగ్ సరళి అత్యంత సందేహాస్పదంగా ఉందంటూ మీరు ది వైర్ వెబ్‌సైట్‌లో రాసిన వ్యాసం సంచలనం రేపింది. ఈ కథనంపై జాతీయ మీడియా.. ఆంధ్రప్రదేశ్‌లో మీడియా ఏమైనా స్పందించాయా?

పరకాల ప్రభాకర్

ఈ వ్యాసానికి భారీ స్పందన వచ్చింది. అధిక శాతం మంది ఈ వ్యాసంతో ఏకీభవిస్తూ నన్ను అభినందించారు. ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్నారని ప్రశంసించారు. కొందరు ఈ వ్యాసంతో విభేదించారు. జాతీయ మీడియా ఈ వ్యాసంపై నన్ను సంప్రదించలేదు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి వ్యతిరేక మీడియా ఈ వ్యాసంపై స్పందించి.. అందులోని అంశాలను ప్రచురించాయి.

కరణ్‌థాపర్

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. ప్రజాస్వామ్యంపై ప్రజలకు విశ్వాసం కలగాలంటే పోలింగ్‌ను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి. పోలింగ్ ప్రక్రియపై సందేహాలను కేంద్ర ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలి. కేంద్ర ఎన్నికల సంఘం అనుమానాలను నివృత్తి చేయకపోతే ప్రజల్లో ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం సడలుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి హాని చేస్తుంది. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే కేంద్ర ఎన్నికల సంఘం తక్షణం స్పందించాలి. ఆంధ్రప్రదేశ్ 2024 ఎన్నికల పోలింగ్ సరళిపై సందేహాలను నివృత్తి చేయాలి. కేంద్ర ఎన్నికల సంఘం స్పందిస్తుందని.. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై అనుమానాలను నివృత్తి చేస్తుందని ఆశిస్తున్నా.

((ది వైర్ వెబ్‌సైట్ సౌజన్యంతో))

కరణ్‌థాపర్
ఒక నిమిషానికి ముగ్గురు ఓటు వేయగలరా? అంతవేగంగా ఓటు వేయగలరా? ఇది సాధ్యమేనా?

పరకాల ప్రభాకర్
ముమ్మాటికీ అది అసాధ్యం. ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభకు, లోక్‌సభకు ఒకేసారి పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రక్రియ ఎలా సాగుతుందంటే.. ఓటరు పోలింగ్ కేంద్రానికి గుర్తింపు కార్డు తీసుకుని వస్తారు.. ఆ గుర్తింపు కార్డును పోలింగ్ అధికారి పరిశీలిస్తారు. ఆ తర్వాత ఓటరు జాబితాలో ఆయన పేరు చూసి టిక్ చేస్తారు.. ఓటరుతో సంతకం లేదా వేలిముద్ర తీసుకుంటారు.. ఆ తర్వాత ఓటు హక్కు వినియోగించుకున్నట్లుగా వేలిపై ఇంక్ పెడతారు.. ఆ తర్వాత శాసనసభ స్థానం అభ్యర్థికి ఓటు వేయడానికి ఒక కంపార్ట్‌మెంట్‌లోకి ఓటరు వెళ్తారు.. ఆ తర్వాత లోక్‌సభ అభ్యర్థికి ఓటు వేయడానికి మరో కంపార్ట్‌మెంట్‌కు ఓటరు వెళ్తారు. ఈ ప్రక్రియ అంతా 20 సెకన్లలో పూర్తవడం అసాధ్యం.

ఏపీలో 2024 పోలింగ్ సరళిపై ఈసీ వివరణ ఇవ్వాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో 2024లో జరిగిన సాధారణ ఎన్నికల పోలింగ్ సరళిపై ఎన్నికల కమిషన్(ఈసీ) వివరణ ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 2024 మే 13న జరిగిన పోలింగ్‌పై ఎన్నికల కమిషన్ విడుదల చేసిన సమాచారంలో చాలా వ్యత్యాసాలు ఉన్నట్లు ''ద వైర్'' ఆన్‌లైన్ పత్రికలో ఈ నెల 14న పరిశోధనాత్మక వ్యాసం ప్రచురితమైందని శ్రీనివాసరావు ప్రస్తావించారు. ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ సమగ్రంగా విశ్లేషించి ఆ కథనం రాశారని, అందులో ఎన్నికల కమిషన్ అధికారికంగా విడుదల చేసిన వివరాలు పొందుపరిచారని పేర్కొన్నారు. ఆ డేటాను పరిశీలిస్తే పోలింగ్ సరళిపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయని, దీనిపై వెంటనే ఎన్నికల కమిషన్ స్పందించి వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ మౌనం మొత్తం ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతనే దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

22ఏ జాబితా భూములపై ప్రత్యేక డ్రైవ్

అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. ఆయన శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతూ ఇకపై 22ఏ జాబితాలో ఏ భూమిని చేర్చాలన్నా ఆ పట్టాదారునికి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సమాచారం ఇస్తారని, అనంతరం ఈ–కేవైసీ చేశాకే ఆ ప్రతిపాదన ముందుకు కదులుతుందని తెలిపారు. విచారణ చేసి సరైన కారణాలతోనే ఆ భూములను నిషేధిత జాబితాలో పెట్టేలా చూస్తామన్నారు. పాత రెవెన్యూ రికార్డులను స్కాన్ చేసి సురక్షితమైన శాశ్వత డిజిటల్ గుర్తింపుతో భద్రపరుస్తున్నామన్నారు. వెబ్‌ల్యాండ్‌లో పాత పొరపాట్లను సరిచేసే ప్రత్యేక కార్యక్రమం చేపట్టామని, దీని వల్ల వివాదాలకు ఆస్కారం లేని భూ రికార్డులు సిద్ధమవుతాయని చెప్పారు. పదేళ్లకు పూర్వం అసైన్ చేసిన ఇంటి స్థలాలు అన్నింటికీ కన్వేయన్స్ డీడ్‌లు ఇస్తామని, ఇక వాటిపై వారికి పూర్తి హక్కులు లభిస్తాయన్నారు.

సీసీఎల్ఏకు వెళ్లిన ఫైళ్లు తిరిగి రావడం లేదు

తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సీసీఎల్ఏకి వెళ్లిన ఫైళ్లు తిరిగి రావడం లేదని, ఏళ్ల తరబడి ఆ సమస్యలపై నిర్ణయాలు వెలువడటం లేదని తెలిపారు. కడప ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ నిధులు లేవని పోలీసు శాఖ వాపోతోందన్నారు. అనేక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల నేరస్థులను పట్టుకోలేకపోతున్నారని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడిన వారు పోలీసుల వద్దకు వెళ్లినా ఉపయోగం ఉండడం లేదన్నారు.

ఆ నెయ్యిపై చర్చకు ససేమిరా

▶ మొదటి పేజీ తరువాయి

శుక్రవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైన నాలుగున్నర నిమిషాలకే తొలుత వాయిదా పడింది. మధ్యాహ్నం 1.07 గంటలకు తిరిగి ప్రారంభమైన ఒకటిన్నర నిమిషం వ్యవధిలోనే మళ్లీ వాయిదా పడింది. టీటీడీకి నెయ్యి సరఫరా విషయమై హెరిటేజ్–ఇందాపూర్ డెయిరీ మధ్య ఉన్న సంబంధంపై సభలో చర్చ జరగాలని వైఎస్సార్‌సీపీ నాలుగు రోజులుగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం కూడా ఆ పార్టీ సభ్యులు ప్లకార్డులు పదర్శిస్తూ, నినాదాలు చేస్తూ చైర్మన్ పోడియం వద్ద ఆందోళనకు దిగారు. ఎమ్మెల్సీలు కుంభా రవిబాబు, తూమాటి మాధవరావు, ఎస్ మంగమ్మలు.. వాయిదా తీర్మానం ఇవ్వగా, ఉదయం సభ ప్రారంభం కాగానే చైర్మన్ మోషేన్‌రాజు ఆ తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్టు ప్రకటించారు. మరో సభ్యుడు బలి కళ్యాణ చక్రవర్తి 'ఎన్‌డీడీబీఎస్ సీఏఎల్ఎఫ్ ఛార్జిషీటు రిపోర్టులోని పేజీ నెంబరు 35లో పేర్కొన్న విధంగా తిరుమల లడ్డూను తయారు చేయడానికి వినియోగించిన నెయ్యి గురించి చర్చించడానికి వాయిదా తీర్మానం ఇచ్చారు. ఈ తీర్మానాన్ని కూడా తిరస్కరిస్తున్నట్టు చైర్మన్ ప్రకటించారు. అనంతరం ప్రశ్నోత్తరాల కార్యక్రమం మొదలు పెడుతున్నట్టు చైర్మన్ ప్రకటించారు. అయితే తిరుమల లడ్డూ ప్రసాదం అంశం, హెరిటేజ్‌కు అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ టీటీడీకి నెయ్యి సరఫరా చేయడంపై చర్చకు అనుమతించాలంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు పట్టుపట్టారు. ప్లకార్డులు, శ్రీవారి ఫొటోలు పట్టుకుని చైర్మన్ పోడియం వద్దకు వెళ్లి నినాదాలు కొనసాగించారు.

మంత్రి కేశవ్ అసహనం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు దేవుడి ఫొటోలను ప్రదర్శించడంపై మంత్రి పయ్యావుల కేశవ్ అభ్యంతరం తెలిపారు. ఇదే సమయంలో కొందరు టీడీపీ సభ్యులు పోడియం ముందుకు దూసుకు రావడంతో చైర్మన్ మోషేన్‌రాజు సభను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో మంత్రి కేశవ్ తన చేతిలో ఉన్న మైకును విసురుగా టేబుల్‌పై కొట్టారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1.07 గంటలకు సభ తిరిగి ప్రారంభం కాగానే వైఎస్సార్‌సీపీ సభ్యులు నినాదాలు చేస్తూ వాయిదా తీర్మానంపై చర్చ జరగాలని పట్టుపట్టారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు బూట్లు వేసుకొని వేంకటేశ్వరస్వామి ఫొటో పట్టుకొని నడుస్తున్న చిత్రాన్ని ప్రదర్శిస్తూ పోడియం వద్దకు వచ్చారు. అదే సమయంలో పలువురు టీడీపీ ఎమ్మెల్సీలు సైతం పోడియం వద్దకు చేరుకొని నినాదాలు చేశారు. తీవ్ర గందరగోళం నెలకొనడంతో సభను సోమవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్టు చైర్మన్ ప్రకటించారు.

హెరిటేజ్–ఇందాపూర్‌పై చర్చించాల్సిందే...

ఇందాపూర్ డెయిరీతో హెరిటేజ్ బంధంపై శాసనమండలిలో చర్చ జరగాల్సిందేనని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. ఆ పార్టీ సభ్యులు శుక్రవారం మండలి ప్రారంభ సమయంలో నిరసనకు దిగారు. ఉదయం 9.50 గంటలకు అసెంబ్లీ సమీపంలోని ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవా సాధికారిత సంస్థ భవన్ వద్దకు చేరుకున్న సభ్యులు.. అక్కడి నుంచి బ్యానర్లు, ప్లకార్డులు చేత పట్టుకొని ర్యాలీగా శాసనమండలికి వెళ్లారు. 'టీటీడీలో హెరిటేజ్ పాత్రపై విచారణ జరపాలి.. హెరిటేజ్ కోసం దైవంపై నిందలా.. సిగ్గు సిగ్గు.. భోలే బాబా వెనుక ఉన్న ఆలీ బాబా చంద్రబాబే.. ఇందాపూర్ పేరుతో హెరిటేజ్ దోపిడీ నశించాలి.. స్వార్థ రాజకీయాల కోసం దేవుడిని అపవిత్రం చేస్తూ అవమానించిన చంద్రబాబు వెంటనే క్షమాపణ చెప్పాలి.. భోలే బాబాను తెచ్చింది హెరిటేజ్ బాబే.. రక్షించు గోవిందా.. గోవింద' అంటూ నినాదాలు చేస్తూ శాసన మండలిలోకి ప్రవేశించారు.

ఇందాపూర్ పేరెత్తితే పారిపోతున్నారు

మండలిలో విపక్ష నేత బొత్స

చంద్రబాబు బూట్లు వేసుకుని దైవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఫొటోలు చూపిస్తున్న శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

సాక్షి, అమరావతి : అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇందాపూర్ ముసుగులో హెరిటేజ్ చేసిన దోపిడీ బయట కొస్తుందనే భయంతో టీడీపీ కూటమి నాయకులు ఆ అంశంపై చర్చకు రాకుండా పారిపోతున్నారని మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఎద్దేవా చేశారు. టీటీడీ నిధుల దోపిడీని తాము అడ్డుకుంటుంటే వైఎస్సార్‌సీపీ హిందూ వ్యతిరేక పార్టీ అని వారు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆధారాల్లేకుండా లడ్డూ వివాదానికి తెరలేపిన చంద్రబాబు మండలిలో చర్చకు అంగీకరిస్తే, తాము ఆధారాలతో వివాదానికి ముగింపు పలుకుతామని చెప్పారు. ఆ తర్వాత తప్పు ఎవరు చేశారో ప్రజలే నిర్ణయిస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలతో కలిసి శుక్రవారం ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. ఇందాపూర్ ముసుగులో హెరిటేజ్ డెయిరీ దోపిడీకి పాల్పడకపోయుంటే చర్చించడానికి ఎందుకు భయపడిపోతున్నారని ప్రశ్నించారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్న టీడీపీ కూటమి నాయకులకు బుద్ధి ప్రసాదించాలని ఆయన దేవదేవుడిని వేడుకున్నారు. బొత్స ఇంకా ఏమన్నారంటే..

బాబుకు దమ్ముంటే చర్చకు సిద్ధమవ్వాలి

తిరుమల శ్రీ వేంకటేశ్వరుడి చిత్రపటంతో తాము ప్రదర్శన చేస్తే.. చెప్పులేసుకుని దేవుడి ఫొటోలు పట్టుకున్నారంటూ దాన్ని కూడా డైవర్షన్ రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుచేటు. పోడియం వద్ద చెప్పులేసుకుని తాము దేవుడి ఫొటోలు పట్టుకుని ఉంటే చూపించాలి. చంద్రబాబుకి దమ్ము, ధైర్యం ఉంటే ఇందాపూర్–హెరిటేజ్ డెయిరీ సంబంధాలపై చర్చకు సిద్ధమని ప్రకటించాలి. కల్తీ నెయ్యి పేరుతో టీటీడీ నిధుల దోపిడీ జరిగిన మాట వాస్తవం కాబట్టే కుంటిసాకులు వెతుకుతున్నారు. సీఎం చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థ అవినీతికి పాల్పడిందనేది నెయ్యి ధరల పెంపుతో స్పష్టమైంది. మరోవైపు చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు ఏమాత్రం ప్రయోజనకరంగా లేదు. దీనిపై మూడ్రోజులపాటు ప్రజలకు వివరిస్తాం. దేవదేవుడి మీద నిందలు మోపినందుకు చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులతోపాటు కూటమి నాయకులు కూడా ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.

అక్రమార్జన కోసం టీటీడీని వాడుకున్నారు

లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ సిట్ ఛార్జిషీట్‌లో స్పష్టం చేసిన తర్వాతైనా కూటమి నాయకులు వారి తప్పుడు ప్రచారానికి లెంపలేసుకుని క్షమాపణలు కోరతారని ఆశించాం. కానీ, చేసిన తప్పును సమర్థించుకోవడానికి బాత్రూమ్ క్లీనింగ్‌కి వాడే విషపూరితమైన రసాయనాలు కలిపారని మరింత దిగజారి ప్రచారం ప్రారంభించారు. వారు చేసిన ఏ ఆరోపణలకూ ఆధారాల్లేవు. కానీ, వైఎస్సార్‌సీపీ మీద నెపం నెట్టి వైఎస్ జగన్ మీద హిందూ వ్యతిరేక ముద్రవేసి రాజకీయ లబ్ధి పొందాలని బరితెగించి వ్యవహరించారు. చివరికి.. వారి పాపాలకు విసిగిపోయిన కలియుగ దైవమే ఇందాపూర్–హెరిటేజ్ బంధాన్ని బయటపెట్టి చంద్రబాబు ఆట కట్టించారు. రూ.300కి దొరికేది కల్తీ నెయ్యే అని వ్యూహాత్మకంగా చేసిన ప్రచారం వెనుక ఉన్న మర్మం హెరిటేజ్‌కి టీటీడీ నిధులు దోచిపెట్టడానికేనని తేలిపోయింది. ఇందాపూర్ డెయిరీకి నెయ్యి సరఫరా కాంట్రాక్టును కేజీ నెయ్యి రూ.658కి కట్టబెట్టిన చంద్రబాబు వికృత రూపం ప్రపంచం మొత్తం చూసింది. అక్రమార్జన కోసం టీటీడీని చంద్రబాబు విచ్చలవిడిగా వాడుకున్నాడు. అందుకే దీనిపై చర్చించాలని పదే పదే మండలిలో నిలదీసినప్పటికీ ప్రభుత్వం వెనకడుగు వేస్తోంది. చంద్రబాబు అవినీతికి పాల్పడకపోయి ఉంటే చర్చకు ఎందుకు భయపడుతున్నారు? టీడీపీ కూటమి నాయకులకు దేవుడంటే భయం, భక్తి ఉంటే.. అవినీతికి పాల్పడలేదనేది నిజమైతే సభలో చర్చ జరపాలి.

బూట్లతో పూజలు చేసే నైజం చంద్రబాబుదే..

టీటీడీ నిధుల దోపిడీ, చంద్రబాబు అవినీతిపై చర్చకు రమ్మంటే వైఎస్సార్‌సీపీ సభ్యులు బూట్లు వేసుకుని శ్రీ వేంకటేశ్వరస్వామి చిత్రపటాలను పట్టుకెళ్లారని మరో తప్పుడు ప్రచారం చేస్తూ టీడీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది. మేం అలా చేసి ఉంటే ఆధారాలు చూపించాలి. దేవుడి ఫొటోతో బూట్లు వేసుకుని నడిచే చరిత్ర చంద్రబాబుకే ఉంది. బూట్లు వేసుకుని అమరావతి శంకుస్థాపనలో ఆయన పాల్గొన్నారు. అలాంటిది కూటమి నాయకులు మాపై బురద జల్లడం సిగ్గుచేటు. చెప్పులు విప్పి.. స్వామి వారి చిత్రపటాలతో 'రక్షించు గోవిందా.. కూటమి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించు గోవిందా'.. అని నినదించాం. ఆ తర్వాత ఆ ఫొటోలు నేనే స్వయంగా తీసుకొచ్చి టేబుల్‌పై పెట్టా. హెరిటేజ్ యాజమాన్యం కన్నా మంత్రులు, కూటమి ఎమ్మెల్యేలే ఎక్కువగా స్పందిస్తున్నారు. ఇప్పటికైనా హెరిటేజ్–ఇందాపూర్ డెయిరీ సంబంధంపై మండలిలో చర్చ పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

ఏ ఒక్కరికీ ఇంటి స్థలం ఇవ్వలేదు

- అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే ఆకేపాటి ప్రశ్నకు జవాబిచ్చిన ప్రభుత్వం
- ఇప్పటివరకు 4.02 లక్షల దరఖాస్తులు వచ్చాయి
- అందులో 1.03 లక్షల మంది అర్హులుగా గుర్తింపు
- కానీ ఇళ్ల స్థలాల కోసం ఇంత వరకు సెంటు భూమినీ సేకరించని చంద్రబాబు ప్రభుత్వం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 20 నెలల్లోనే ఏ ఒక్కరికీ సెంటు భూమి కూడా ఇవ్వలేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పింది. 'వైఎస్ జగన్ కేవలం సెంటు, సెంటున్నర స్థలాలే ఇచ్చారు.. తమకు అధికారం ఇస్తే నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని' ఎన్నికల సమయంలో చంద్రబాబు, కూటమి నేతలు ఊరూవాడా ప్రచారం చేశారు. అధికారం చేపట్టి దాదాపు 20 నెలలు కావొస్తున్నా.. ఇప్పటి వరకు ఏ ఒక్కరికీ సెంటు స్థలం కాదు కదా కనీసం గజం భూమి కూడా ఇవ్వలేదు. ఇళ్ల స్థలాల కోసం సెంటు భూమి సేకరించిన పాపాన పోలేదు. ఈ పథకానికి మూడు బడ్జెట్‌లలోనూ ఒక్క రూపాయినైనా కేటాయించిన దాఖలాలు లేవు. అయితే ఎమ్మెల్యే ఆకేపాటి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ అధికారంలోకి వచ్చిన తర్వాత 2026 జనవరి 31 నాటికి ఇళ్ల స్థలాల కోసం 4,01,876 దరఖాస్తులు అందాయని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. వీటిలో 1,03,494 దరఖాస్తులను ఆమోదించామని, 1,41,928 దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించామని చెప్పింది. కాగా 1,56,454 దరఖాస్తుల పరిశీలన వివిధ దశల్లో ఉందని వివరించింది. అయితే అర్హత పొందిన వారికి ఇళ్ల స్థలాలు ఎప్పుడిస్తామో మాత్రం ప్రభుత్వం ప్రకటించలేదు.

ఎత్తిపోతల పథకం రాయలసీమకు జీవనాడి

- వైఎస్ జగన్‌కు పేరొస్తుందనే ఆ ప్రాజెక్టును పూర్తి చేయలేదు
- స్వప్రయోజనాల కోసం చంద్రబాబు సీమ ప్రజల గొంతు కోస్తున్నారు
- మాజీ మంత్రి సాకే శైలజానాథ్

కడప కార్పొరేషన్: కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం జీవనాడి వంటి ప్రాజెక్టు అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత సాకే శైలజానాథ్ అన్నారు. వైఎస్సార్ కడపలోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని రైతులకు అతిపెద్ద కష్టం రాబోతోందన్నారు. సీఎం చంద్రబాబుకు సాగునీరంటే పట్టింపు లేదని, వ్యవసాయం అంటే దండగ అన్న భావనలో ఉన్నారన్నారు. స్వప్రయోజనాలు తప్ప ప్రజా సమస్యలపై మాట్లాడలేని ఉపముఖ్యమంత్రి మనకు ఉన్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజల కోసం, కృష్ణా పరివాహక ప్రాంత ప్రయోజనాల కోసం వైఎస్సార్‌సీపీ తీవ్ర పోరాటం చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చంద్రబాబు కుమ్మక్కై ప్రాజెక్టును ఆపేయడం దారుణమన్నారు. బాబు స్వప్రయోజనాల కోసం సీమ ప్రజల గొంతు నులమడం అన్యాయమన్నారు. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రజలు ఇప్పటికైనా మేలుకోవాలని, తమ శక్తి సామర్థ్యాలేమిటో ప్రభుత్వానికి చూపాల్సిన సమయం వచ్చిందన్నారు. శ్రీశైలంలో 841 అడుగులకు నీరు చేరకముందే కోయల్‌సాగర్ నుంచి నీటిని వాడేస్తున్నారన్నారు. కరెంటు ఉత్పత్తి కోసం 8 టీఎంసీలు బయటికి పోతోందన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌కు మంచి పేరు వస్తుందనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణాన్ని ఆపేశారన్నారు. ఆల్మట్టి సామర్థ్యాన్ని 150 టీఎంసీలకు పెంచి అప్పర్ భద్రకు సాగునీటిని ఇస్తే శ్రీశైలానికి నీరు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. అనంతపురం, కృష్ణా డెల్టాలు దీని వల్ల దెబ్బతింటాయన్నారు. ఈ ప్రభుత్వానికి అమరావతి తప్ప మరేదీ పట్టడం లేదన్నారు. ప్రశ్నించే గొంతులు లేకుండా చంద్రబాబు భయానక పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ వల్ల వచ్చే 22 టీఎంసీలతో ఏం లాభమని ఇరిగేషన్ మంత్రి మాట్లాడడం దారుణమన్నారు. హంద్రీ–నీవా నుంచి గాలేరు–నగరికి ఉన్న లింక్ కెనాల్ కూడా పూర్తి చేయడం లేదని, అనంతపురానికి మంజూరైన ఎయిమ్స్‌ను మంగళగిరికి తరలించారని, గ్రామీణ బ్యాంకు హెడ్ ఆఫీసును సైతం అమరావతికి తీసుకెళ్లారన్నారు. ఉక్కు పరిశ్రమ ఊసే లేదని, కర్నూలు హైకోర్టు గూర్చి మాట్లాడేవారే లేరన్నారు. తమ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే రాయలసీమ వ్యతిరేక నిర్ణయాలను సహించబోమని, కలిసి వచ్చే పార్టీలతో పోరాటం చేస్తామని శైలజానాథ్ హెచ్చరించారు. అందులో భాగంగానే మార్చి 1వ తేదీన కడపలో రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నేతలతో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.

WHEN DID THE FIRST COTTON MILL COME UP?

CHAPTER - 4
THE AGE OF INDUSTRIALISATION

KEY POINTS

- In 1900, a music publisher E.T. Paull produced a music book that had the cover page announcing the 'Dawn of the Century'.
- Britain was the first industrial nation.
- The first symbol of the new era was cotton.
- Then Richard Arkwright created the cotton mill.
- The most dynamic industries in Britain were cotton and metals.
- James Watt improved the steam engine produced by Newcomen and patented the new engine in 1781.
- Mathew Boulton manufactured the new model.
- Raphael Samuel Quoted the 'Comers and Goers'.
- Handmade products came to symbolise refinement and class.
- Spinning Jenny: Devised by James Hargreaves in 1764, this machine speeded up the spinning process and reduced labour demand.
- Indian fine textiles were in great demand in Europe.
- Sepoy : This is how the British pronounced the word sipahi, meaning an Indian soldier in the service of the British.
- In 1772, Henry Patullo, a Company official, had ventured to say that the demand for Indian textiles could never reduce.
- Koshtis : a community of weavers.
- Civil War broke out and cotton supplies from the US were cut off, Britain turned to India.
- The first cotton mill in Bombay came up in 1854 and it went into production two years later.
- The first jute mill set up in 1855 in Bengal.
- In India, the Elgin Mill was started in Kanpur in the 1860s.
- In 1861 the first cotton mill of Ahmedabad was set up.
- By 1874, the first spinning and weaving mill of Madras started.
- The British in India began exporting opium to China and took tea from China to England.
- The famous industrialist G.D. Birla.
- In 1912, J. N. Tata set up the first iron and steel works in India at Jamshedpur.
- Industrialists usually employed a jobber to get new recruits.
- From 1906 the export of Indian yarn to China declined since produce from Chinese and Japanese mills flooded the Chinese market.
- Cotton piece goods production in India doubled bet. 1900-12.
- During the First World War Manchester imports into India declined.
- Suddenly, Indian mills had a vast home market to supply.
- New factories were set up and old ones ran multiple shifts.
- By 1941, over 35 per cent of handlooms in India were fitted with fly shuttles: in regions like Travancore, Madras, Mysore, Cochin, Bengal the proportion was 70 to 80 per cent.
- Famines did not affect the sale of Banarasi or Baluchari saris.
- Advertisements make products appear desirable and necessary.
- Images of Indian gods and goddesses regularly appeared on these labels.

4 MARKS QUESTIONS

1. Women workers in Britain attacked the Spinning Jenny. Explain

A. 1. The Spinning Jenny speeded up the spinning process.
2. It reduced the demand for labour.
3. A worker could spin several threads at a time.
4. Due to this many women weavers lost their employment.
5. Thus, Women workers in Britain attacked the Spinning Jenny.

2. In the 17th century merchants from towns in Europe began employing peasants and artisans within the villages. Explain.

A. 1. World trade expanded during the 17th and 18th centuries.
2. The demand was increased due to the acquisition of colonies.
3. The producers failed to produce the required quantity of cloth.
4. They restricted the entry of new people into the trade.
5. They want to meet the international demands.
6. So, they employed peasants and artisans within the villages.

3. The port of Surat declined by the end of the 18th century. Explain.

A. 1. The power of European companies grown in trade with India.
2. They secured many concessions from local courts.
3. They also secured the monopoly rights to trade.
4. The old port of Surat had operated by the local merchants.
4. Exports slowed in Surat and local banks here went bankrupt.
6. Thus, the port of Surat declined by the end of the 18th century.

4. The East India Company appointed gomasthas to supervise weavers in India. Explain.

A. 1. The East India Company tried to eliminate the existing traders.
2. They want to establish the direct control over the weavers.
3. Thus, it appointed the paid servants called the gomasthas.
4. The gomasthas had to supervise weavers.
5. They had to collect supplies and examine the quality of cloth.
6. They acted arrogantly and punished weavers for delays.

5. Explain the life of the workers during the Industrialisation. / Analyse the living conditions of workers during the industrialisation.

A. 1. The abundance of labour in the market affected their lives.
2. Hundreds of unemployed persons tramped to the cities.
3. The prices rose sharply during the prolonged Napoleonic War.
4. The real value of what the workers earned fell significantly.
5. The same wages could now buy fewer things.
6. The fear of unemployment made workers hostile on machines.

6. Explain what is meant by proto-industrialisation.

A. 1. The word Proto means the first or early form of something.
2. Before factories began in England, there was large-scale industrial production for an international market.
3. This was not based on factories.
4. Many historians now refer to this phase of industrialisation as proto-industrialisation.

7. Why did industrial production in India increase during the First World War?

A. 1. British mills were busy with war products during the war.
2. Indian mills had a vast home market to supply.
3. Indian factories were called to supply war needs also.
4. Indian factories supplied Jute bags, uniforms, tents, boots, etc.
5. New factories were set up. Old ones organised multiple shifts.
6. Overall, the First World War gave a boost to Indian industries.

8. Explain why many workers were opposed to the use of the Spinning Jenny.

A. 1. As it was taking away their jobs.
2. Earlier, the spinning was done by hand.
3. So, the whole family got involved in the process.
4. But now the same work could be done by the machine.

9. Write True or False against each statement:

a) At the end of the nineteenth century, 80 per cent of the total workforce in Europe was employed in the technologically advanced industrial sector.

A. False.

Continued on next page..

Q. Observe the map and analyse it.

1. The map explains about Location of large-scale industries in India, 1931.
2. The circles indicate the size of industries in the different regions.
3. Large scale industries were set up in India in Bombay, Madras, Bihar, United provinces, Punjab and Central provinces only.
4. Large scale industries were mostly located in Bengal and Bombay in 1931.
5. Kolkata stands in the first place in the location of large-scale industries.
6. The remaining parts in India were not set up of large-scale industries.
7. Bengal, Bombay and Madras were developed well due to the ports.



Location of large-scale industries in India, 1931. The circles indicate the size of industries in the different regions.

b) The international market for fine textiles was dominated by India till the eighteenth century.
A. True.
c) The American Civil War resulted in the reduction of cotton exports from India.
A. False.
d) The introduction of the fly shuttle enabled handloom workers to improve their productivity.
A. True.

10. When did the women attack the new machines?
A. 1. When the Spinning Jenny was introduced in the woollen industry, women who survived on hand spinning began attacking the new machines.
2. This conflict over the introduction of the jenny continued for a long time.

11. The East India Company appointed a paid servant called the gomastha. Why?
A. 1. To eliminate the existing traders and brokers.
2. To establish a more direct control over the weaver.
3. To supervise weavers
4. To collect supplies.
5. To examine the quality of cloth.
6. Thus, it appointed a paid servant called the gomastha.

12. When did the first cotton mill come up?
A. 1. The first cotton mill in Bombay came up in 1854 and it went into production two years later.
2. By 1862 four mills were at work with 94,000 spindles and 2,150 looms.
3. In 1861 the first cotton mill of Ahmedabad was set up.
4. By 1874, the first spinning and weaving mill of Madras began production.

13. Write about the first jute mills in India.
A. 1. The first jute mill set up in 1855 in Bengal.
2. The second jute mill set up in 1862 in Bengal.
3. In north India, the Elgin Mill was started in Kanpur in the 1860s.

14. What is Spinning Jenny?
A. 1. The machine Devised by James Hargreaves in 1764.
2. It speeded up the spinning process and reduced labour demand.
3. By turning one single wheel a worker could set in motion several spindles and spin several threads at the same time.

15. Write about the situation of industries in India during the First World War.
A. 1. During the World War I Manchester imports were declined.
2. Suddenly, Indian mills had a vast home market to supply.
3. Indian factories were called upon to supply war needs.
4. For example: jute bags, army uniforms, tents and boots etc.
5. New factories were set up and old ones ran multiple shifts.
6. Cotton production collapsed.

THE RISE OF NATIONALISM IN EUROPE

MULTIPLE CHOICE QUESTIONS

1. La patrie means:
A. The fatherland B. The citizen
C. Absolutist D. Plebiscite

2. Le citoyen means:
A. The fatherland B. The citizen
C. Absolutist D. Plebiscite

3. People's acceptance or rejection:
A. The fatherland B. The citizen
C. Absolutist D. Plebiscite

4. Develop a sense of common identity and shared history:
A. Utopian B. The citizen
C. A nation-state D. Plebiscite

5. The French Revolution:
A. 1987 B. 1897
C. 1879 D. 1789

6. Year of the Civil Code / Napoleonic Code.
A. 1830 B. 1840
C. 1083 D. 1804

7. German almanac designed by:
A. Andreas Rebmann B. Napoleon
C. Karl Kaspar Fritz D. Metternich

8. Identify the wrongly matched pair.
A. 1797 : Napoleon invades Italy
B. 1815 : The Vienna Peace Settlement
C. 1821 : Britain struggle for independence
D. 1905 : Slav nationalism gathers force

9. 'When France sneezes, the rest of Europe catches a cold' said by:
A. Metternich B. Mazzini
C. Garibaldi D. Louis Philippe

10. Treaty of Constantinople :
A. 1835 B. 1735
C. 1834 D. 1832

11. Mazzini founded 'Young Europe' in:
A. Marseilles B. Berne
C. Vienna D. Brussels

12. In Galicia, the aristocracy spoke:
A. German B. Italian
C. French D. Polish

13. Young Italy was established in _________.
A. Marseilles B. Berne
C. Zurich D. Genoa

14. The father of Italian unification:
A. Victor Emmanuel II B. Garibaldi
C. Camillo di Cavour D. Mazzini

15. Leader of the unification of Germany:
A. Otto Von Bismarck B. Wilhelm II
C. Friedrich Wilhelm IV D. Wilhelm I

16. Young Italy founded by:
A. Giuseppe Mazzini B. Garibaldi
C. Camillo di Cavour D. Emmanuel II

17. Liberty, Equality, Fraternity emerged in:
A. American Revolution
B. French Revolution
C. Russian Revolution
D. Industrial Revolution

18. Romanticism was a _____ movement:
A. Cultural B Religious
C. Political D. Literary

19. In Prussia, 'Junkers' means:
A. Military officials B. Large landowners
C. Factory owners D. Aristocratic nobles

20. The first King of United Italy:
A. Nicholas II B. King George II
C. Victor Emmanuel II D. Wilhelm IV

ANSWERS

1) A 2) B 3) D 4) C 5) D 6) D 7) A
8) C 9) A 10) D 11) B 12) D 13) A 14) D
15) A 16) A 17) B 18) A 19) B 20) C

Prepared by
K. Suresh,
Subject Expert

Daily Quiz

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. The Great Depression started in:
A. Britain, 1930
B. France, 1931
C. Germany, 1928
D. USA, 1929

2. People died in Ireland bet. 1845-49 due to:
A. Potato famine
B. Epidemic
C. Foreign invasion
D. Drought

3. Name the place and the year of UN Monetary and Financial Conference:
A. China, 1911
B. Tokyo, 1944
C. Bretton Woods, USA-1944
D. Vietnam, 1939

4. The Bretton Woods Conference led to the establishment of:
A. ILO B. IMF
C. UNESCO D. FAO

5. China become the destination for MNCs.
A. It had abundance of raw material.
B. China was highly industrialised.
C. Because wages were low in China.
D. It had vast and thinly populated land

సాక్షి బిజినెస్

శనివారం
21-2-2026

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	317	82,815
నిఫ్టీ ▲	117	25,571

విదేశీ సూచీలు

నాస్‌డాక్	22,770	▲	54
డోజోన్స్	49,281	▼	114
ఎఫ్‌టీఎస్ఈ 100	10,682	▲	55
డాక్స్	25,287	▲	243
షాంఘై (ఫిబ్రవరి 13 ముగింపు)	4,082	▼	52
నిక్కాయ్	56,826	▼	642

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	90.52	91.54
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	120.86	123.88
€	యూరో	ఎస్‌బీఐ	105.59	108.44
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	57.98	59.39
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	61.75	65.68
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	69.39	73.14
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.37	24.87
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.88	25.14
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.29	14.12

టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్ రెడీ

- ఒక్కసారి చార్జ్‌తో 468 కిలోమీటర్లు
- ఎక్స్ షోరూం ధర రూ. 9.69 లక్షలు
- బ్యాటరీ సబ్‌స్క్రిప్షన్ రూ. 6.49 లక్షలకే ..!

ముంబై: ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్(పీవీ) కొత్త టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్‌ను విడుదల చేసింది. ప్రారంభ ధర ఎక్స్ షోరూమ్ రూ.9.7 లక్షలుగా ఉంది. బ్యాటరీ యాజ్ ఏ సర్వీసెస్(బీఏఏఎస్) ఫైనాన్స్ ఆప్షన్‌తో రూ.6.5 లక్షలు (ఎక్స్-షోరూమ్)కే కొనుగోలు చేయొచ్చు. ఆ తర్వాత కస్టమర్లు ప్రతి కిలోమీటరుకు అద్దె చెల్లించాల్సి ఉంటుంది. బ్యాటరీ ఈఎంలు కిలోమీటరుకు రూ.2.6 నుంచి ప్రారంభమవుతాయి.

బ్యాటరీ-రేంజ్

పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్ 40 కేడబ్ల్యూహెచ్, 30 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌లలో లభిస్తుంది. ఇందులో 40 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌ను సింగిల్ ఎలక్ట్రిక్ మోటార్‌తో జత చేశారు. ఈ పవర్‌ట్రెయిన్ సింగిల్ చార్జ్‌పై ఏఆర్ఏఐ-సర్టిఫైడ్ 468 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. వాస్తవ డ్రైవింగ్ పరిస్థితుల్లో 355 కిలోమీటర్ల కి.మీ వరకు ప్రయాణించవచ్చు. ఇక 30 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఆప్షన్ కూడా అందుబాటులో ఉంది. ఇది ఏఆర్ఏఐ ప్రమాణాల ప్రకారం 365 కి.మీ రేంజ్ ఇస్తుంది. ఈ మోడల్‌లో 65 కేడబ్ల్యూ డీసీ ఫాస్ట్ ఛార్జింగ్ ఆప్షన్ కూడా ఉంది. దీనితో బ్యాటరీని 26 నిమిషాల్లో 20-80% వరకు చార్జ్ చేయవచ్చు, 15 నిమిషాల్లో 135 కి.మీ రేంజ్ టాప్-అప్ చేయవచ్చు. ఎంట్రీ సెగ్మెంట్‌లో 40 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో 350 కిలోమీటర్ల రియల్-వరల్డ్ రేంజ్ అందించే తొలి కారు టాటా పంచ్ ఈవీగా రికార్డు సృష్టిస్తోందని కంపెనీ ఎండీ, సీఈవో శైలేష్ చంద్ర పేర్కొన్నారు.

ఎగుమతుల ఇంద్రధనుస్సు

7 బూస్టర్ చర్యలు ప్రకటించిన కేంద్రం

- వరల్డ్ మార్కెట్ వైపు సర్కార్ పుష్
- క్రెడిట్ నుంచి లాజిస్టిక్స్ వరకు సపోర్ట్
- ఈ-కామర్స్ ఎగుమతులకు ఎక్స్‌ట్రా కేర్
- రూ. 25 000 కోట్ల మిషన్ స్టార్ట్
- కొత్త మార్కెట్లు, కొత్త అవకాశాలు

న్యూఢిల్లీ: దేశ ఎగుమతులను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఏడు కీలక చర్యలను ప్రకటించింది. లోకల్ ప్రొడక్ట్ గ్లోబల్ మార్కెట్ అనే కొత్త గేమ్ చేంజర్ విధానానికి తెరతీసింది. రూ. 25,060 కోట్ల ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌లో భాగంగా ఈ చర్యలను అమలు చేయనున్నారు. ఈ-కామర్స్ ఎగుమతి సంస్థలకు రుణ సాయం, ఎగుమతులకు సంబంధించి ప్రత్యామ్నాయ సాధనాలు తదితర చర్యలు ఇందులో ఉన్నాయి. దీంతో చిన్న వ్యాపారులకు ఎగుమతుల పరంగా కొత్త మార్కెట్లలో కొత్త అవకాశాలు దక్కనున్నాయి.

- ప్రత్యక్ష ఈ-కామర్స్ రుణ సదుపాయం కింద.. రూ.50 లక్షల వరకు రుణాన్ని 90 శాతం హామీపై ఈ-కామర్స్ ఎగుమతిదారులకు ఇవ్వనున్నారు.
- ఓవర్సీస్ ఇన్వెంటరీ క్రెడిట్ ఫెసిలిటీ కింద రూ.5 కోట్ల వరకు రుణాన్ని 75 శాతం గ్యారంటీ కవరేజీతో ఇవ్వనున్నారు. 2.75 శాతం మేర వడ్డీ రేటులో రాయితీ లభిస్తుంది. ఒక ఏడాదిలో ఇలా ఇచ్చే వడ్డీ రాయితీ గరిష్ఠ పరిమితి రూ.15 లక్షలు.
- ఎగుమతులకు సంబంధించి రావాల్సిన చెల్లింపులపై రుణ సదుపాయం కల్పించడం (ఫ్యాక్టరింగ్) ఇందులో ఒకటి. ఆర్‌బీఐ/ఐఎఫ్ఎస్‌సీఏ నమోదిత కంపెనీల ద్వారా చేసే లావాదేవీలపై ఫ్యాక్టరింగ్ వ్యయంలో 2.75 శాతం వడ్డీ రాయితీగా ఇవ్వనున్నారు. ఎంఎస్ఎంఈల మూలధన నిధుల అవసరాలకు ఇది పరిష్కారం చూపుతుందని కేంద్రం భావిస్తోంది.
- ఒక ఎంఎస్ఎంఈకి ఏడాదిలో సాయం రూ.50 లక్షలకు పరిమితం.
- విదేశీ గోదాములు, ఫుల్‌ఫిల్‌మెంట్ సదుపాయాలు, ఈ-కామర్స్ హబ్‌లను ఎగుమతిదారులు వినియోగించుకుని అంతర్జాతీయ పంపిణీ నెట్‌వర్క్‌లతో అనుసంధానమయ్యేందుకు వీలుగా.. ఆమోదిత ప్రాజెక్టు వ్యయంలో 30 శాతం సాయాన్ని మూడేళ్ల కాలానికి అందించనున్నారు.
- ఈశాన్య రాష్ట్రాలు, పర్వత ప్రాంతాల్లోని ఎగుమతిదారులు భౌగోళికంగా ఎదుర్కొంటున్న ప్రతికూలతల నుంచి ఉపశమనం కల్పించేందుకు, లాజిస్టిక్స్ ఇంటర్‌వెన్షన్ ఫర్ ఫ్రైట్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ (లిఫ్ట్)ను తీసుకొచ్చారు. దీని కింద ఒక్కో ఎగుమతి సంస్థకు అయ్యే రవాణా వ్యయంలో 30 శాతం రీయింబర్స్‌మెంట్ (తిరిగి పొందడం/సబ్సిడీ) లభిస్తుంది. ఒక్కో ఎగుమతి సంస్థకు (ఐఈసీ) గరిష్ఠంగా రూ.20 లక్షల వరకే ఇది పరిమితం.
- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు (ఎంఎస్ఎంఈలు) అంతర్జాతీయ మార్కెట్లలో రాణించేలా చూడడమే ప్రభుత్వ చర్యల ఉద్దేశమని వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందాల (ఎఫ్‌టీఏ) విస్తరణతో భారత ఎగుమతిదారులకు మరిన్ని అవకాశాలు వస్తాయన్నారు. ఇప్పటికే చేసుకున్న తొమ్మిది ఎఫ్‌టీఏలతో ప్రపంచ జీడీపీలో 70% మేర, ప్రపంచ వాణిజ్యంలో మూడింట రెండొంతుల మేర భారత సంస్థలకు అందుబాటులోకి రానున్నట్టు చెప్పారు. అంత ర్జాతీయ వాణిజ్య ప్రయోజనాలు ప్రతీ ఎంఎస్ఎంఈ, స్టార్టప్, వ్యాపారవేత్తకు అందుబాటులోకి రావాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా పేర్కొన్నారు. ఈ చర్యలతో ఎగుమతిదారులకు నిధుల వ్యయాలు దిగొస్తాయని, వాణిజ్య రుణాలకు మరిన్ని మార్గాలు ఏర్పడతాయని లాజిస్టిక్స్ సమస్యలు తొలగిపోతాయని భావిస్తున్నట్టు కేంద్ర వాణిజ్య శాఖ పేర్కొంది.

సెంటిమెంట్ జోష్

- సెన్సెక్స్ 317 పాయింట్లు ప్లస్
- 25,550 పైకి నిఫ్టీ
- దిగువ స్థాయిల్లో కొనుగోళ్ల మద్దతు
- బ్యాంకులు, మెటల్ షేర్లకు డిమాండ్



ముంబై: దిగువ స్థాయిల్లో బ్యాంకులు, మెటల్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడంతో శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్ లాభాలతో ముగిసింది. సెన్సెక్స్ 317 పాయింట్లు పెరిగి 82,815 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 117 పాయింట్లు బలపడి 25,571 వద్ద నిలిచింది. అమెరికా వ్యూహాత్మక కూటమి 'ప్యాక్స్ సిలికా' లో భారత్ భాగస్వామ్యం కావడం, 'వాణిజ్య ఒప్పందంలో పురోగతి' ఆశావహ అంచనాలు సెంటిమెంట్‌ను బలపరిచాయి. సూచీలు ఉదయం నష్టాలతో మొదలయ్యాయి. అయితే అధిక వెయిటేజీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడంతో మిడ్‌సెషన్ కల్లా నష్టాలు భర్తీ చేసుకున్నాయి. ఒక దశలో సెన్సెక్స్ 634 పాయింట్లు పెరిగి 83,132 వద్ద, నిఫ్టీ 209 పాయింట్లు బలపడి 25,664 వద్ద ఇంట్రాడే గరిష్టాలు నమోదు చేశాయి. డాలర్ మారకంలో రూపాయి విలువ 26 పైసలు బలహీనపడి 90.94 వద్ద స్థిరపడింది. అమెరికా కరెన్సీ బలపడటం, క్రూడాయిల్ ధరలు పుంజుకోవడంతో దేశీయ కరెన్సీపై ఒత్తిడి పెరిగింది. ఆసియాలో హాంగ్‌కాంగ్ 1.10%, జపాన్ 1.07% నష్టపోగా, కొరియా సూచీ 2.31% లాభపడింది. యూరప్ మార్కెట్లు 0.5% నష్టపోయాయి.

- ఐటీ షేర్లు మాత్రమే అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. బీఎస్ఈ రంగాల వారీ ఇండెక్సుల్లో విద్యుత్ 1.91%, పీఎస్‌యూ బ్యాంక్ 1.83%, వినిమయ 1.53%, క్యాపిటల్ గూడ్స్ 1.51%, ఇండస్ట్రియల్స్, మెటల్ 1.27% పెరిగాయి. మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు 0.45%, 0.07% లాభపడ్డాయి.

క్రిస్ క్యాపిటల్ చేతికి నోవార్టిస్

70.68 శాతం వాటా విక్రయం • డీల్ విలువ రూ. 1,446 కోట్లు

న్యూఢిల్లీ: స్విస్ దిగ్గజం నోవార్టిస్ ఏజీ తాజాగా దేశీ విభాగంలో మెజారిటీ వాటా విక్రయించింది. దేశీ ఫార్మా బిజినెస్ నోవార్టిస్ ఇండియా లిమిటెడ్‌లో 70.68 శాతం వాటా అమ్మివేసేందుకు క్రిస్‌క్యాపిటల్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇందుకు రూ. 1,446 కోట్ల విలువైన డీల్‌కు తెరతీసింది. 2026 అక్టోబర్-డిసెంబర్ కల్లా లావాదేవీ పూర్తికాగలదని అంచనా. కాగా.. తాజా డీల్ నేపథ్యంలో నోవార్టిస్ ఇండియా వాటాదారులకు క్రిస్‌క్యాపిటల్ ఓపెన్ ఆఫర్ ప్రకటించవలసి ఉంటుంది. నిబంధనల ప్రకారం పబ్లిక్ నుంచి 26 శాతం వాటా కొనుగోలు చేపట్టవలసి ఉంది. వెరసి షేరుకి రూ. 860.64 ధరలో 64,19,608 షేర్ల కొనుగోలుకి ఆఫర్ ఇవ్వనుంది. ఇందుకు రూ. 552 కోట్లకుపైగా వెచ్చించనుంది. నోవార్టిస్ గ్రూప్ పూర్తి అనుబంధ సంస్థ నోవార్టిస్ హెల్త్‌కేర్ ప్రయివేట్ ద్వారా నోవార్టిస్ ఏజీ దేశీయంగా కార్యకలాపాలు కొనసాగించనుంది. హైదరాబాద్‌లోని నోవార్టిస్ కార్పొరేట్ సెంటర్, దేశీయంగా 300 ప్రాంతాలలో క్లినికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్న ఆర్అండ్‌డీ బృందాలు హెల్త్‌కేర్ విభాగంలో ఉన్నాయి.

ఈ నేపథ్యంలో నోవార్టిస్ ఇండియా షేరు బీఎస్ఈలో అమ్మకందారులు కరవుకావడంతో 20 శాతం అప్పర్ సీలింగ్‌ను తాకి రూ. 997 వద్ద నిలిచింది.

వెల్‌నెస్ విభాగంలోకి 'రిలీఫ్'

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఆయుర్వేదం, ఆధునిక మాలిక్యులర్ సైన్స్ కలబోసిన ఉత్పత్తుల శ్రేణితో వెల్‌నెస్ విభాగంలోకి ప్రవేశించినట్లు రిలీఫ్ వెల్‌నెస్ వ్యవస్థాపకుడు డోలేంద్ర ప్రసాద్ తెలిపారు. ఇప్పటివరకు రూ. 15 కోట్లు ఇన్వెస్ట్ చేసినట్లు వివరించారు. హెర్బల్ ప్యారాసెటమల్ తదితర 18 ఉత్పత్తుల ఆవిష్కరణ కార్యక్రమంలో ఈ విషయాలు చెప్పారు. 6 నెలల్లో మరో 20-25 ఉత్పత్తులను అందుబాటులోకి తేనున్నట్లు వివరించారు. సీసీఎంబీతో కలిసి పరిశోధనలు, అభివృద్ధి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం డిజిటల్ మాధ్యమం ద్వారా విక్రయిస్తున్నామని ప్రసాద్ తెలిపారు. వెల్‌నెస్ ఉత్పత్తులకు డిమాండ్ గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో వచ్చే మూడేళ్లలో రూ. 500 కోట్ల వరకు ఆదాయ లక్ష్యం పెట్టుకున్నట్లు వివరించారు. సినీ నటులు మురళీ మోహన్, కాజల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మూడేళ్లలో రూ. 2,000 కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్ ప్రాజెక్టులపై బ్రిగేడ్ గ్రూప్ ప్రణాళికలు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: హైదరాబాద్ మార్కెట్లో ప్రాజెక్టులపై వచ్చే 3 సంవత్సరాల్లో సుమారు రూ. 2,000 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ ఈడీ అమర్ మైసూర్ తెలిపారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్ మొదలైన వాటికి సంబంధించి సుమారు 3.5 మిలియన్ చ.అ. అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. హైదరాబాద్‌లో ఇటీవలే దాదాపు రూ. 500 కోట్లతో 4.03 ఎకరాలు కొనుగోలు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం రెండు ప్రాజెక్టులు కొనసాగుతుండగా, మరో రెండింటిని ప్రారంభించబోతున్నామన్నారు. తమ వృద్ధి వ్యూహంలో హైదరాబాద్ కీలక మార్కెట్‌గా ఉంటుందని అమర్ వివరించారు. ఈ నేపథ్యంలో బ్రిగేడ్ షోకేస్ పేరిట రెండు రోజుల ఎక్స్‌పో నిర్వహిస్తున్నామన్నారు.

ఐనాక్స్ గ్రూప్ చేతికి విండ్ వరల్డ్

న్యూఢిల్లీ: పునరుత్పాదక ఇంధన రంగ సంస్థ ఐనాక్స్‌జీఎఫ్ఎల్ గ్రూప్ రుణ సంక్షోభంలో చిక్కుకున్న విండ్ వరల్డ్ దేశీ పవన విద్యుత్ పోర్ట్‌ఫోలియోను సొంతం చేసుకోనుంది. ఎన్‌సీఎల్‌టీ చేపట్టిన రుణ పరిష్కార ప్రణాళికలో భాగంగా బిడ్‌ను గెలుచుకుంది. అయితే లావాదేవీ విలువను వెల్లడించనప్పటికీ రూ. 2,800 కోట్లకు బిడ్ వేసినట్లు తెలుస్తోంది. ఎన్‌సీఎల్‌టీ అహ్మదాబాద్ బెంచ్ ద్వారా విండ్ వరల్డ్ ఇండియా రుణ పరిష్కార ప్రక్రియకు తెరలేచింది. గ్రూప్ సంస్థలు ఐనాక్స్ క్లీన్ ఎనర్జీ, ఐనాక్స్ గ్రీన్ ఎనర్జీ సర్వీసెస్ ద్వారా విండ్ వరల్డ్ ఇండియాను సొంతం చేసుకోనుంది.

సాక్షి స్పోర్ట్స్

స్నేహిత్ ముందంజ

సింగపూర్: వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) సింగపూర్ స్మాష్ లెవెల్ టోర్నీలో హైదరాబాద్ ప్లేయర్ సూరావజ్జుల స్నేహిత్ శుభారంభం చేశాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వాలిఫయింగ్ తొలి రౌండ్‌లో ప్రపంచ 82వ ర్యాంకర్ స్నేహిత్ 11-6, 5-11, 11-5, 11-7తో అబ్దుల్ ఖాదిర్ సలీఫూ (బెనిన్)పై గెలుపొందాడు. నేడు జరిగే క్వాలిఫయింగ్ రెండో రౌండ్‌లో జోవో మోంటీరో (పోర్చుగల్)తో స్నేహిత్ ఆడతాడు. ఈ మ్యాచ్‌లో గెలిస్తే స్నేహిత్ మూడో రౌండ్‌కు చేరుకుంటాడు. మూడో రౌండ్‌లో మనుశ్ షా (భారత్) లేదా చో సెంగ్‌మిన్ (దక్షిణ కొరియా)లతో స్నేహిత్ పోటీపడతాడు. మూడో రౌండ్‌లో నెగ్గితే స్నేహిత్ మెయిన్ 'డ్రా'కు అర్హత సాధిస్తాడు. భారత్‌కే చెందిన హర్మీత్ దేశాయ్ మూడో రౌండ్‌లోకి ప్రవేశించాడు. రెండో రౌండ్‌లో హర్మీత్ 11-8, 7-11, 11-6, 11-6తో ఎడ్వర్డ్ లీ (కెనడా)ను ఓడించాడు. వ్లాదిస్లావ్ ఉర్సు (మాల్డోవా)తో నేడు జరిగే మూడో రౌండ్‌లో హర్మీత్ నెగ్గితే మెయిన్ 'డ్రా' బెర్త్ దక్కించుకుంటాడు.

ఆసియా కప్ మహిళల ఫుట్‌బాల్ టోర్నీకి సౌమ్య

న్యూఢిల్లీ: వచ్చే నెలలో ఆస్ట్రేలియా వేదికగా జరిగే ఆసియా కప్ మహిళల ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత జట్టును శుక్రవారం ప్రకటించారు. 26 మంది సభ్యులతో కూడిన భారత జట్టులో తెలంగాణకు చెందిన సౌమ్య గుగులోత్ తన స్థానాన్ని నిలబెట్టుకుంది. గ్రూప్ 'సి'లో ఉన్న భారత్ మార్చి 4న పెర్త్‌లో వియత్నాంతో తొలి మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాత మార్చి 7న జపాన్‌తో, మార్చి 10న చైనీస్ తైపీతో టీమిండియా పోటీ పడుతుంది. ఈ టోర్నీలో సెమీఫైనల్ చేరుకునే నాలుగు జట్లు 2027 ప్రపంచకప్ టోర్నీకి నేరుగా అర్హత సాధిస్తాయి.

రాధ ఆల్‌రౌండ్ షో

- ఫైనల్లో భారత 'ఎ' మహిళల జట్టు
- రేపు బంగ్లాదేశ్ 'ఎ'తో టైటిల్ పోరు
- రైజింగ్‌స్టార్స్ ఆసియా కప్ టి20 టోర్నీ

బ్యాంకాక్: కీలకమైన మ్యాచ్‌లో భారత 'ఎ' మహిళల జట్టు కెప్టెన్ రాధా యాదవ్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. మహిళల రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ టి20 టోర్నీలో భారత 'ఎ' జట్టుకు ఫైనల్ బెర్త్‌ను అందించింది. శుక్రవారం జరిగిన తొలి సెమీఫైనల్లో రాధా యాదవ్ నాయకత్వంలోని భారత 'ఎ' జట్టు ఐదు వికెట్ల తేడాతో శ్రీలంక 'ఎ' జట్టును ఓడించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక జట్టు 19.4 ఓవర్లలో 118 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్ సంజన కవిండి (35 బంతుల్లో 31; 5 ఫోర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత జట్టు ఎడంచేతి వాటం స్పిన్నర్ రాధా యాదవ్ 3.4 ఓవర్లలో 19 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి శ్రీలంక పతనాన్ని శాసించింది. మరో ఇద్దరు స్పిన్నర్లు ప్రేమ రావత్, తనూజా కన్వర్ రెండు వికెట్ల చొప్పున తీశారు. సైమా ఠాకూర్, మిన్ను మణిలకు ఒక్కో వికెట్ దక్కింది. అనంతరం టీమిండియా 119 పరుగుల లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. 13.4 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 119 పరుగులు సాధించి భారత్ విజయంతోపాటు ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఓపెనర్ దినేశ్ వృంద (20 బంతుల్లో 42; 8 ఫోర్లు), రాధా యాదవ్ (18 బంతుల్లో 31 నాటౌట్; 7 ఫోర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు.

రెండో సెమీఫైనల్లో బంగ్లాదేశ్ 'ఎ' జట్టు 54 పరుగుల తేడాతో పాకిస్తాన్ 'ఎ' జట్టును ఓడించింది. ఆదివారం జరిగే ఫైనల్లో భారత 'ఎ' జట్టుతో టైటిల్ పోరుకు సిద్ధమైంది. ముందుగా బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 110 పరుగులు చేయగా... పాకిస్తాన్ 16.4 ఓవర్లలో 56 పరుగులకే కుప్పకూలింది.

రాధ

పైచేయి కోసం...

నేడు ఆస్ట్రేలియా మహిళల జట్టుతో భారత్ చివరి టి20

మధ్యాహ్నం గం. 1:45 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియోహాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

అడిలైడ్: పొట్టి ఫార్మాట్‌లో మిగిలిపోయిన ఆఖరి పోరులో గట్టిగా పోరాడి పైచేయి సాధించేందుకు భారత్, ఆస్ట్రేలియా మహిళల జట్లు 'సై' అంటున్నాయి. ఇరు జట్ల మధ్య శనివారం ఇక్కడ ఆఖరి టి20 మ్యాచ్ జరుగనుంది. ఈ ఒక్క టి20లకే పరిమితం కాని ఈ పర్యటనలో సిరీస్ గెలవాలంటే ఇంకా రెండు ఫార్మాట్లలోనూ సత్తా చాటాల్సి ఉంటుంది. ఇక ప్రస్తుత టి20ల్లో ఇరు జట్లు ఒక్కో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా నిలిచాయి. నేడు జరిగే మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఓవరాల్ సిరీస్‌లో 4-2 పాయింట్లతో (మ్యాచ్ విజేతకు 2 పాయింట్లు) ఆధిక్యం సంపాదిస్తుంది. దీంతో తదుపరి మూడు వన్డేలు, ఏకైక టెస్టు సిరీస్‌లకు కావాల్సినంత ఆత్మవిశ్వాసాన్ని సంపాదించుకోవచ్చు. ప్రస్తుతం హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని టీమిండియా లక్ష్యం కూడా సిరీస్ కాదు... నేటి మ్యాచ్ విజయమే! ఇదే జట్టులో స్థయిర్యాన్ని పెంచుతుందని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

బ్యాటర్లదే భారం

తొలి మ్యాచ్‌లో వర్షంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో నెగ్గిన హర్మన్ బృందం... పూర్తిస్థాయిలో జరిగిన రెండో టి20లో చేతులెత్తేసింది. ఆతిథ్య ఆసీస్ నిర్దేశించిన 164 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ఇద్దరే 30 పైచిలుకు పరుగులు చేస్తే... ప్రధాన బ్యాటింగ్ బలం క్రీజులోకి దిగిన వారంతా ఆసీస్ బౌలింగ్‌కు దాసోహమయ్యారు. అదే ఈ మ్యాచ్‌లో పునరావృతం చేస్తే వన్డే సిరీస్‌కు ముందే టీమిండియా వెనుకబడిపోతుంది. ఇది మరింత ఒత్తిడిని పెంచుతుంది. కాబట్టి టాపార్డర్, మిడిలార్డర్ మరింత బాధ్యతగా ఆడాలి. అప్పుడే ఈ సుదీర్ఘ ఓవరాల్ సిరీస్ (టి20, వన్డే, టెస్టు)లో భారత్ పుంజుకోగలుగుతుంది. లేదంటే పరాజయాలతో, పాయింట్లతో ఆఖరికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. జెమీమా రోడ్రిగ్స్, హిట్టర్లు రిచా ఘోష్, అమన్‌జోత్‌లు దంచేసే పనిలో ముందుంటే భారత్ కూడా ఈ ఓవరాల్ సిరీస్‌లో ముందంజ వేస్తుంది. బ్యాటర్లతో పోల్చితే రేణుక, క్రాంతి, అరుంధతి రెడ్డి, దీప్తి శర్మ, నల్లపురెడ్డి శ్రీచరణిలు బౌలింగ్‌లో కాస్త మెరుగ్గానే రాణిస్తున్నారు. మరోవైపు ఫామ్‌లోకి వచ్చిన ఆతిథ్య జట్టు వరుసగా ఈ మ్యాచ్‌లోనూ రాణించి పైచేయి సాధించాలని ఆశిస్తోంది.

స్మృతి మంధాన

'సూపర్-8' సమయం

టి20 ప్రపంచకప్‌లో నేటి నుంచి కీలక మ్యాచ్‌లు • తొలి పోరులో కివీస్‌తో పాక్ ఢీ

• రాత్రి 7 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

టి20 ప్రపంచ కప్‌లో మరింత వినోదానికి నేటితో తెర లేవనుంది. పసికూనలు, పస లేని జట్లు టోర్నీ నుంచి నిష్క్రమించగా టాప్-8 టీమ్‌లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. 'సూపర్ ఎయిట్స్'లో భాగంగా నేడు జరిగే తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో మాజీ చాంపియన్ పాకిస్తాన్ తలపడుతుంది. గ్రూప్ 'ఎ'లో మూడు మ్యాచ్‌లు గెలిచి పాక్ ముందంజ వేయగా, గ్రూప్ 'డి' నుంచి కూడా మూడు విజయాలతో కివీస్ తర్వాతి దశకు అర్హత సాధించింది.

కొలంబో: పాకిస్తాన్, న్యూజిలాండ్ జట్లు ఇటీవల వన్డేలు, టి20 ఫార్మాట్‌లలో తరచుగా తలపడ్డాయి. రెండున్నరేళ్ల వ్యవధిలో ఇరు జట్ల మధ్య 41 మ్యాచ్‌లు జరగ్గా... ఇందులో 17 వన్డేలు, 24 టి20లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యర్థి బలాబలాల గురించి ఇరు జట్లకు మంచి అవగాహన ఉంది. ద్వైపాక్షిక సిరీస్‌లను మినహాయిస్తే... 2022 టి20 ప్రపంచ కప్‌లో సెమీఫైనల్ మ్యాచ్ తర్వాత రెండు జట్లు ఒక పెద్ద టోర్నీలో పోటీకి దిగడం ఇదే తొలిసారి. న్యూజిలాండ్ జట్టు లీగ్ దశను దాటినా... అంచనాలకు తగినట్లుగా ఆడలేకపోతోంది. సీఫెర్ట్, అలెన్ మాత్రమే బ్యాటింగ్‌లో ఫర్వాలేదనిపించగా... రచిన్ రవీంద్ర, ఫిలిప్స్, డరైల్ మిచెల్ నుంచి చెప్పుకోదగ్గ ప్రదర్శన రాలేదు. బౌలింగ్‌లో కూడా డఫీ, సోధి భారీగా పరుగులిస్తున్నారు. కెప్టెన్ మిచెల్ సాంట్నర్ వైఫల్యం కూడా వరల్డ్ కప్‌లో జట్టును ఇబ్బంది పెట్టింది. ఇలాంటి స్థితిలో వరల్డ్ కప్ ఆశలు మిగలాలంటే కివీస్ బృందం సత్తా చాటాల్సి ఉంది. మరోవైపు పాకిస్తాన్‌కు తమ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే ఆడటం కాస్త కలిసొచ్చే అంశం. ముఖ్యంగా ప్రేమదాస స్టేడియంలో భారత్‌తో మ్యాచ్ ఆడిన ఆ జట్టుకు పిచ్ పరిస్థితిపై మంచి అవగాహన ఉంది. అందుకే తమ స్పిన్ బలగాన్ని జట్టు నమ్ముకుంది. ప్రధాన పేసర్ షాహిన్ అఫ్రిది ఘోరంగా విఫలం కాగా... మరో పేసర్ ఫహీమ్ ఒక్క ఓవర్ కూడా బౌలింగే చేయలేదు. స్పిన్నర్లు ఉస్మాన్ తారిఖ్, అబ్రార్, షాదాబ్, నవాజ్‌లపై జట్టు ఆశలు పెట్టుకుంది. అయితే బ్యాటింగ్‌లో ఫర్హాన్ మినహా సయీమ్ అయూబ్, సల్మాన్, బాబర్ ఆజమ్ ఒక్కటి కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. తాజా పరిస్థితిని బట్టి చూస్తే ఇరు జట్లు ఫామ్‌లో సమ ఉజ్జీలుగానే కనిపిస్తున్నాయి కాబట్టి ఆసక్తికర పోరు ఖాయం. మ్యాచ్ రోజున వర్షసూచన ఉంది.

న్యూజిలాండ్ కెప్టెన్ సాంట్నర్

షాదాబ్, సల్మాన్, అయూబ్

గెలుపుతో ముగింపు

చివరి మ్యాచ్‌లో ఒమన్‌పై 9 వికెట్లతో ఆస్ట్రేలియా విజయం

మార్ష్

పల్లెకెలె: ఇదివరకే టి20 ప్రపంచకప్ నుంచి నిష్క్రమించిన మాజీ చాంపియన్ (2021) ఆస్ట్రేలియా విజయంతో ఇంటిదారి పట్టింది. శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 9 వికెట్ల తేడాతో ఒమన్‌పై జయభేరి మోగించింది. గ్రూప్ 'బి'లో జరిగిన ఈ పోరులో ఆస్ట్రేలియా బౌలింగ్ పంజా విసిరింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఆడమ్ జంపా (4/21), మ్యాక్స్‌వెల్ (2/13), బార్ట్‌లెట్ (2/27), స్టొయినిస్ (2/16), ఎలిస్ (1/14) ఇలా... బౌలింగ్ దళమంతా కలిసి ఒమన్ బ్యాటర్లను దెబ్బకొట్టింది. ముందుగా ఒమన్ జట్టు 16.2 ఓవర్లలోనే 104 పరుగులకే కుప్పకూలింది. వసీమ్ అలీ (32; 4 ఫోర్లు) రాణించాడు. అనంతరం సులువైన లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 9.4 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి 108 పరుగులు చేసి గెలిచింది. కెప్టెన్ మిచెల్ మార్ష్ (33 బంతుల్లో 64 నాటౌట్; 7 ఫోర్లు, 4 సిక్స్‌లు), హెడ్ (19 బంతుల్లో 32; 6 ఫోర్లు) చెలరేగి తొలి వికెట్‌కు 8.1 ఓవర్లలో 93 పరుగులు జోడించారు.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

క్లుప్తంగా...

మొబైల్ చోరుల అరెస్ట్

తుమకూరు: స్మార్ట్ ఫోన్లు చోరీ చేసే అంతర్రాష్ట్ర దొంగల ముఠా కర్ణాటకలో పట్టుబడింది. ఏపీలోని కర్నూలుకు చెందిన శివశంకర్(19), అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన పరశురామ్(22), తిరుపతి జిల్లా మదనపల్లెకి చెందిన రాము(19), కర్ణాటకలోని బెళగావి జిల్లా గోకాక్ తాలూకా ఘటప్రభ గ్రామానికి చెందిన పవన్(20) తుమకూరు జిల్లా కొరటగెరెలో పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.35 లక్షల విలువైన 137 మొబైల్ ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నారు. కొరటగెరె పోలీసులు గాలించి నిందితులను అరెస్ట్ చేశారు.

శివాజీ చిత్రపటం ఊరేగింపుపై రాళ్ల దాడి

కర్ణాటకలోని బాగల్‌కోటెలో ఉద్రిక్తత

సాక్షి, బళ్లారి: ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కర్ణాటకలోని బాగల్‌కోటె జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన శోభాయాత్ర ఉద్రిక్తతకు దారితీసింది. శివాజీ చిత్రపటంతో కూడిన శోభాయాత్ర మసీదు సమీపంలోకి రాగానే దుండగులు రాళ్లు, పాదరక్షలు విసరడంతో జనం భయాందోళనకు గురై పరుగులు తీశారు. ఎస్పీ సిద్ధార్థ గోయల్ తలకు, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. దుండగులు కూరగాయల మార్కెట్‌లో 3 తోపుడు బండ్లకు నిప్పు పెట్టారు. అదనపు పోలీసు బలగాలను రప్పించి పరిస్థితిని అదుపు చేశారు. పాత బాగల్‌కోటె, నవనగర, విద్యాగిరిలో బీఎన్ఎస్ 163 కింద ఈ నెల 24 వరకు నిషేధాజ్ఞలు విధించారు. ఎస్పీ మాట్లాడుతూ రాళ్లు రువ్విన ఘటనలో 8 మందిని అరెస్ట్ చేశామన్నారు. సీఎం సిద్ధరామయ్య, శ్రీరామ సేన జాతీయ అధ్యక్షుడు ప్రమోద్ ముతాలిక్ ఘటనను వేర్వేరుగా ఖండించారు.

ఉగ్రవాది జునైద్ ఆచూకీ తెలిపితే రూ.5 లక్షలు

బనశంకరి: మోస్ట్ వాంటెడ్ లష్కరే తోయిబా ఉగ్రవాది జునైద్ అహ్మద్ ఆచూకీ తెలిపిన వారికి జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) రూ.5 లక్షల బహుమానం ప్రకటించింది. 2023లో పోలీసులు ఛేదించిన ఉగ్రకుట్ర కేసులో జునైద్ అహ్మద్ ప్రధాన సూత్రధారి. ఇతని ఇంట్లో అక్రమ ఆయుధాలు, పేలుడు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఎర్రచందనం కేసులో అరెస్టైన జునైద్.. పరప్పన అగ్రహార జైలులో టి.నాసిర్ నుంచి ప్రేరేపితుడై ఉగ్ర సంస్థలో చేరాడు. జైలు నుంచి వచ్చాక అక్రమ ఆయుధాలు సరఫరా చేస్తున్నట్లు ఎన్ఐఏ గుర్తించింది. గత మూడేళ్లుగా అతని ఆచూకీ కోసం ఎన్ఐఏ అధికారులు విస్తృతంగా గాలిస్తున్నారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో.. బెంగళూరులో పలుచోట్ల మోస్ట్ వాంటెడ్ పోస్టర్లు అతికించారు.

ఘర్షణలతో అట్టుడుకుతున్న ఏయూ క్యాంపస్

పరస్పర ఆరోపణలు, నిరసనలతో ఉద్రిక్తత

ఏయూ ఇన్ గేట్ వద్ద ఏబీవీపీ నాయకుల నిరసన

మద్దిలపాలెం: ప్రతిష్టాత్మక ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంఘాల రగడతో శుక్రవారం మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కొద్దిరోజులుగా ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్‌ల మధ్య పరస్పర ఆరోపణలు, నిరసనలు కొనసాగుతుండడంతో క్యాంపస్‌లో ఆందోళనకర వాతావరణం నెలకొంది. రెండురోజుల కిందట వీసీ కార్యాలయం ఎదుట ఇరువర్గాలకు చెందిన విద్యార్థి నాయకులు, కార్యకర్తల మధ్య తలెత్తిన వాగ్వాదం తోపులాటకు దారితీసింది. అనంతరం తప్పుచేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఏయూ రిజిస్ట్రార్ ప్రకటన చేయడంతో పరిస్థితి సద్దుమణిగినట్లే కనిపించింది. అయితే శుక్రవారం ఏబీవీపీ నాయకులు ప్రధానగేటు వద్ద నిరసన చేపట్టడంతో మరోసారి ఉద్రిక్తత నెలకొంది. తమపై దాడికి పాల్పడిన ఎస్ఎఫ్ఐ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి వెంకట్‌గోపి, జిల్లా కన్వీనర్ నితిన్, నగర కార్యదర్శి ప్రసాద్ తదితరులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, ఏబీవీపీ నాయకులకు వాగ్వాదం జరిగింది. అనంతరం ఆర్ట్స్ కళాశాల పరిసరాల్లో ఎస్ఎఫ్ఐ నాయకులు కరపత్రాలు పంపిణీ చేస్తున్నారనే సమాచారం అందడంతో ఏబీవీపీ నేతలు అక్కడకు వెళ్లి అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. దీనిపై ఇరువర్గాల నాయకులు రిజిస్ట్రార్‌కు పరస్పరం ఫిర్యాదు చేశారు. తప్పుచేసిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పిన రిజిస్ట్రార్ కె.రాంబాబు.. వర్సిటీ ప్రతిష్టకు భంగం కలిగించే కార్యక్రమాలు చేపట్టవద్దని హెచ్చరించినట్లు తెలిసింది.

చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ రాజీనామా

ఇంతలో ఏయూ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇమ్మానుయేల్ రాజీనామా చేశారు. కొందరు విద్యార్థి నాయకుల ప్రవర్తనతో మనస్తాపానికి గురై ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే ఆయన రాజీనామాపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని రిజిస్ట్రార్ చెప్పారు. ప్రస్తుతం క్యాంపస్‌లో పోలీసుల పహారా కొనసాగుతోంది. ప్రశాంత వాతావరణం కోసం విద్యార్థి సంఘాలు సంయమనంతో వ్యవహరించాలని వర్సిటీ వర్గాలు కోరుతున్నాయి. వివాదాలు కొనసాగితే యూనివర్సిటీ ప్రతిష్టకు మరింత భంగం కలుగుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

ఎల్‌బీనగర్ 'చట్నీస్'లో భారీపేలుడు

హోటల్‌ను పరిశీలిస్తున్న అధికారులు...

ప్రమాదంలో గాయపడిన జోగేశ్వర్

హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న దయ

నలుగురు కార్మికులకు తీవ్ర గాయాలు

- గాయపడిన వారంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే
- ఇడ్లీ స్టీమర్ వాల్ ఓపెన్ చేయకపోవడమే ఘటనకు కారణం

నాగోలు: ఓ హోటల్‌లో ఇడ్లీ స్టీమర్ పేలి నలుగురు కార్మికులకు తీవ్ర గాయాలైన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కోర్టు సమీపంలోని చట్నీస్ హోటల్‌లో శుక్రవారం మధ్యాహ్నం ఇడ్లీ స్టీమర్ వేడితో పేలిపోయింది. దీంతో భారీ శబ్దం రాగా, హోటల్‌లో ఉన్న కస్టమర్‌లు పరుగులు తీశారు. మధ్యాహ్న సమయం కావడంతో హోటల్‌లో చాలామంది భోజనానికి వచ్చారు. పేలుడు దాడికి హోటల్‌లో పని చేస్తున్న నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వెంటనే హోటల్ నిర్వాహకులు ఎన్టీఆర్‌నగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బలోడా బజార్‌కు చెందిన జోగేశ్వర్, దయా, సుమిత్, సునీల్ కొంతకాలంగా ఎల్‌బీనగర్ చట్నీస్ హోటల్‌లో కార్మికులుగా పనిచేస్తున్నారు. కిచెన్‌లోని ఇడ్లీ స్టీమర్ వద్ద పనిచేసే వర్కర్ దానిని ఆన్ చేసి వాల్ ఓపెన్ చేయకుండా బయటకు వెళ్లిపోయాడు. తిరిగి వచ్చేసరికి అది పేలింది. దీంతో అందులో ఉన్న హాట్ వాటర్ అక్కడ పనిచేస్తున్న ముగ్గురిపై పడడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. మరో కార్మికుడికి ఐరన్ ప్లేట్ బలంగా తగలడంతో తలకు తీవ్ర గాయమైంది. పేలుడు సమాచారం అందుకున్న పోలీసులు, హైడ్రా సిబ్బంది, డీఆర్‌ఎఫ్ అధికారులు బాంబు స్క్వాడ్ బృందాలు చట్నీస్ హోటల్‌లోని కిచెన్‌ను పరిశీలించాయి. ఈ మేరకు హోటల్ నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జీహెచ్ఎంసీ సరూర్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, ఏఎంహెచ్ఓ దీప్తి తదితరులు పేలుడుకు గల కారణాలను హోటల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచేందుకు హోటల్ యాజమాన్యం ప్రయత్నించిందని పలువురు ఆరోపించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హోటల్ మేనేజ్‌మెంట్‌పై చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు డిమాండ్ చేశారు.

నల్లమలలో అరుదైన నక్షత్ర తాబేలు

నల్లమల అభయారణ్యంలో అరుదైన నక్షత్ర తాబేలు కనిపించింది. నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట (బ్రహ్మగిరి) నుంచి ఐటీడీఏ వైద్యాధికారి కల్యాణ్‌సాగర్ వాహనంపై మన్ననూర్ వస్తుండగా.. వటువర్లపల్లి సమీపంలో నక్షత్ర తాబేలు రోడ్డు దాటుతూ కనిపించింది. దీంతో ఆయన దాన్ని పట్టుకొని మన్ననూర్‌లో అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. నక్షత్ర తాబేలు అంతరించిపోతున్న జాతుల్లో ఒకటని, ఈ ప్రాంతంలో చాలా అరుదుగా కనిపిస్తున్నాయని ఎఫ్ఆర్‌వో అబ్దుల్ సుగేర్, ఎఫ్ఎస్‌వో నరేంద్ర తెలిపారు. ఇటీవల మంటలు వ్యాపించిన నేపథ్యంలో తాబేలు బయటికి వచ్చి ఉంటుందని వారు పేర్కొన్నారు. – అమ్రాబాద్

బత్తాయిలూ... నాకేం నష్టం లేదు!

మరో వివాదానికి తెరలేపిన అన్వేష్

సాక్షి, సిటీబ్యూరో: వివాదాస్పద సోషల్‌మీడియా ఇన్‌ఫ్ల్యుయెన్సర్ అన్వేష్ మరో వివాదానికి తెరలేపాడు. ఇతడి ఇన్‌స్ట్రాగాం ఖాతా 'నా అన్వేషణ'ను హైదరాబాద్ పోలీసులు గురువారం బ్లాక్ చేయించారు. దీని వల్ల తనకు ఏం నష్టం లేదని అంటూ బత్తాయిలూ అని వ్యాఖ్యానిస్తూ రూపొందించిన వీడియోను అన్వేష్ శుక్రవారం విడుదల చేశారు. ఇందులో ప్రత్యక్షంగానే నగర పోలీసులకు సవాల్ విసిరారు. ఇప్పుడు దీనిపై అధికారులు ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది. అన్వేష్ వీడియోలో చేసిన వ్యాఖ్యాలివి...'నమస్తే అందరికీ.. నా ఇన్‌స్ట్రాగాం ఛానల్ బ్లాక్ అయ్యిందని బాధపడుతున్నాననుకున్నారా బత్తాయిలూ...రూపాయి రాని ఇన్‌స్ట్రాగాం ఉంటే ఏమిటి? పోతే ఏమిటి? నేను చెప్పేది జాగ్రత్తగా వినండి.. ఈ రెండు చేతులు నా రెండు ఇన్‌స్ట్రాగాం ఖాతాలన్న మాట. ఈ రెండు కాళ్లూ నా రెండు యూట్యూబ్ ఛానళ్లు అన్నమాట. నా బాడీ ఫేస్ అన్నమాట...ఈ ఐదింటినీ నడిపించేలా తెలివైన బుర్ర. బత్తాయిలు అందరూ కలిసి ఓ చెయ్యి విరగొట్టారు. ఇంకో చెయ్యి ఉంది...రెండు కాళ్లు ఉన్నాయి. ఈ ఇన్‌స్ట్రాగాం (మరో చెయ్యి) విరగ్గొట్టినా పరిగెత్తుకుంటూ వెళ్లిపోతాను. ఒక కాలు తీసేస్తే ఒంటి కాలుతో వెళ్లిపోతాను. రెండు కాళ్లూ తీసేసినా బాడీ ఉంది దేక్కుంటూ వెళ్లిపోతా. బాడీ కూడా నరికేసినా తల ఉంది మాట్లాడుకుంటూ వెళ్లిపోతాను. నేను దొరికితే తియ్యాల్సింది తల.నాకు యూట్యూబ్‌లో గత నెల రూ.తొమ్మిది లక్షల లాభం వచ్చింది. బత్తాయిల్ని క్షమించేది లేదు. నిద్రపోనివ్వను. 2026లో నరకం చూపిస్తాను. నేను ఎవరినీ దేకను'. అని తనదైన శైలిలో ఆడియో విడుదల చేశారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

వావ్! ఏరియల్ స్కీయింగ్

ఇలా గాల్లో ఎగిరిన స్కీయర్ పేరు నో రోత్. దేశం స్విట్జర్లాండ్. ఇటలీలోని లివిగ్నోలో జరుగుతున్న వింటర్ ఒలింపిక్ గేమ్స్ 2026లో మెన్స్ ఏరియల్స్ ఫైనల్స్ 1లో ఇలా గాల్లో విన్యాసం చేశారు. స్కీయింగ్‌లో ఎత్తయిన దిబ్బ మీద నుంచి గెంతి గాల్లో విన్యాసం చేస్తూ నేల మీద వాలడాన్ని 'ఏరియల్ స్కీయింగ్' అంటారు. దాదాపు గంటకు 65 కిలోమీటర్ల వేగంతో స్కీయింగ్ చేసుకుంటూ వచ్చి వాలుగా ఉన్న దిబ్బ మీదుగా గాల్లో లేస్తారు. ఇంత వేగంతో లేవడం వల్ల వీరు గాల్లో 55 అడుగుల ఎత్తు వరకూ ఎగురుతారు. ఇది అత్యంత ప్రమాదకరమైన క్రీడ. ఏమాత్రం నైపుణ్యంతో నేల మీద వాలక పోయినా మోకాళ్లు, భుజాలు దెబ్బ తినడం సర్వసాధారణం. ఇక్కడ గాల్లో ఎగిరిన నో రోత్ మాత్రం భద్రంగా కిందకు దూకాడు.

• ఇన్‌స్పిరేషన్

ఇతనిలా ఎదగాలి

పిల్లలూ... ఇక్కడ చూశారా? ఇతని పేరు అలెగ్జాండర్ వాంగ్. ఈ ఫొటో ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న ఏ.ఐ. (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) సమ్మిట్‌లో తీసినది. అలెగ్జాండర్ వాంగ్ 'మెటా'లో చీఫ్ ఏ.ఐ. ఆఫీసర్‌గా పని చేస్తున్నాడు. 19 ఏళ్ల వయసులోనే 'స్కేల్ ఏ.ఐ' అనే సంస్థ స్థాపించి అమెరికాలో బిలియనీర్‌గా ఎదిగాడు. అమెరికాలో స్థిరపడిన చైనీస్ కుటుంబంలో జన్మించిన వాంగ్ చిన్నప్పటి నుంచి లెక్కలంటే విపరీతమైన ఆసక్తితో ఉండేవాడు. మేథ్స్ ఒలింపియాడ్‌లో పాల్గొన్నాడు. ఎం.ఐ.టి. (మాసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)లో చదువుకుంటూ అప్పటికే అల్గోరిథమ్ రాయడంలో మేధస్సు సాధించి ఇన్‌స్టిట్యూట్ నుంచి బయటకు వచ్చి సొంత సంస్థ స్థాపించాడు. ఇప్పుడు జూకర్‌బర్గ్ సంస్థ 'మెటా'లో పని చేస్తున్నాడు. బాగా చదువుకుంటే తెలివితేటలు పెంచుకుంటే మీరూ కావచ్చు ఒక వాంగ్.

భలే భలే బటన్..

పిల్లలూ! మీ షర్ట్‌కి బటన్ పెట్టుకోకపోతే ఇబ్బందికరంగా ఉంటుంది. మనం వేసుకునే దుస్తుల్లో చాలా వాటికి బటన్ తప్పనిసరి. లేకపోతే వాటిని వేసుకోవడానికి సౌకర్యంగా ఉండదు. మరి దీన్ని కనిపెట్టిందెవరో, దాని చరిత్ర ఏమిటో తెలుసా?

బటన్‌కు వేల సంవత్సరాల చరిత్ర ఉంది. సింధు లోయ నాగరికతలో క్రీ.పూ 2800–2600లో ఆభరణాల కోసం బటన్‌లు వినియోగించినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. రష్యాలోని కాటాకాంబ్ సంస్కృతి విలసిల్లిన క్రీ.పూ. 2500–1950లో బటన్స్ కనిపించాయి. స్కాట్లాండ్‌లో, చైనాలోని కాంస్య యుగం ప్రదేశాలలో, ప్రాచీన రోమ్‌లో దుస్తులకు బటన్లు ఉన్నట్లు గుర్తించారు. సీషెల్‌తో తయారు చేసిన బటన్‌లను సింధు లోయ నాగరికతలో క్రీ.పూ 2000 నాటికి అలంకారం కోసం వాడేవారు. ఇందులో కొన్ని బటన్‌లను రేఖాగణిత ఆకారాలలో చెక్కారు. వాటిని దారంతో దుస్తులకు జోడించగలిగేలా గుచ్చేవారు. రోమన్ సామ్రాజ్యం నుండి వచ్చిన తోలు పనిలో మొదటి బటన్‌హోల్స్ ఉన్నాయి.

13వ శతాబ్దంలో జర్మనీలో దుస్తుల కోసం బటన్‌హోల్స్ వినియోగించడం మొదలైంది. అప్పట్లో జంతవుల కొమ్ము, ఎముక, దంతాలలో బటన్‌లను తయారు చేసేవారు.

17వ శతాబ్దంలో యూరప్‌లో ఫాబ్రిక్‌తో తయారు చేసిన బటన్లు, ఎంబ్రాయిడరీ బటన్లు ప్రాచుర్యం పొందాయి. ప్రపంచ యుద్ధాల సమయంలో మెటల్ బటన్ల తయారీ జరిగింది. ఆ తర్వాత బటన్లు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయి. సామాన్య ప్రజలు సైతం వీటిని వినియోగించడం మొదలుపెట్టారు. హోదాకు తగినట్లుగా కొందరు ప్రత్యేకమైన బటన్లు తయారు చేయించుకునేవారు. ఇప్పటికీ ధనవంతులు బంగారంతో తయారు చేసిన బటన్లను కోటుకు ధరించడం గొప్పతనంగా భావిస్తారు. ప్రస్తుతం మార్కెట్‌లో రకరకాల డిజైన్లలో బటన్లు లభిస్తున్నాయి.

• మన పుస్తకాలు

చెల్లి గురించి అన్నకు ఏం తెలుసు?

థాబో అనే అబ్బాయికి తన తన చెల్లితో ఆడుకోవడం ఇష్టం లేదు. ఆటల్లో ఎప్పుడూ తనను చేర్చుకోడు. కానీ ఒకసారి ఆ పరిస్థితి మారిపోయింది. తన చెల్లికి గొప్ప గొప్ప ఆలోచనలున్నాయని అతనికి తెలిసింది. అప్పటి నుంచి అతను తన చెల్లెలి గురించి మరిన్ని కొత్త విషయాలు తెలుసుకుంటూ ఉంటాడు. అతను తన చెల్లితో కలిసి ఆడుకున్నాడా? ఆ తర్వాత ఏం జరిగిందనేది 'థాటో అండ్ హిజ్ సిస్టర్' కథ. చిన్నారుల్ని అమితంగా ఆకర్షించే ఈ పుస్తకం వారిలో ఆటల పట్ల అవగాహనతో పాటు కుటుంబ బంధాల విలువను తెలియజేస్తుంది.



క్రిస్మస్ ఈవ్ రాత్రి ఏం జరిగింది?

పిల్లల రచయిత డేవిడ్ వల్లియమ్స్ రాసిన పుస్తకం ఇది. ప్రపంచవ్యాప్తంగా ఈ పుస్తకం ప్రసిద్ధి పొందింది. క్రిస్మస్ ఈవ్ రాత్రి ఓ బొమ్మల దుకాణంలో దోపిడీ జరిగింది. శాంటా, అతని కొడుకును దుండగులు దుకాణంలో బంధించారు. ఆ తండ్రీకొడుకులు



దుకాణంలోని బొమ్మలను ఆయుధాలుగా ఉపయోగించి వారిని ఎలా ఆపారన్నది 'శాంటా అండ్ సన్' కథ. ఆద్యంతం ఆసక్తికరంగా సాగే ఈ కథనం చిన్నారుల్ని అమితంగా ఆకట్టుకుంటుంది. కథనం చిన్నారుల్ని అమితంగా ఆకట్టుకుంటుంది.

• కథ

భోజనప్రియుడు

అనగనగా ఓ ఊళ్లో రాంభొట్లు అనే వ్యక్తి ఉండేవాడు. అతను భోజన ప్రియుడు. భోజనానికి కూర్చుంటే గంటదాకా లేచేవాడు కాదు. భారీ గిన్నె అన్నం, పప్పు, పులుసు, పచ్చడి, పాయసం, పెరుగును ఒక్కడే తినేవాడు. అతని తిండి సంగతి తెలిసిన ఊరిలోని వారు అతణ్ని బంతి చివర్లో కూర్చోబెట్టేవారు. అందరి భోజనాలు అయ్యాక మిగిలినదంతా అతనికే పెట్టేవారు. తిన్న కొద్దీ వడ్డిస్తూ ఉండేవారు.

ఒకనాడు ఆ ఊరిలో కామయ్య శెట్టి అనే ధనవంతుడి ఇంట్లో అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. అందరితోపాటు రాంభొట్లునూ భోజనానికి పిలిచారు. కామయ్య శెట్టి దానగుణం కలిగినవాడు. అయితే అతని భార్య రుక్మిణి పిసినారి. భర్త ఇలా దానధర్మాలు చేసి ఇల్లు ఊడ్చేస్తున్నాడని విసుక్కునేది. సంతర్పణ రోజున అంత మందికి భోజనాలంటే ఇల్లు గుల్లవుతుందని భావించి ఓ ఉపాయం ఆలోచించింది. చిన్న పరిమాణంలో లడ్లు, బూరెలు, గారెలు తయారు చేయించింది. పాయసం కూడా చిన్న చిన్న లోటాల్లో పోయమని పనివాళ్లకి చెప్పింది. చిన్నపరిమాణంలో ఉన్న ఆహార పదార్థాలు ఒక్కటి వేస్తే సరిపోతుందని ఆమె ఆలోచన.

ఆ అన్నసంతర్పణకు రాంభొట్లు ముందుగానే హాజరయ్యాడు. వచ్చినవాణ్ని తర్వాత రమ్మనడం ఇష్టం లేక కామయ్య శెట్టి అతణ్ని కూడా బంతిలో కూర్చోబెట్టాడు. పనివారు వచ్చి లడ్లు, గారెలు, బూరెలు వడ్డించారు. చిన్నలోటాలో పాయసం ఇచ్చారు. అక్కడ జరిగిందేమిటో అందరూ గ్రహించినా ఏమీ అనలేక వాటినే తినడానికి తయారయ్యారు. ఈ సంగతి గమనించిన రాంభొట్లు అందరివంకా చూసి 'హబ్బా! ఇవాళ నాకో కొత్త ఆలోచన వస్తోంది' అన్నాడు. అందరూ తినకుండా అతని వైపు చూశారు.

'ఏమీ లేదు. కళ్లు మూసుకొని నేను ఎన్ని పదార్థాలు తినగలనా అని సరదాగా ఓ పందెం వేసుకోవాలని అనుకుంటున్నాను. ఆకు ఖాళీ అయ్యేదాకా నేను కళ్లు తెరవను. నేను కళ్లు తెరిచేదాకా ఆకు ఖాళీ అవ్వకూడదు. ఎలా ఉంది పందెం? నాతోపాటు మీరూ ప్రయత్నిస్తారా?' అన్నాడు.

అతను వేసిన పథకం అర్థమై అందరూ తలూపారు. కళ్లు మూసుకొని చిన్న పరిమాణంలో ఉన్న లడ్లు, గారెలు, బూరెలు తినడం మొదలుపెట్టారు. అవి పూర్తయినా వారు కళ్లు తెరవకపోవడంతో పనివారు మరిన్ని లడ్లు, గారెలు, బూరెలు వడ్డించారు. రాంభొట్లుతో పాటు అందరూ కళ్లు మూసుకొని తింటూనే ఉన్నారు. మరో పక్క పనివారు చకాచకా వడ్డిస్తూనే ఉన్నారు. చివరకు తయారు చేసిన పదార్థాలన్నీ అయిపోయాయి. అందరి కడుపులూ నిండాయి. దీంతో కళ్లు తెరిచారు. రాంభొట్లు మాత్రం కళ్లు తెరవకుండా ఇంకా పదార్థాలు కావాలన్నట్లు ఉండిపోయాడు.

జరిగిన పొరపాటు గ్రహించిన రుక్మిణి ఆయన ముందుకు వచ్చి 'అయ్యా! ఏదో తెలియనితనంతో ఈ పని చేశాను. నా పిసినారితనానికి తగిన బుద్ధి చెప్పారు. ఇకపై ఇలాంటి తప్పు ఎప్పుడూ చేయను' అని వేడుకుంది. రాంభొట్లు కళ్లు తెరిచి సంతృప్తిగా పొట్ట నిమురుకున్నాడు.

• ప్రాణి ప్రపంచం

అక్కడికి వెళితే అన్ని జంతువులనూ చూడొచ్చు!

మీరు మీ స్కూల్ పాఠాల్లో అనేక జంతువుల గురించి తెలుసుకుంటూ ఉంటారు కదా! వాటిని నేరుగా చూడాలని అనిపించలేదా? అనిపించినా అదెలా సాధ్యం అని అనుకుంటున్నారా? ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని నైనిటాల్‌కు వెళ్తే అది సాధ్యపడుతుంది. అక్కడ ఉన్న జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్ మీకు ఆ విశేషాలన్నీ చూపిస్తుంది.

నైనిటాల్ జిల్లాలోని జిమ్ కార్బెట్ జాతీయ ఉద్యానవనంకు ఘనమైన చరిత్ర ఉంది. ఒకప్పుడు గిరిజనుల ఏలుబడిలో ఉన్న ఈ ప్రాంతం 1868లో బ్రిటిష్ వారి ఏలుబడిలోకి వచ్చి అటవీశాఖ కిందకు వచ్చింది. 1879లో ఈ అడవులు రిజర్వ్ ఫారెస్ట్‌గా మారాయి. ఆ తర్వాత వీటినే 'రాంగంగా నేషనల్ పార్క్'గా పేరు పెట్టారు. అనంతరం రచయిత, ప్రకృతి శాస్త్రవేత్త జిమ్ కార్బెట్ పేరు మీద 'జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్'గా పేరు మార్చారు. దేశంలో మొట్ట మొదటి జాతీయ ఉద్యానవనం ఇదే కావడం విశేషం.

జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్ విశాలమైనది. 520.8 కిమీల విస్తీర్ణంలో కొండలు, నదీతీరాలు, చిత్తడి నేలలు, గడ్డి భూములతోపాటు పెద్ద సరస్సు కూడా ఇక్కడ ఉంది. జూలై నుండి సెప్టెంబర్ వరకు ఇందులోకి వర్షపు నీరు వచ్చి చేరుతుంది. ఈ జాతీయ ఉద్యానవనంలో 110 వృక్ష జాతులు, 617 విభిన్న వృక్షజాతులు, 50 క్షీరద జాతులు, 580 పక్షి జాతులు, 25 సరీసృప జాతులు ఉన్నాయి. పులులు, ఏనుగులు, జింకలు, కోతులు, ఖడ్గమృగాలు అనేకం కనిపిస్తాయి. నిత్యం మన దేశం నుంచే కాక విదేశాల నుంచి అనేకమంది ఇక్కడి వచ్చి ఈ పార్క్‌ను సందర్శిస్తుంటారు. ఇక్కడ వాతావరణం కూడా అందరికీ అనుకూలంగా ఉంటుంది. ఇక్కడికి వచ్చిన వారు అక్కడ చెట్లకు, జీవులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారు.

చందనం చెప్పే చరిత్ర ఇదిగో!

పిల్లలూ! శుభకార్యాల్లో ఆడవాళ్లు గంధం పూసుకోవడం మీరు చూసే ఉంటారు కదా? అంతే కాదు, గుండు కొట్టించుకున్నవారు కూడా చలువదనం కోసం గంధం పూసుకుంటూ ఉంటారు. దీని చరిత్రేమిటో మీకు తెలుసా?

గంధాన్ని 'చందనం' అని పిలుస్తారు. దీనికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. సుగంధ, ఔషధ గుణాల కోసం ప్రాచీన నాగరికతలలో చందనాన్ని అత్యంత పవిత్రంగా, విలువైనదిగా భావించేవారు. సుమారు 4,000 సంవత్సరాల క్రితం సంస్కృత, చైనా గ్రంథాలలో దీని ప్రస్తావన ఉంది. గంధపు చెక్కను వేల సంవత్సరాలుగా పూజా ద్రవ్యంగా, సుగంధ తైలంగా, శిల్పాలను చెక్కడానికి ఉపయోగిస్తున్నారు. హిందూ, బౌద్ధ, జొరాస్ట్రియన్, యూదు మతాలలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. చందనాన్ని ఆత్మశాంతికి, ధ్యానానికి, పవిత్రతకు చిహ్నంగా భావిస్తారు. 1792లో మైసూర్ పాలకుడు టిప్పు సుల్తాన్ దీన్ని 'రాజవృక్షం'గా ప్రకటించారు. భారతదేశంలోని కర్ణాటక ప్రపంచంలోనే అత్యుత్తమ గంధపు చెక్కకు ప్రసిద్ధి చెందింది. గంధం చెక్కను రాతి మీద రాపిడి చేయడం ద్వారా చందనం వస్తుంది. ఇది కేవలం సుగంధానికే పరిమితం కాకుండా చర్మ సంరక్షణ, ఆయుర్వేద ఔషధాలు, పవిత్రమైన యజ్ఞాలలో ఉపయోగిస్తారు. గంధపు చెక్కలతో తయారు చేసిన గంధపు లేపనాన్ని కొన్ని ఆలయాల్లో పెద్ద వేడుకగా దేవుడికి పూస్తారు. సింహాచలం అప్పన్న ఆలయం ఈ వేడుకకు ప్రసిద్ధి చెందింది. గంధాన్ని మనం వాడే స్నానాల సబ్బుల తయారీలోనూ వినియోగిస్తారు.

‘కశ్మీర్ ఎక్స్‌ప్రెస్’

- దేశవాళీ క్రికెట్‌లో ఆఖిబ్ నబీ జోరు
- అద్భుత ప్రదర్శనలతో చెలరేగుతున్న పేసర్

దాదాపు ఆరు నెలల క్రితం... నార్త్ జోన్, ఈస్ట్‌జోన్ మధ్య దులీప్ ట్రోఫీ మ్యాచ్... నార్త్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న జమ్మూ కశ్మీర్ పేస్ బౌలర్ ఆఖిబ్ నబీ సంచలన ప్రదర్శనతో అదరగొట్టాడు. ‘హ్యాట్రిక్’ సహా నాలుగు వరుస బంతుల్లో నాలుగు వికెట్లు తీసి ఈస్ట్‌ను కుప్పకూల్చాడు. తన 30వ ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లోనే అతను 9వసారి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు. ‘భారత్ తరఫున టెస్టు మ్యాచ్ ఆడటమే నా లక్ష్యం’ అని ఆఖిబ్ అప్పుడే చెప్పుకున్నాడు. వరుసగా రెండు సీజన్లలో నబీ వికెట్లు పడగొట్టిన తీరు, అతని ఓవరాల్ ప్రదర్శన చూస్తే ఆ రోజు ఎంతో దూరంలో లేదనిపిస్తోంది. తాజాగా రంజీ సీజన్‌లో కూడా పలువురు సీనియర్లు, మాజీల అభిప్రాయం ప్రకారం భారత్ తమ తర్వాతి టెస్టు మ్యాచ్‌ను ఎప్పుడు ఆడినా... నిస్సందేహంగా అందులో నబీకి అవకాశం కల్పించవచ్చు. 29 ఏళ్ల వయసులో ఈ పేసర్‌కు టీమిండియా అవకాశం వస్తేనే అతని నిలకడైన ప్రదర్శనకు గుర్తింపు దక్కినట్లుగా భావించవచ్చు.

సాక్షి క్రీడా విభాగం

జమ్మూ కశ్మీర్ తమ 67 ఏళ్ల రంజీ ట్రోఫీ చరిత్రలో తొలిసారి ఇప్పుడు ఫైనల్‌కు చేరింది. గత ఏడాది కూడా చక్కటి ప్రదర్శనతో నాకౌట్ దశకు అర్హత సాధించింది. అయితే అనుభవలేమితో ముందంజ వేయడంలో కశ్మీర్ విఫలమైంది. ఈ రెండు సీజన్లలో కూడా వారి విజయ గాథలో ఒకే ఒక్క ఆటగాడు బలంగా కనిపిస్తాడు. అతనే ఆఖిబ్ నబీ. 2024–25 సీజన్‌లో 8 మ్యాచ్‌లలో కలిపి నబీ కేవలం 13.93 సగటుతో 44 వికెట్లు పడగొట్టి అత్యధిక వికెట్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. స్పిన్నర్ హర్ష్ దూబే (69) మినహాయిస్తే పేసర్లలో అతనిదే అగ్రస్థానం. ఈసారి కూడా దాదాపు అదే తరహా ప్రదర్శనతో అతను ఆకట్టుకున్నాడు. 9 మ్యాచ్‌లలో కలిపి కేవలం 12.72 సగటుతో నబీ 55 వికెట్లు తీయడం విశేషం. ఇప్పుడు కూడా స్పిన్నర్ మయాంక్ మిశ్రా (59) కాకుండా పేస్ బౌలర్‌గా నబీ మొదటి స్థానంలో నిలిచాడు. తాజా సీజన్‌లో అతను ఏకంగా 6 సార్లు ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు. మరోవైపు బ్యాటింగ్‌లో కూడా అతను తగ్గలేదు. 2 అర్ధసెంచరీలు సహా 243 పరుగులు నమోదు చేసి కీలక సమయాల్లో జట్టుకు అండగా నిలిచాడు.

ఫుట్‌బాల్ నుంచి క్రికెట్ వైపు...

క్రికెట్‌కు సంబంధించి బొటాబొటీ సౌకర్యాలు మాత్రమే ఉన్న బారాముల్లా పట్టణం నబీ స్వస్థలం. అక్కడి నుంచి 50 కిలో మీటర్ల దూరంలో శ్రీనగర్ ఉంటుంది. అత్యుత్తమ స్థాయి క్రికెట్ ప్రాక్టీస్ కావాలంటే ఎవరైనా శ్రీనగర్‌కు వెళ్లాల్సిందే. ‘కెరీర్‌లో ఎదగాలంటే ఇలాంటి విషయాలు పట్టించుకోకుండా కష్టపడాలి. పరిమిత వనరులనే వాడుకోవాలి తప్ప ఫిర్యాదులు చేయకూడదు. దేశం కోసం ఆడాలంటే దేనికైనా సిద్ధపడాలి’ అని కెరీర్ ఆరంభంలో చెప్పిన నబీ దానికి తగినట్లుగా తనను తాను మలచుకున్నాడు. కశ్మీర్‌లో స్థానికంగా కనిపించే పరిస్థితులను బట్టి ఆరంభంలో నబీ ఫుట్‌బాల్‌ను ఎంచుకున్నాడు. అయితే వేగాన్ని అమితంగా ఇష్టపడే అతని నైజం చివరకు పేస్ బౌలింగ్ వైపు మార్చింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయిన తండ్రి నబీకి ఆటలో అన్ని విధాలా అండగా నిలిచాడు. అవుట్‌స్వింగర్ ప్రధాన బలమైన నబీ తన ప్రతిభను మరింత తీర్చిదిద్దుకునేందుకు కెరీర్ ఆరంభంలో బెంగళూరుకు వెళ్లాడు. ఒక మిత్రుడు సహాయం అందించడంతో స్థానికంగా కర్ణాటక లీగ్‌లో చింతామణి క్లబ్ తరఫున మూడు నెలలు ఆడి ఆ టీమ్ తర్వాతి సీజన్‌లో ఫస్ట్ డివిజన్‌కు ప్రమోట్ కావడంలో కీలక పాత్ర పోషించాడు. బెంగళూరులో ఆడిన ఆట తనకు ఎంతో మేలు చేసిందని, పెద్ద స్థాయిలో కూడా సత్తా చాటగలననే ఆత్మవిశ్వాసం అందించిందని నబీ చెప్పాడు.

ముంబైతో మ్యాచ్‌లో చెలరేగి...

జార్ఖండ్‌తో ఆడిన తన తొలి రంజీ మ్యాచ్‌లోనే ఐదు వికెట్లు పడగొట్టడంతో నబీ గురించి అందరికీ తెలిసింది. అయితే అదే సీజన్‌లో కర్ణాటకతో మ్యాచ్‌లో ఒక చక్కటి బంతితో కరుణ్ నాయర్‌ను అవుట్ చేయడంతో అందరి దృష్టీ అతనిపై పడింది. ఇక సీనియర్ పర్వేజ్ రసూల్ ప్రోత్సాహం, భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ మార్గనిర్దేశనంలో నబీ బౌలింగ్ మరింత పదునెక్కింది. గత సీజన్‌లో ముంబైతో జరిగిన మ్యాచ్ నిస్సందేహంగా అతని స్థాయిని పెంచింది. 42 సార్లు చాంపియన్ అయిన ముంబైని ఓడించడం ఒక ఘనత కాగా... ఈ మ్యాచ్‌లో నబీ 6 వికెట్లు పడగొట్టాడు. రోహిత్ శర్మ కూడా ఆడిన ఈ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్, శివమ్ దూబే, శార్దుల్ ఠాకూర్‌లను నబీ అవుట్ చేశాడు. తాజా సీజన్‌లోనైతే క్వార్టర్ ఫైనల్లో మధ్యప్రదేశ్‌పై 12 వికెట్లు, సెమీస్‌లో బెంగాల్‌పై 9 వికెట్లు... రెండు నాకౌట్ మ్యాచ్‌లలోనూ అతనే ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ కావడం విశేషం. ఇదే జోరు కొనసాగించే తన టీమ్‌ను తొలిసారి రంజీ చాంపియన్‌గా నబీ నిలుపుతాడా అనేది ఆసక్తికరం. మరోవైపు హుబ్లీలో కర్ణాటకతో జరిగే ఫైనల్ మ్యాచ్ కోసం పేస్‌కు ఏమాత్రం అనుకూలించని పిచ్‌ను తయారు చేసి నబీ ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమైతే... మైదానంలోకి దిగకముందే అతని ప్రభావం కనిపించడం నిజంగా నబీకి లభించిన పెద్ద అవార్డుగా చెప్పవచ్చు.

రూ.8.40 కోట్లతో...

ఐపీఎల్‌లో గత కొన్నేళ్లుగా వరుసగా తన పేరు రావడం, ఎవరో పట్టించుకోకపోవడం అలవాటుగా మారిపోయిందని 2026 సీజన్ వేలానికి ముందు నబీ వ్యాఖ్యానించాడు. అయితే ఈసారి తన ప్రదర్శన చూస్తే కొంత నమ్మకం కలుగుతోందని కూడా అతను చెప్పాడు. చివరకు నబీ నమ్మకం నిజమైంది. ఏకంగా రూ.8.40 కోట్లతో ఢిల్లీ క్యాపిటల్స్ వేలంలో నబీని తీసుకుంది. ఇన్నేళ్ల శ్రమకు అతనికి భారీ మొత్తంతో గుర్తింపు దక్కింది. ఏడేళ్ల దేశవాళీ కెరీర్‌లో నబీ 40 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 151 వికెట్లు పడగొట్టాడు. అతని సగటు 18.62 మాత్రమే కావడం చెప్పుకోదగ్గ అంశం. వీటిలో మ్యాచ్‌లో 10 వికెట్ల ప్రదర్శనలు నాలుగు ఉన్నాయి. 36 వన్డేల్లో 56...34 టి20ల్లో అతను 43 వికెట్లు తీశాడు.

హార్దిక్ సింగ్

తొలి గెలుపు కోసం...

- పురుషుల హాకీ ప్రొ లీగ్ రెండో అంచె బరిలో భారత్
- నేడు స్పెయిన్‌తో హార్దిక్ సింగ్ బృందం పోరు

హోబర్ట్: సొంతగడ్డపై జరిగిన పురుషుల ప్రొ లీగ్ తొలి అంచెలో భారత హాకీ జట్టుకు నిరాశ ఎదురైంది. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ టీమిండియా ఓటమి పాలైంది. అర్జెంటీనా, బెల్జియం జట్లతో రెండుసార్లు చొప్పున ఆడిన భారత జట్టు ఒక్క మ్యాచ్‌లోనూ గెలుపు రుచి చూడలేదు. ఇప్పుడు రెండో అంచె మ్యాచ్‌లకు భారత బృందం సిద్ధమైంది. నేడు జరిగే తొలి మ్యాచ్‌లో స్పెయిన్‌తో భారత్ ఆడుతుంది. ఆ తర్వాత ఆదివారం జరిగే రెండో మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో భారత్ తలపడుతుంది. ఒక రోజు విశ్రాంతి తర్వాత 24న స్పెయిన్‌తో, 25న ఆస్ట్రేలియాతో టీమిండియా ఆడుతుంది. భారత అంచె పోటీల్లో సారథ్యం వహించిన హర్మన్‌ప్రీత్ సింగ్ వ్యక్తిగత కారణాలరీత్యా రెండో అంచె మ్యాచ్‌లకు దూరంగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో హర్మన్‌ప్రీత్ స్థానంలో హార్దిక్ సింగ్ భారత జట్టుకు నేతృత్వం వహిస్తాడు. టోక్యో ఒలింపిక్స్, పారిస్ ఒలింపిక్స్ క్రీడల్లో కాంస్య పతకాలు నెగ్గిన భారత జట్టులో హార్దిక్ సింగ్ కీలక సభ్యుడిగా వ్యవహరించాడు. ‘స్వదేశంలో జరిగిన తొలి అంచె మ్యాచ్‌ల్లో పొరపాట్లు ఎక్కడ జరిగాయో సమీక్షించాం. గెలుపు బోణీ కొట్టాలనే లక్ష్యంతోనే ఆస్ట్రేలియాకు వచ్చాం’ అని మిడ్‌ఫీల్డ్‌లో ఆడే హార్దిక్ సింగ్ వ్యాఖ్యానించాడు.

అటు ఆల్బీ... ఇటు మోర్నీ...

- భారత్, దక్షిణాఫ్రికా పోరులో ఆసక్తికర వైరం
- వేర్వేరు శిబిరాల్లో అన్నదమ్ములు

ఆల్బీ

మోర్నీ

అహ్మదాబాద్: టి20 వరల్డ్ కప్‌లో డిఫెండింగ్ చాంపియన్, గత రన్నరప్ మధ్య రేపు జరిగే ‘సూపర్ ఎయిట్స్’ మ్యాచ్‌పై అందరి దృష్టీ నిలిచింది. తమ ఆధిక్యాన్ని కొనసాగించాలని భారత్ భావిస్తుండగా, ప్రతీకారం తీర్చుకునేందుకు దక్షిణాఫ్రికా సిద్ధమైంది. ఇరు జట్లు తమ గ్రూప్‌లలో అన్ని మ్యాచ్‌లూ గెలిచి టాపర్లుగా ముందంజ వేశాయి. అయితే మైదానం లోపలే కాకుండా బౌండరీ బయట కూడా ఒక ‘పోరు’ ఆసక్తిని రేపుతోంది. ఇరు జట్ల సహాయక సిబ్బందిలో భాగంగా ఉన్న సొంత అన్నదమ్ములు ఆల్బీ మోర్కెల్, మోర్నీ మోర్కెల్ ప్రత్యర్థులుగా తమ వ్యూహాలకు పదును పెట్టేందుకు సిద్ధమయ్యారు. రేపు మ్యాచ్ జరిగే సమయంలో వేర్వేరు డగౌట్లలో వీరు కనిపించనున్నారు. మోర్నీ గత కొంతకాలంగా భారత బౌలింగ్ కోచ్‌గా పని చేస్తుండగా, ఈ టోర్నీ కోసమే ఆల్బీని ‘ప్రత్యేక సలహాదారుడు’గా దక్షిణాఫ్రికా తీసుకుంది. శుక్రవారం ఇరు జట్ల ప్రాక్టీస్ సందర్భంగా ఆల్బీ, మోర్నీ గ్రౌండ్‌లోకి వచ్చినా ఒకరితో మరొకరు మాట్లాడుకోలేదు! ‘ఇప్పటి పరిస్థితుల్లో మా గురించి కాదు. మా అమ్మ గురించే అసలు ఆలోచన. ఆమెనే మా ఇద్దరిలో ఎవరికి మద్దతు ఇవ్వాలా అని ఎక్కువగా ఆందోళన చెందుతోంది’ అని ఆల్బీ వెల్లడించాడు. పరిమిత ఓవర్ల స్పెషలిస్ట్‌గా గుర్తింపు పొందిన ఆల్బీ దక్షిణాఫ్రికా తరఫున 58 వన్డేలు, 50 టి20 మ్యాచ్‌లు ఆడగా... స్ట్రయిక్ పేస్ బౌలర్‌గా గుర్తింపు పొందిన మోర్నీ 86 టెస్టులు, 117 వన్డేలు, 44 టి20ల్లో జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. మరోవైపు ఈ వరల్డ్ కప్‌లో ఇంగ్లండ్ తరఫున స్యామ్ కరన్ బరిలోకి దిగగా... అతని సోదరుడు బెన్ కరన్ జింబాబ్వే జట్టులో ఉన్నాడు.

సాకేత్ జోడీ పరాజయం

న్యూఢిల్లీ: భారత డేవిస్‌కప్ జట్టు మాజీ సభ్యుడు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాకేత్ మైనేని ఢిల్లీ ఓపెన్ ఏటీపీ చాలెంజర్–75 టోర్నీ నుంచి నిష్క్రమించాడు. శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాకేత్–దిగ్విజయ్ ప్రతాప్ సింగ్ (భారత్) ద్వయం 3–6, 4–6తో జిసుంగ్ నామ్ (దక్షిణ కొరియా)–ప్యాట్రిక్ నిక్లాస్ సాల్మినెన్ (ఫిన్‌లాండ్) జంట చేతిలో ఓడిపోయింది. 65 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో సాకేత్ జోడీ మూడు ఏస్‌లు సంధించి, ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తొలి సర్వీస్‌లో 21 పాయింట్లు, రెండో సర్వీస్‌లో ఏడు పాయింట్లు సాధించింది. తమ సర్వీస్‌ను నాలుగుసార్లు చేజార్చుకొని, ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేసింది. ఇతర క్వార్టర్ ఫైనల్స్‌లో సిద్ధాంత్ బంతియా (భారత్)–అలెగ్జాండర్ డాన్‌స్కీ (బల్గేరియా) 6–3, 6–4తో దివిజ్ శరణ్–కరణ్ సింగ్ (భారత్)లపై... నికీ కలియంద పునాచా (భారత్)–ప్రుచాయ ఇసారో (థాయ్‌లాండ్) 6–2, 6–2తో లుకా కాస్టెల్‌నువో (స్విట్జర్లాండ్)–రియో నొగుచి (జపాన్)లపై విజయం సాధించి సెమీ ఫైనల్ చేరుకున్నారు.

‘స్వర్ణ’ సరిత

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పోలీసు క్రీడల్లో హైదరాబాద్ జిల్లాకు చెందిన బానోత్ సరిత మూడు స్వర్ణ పతకాలతో మెరిపించింది. సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న ఈ పోటీల్లో సరిత పవర్‌లిఫ్టింగ్, బాక్సింగ్, ఆర్మ్ రెజ్లింగ్ క్రీడాంశాల్లో బరిలోకి దిగి విజేతగా నిలిచింది. పవర్‌లిఫ్టింగ్‌లో 63 కేజీల విభాగంలో పోటీపడ్డ సరిత డెడ్‌లిఫ్ట్‌లో 105 కేజీలు, బెంచ్‌ప్రెస్‌లో 40 కేజీలు, స్క్వాట్‌లో 55 కేజీలు బరువెత్తి అగ్రస్థానాన్ని సంపాదించింది. ప్రస్తుతం హైదరాబాద్ సీఐడీలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న సరిత... గత ఏడాది కరీంనగర్‌లో జరిగిన రాష్ట్ర పోలీసు క్రీడల్లోనూ రాణించి రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించింది.

ఢిల్లీ మారథాన్ దిగ్గజాలతో షురూ

- జెండా ఊపి ప్రారంభించనున్న బాక్సర్ విజేందర్, టెన్నిస్ లెజెండ్ బోపన్న
- 30 వేల మందికి పైగా పాల్గొననున్న ఔత్సాహికులు
- రేపే దేశ రాజధానిలో మారథాన్

న్యూఢిల్లీ: దేశ రాజధాని నగరంలో ప్రతిష్టాత్మక ‘ఢిల్లీ మారథాన్’కు రంగం సిద్ధమైంది. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం ఉదయం జరిగే ఈ సుదీర్ఘ పరుగును భారత బాక్సింగ్ దిగ్గజం విజేందర్ సింగ్, టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న జెండా ఊపి లాంఛనంగా ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. సుమారు 30 వేల పైచిలుకు మంది ఔత్సాహికులు ఇందులో పాల్గొనేందుకు ఉత్సాహంగా ఉన్నారు. భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ), అంతర్జాతీయ మారథాన్, డిస్టెన్స్ రేస్ (ఏఐఎంఎస్), ప్రపంచ అథ్లెటిక్స్ (డబ్ల్యూఏ) గుర్తింపు పొందిన ఈ సుదీర్ఘ పరుగులో కేవలం భారతీయులే కాదు విదేశీ మారథాన్ రన్నర్లు, పలువురు క్రీడాకారులు కూడా పాల్గొనేందుకు నగరానికి విచ్చేసినట్లు ఈవెంట్ నిర్వాహకులు తెలిపారు. ఈ మారథాన్ నాలుగు విభాగాల్లో జరుగుతోంది. ఇందులో మొదటిది పూర్తి మారథాన్. 42.195 కిలోమీటర్ల దూరం పరుగెత్తడం. దీంతో పాటు హాఫ్ మారథాన్ (21.09 కి.మీ.), 10కే (10 కిలో మీటర్లు), 5కే (5 కిలో మీటర్లు) పరుగు పందెంలు కూడా నిర్వహిస్తారు. అంటే సుదీర్ఘ పరుగు (42.21 కి.మీ) చేయలేని వారుసైతం నిరాశచెందకుండా 10కే, 5కే ఈవెంట్లో పరుగు పూర్తిచేయవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా 31 దేశాల్లోని 490 నగరాలకు చెందిన ఔత్సాహికులు ఇందులో పాల్గొంటున్నారు. భారత్‌లోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన మారథాన్ ప్రియులు పరుగు పెట్టేందుకు తహతహలాడుతున్నారు. దేశీ క్రీడాకారులు అనిశ్ థాపా, బెలియప్ప, మన్ సింగ్, అక్షయ్ సైని, గోపీ, భాగిరథి బిస్త్, నిర్మాబెన్ ఠాకూర్, అశ్విని మదన్ జాదవ్, దిస్కెట్ డోల్మా, స్టాన్‌జిన్ డోల్కర్ తదితరులు కూడా పోటీపడుతున్నారు. ఆసియా క్రీడల క్వాలిఫయింగ్ టైమింగ్‌ను నమోదు చేసిన రన్నర్లకు ఈ ఏడాది జరిగే ఆసియా క్రీడల్లో పోటీపడేందుకు అర్హత కూడా లభిస్తుంది. ఈ మారథాన్ పరుగు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు కృషి చేస్తుంది. సమగ్ర వ్యర్థాల విభజన, ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్‌ను నిషేధించి... రీ సైక్లింగ్‌కు ఉపయోగపడే ప్లాస్టిక్ ఉత్పత్తులను ప్రోత్సహించడం... ఇందుకోసం పర్యావరణ సంస్థలు, కలిసి వచ్చే స్థానికులు, అధికారులతో మారథాన్ ఆర్గనైజర్లు చేతులు కలుపుతారు.

పాక్ హాకీ కెప్టెన్ షకీల్‌పై నిషేధం ఎత్తివేత

లాహోర్: పాకిస్తాన్ హాకీలో సంక్షోభం ముదురుతున్న వేళ ఆ దేశ సర్కారు జోక్యం చేసుకుంది. పాకిస్తాన్ హాకీ జట్టు కెప్టెన్ అమద్ షకీల్ భట్‌పై ఆ దేశ హాకీ సమాఖ్య (పీహెచ్‌ఎఫ్) విధించిన రెండేళ్ల నిషేధాన్ని పాక్ ప్రభుత్వం ఎత్తివేసింది. ఈ నిషేధం నియమావళికి విరుద్ధమని ప్రభుత్వం ప్రకటించింది. ఆస్ట్రేలియా పర్యటనలో పీహెచ్‌ఎఫ్ నిర్వహణ లోపంతో పాకిస్తాన్ హాకీ ఆటగాళ్లు వీధిన పడ్డారు. బసచేస్తున్న హోటల్‌కు నిధులు విడుదల చేయకపోవడంతో ఆటగాళ్లంతా రోడ్లపై పడిగాపులు కాశారు. దీంతో పీహెచ్‌ఎఫ్ నిర్వాకంపై కెప్టెన్ షకీల్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. దీన్ని సహించలేకపోయిన పీహెచ్‌ఎఫ్ అధ్యక్షుడు తారిఖ్ బగ్తీ క్రమశిక్షణ చర్యల కింద కెప్టెన్‌పై నిషేధం విధించారు. తర్వాత తన అధ్యక్ష పదవికి బగ్తీ రాజీనామా చేశారు. ఆసీస్‌లో పాక్ అప్రతిష్టపాలుపై గుర్రుగా ఉన్న పీహెచ్‌ఎఫ్ ప్యాట్రన్ ఇన్ చీఫ్, దేశ ప్రధాని షహబాజ్ షరీఫ్... బగ్తీ రాజీనామాను వెంటనే ఆమోదిస్తూ అహ్మద్ అధ్యక్షతన అడ్‌హక్ కమిటీని నియమించారు. అలాగే కెప్టెన్ షకీల్‌పై నిషేధం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని బగ్తీ విధించిన సస్పెన్షన్ నిర్ణయాన్ని తప్పుబట్టారు.

‘కనీసం వార్మప్ మ్యాచ్‌లైనా ఆడండి’

భారత్, ఆసీస్‌లకు డచ్ క్రికెటర్ లీడె వేడుకోలు

అహ్మదాబాద్: భారత్, ఆస్ట్రేలియాలాంటి జట్లతో ముక్కోణపు సిరీస్‌లు ఆడే భాగ్యమైతే దక్కనే దక్కదు... కనీసం ఇలాంటి మేటి ప్రత్యర్థులతో వార్మప్ మ్యాచ్‌లైనా ఏర్పాటు చేయండని నెదర్లాండ్స్ క్రికెటర్ బాస్ డి లీడె అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)ని కోరాడు. అసోసియేట్ జట్ల ఆట ఎప్పుడో ఒకసారి అది కూడా ఐసీసీ ప్రపంచకప్‌ల వరకే పరిమితమవుతోందని అన్నాడు. గట్టి ప్రత్యర్థులతో ఆడే అవకాశం తరచు దక్కడం లేదని వాపోయాడు. నెదర్లాండ్స్ మాజీ క్రికెటర్ టిమ్ డి లీడె కుమారుడైన బాస్ డి లీడె ప్రస్తుతం డచ్ తరఫున టి20 వరల్డ్‌కప్ ఆడాడు. గ్రూప్ దశలో భారత్‌తో చివరి మ్యాచ్ ఆడిన నెదర్లాండ్స్ ఓటమితో మెగా ఈవెంట్ నుంచి నిష్క్రమించింది. ‘ప్రస్తుత ఐసీసీ భవిష్యత్ పర్యటనల కార్యక్రమం, ప్రపంచ వ్యాప్త టి20 లీగ్‌లతో భారత్, ఆసీస్ లాంటి శాశ్వత దేశాలు, ఆటగాళ్లు ఊపిరి సలపని బిజీ షెడ్యూల్‌తో ఉంటారని మాకు తెలుసు. ఈ నేపథ్యంలో ఘనాపాఠిలతో మాకు ద్వైపాక్షిక సిరీస్‌లు, ముక్కోణపు సిరీస్‌లంటే అది అయ్యే పని కాదు. నేరుగా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఏర్పాటు చేయలేకపోయినా... ఈ అంతర్జాతీయ మేటి ప్రత్యర్థులతో వార్మప్ మ్యాచ్‌లైనా ఆడిస్తే మా జట్టుకు ఎంతో మేలు జరుగుతుంది. ఎప్పుడో ఓసారి జరిగే మెగా ఈవెంట్‌లో ఆడటం... అక్కడితో మా అంతర్జాతీయ క్రికెట్ (మేటి జట్లతో) అటకెక్కడం మాకు చాలా ఇబ్బందిగా ఉంటుంది’ అని లీడె అన్నాడు.

రష్మిక జంట ఓటమి

బెంగళూరు: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల డబ్ల్యూ100 టోర్నమెంట్ డబుల్స్ విభాగంలో హైదరాబాద్ ప్లేయర్ భమిడిపాటి శ్రీవల్లి రష్మిక పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో రష్మిక–మాయా రాజేశ్వరన్ (భారత్) జోడీ 5–7, 3–6తో జాస్మిన్ గింబ్రెరె (నెదర్లాండ్స్)–ప్రార్థన (భారత్) జంట చేతిలో ఓడిపోయింది. మరోవైపు అంకిత రైనా (భారత్)–ప్రిస్కా నుగ్రోహో (ఇండోనేసియా) జోడీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. సెమీఫైనల్లో అంకిత–ప్రిస్కా 6–2, 3–6, 10–5తో ‘సూపర్ టైబ్రేక్’లో అనస్తాసియా కులికోవా (ఫిన్‌లాండ్)–క్రిస్టియానా సిదోరోవా (రష్యా)లపై విజయం సాధించారు.

అంబానీ ఇంట అమెరికా మాజీ మంత్రి హిల్లరీ క్లింటన్‌కు ఆతిథ్యం. చిత్రంలో హిల్లరీతో నీతా అంబానీ

ఏఐ సదస్సులో గురువారం రోబో సైరో విశేషాలను ఆసక్తిగా వింటున్న ప్రధాని మోదీ, ఐరాస సెక్రటరీ జనరల్ గుటెరస్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ తదితరులు

గ్రీన్‌ల్యాండ్స్‌లోని ఆర్కిటిక్ శిక్షణ శిబిరంలో డెన్మార్క్ రాజు ఫ్రెడెరిక్, సైనిక అధికారులు

వాణిజ్య ఒప్పందంపై త్వరలో సంతకాలు: గోర్

న్యూఢిల్లీ: భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై అతి త్వరలో సంతకాలు జరుగుతాయని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. అవి బహుశా ఈ వారమే జరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇరుదేశాల నడుమ మధ్యంతర ఒప్పందం కుదరడం నిజంగా గొప్ప విషయమన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో భారత్ ఇప్పటికే తమకు స్పష్టమైన హామీ ఇచ్చిందని ఆయన చెప్పారు. వెనెజువెలా నుంచి చమురు కొనుగోలు చేసేలా భారత్‌తో అమెరికా చురుగ్గా చర్చలు జరుపుతోందని సంకేతాలిచ్చారు. అయితే చమురు సంబంధిత అంశాలపై ప్రస్తుతం ఇంతకంటే లోతుగా చెప్పదలచుకోలేదన్నారు. శుక్రవారం గోర్ ఇక్కడ మీడియాతో మాట్లాడారు. ''ఒక్క భారత్ అనే కాదు, రష్యా నుంచి ఏ దేశమూ చమురు కొనుగోలు చేయొద్దన్నదే అమెరికా స్పష్టమైన వైఖరి. ఈ విషయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చాలా స్పష్టతతో ఉన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసే దేశాలతో శాంతి చర్చలకు పూర్తిస్థాయిలో మంగళం పాడాలని ఆయన నిర్ణయించుకున్నారు''అని తెలిపారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అతి త్వరలో భారత్‌లో పర్యటించనున్నట్టు గోర్ చెప్పారు. రష్యా చమురు కొనుగోళ్లపై గోర్ వ్యాఖ్యలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌దీర్ జైస్వాల్‌తో ప్రస్తావించగా, దీనిపై గతంలో విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్రీ చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేశారు. చమురు విషయంలో నిత్యం ఒకటికి మించిన దిగుమతి మార్గాలను భారత్ అందుబాటులో ఉంచుకుంటుందని గత వారం మిస్రీ స్పష్టం చేయడం తెలిసిందే. ఈ విషయంలో జాతీయ ప్రయోజనాలకే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన చెప్పారు.

ఒప్పందంపై 23 నుంచి చర్చలు

మధ్యంతర వాణిజ్య ఒప్పందం తాలూకు చట్టపరమైన అంశాల ఖరారుకు భారత్, అమెరికా ఉన్నతాధికారుల బృందం సోమవారం చర్చలు జరపనుంది. ఇవి అమెరికాలో మూడు రోజుల పాటు కొనసాగుతాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత బృందానికి కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి దర్పణ్ జైన్ సారథ్యం వహిస్తున్నారు. చర్చలు పూర్తయి అంతా కొలిక్కి వచ్చిన అనంతరం ఒప్పందంపై మార్చిలో సంతకాలు జరుగుతాయని భావిస్తున్నారు.

పరువు నష్టం కేసులో కోర్టుకు హాజరైన రాహుల్ గాంధీ

స్టేట్‌మెంట్ రికార్డు చేసిన ప్రత్యేక న్యాయమూర్తి

సుల్తాన్‌పూర్: 2018 నాటి పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శుక్రవారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం సుల్తాన్‌పూర్‌లోని ఎంపీ–ఎమ్మెల్యే కోర్టు ఎదుట హాజరయ్యారు. కోర్టు ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. రాజకీయ కక్షతోనే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ప్రత్యేక న్యాయమూర్తి శుభం వర్మకు రాహుల్ తెలియజేశారు. తన ప్రతిష్టను, కాంగ్రెస్ ప్రతిష్టను దెబ్బతియాలన్నదే ప్రత్యర్థుల పన్నాగమని పేర్కొన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదన్నారు. తనపై వచ్చిన ఆరోపణలను కొట్టిపారేశారు. తాను ఏనాడూ ఎవరిపైనా అనుచిత వ్యాఖ్యలు చేయలేదన్నారు. మాటలతో ఇతరుల పరువుకు నష్టం కలిగించాలన్న ఆలోచన ఎంతమాత్రం లేదన్నారు. తన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ తప్పుడు ఫిర్యాదు చేశారని ఆక్షేపించారు. దాంతో న్యాయస్థానం తదుపరి విచారణను మార్చి 9వ తేదీకి వాయిదా వేసింది. 'మీ వాదనను బలపర్చే సాక్ష్యాధారాలు సమర్పించండి'అంటూ రాహుల్‌కు సూచించింది. కోర్టు నుంచి రాహుల్ బయటకు వస్తుండగా కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాహుల్ వారికి అభివాదం చేశారు. తమ నాయకుడి రాక సందర్భంగా సుల్తాన్‌పూర్‌లో కాంగ్రెస్ నేతలు 'సత్యమేవ జయతే'అని రాసి ఉన్న పోస్టర్లు ఏర్పాటు చేశారు.

ఏమిటీ కేసు?

రాహుల్ గాంధీ 2018లో కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బహిరంగ సభలో ప్రసంగించారు. అప్పటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు, ప్రస్తుత కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఉద్దేశించి కొన్ని వ్యాఖ్యలు చేశారు. హత్య కేసులో నిందితుడైన అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ నీతి నిజాయతీ అంటూ కబుర్లు చెబుతోందని విమర్శించారు. దీనిపై సుల్తాన్‌పూర్‌కు చెందిన జిల్లా సహకార బ్యాంకు మాజీ చైర్మన్ విజయ్ మిశ్రా అభ్యంతరం వ్యక్తంచేశారు. అమిత్ షా పరువుకు నష్టం కలిగించేలా మాట్లాడారని ఆరోపిస్తూ రాహుల్‌పై పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీంతో రాహుల్‌పై పరువు నష్టం కేసు నమోదయ్యింది. 2024 ఫిబ్రవరిలో రాహుల్ గాంధీ కోర్టు ఎదుట లొంగిపోయారు. రూ.25,000 పూచీకత్తుతో కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

పెళ్లిలో పెంపుడు కుక్క లొల్లి

రెండు కుటుంబాల మధ్య రగడ ● ఐదుగురికి గాయాలు

కాన్పూర్: వధువు పెంపుడు శునకం ఆ పెళ్లిలో అరవడం పెద్ద గొడవకు, చివరకు పెళ్లి ఆగిపోవడానికి దారితీసింది. ఉత్తరప్రదేశ్‌లోని ఫతేపూర్ జిల్లాలో గురువారం ఉదయం ఈ సంఘటన జరిగింది. ఫతేపూర్ జిల్లాలోని ఖాగా ఏరియాకు చెందిన నగల వ్యాపారి సుమిత్ కేశర్వాని(25), ప్రయాగ్‌రాజ్‌కు చెందిన తనూ కేశర్వాని(19) రెండేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. పెద్దల అంగీకారంతో పెళ్లికి సిద్ధమయ్యారు. గురువారం పెళ్లికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వధూవరులు పెళ్లి పీటలపై కూర్చున్నారు. అయితే, తనూ కేశర్వాని తాను ముద్దుగా పెంచుకొనే శునకాన్ని కూడా తీసుకొచ్చారు. మండపానికి కాస్త దూరంలో దాన్ని కూర్చొబెట్టారు. అయితే, ఆ కుక్క హఠాత్తుగా అరవడం మొదలుపెట్టింది. వరుడి కుటుంబ సభ్యులు అభ్యంతరం తెలిపారు. కుక్కను సముదాయించడానికి ప్రయత్నించారు. ఇదే క్రమంలో ఓ వ్యక్తి ఆ కుక్కపై దాడి చేశాడు. దాంతో వధువు, వరుడి కుటుంబాల మధ్య వాగ్వాదం జరిగింది. రగడ మొదలైంది. ఇరువర్గాలు పరస్పరం దాడి చేసుకున్నాయి. కుర్చీలు, కర్రలతో కొట్టుకున్నారు. ఈ ఘటనలో వధువు కుటుంబంలో ముగ్గురు, వరుడి కుటుంబంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. చేసేది లేక పెళ్లి ఆపేయాల్సి వచ్చింది. ఈ గొడవ పోలీసుల వద్దకు చేరింది. వారు కేసు నమోదు చేశారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు.

పరీక్షా కేంద్రాలకు స్లిప్పర్లు వేసుకు రండి

అభ్యర్థులకు బెంగాల్ ఎస్ఎస్‌సి ఆదేశం

కోల్‌కతా: త్వరలో జరుగబోయే గ్రూప్–సి, గ్రూప్–డి పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీసు కమిషన్(ఎస్ఎస్‌సీ) కొత్త నిబంధనలు విధించింది. పరీక్షా కేంద్రాలకు బూట్లు ధరించి రావొద్దని స్పష్టంచేసింది. స్లిప్పర్స్ లేదా శాండల్స్ మాత్రమే ధరించాలని పేర్కొంది. వచ్చే నెల 1, 8వ తేదీల్లో ఈ పరీక్షలు జరుగనున్నాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాదం మొత్తం కవరయ్యే బూట్లు ధరించి వస్తే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని అధికారులు వెల్లడించారు. పరీక్షల్లో అవకతవకలకు ఆస్కారం లేకుండా ఈ నిబంధన విధించినట్లు తెలిపారు. నగలు, లోహపు వస్తువులకు అనుమతి లేదన్నారు. అభ్యర్థులు సహకరించాలని కోరారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను బూట్లతో దాచుకొనే అవకాశం ఉంటుందని గుర్తుచేశారు. బెంగాల్‌లో ఇటీవల జరిగిన బోర్డు పరీక్షల్లో కొందరు అభ్యర్థులు బూట్లు ధరించి వచ్చారు. వాటిల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, ఏఐ టూల్స్ దాచుకొని దొరికిపోయారు.

అమెరికాలో సిక్కు మతస్థుడి కిడ్నాప్

న్యూయార్క్: అమెరికాలో కాలిఫోర్నియాలోని శాన్ జోయక్విన్ కౌంటీలో 57 ఏళ్ల సిక్కు మతస్థుడు అపరహరణకు గురయ్యాడు. పోలీసులు అతడిని అవతార్ సింగ్‌గా గుర్తించారు. కిడ్నాప్ జరిగిన సమయంలో సిక్కు సంప్రదాయ దుస్తులు ధరించి ఉన్నాడని తెలిపారు. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు వాహనంలో వచ్చి, అవతార్ సింగ్‌ను బలవంతంగా తీసుకెళ్లారు. సీసీటీవీ కెమెరాల్లో ఈ దృశ్యాలు రికార్డయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు ప్రారంభించారు. అవతార్ సింగ్‌కు సంబంధించిన సమాచారం ఉంటే తమకు చేరవేయాలని ప్రజలను పోలీసులు కోరారు. స్థానికంగా ఉండే సిక్కులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ పోలీసులు భరోసా ఇచ్చారు.

పాకిస్థాన్‌లో భూకంపం

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్, పెషావర్ సహా పంజాబ్, ఖైబర్ పఖ్తుంక్వా ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం 5.9 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆఫ్ఘనిస్థాన్‌లోని హిందూకుష్ ప్రాంతంలో భూమికి 101 కిలోమీటర్ల లోతున దీని కేంద్రం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు సమాచారం లేదు. గత వారమే బలూచిస్థాన్‌లో కూడా 5.6 తీవ్రతతో భూకంపం రావడం తెలిసిందే.

ఎన్ఎస్‌యూఐ అధ్యక్షునిగా వినోద్ జఖర్

న్యూఢిల్లీ/జైపూర్: కాంగ్రెస్ విద్యార్థి విభాగం (ఎన్ఎస్‌యూఐ) జాతీయ అధ్యక్షునిగా వినోద్ జఖర్‌ను నియమిస్తూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలు జారీ చేశారు. రాజస్థాన్‌కు చెందిన ఈ దళిత నాయకుడు గతంలో రాజస్థాన్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షునిగా పనిచేశారు. ఢిల్లీ యూనివర్సిటీ సహా ఇతర కాలేజీ ఎన్నికల సమయానికి ముందు ఈ మార్పు జరిగింది. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న వరుణ్ చౌదరి సేవలను కాంగ్రెస్ అభినందించింది.

స్క్రాప్ డీలర్ నిజాయితీ..

రూ.15 లక్షల బంగారం వాపస్

ఫరీదాబాద్: హరియాణాలోని ఫరీదాబాద్‌లో హాజీ అఖ్తర్ ఖాన్ అనే ఒక పాత సామాన్ల వ్యాపారి.. తనకు దొరికిన 10 తులాల (100 గ్రాముల) బంగారాన్ని తిరిగి యజమానికి అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు. అశోక్ శర్మ అనే వ్యక్తి గతేడాది కుంభమేళాకు వెళ్తూ.. దొంగల భయంతో నగలను ఒక పాత సంచిలో దాచారు. దీపావళి పండగ సందర్భంగా పొరపాటున ఆ సంచిని స్క్రాప్ డీలర్‌కు అమ్మేయగా, అందులో నగలున్న విషయం ఆరు నెలల తర్వాత హాజీ అఖ్తర్ ఖాన్‌కు తెలిసింది. నగలు దొరకగానే పోలీసులకు సమాచారం ఇచ్చి, శర్మ కుటుంబానికి అప్పగించాడు. అతని నిజాయితీని ఏసీపీ జితేష్ మల్హోత్రా, శర్మ కుటుంబ సభ్యులు కొనియాడారు.

కామ పిశాచాలకు మరణశిక్ష

33 మంది చిన్నారులపై లైంగిక వేధింపులు

న్యూఢిల్లీ: చిన్నారులపై దారుణ లైంగిక వేధింపులకు పాల్పడిన కామ పిశాచాలకు ఉత్తరప్రదేశ్‌లోని బాండా ప్రత్యేక పోక్సో కోర్టు మరణ శిక్ష విధించింది. నిందితులైన నీటిపారుదల శాఖ మాజీ జూనియర్ ఇంజనీర్ రామ్ భవన్, అతని భార్య దుర్గావతికి మరణశిక్ష విధిస్తూ శుక్రవారం చారిత్రాత్మక తీర్పునిచ్చింది. 2010 నుండి 2020 మధ్య కాలంలో దాదాపు 33 మంది మైనర్ బాలురపై (3 ఏళ్ల చిన్నారులతో సహా) దారుణమైన లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కోర్టు నిర్ధారించింది. అంతేకాకుండా, 2 లక్షలకు పైగా అభ్యంతరకర వీడియోలు, ఫొటోలను దాదాపు 47 దేశాలకు ఇంటర్నెట్ ద్వారా చేరవేశారు. ఈ కేసును అత్యంత అరుదైనదిగా పరిగణించిన న్యాయమూర్తి ప్రదీప్ కుమార్ మిశ్రా, నిందితుల క్రూరత్వం సమాజ నైతిక పునాదులనే కదిలించిందని పేర్కొన్నారు. బాధితులైన 33 మందికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని యూపీ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. నిందితుల ఇంట్లో స్వాధీనం చేసుకున్న నగదును కూడా బాధితులకు సమానంగా పంపిణీ చేయాలని సూచించింది.

తమిళనాడు, పుదుచ్చేరికి ఈసీ బృందం

న్యూఢిల్లీ: ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలోని బృందం ఫిబ్రవరి 25 నుండి 27 వరకు తమిళనాడు, పుదుచ్చేరిలలో పర్యటించనుంది. ఏప్రిల్‌లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై వీరు సమీక్ష నిర్వహిస్తారు. తమిళనాడు, పుదుచ్చేరితో పాటు అస్సాం, కేరళ, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలకు కూడా త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమ బెంగాల్ (మే 7), తమిళనాడు (మే 10), కేరళ (మే 23), అస్సాం (మే 20), పుదుచ్చేరి (జూన్ 15) అసెంబ్లీల గడువు ముగియనుంది. ఇప్పటికే అస్సాం పర్యటన పూర్తి చేసిన ఈసీ.. అక్కడ బిహు పండుగను (ఏప్రిల్ 14) దృష్టిలో ఉంచుకుని షెడ్యూల్ ఖరారు చేస్తామని స్పష్టం చేసింది.

ఇరాన్‌పై పరిమిత దాడులు: ట్రంప్

వాషింగ్టన్: అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరుకున్నాయి. ఇరాన్‌తో అణు చర్చలు జరుగుతున్నప్పటికీ, ఆ దేశంపై 'పరిమిత దాడులు'చేసే విషయాన్ని పరిశీలిస్తున్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. కాగా, 'మేము యుద్ధానికి సిద్ధం, శాంతికీ సిద్ధం'.. అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పష్టం చేయడం గమనార్హం. అయితే, రాబోయే రెండు మూడు రోజుల్లో ఒక ముసాయిదా ఒప్పందాన్ని ఖరారు చేసి వాషింగ్టన్‌కు పంపిస్తామని ఆయన తెలిపారు.

పెట్రోల్ బంక్‌లో సిగరెట్ కాల్చొద్దన్నందుకు బైక్‌కు నిప్పు

రాయ్‌పూర్: పెట్రోల్ బంక్‌లో సిగరెట్ కాల్చొద్దని చెప్పినందుకు బైక్‌కే నిప్పటించాడు ఓ యువకుడు. అప్రమత్తమైన సిబ్బంది చాకచక్యంగా మంటలు ఆర్పేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గురువారం సాయంత్రం జరిగిన ఘటన వివరాలిలా ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్‌లో ధర్మేంద్ర క్షత్రి, ఇమ్రాన్ ఇద్దరు ఫ్రెండ్స్ బైక్‌లో పెట్రోల్ కొట్టించడం కోసం బంకుకు వచ్చారు. ఇమ్రాన్ బైక్ మీద కూర్చుని పెట్రోల్ కొట్టిస్తుండగా.. బైక్ దిగిన ధర్మేంద్ర సిగరెట్ అంటించే ప్రయత్నం చేశాడు. అది చూసిన సిబ్బంది, ఇమ్రాన్.. ధర్మేంద్రను సిగరెట్ తాగవద్దని హెచ్చరించారు. దీంతో అసహనానికి గురైన ధర్మేంద్ర పెట్రోల్ నాజల్ పైపునే లైటర్‌తో అంటించబోయాడు. రెప్పపాటులో ఒక్కసారిగా భగ్గుమని మంటలు చెలరేగి.. బైక్ పెట్రోల్ ట్యాంక్‌తోపాటు పైప్, మెషీన్‌కు కూడా అంటుకున్నాయి. మంటలు అంటుకోవడం ఒక్కసారిగి భయాందోళనకు గురిచేసింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. పైప్‌ను బైక్ పెట్రోల్ ట్యాంక్‌నుంచి బయటకు లాగేశారు. అంతేకాదు పెట్రోల్ మెయిన్ సప్లైని ఆపేశారు. ఆ తరువాత ఫైర్ సేఫ్టీ పరికరంతో మంటలు ఆర్పేశారు. ఈలోపు నాజల్ పైపు మంటల తరువాత.. అందులోనుంచి పెట్రోల్ ధర్మేంద్రపై పడటంతో అతనికి గాయాలయ్యాయి. సిబ్బంది అప్రమత్తతతో భారీ ప్రమాదం తప్పిందని, లేదంటే పెట్రోల్ బంక్ పేలిపోయి ఉండేదని పోలీసులు తెలిపారు. ధర్మేంద్రపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

నగరం మీది ప్రేమతో... 21 కిలోల బంగారం విరాళం

జపాన్‌లో ఓ అజ్ఞాత వ్యక్తి ఔదార్యం

టోక్యో: స్వాతంత్ర్యోద్యమ సమయంలో, 1962లో చైనాతో యుద్ధం సమయంలో మన దేశంలో చాలా మంది మహిళలు బంగారు ఆభరణాలను ప్రభుత్వానికి విరాళంగా అందజేశారు. అలాగే ఇప్పుడు జపాన్‌లోనూ ఓ అజ్ఞాత వ్యక్తి తను నివాసముంటున్న ఒసాకా నగరం మీద ప్రేమతో ఏకంగా 21 కిలోల బంగారాన్ని విరాళంగా ఇచ్చేశాడు! వాటి విలువ ఏకంగా రూ.32 కోట్ల పై చిలుకు! నగరంలో పూర్తిగా పాతబడిపోయిన తాగునీటి, డ్రైనేజీ పైపుల వ్యవస్థను వాటి సాయంతో సమూలంగా పునరుద్ధరించాల్సిందిగా ఆయన కోరాడు. ఒసాకా మేయర్ హిదేయుకి యొకోయామా గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. ''ఒసాకాలో 90 శాతానికి పైగా నీటి పైపులు లీకేజీలమయమే. దీనిపై నగర వాటర్‌వర్క్స్ బ్యూరో ఇప్పటికే పలుమార్లు ఆందోళన వెలిబుచ్చింది కూడా. వాటి పునరుద్ధరణకు భారీ నిధులు కావాలి. కానీ నగరానికి అంత బడ్జెట్ లేదు. ఈ సమయంలో అద్భుతం జరిగింది. అజ్ఞాత దాత ఒకరు గత నవంబర్‌లో ఏకంగా 21 కిలోల బంగారు కడ్డీలు విరాళమిచ్చారు. ఆయనకు ఎన్ని కృతజ్ఞతలు చెప్పినా తక్కువే! పైపుల పునరుద్ధరణ సహా ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వాటిని సద్వినియోగం చేస్తాం''అని ఆయన ప్రకటించారు. సదరు అజ్ఞాత దాత గతంలో మున్సిపల్ వాటర్ వర్క్స్ కోసం లక్షల రూపాయల నగదు ఇచ్చారని తెలిపారు.

సమస్యల నగరం

30 లక్షల జనాభా ఉన్న ఒకాసా జపాన్‌లో మూడో అతి పెద్ద నగరం. దేశ ఆర్థిక రాజధానిగా కూడా చెప్పుకోవచ్చు. ఒకప్పుడు దేశ రాజధానిగానూ కొనసాగింది. అత్యంత పురాతన నగరం కూడా. ఇక్కడి మంచి నీరు, డ్రైనేజీ పైపులు కూడా అంతే పురాతనమైనవి. పైపులు పూర్తిగా తుప్పు పట్టి పనికి రాకుండా పోయాయి. వాటి లీకేజీలు స్థానికుల భద్రతను నిత్యం ప్రమాదంలోకి నెడుతున్నాయి. వీటికి తోడు నగరంలో రోడ్లపై సింక్ హోల్స్ (భారీ గుంతలు) కూడా సర్వసాధారణంగా మారాయి. గతేడాది అలాంటి ఓ భారీ సింక్ హోల్ ఏకంగా ఒక క్యాబ్‌నే మింగేసింది. ఆ దుర్ఘటనలో దాని డ్రైవర్ దుర్మరణం పాలయ్యాడు. కానీ నిధుల లేమి కారణంగా మంచినీటి, డ్రైనేజీ పైపుల మార్పిడి వ్యవహారం ఓ పట్టాన ముందుకు సాగడం లేదు.

ఐదేళ్లుగా కడుపులో కత్తెర

తిరువనంతపురం: కేరళలో ఓ మహిళకు శస్త్ర చికిత్స చేసిన డాక్టర్లు.. కడుపులో కత్తెర మరిచారు. దాదాపు ఐదేళ్లపాటు ఆమె కడుపులో కత్తెర మోసింది. నొప్పికి కారణమేంటో తెలియక ఆస్పత్రుల చుట్టూ తిరిగింది. కారణమేంటో కనుక్కోలేకపోయిన డాక్టర్ చివరకు ఎక్స్‌రే చేయించడంతో కడుపులో ఉన్న కత్తెర విషయం బయటికి వచ్చింది. కేరళలోని పున్నప్రాకు చెందిన ఉషా జోసెఫ్ 2021 మేలో అలప్పుజ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో గర్భాశయ శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆ తరువాత ఆమెకు తరచూ కడుపునొప్పి రావడం మొదలైంది. అదే ఆసుపత్రిలోని వైద్యులకు చూపించారు. ఐదేళ్లుగా ఆస్పత్రి చుట్టూ తిరరుగుతూనే ఉన్నారు. అయినా నొప్పికి కారణం తెలియదు. కిడ్నీలో రాళ్ల వల్ల ఏమైనా నొప్పి వస్తుందేమోనని అనుమానించిన ఒక డాక్టర్ ఎక్స్‌రే చేయించుకోవాలని సూచించారు. అందులో ఆర్టరీ ఫోర్సెప్స్ కనిపించాయి. ఇప్పటికే జరిగిన ప్రమాదాన్ని పసిగట్టిన డాక్టర్లు కొచ్చిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు స్కాన్ చేసి, కత్తెర ఉన్న ఖచ్చితమైన స్థానాన్ని తెలుసుకుని శస్త్రచికిత్స చేయనున్నారు. అయితే ఆ కాలంలో యూనిట్‌చీఫ్‌గా ఉన్న డాక్టర్ లలితాంబిక పేరున శస్త్ర చికిత్స నమోదై ఉండగా.. ఆమె పదవీ విరమణ పొందారు. తాను పదవీ విరమణకు ముందు ఎలాంటి పెద్ద కేసులకు హాజరు కాలేదని, కానీ యూనిట్ చీఫ్‌గా తన పేరు నమోదు చేశారని డాక్టర్ తెలిపారు. ఉషా కడుపులో కనిపించింది కత్తెర కాదని, చాలా చిన్న పరిమాణంలో ఉన్న ఫోర్సెప్స్ అని ఆమె చెప్పింది. అయితే శస్త్రచికిత్సలో భాగమైన, ప్రస్తుతం ప్రభుత్వ సేవలో ఉన్న అధికారులను సస్పెండ్ చేస్తామని ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. విచారణ కోసం నిపుణులతో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ నివేదిక తరువాత చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

తప్పుడు రాజకీయాలు చేస్తున్నారు

- గౌరవ్ గొగోయ్ కుటుంబాన్ని వివాదంలోకి లాగున్నారు
- అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మపై ప్రియాంక గాంధీ ఆగ్రహం

గౌహతి: అస్సాం ముఖ్యమంత్రి, బీజేపీ నేత హిమంత బిశ్వ శర్మ తప్పుడు రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా మండిపడ్డారు. తమ పీసీసీ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ కుటుంబాన్ని, పిల్లలను అనవసరంగా వివాదంలో లాగుతున్నారని మండిపడ్డారు. దమ్ముంటే ఉద్యోగాల గురించి, ప్రజా సమస్యల గురించి మాట్లాడాలని హిమంత బిశ్వ శర్మకు సవాలు విసిరారు. ప్రియాంక గాంధీ రెండో రోజు శుక్రవారం అస్సాంలో పర్యటించారు. కాంగ్రెస్ నేతలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పరంగా అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. అభ్యర్థుల ఎంపికపైనా సంప్రదింపులు జరిపారు. పార్టీ నేతల అభిప్రాయాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. రాజకీయాల్లో రెండు రకాల నాయకులు ఉంటారని చెప్పారు. ఒకరు సానుకూల రాజకీయాలు చేస్తుంటారని, మరొకరు ప్రతికూల రాజకీయాలు చేస్తుంటారని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ మాత్రం ప్రేమ రాజకీయాలు(పాలిటిక్స్ ఆఫ్ లవ్) చేస్తున్నారని ప్రశంసించారు. ఆయన సానుకూల వ్యక్తి అని ఉద్ఘాటించారు. రాజకీయాల్లోకి సానుకూలత తీసుకురావడానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. గౌరవ్ గొగోయ్, ఎలిజబెత్ కోల్‌బర్న్ దంపతులకు పాకిస్తాన్ జాతీయుడు అలీ తౌకీర్ షేక్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయంటూ సీఎం హిమంత బిశ్వ శర్మ చేస్తున్న ఆరోపణలను ప్రియాంక గాంధీ ఖండించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయొద్దని సూచించారు. రాజకీయాలతో సంబంధం లేని గౌరవ్ గొగోయ్ కుటుంబ సభ్యులపై మాటల దాడి చేయడం ఏమిటని మండిపడ్డారు. గౌరవ్ గొగోయ్‌ను చూసి అధికార పార్టీ భయపడుతోందని, అందుకే ఆయనపై పస లేని ఆరోపణలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించాలని చూస్తోందని ధ్వజమెత్తారు.

జుబీన్ గార్గ్ అస్సాం ఆత్మ

విద్వేష రాజకీయాలను అస్సాం ప్రజలు ఎంత మాత్రం సహించబోరని ప్రియాంక గాంధీ తేల్చిచెప్పారు. అది వారి సహజ గుణం కాదని అన్నారు. దివంగత గాయకుడు జుబీన్ గార్గ్ అస్సాం ఆత్మ అంటూ అభివర్ణించారు. ఆయన ఎల్లప్పుడూ ఐక్యత, ప్రేమ గురించే మాట్లాడారని గుర్తుచేశారు. బీజేపీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఇప్పటిదాకా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఏం చేశారో చెప్పాలని బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. యువత, మహిళలు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. బీజేపీ సర్కారు రాష్ట్రంలోని వనరులను బడా పారిశ్రామికవేత్తలకు, ఒక కుటుంబానికి కట్టబెట్టిందని ఆరోపించారు. అస్సాం వనరులు, భూములు, ఆస్తులు అస్సాం ప్రజలకే దక్కాలని తేల్చిచెప్పారు. అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగాలు కావాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు ప్రియాంక గాంధీ పిలుపునిచ్చారు. అవినీతి మారుపేరుగా మారిన బీజేపీని ఇంటికి సాగనంపాలని అన్నారు. అస్సాం రాజధాని గౌహతి శివార్లలోని సోనాపూర్‌లో జుబీన్ గార్గ్ సమాధిని ప్రియాంక సందర్శించారు.

సరిహద్దు గ్రామాల ప్రగతికి పెద్దపీట

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి

- అస్సాంలో వైబ్రాంట్ విలేజ్ ప్రోగ్రామ్ రెండో దశ ప్రారంభం
- అక్రమ చొరబాట్లను సహించబోమని స్పష్టీకరణ



నథాన్‌పూర్: వైబ్రాంట్ విలేజ్ ప్రోగ్రామ్(వీవీపీ) రెండో దశను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అస్సాంలోని చాచర్ జిల్లాలో ప్రారంభించారు. భారత్–బంగ్లాదేశ్ సరిహద్దును తనిఖీ చేశారు. ఆయన శుక్రవారం అస్సాంలో పర్యటించారు. వీవీపీ ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టుతో వలసలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. మనదేశంలోకి అక్రమ చొరబాట్లను సహించబోమని పునరుద్ఘాటించారు. దేశంలో సరిహద్దు గ్రామాల అభివృద్ధికి నరేంద్ర మోదీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. వీవీపీ రెండో దశలో భాగంగా 1,954 సరిహద్దు గ్రామాలను అభివృద్ధి చేయబోతున్నట్లు ప్రకటించారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సరిహద్దుల్లో 17 రాష్ట్రాల్లో ఈ గ్రామాలు ఉన్నాయని వెల్లడించారు. ఆయా గ్రామాల ప్రగతితో ప్రజలకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని, పొట్టచేతపట్టుకొని ఇతర ప్రాంతాలు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు.

చొరబాట్లను అడ్డుకున్నాం

అస్సాంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సరిహద్దులను ఇష్టారాజ్యంగా తెరిచారని, పొరుగుదేశం నుంచి చొరబాట్లు విచ్చలవిడిగా జరిగాయని అమిత్ షా ధ్వజమెత్తారు. హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చొరబాట్లకు అడ్డుకట్ట పడిందని స్పష్టంచేశారు. అస్సాంకు కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిందేమీ లేదని ఆక్షేపించారు. రాష్ట్రంలో బీజేపీ పాలనలో నిత్యం 14 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరుగుతోందని, ఇది దేశంలోనే అత్యధికమని వివరించారు. సరిహద్దు గ్రామాలను గతంలో దేశంలోనే చివరి గ్రామాలుగా పరిగణించేవారని గుర్తుచేశారు. అప్పట్లో అవి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేవని అన్నారు. ఈ పరిస్థితి ఇప్పుడు మారిపోయిందని స్పష్టంచేశారు. సరిహద్దు గ్రామాలు కూడా ప్రగతి పథంలో దూసుకెళ్తున్నాయని హర్షం వ్యక్తంచేశారు. వీవీపీ రెండో దశలో భాగంగా అస్సాంలో రూ.6,900 కోట్లతో 140 గ్రామాల రూపురేఖలు మార్చబోతున్నామని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో వరదల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టామని అమిత్ షా గుర్తుచేశారు. 2004 నుంచి 2014 దాకా కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అస్సాంకు కేవలం రూ.1.28 లక్షల కోట్లు మాత్రమే ఇచ్చిందని ఆక్షేపించారు. కానీ, నరేంద్ర మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో అస్సాంకు ఏకంగా రూ.15 లక్షల కోట్లు ఇచ్చిందని స్పష్టంచేశారు. మరోవైపు అమిత్ షా బంగ్లాదేశ్ సరిహద్దును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరిహద్దు వద్ద మర్రి మొక్క నాటారు. సరిహద్దుల్లో నిఘాను పటిష్టం చేయాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. బీఎస్ఎఫ్ క్యాంపులో అమర జవాన్ల స్మారకం వద్ద నివాళులర్పించారు. అలాగే పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. గత ఏడాది డిసెంబర్ 29 నుంచి అమిత్ షా అస్సాంలో పర్యటించడం ఇది మూడోసారి. రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుబోతున్నాయి.

నాలుగో బౌద్ధ సంగీతిని నిర్వహించిన రాజు ?

మౌర్యుల అనంతర యుగం -2

మౌర్యుల అనంతరం క్రీ.పూ 200 – క్రీ.శ 300 మధ్య కాలంలో భారతదేశంలో అనేక విదేశీ రాజ్యాలు ఏర్పడ్డాయి. మధ్యాసియా, ఇరాన్ నుంచి వచ్చిన విదేశీ తెగలు స్థానిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేశాయి. వారిలో ముఖ్యమైన వారు ఇండోగ్రీకులు, శకులు లేదా స్కైథియన్లు, పార్థియన్లు, యూచీలు.

ఇండో గ్రీకులు

వీరు మౌర్యానంతర యుగంలో భారతదేశంపై దండెత్తిన తొలి విదేశీయులు. వీరినే యవనులని, బాక్ట్రియా గ్రీకులని పిలుస్తారు. భారత్‌లో శకాల కేంద్రంగా యూథిడిమస్, తక్షశిల కేంద్రంగా యూక్రటైడ్స్ అనే రెండు రాజ్యాలు ఏర్పడ్డాయి.

డియోడోటస్: ఇతడు మొదట సెల్యూసిడ్ సామ్రాజ్యంలో బాక్ట్రియాకు గవర్నర్‌గా ఉండేవాడు. సెల్యూసిడ్ రాజు రెండో ఆంటియోకస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి స్వతంత్ర ఇండోగ్రీకు రాజ్యాన్ని స్థాపించాడు.

యూథిడిమస్ వంశం

యూథిడిమస్: ఇతడు డియోడోటస్‌ను వధించి యూథిడిమస్ వంశ పాలనను ప్రారంభించాడు. ఇండోగ్రీకు సామ్రాజ్యానికి తొలి స్వతంత్ర రాజుగా ఇతణ్ని పరిగణిస్తారు.

డెమిట్రియస్–1: భారతదేశ భూభాగాలను జయించి ఇండోగ్రీకు సామ్రాజ్యంలో భాగంగా చేసినవాడు డెమిట్రియస్. తన సేనాపతి మినాండర్‌తో కలిసి తక్షశిలను జయించాడు. శకాలను నూతన రాజధానిగా చేసుకోవడమే కాక దాని పేరును యూథిడేమియాగా మార్చాడు.

మినాండర్: ఇతడు రెండో డెమిట్రియస్ తర్వాత శకాల రాజ్యాన్ని పరిపాలించాడు. భారతదేశాన్ని పాలించిన ఇండోగ్రీకు రాజులందరికంటే ఇతడు గొప్పవాడు. బౌద్ధ మతస్థుడు. 'మిళింద పన్హ' అనే గ్రంథంలో ఇతనికి, బౌద్ధ తత్త్వవేత్త నాగసేనునికి మధ్య జరిగిన సంభాషణల గురించి వివరంగా ఉంది.

యూక్రటైడ్స్ వంశం

యూక్రటైడ్స్: డెమిట్రియస్ భారతదేశ దండయాత్రలో ఉండగా, యూక్రటైడ్స్ బాక్ట్రియాను ఆక్రమించి తక్షశిల కేంద్రంగా తన పేరుతో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. తన కుమారుడు హీలియోకిల్స్ చేతిలో హత్యకు గురయ్యాడు.

ఆంటియాల్ సిదాస్: ఇతడు హెలియోడోరస్ అనే తన రాయబారిని మగధరాజు భాగభద్రుని వద్దకు పంపాడు. ఈ హీలియోడోరస్ వేయించినదే బేస్‌నగర్ స్తంభ శాసనం.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

హర్మయూస్: యూక్రటైడ్స్ వంశంలో చివరి రాజు. ఇతని తర్వాత వీరి సామ్రాజ్యాన్ని పహ్లవులు(పార్థియన్లు), శకులు ఆక్రమించారు.

శకులు

మధ్యాసియా నుంచి వచ్చి భారతదేశంపై దండెత్తిన మరో విదేశీ తెగ. వీరినే స్కైథియన్లు, క్షాత్రపులు అంటారు. భారతదేశంలో నాలుగు శకరాజ్యాలు ఏర్పడగా, ఆఫ్ఘనిస్తాన్‌లో ఒక రాజ్యం ఏర్పడింది. భారతదేశంలోని నాలుగు శకరాజ్యాల్లో అతి ముఖ్యమైనవి క్షహరాట, కార్ధమక.

తక్షశిల శకులు

మోగా (మౌయోస్): భారతదేశంలో శకుల అధికారాన్ని స్థాపించిన తొలిరాజు ఇతడు. తక్షశిల కేంద్రంగా క్రీ.పూ. 80 నుంచి 20 వరకు పాలించాడు. ఇతడు రాగి, వెండి నాణేలను జారీ చేశాడు. వాటిపై గ్రీకు దేవతలతోపాటు శివుడు, బుద్ధుడి బొమ్మలను ముద్రించాడు. మోగా తర్వాత ఏజెస్, ఎజిలిసెస్, ఏజెస్–2 అనే రాజులు పాలించారు.

క్షహరాట శకులు

వీరు మహారాష్ట్ర, గుజరాత్ మొదలైన ప్రాంతాలను పాలించిన పశ్చిమ క్షాత్రపులు. మొదట కుషాణులకు సామంతులుగా పాలించేవారు.

భూమకుడు: ఇతడు క్షహరాట వంశ స్థాపకుడు. మిన్నాగర (మాందసార్) వీరి రాజధాని. ఖరోష్టి, బ్రాహ్మీ లిపులను నాణేలపై ఉపయోగించాడు.

నహపాణుడు: ఈ వంశంలో అందరి కంటే గొప్పవాడు. అనేక రాగి, వెండి నాణేలు జారీ చేశాడు. ఇతడి అల్లుడు, సేనాధిపతి ఉషవదత్తుడు జారీ చేసిన శాసనాలు నహపాణుని విజయాలను, సామ్రాజ్య విస్తీర్ణం గురించి తెలుపుతున్నాయి. ఇతడు క్రీ.శ. 124లో శాతవాహన రాజు గౌతమీపుత్ర శాతకర్ణి చేతిలో మరణించాడు. గౌతమీపుత్ర శాతకర్ణి పేరుతో పునర్ముద్రించిన నహపాణుని నాణేలు జోగల్‌తంబి అనే ప్రాంతంలో భారీ సంఖ్యలో లభించాయి.

కార్దమక శకులు

వీరు ఉజ్జయినీ కేంద్రంగా పశ్చిమ భారతదేశాన్ని పాలించారు.

చష్టానుడు: ఇతడు కార్దమక శకుల వంశంలో మొదటి రాజు. టాలమీ రాసిన 'జాగ్రఫీ' అనే గ్రంథంలో ఇతన్ని టియస్తనీస్ అని పేర్కొన్నారు.

రుద్రదమనుడు: భారతదేశంలోని శకులందరిలోకి అత్యంత గొప్పవాడు. ఇతడు జునాఘడ్ (గిర్నార్ శాసనం) వద్ద సంస్కృత శాసనాన్ని వేయించాడు. శాతకర్ణి అనే రాజును రెండుసార్లు ఓడించినట్లు ఇందులో ప్రస్తావించాడు. చంద్రగుప్త మౌర్యుడి కాలంలో నిర్మించిన సుదర్శన తటాకాన్ని మరమ్మతు చేయించాడు. తన కుమార్తె రుద్రదమనికకు వాశిష్టీపుత్ర శివశ్రీ శాతకర్ణితో వివాహం చేశాడు.

3వ రుద్ర సింహుడు: రుద్రదమనుడి అనంతరం అనేకమంది బలహీన రాజులు పాలించారు. మూడో రుద్ర సింహుడు ఈ వంశంలో చివరివాడు. ఇతడు గుప్తరాజు రెండో చంద్రగుప్తుడి చేతిలో మరణించడంతో భారతదేశంలో ఈ వంశ పాలన ముగిసింది.

పార్థియన్లు

వీరినే పహ్లవులు అని కూడా అంటారు. వీరు ఇరాన్ ప్రాంతానికి చెందినవారు.

గోండోఫెర్నెస్: భారతదేశాన్ని పాలించిన ఇతర పార్థియన్ రాజుల ఆధారాలు అంతగా లభించలేదు. 'తఖ్త్–ఇ–బాహి' అనే శాసనం గోండోఫెర్నెస్ విజయాలను తెలుపుతోంది. ఇతడు అఫ్ఘానిస్తాన్‌ను పాలించిన చివరి శకరాజు హెర్మాయూస్‌ను ఓడించి, రాజ్యాన్ని స్వాధీనం చేసుకున్నాడు. సెయింట్ థామస్ అనే క్రైస్తవ సన్యాసి... గోండోఫెర్నెస్‌ను క్రైస్తవంలోకి మార్చాడని 'యాక్ట్స్ ఆఫ్ జూడాస్ థామస్, ది అపోజిల్' అనే సిరియన్ గ్రంథం పేర్కొంటోంది.

కుషాణులు

మధ్యాసియాలోని యూచీ అనే తెగలోని 5 శాఖల్లో ఒక దానికి చెందిన వారు కుషాణులు. వీరినే తొచేరియన్లు అని కూడా పిలుస్తారు. చైనాపై దాడి ద్వారా జీవనాన్ని గడిపే ఈ తెగలు చైనా మహాకుడ్య నిర్మాణం వల్ల ఆ అవకాశం కోల్పోయారు. దీంతో భారతదేశంపై దాడి చేశారు. ఇక్కడ పాలకులుగా ఉన్న పార్థియన్లు, శకుల స్థానాలను కుషాణులు ఆక్రమించారు. ఫలితంగా భారతదేశంలో ఖొరసాన్ నుంచి వారణాసి వరకు వారి సామ్రాజ్యం విస్తరించింది. వీరి మొదటి రాజధాని పురుషపురం. రెండో రాజధాని మధుర.

కాడ్ ఫైసెస్–1: ఇతడినే కుజుల కాడ్‌ఫైసెస్ అంటారు. భారతదేశంలో కుషాణ సామ్రాజ్యాన్ని స్థాపించిన వాడు ఇతడే. చివరి గ్రీకురాజు హెర్మాయస్‌కు సామంతుడిగా ఉండి తర్వాత పార్థియన్లను అంతం చేసి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. ఇతడు కేవలం రాగి నాణేలను మాత్రమే ముద్రించాడు. అవి అగస్టస్ చక్రవర్తి నాణేలను పోలి ఉండేవి. ఇతడికి 'మహా రాజాధిరాజా' అనే బిరుదు ఉంది. ఇతడు బౌద్ధ, శైవ మతాలను ఆదరించినట్లు తెలుస్తోంది.

కాడ్‌ఫైసెస్–2 (వీమా కాడ్‌ఫైసెస్): కుషాణ సామ్రాజ్యం భారతదేశం లోపలి ప్రాంతాల వరకు విస్తరించడానికి ఇతడు ప్రధాన కారకుడు. శైవమతాన్ని ఆదరించాడు. బంగారు నాణేలను ముద్రించాడు. శైవాభిమానాన్ని నాణేల ద్వారా ప్రకటించాడు.

కనిష్కుడు: భారతదేశాన్ని పాలించిన కుషాణ రాజుల్లో అందరికంటే గొప్పవాడు కనిష్కుడు. ఇతడు క్రీ.శ. 78లో 'శక' అనే పేరుతో భారతదేశంలో ఒక నూతన శకాన్ని ప్రారంభించాడు. ఇతడిని అశోకుడి తర్వాత అతిపెద్ద సామ్రాజ్య నిర్మాతగా భావిస్తారు. పాటలీపుత్రం మీద దాడి సందర్భంగా ఇతడు అశ్వఘోషుడనే ప్రముఖ బౌద్ధ పండితుడిని తనతో పాటు పురుషపురానికి తీసుకొని వెళ్లాడు. కాశ్మీర్‌లో తన పేరుతో కనిష్కపుర అనే నగరాన్ని నిర్మించాడు. కుందలవనంలో నాలుగో బౌద్ధ సంగీతిని నిర్వహించాడు. ఇతడి ఆస్థానంలో అనేకమంది పండితులకు ఆశ్రయం లభించింది. వారిలో ముఖ్యమైన వారు పార్శ్వ, వసుమిత్ర, అశ్వఘోష, నాగార్జున, చరకుడు, మాతర మొదలైనవారు. రాగి నాణేలు, బంగారు నాణేలు జారీ చేశాడు. బంగారు నాణేలపై ఒక వైపు రాజు, మరో వైపు దేవత గుర్తులుండేవి. కనిష్కుడు దేవపుత్ర, సీజర్ అనే బిరుదులు పొందాడు. గాంధార శైలిలో బోధిసత్త్వుల విగ్రహాలను చెక్కడం ఇతడి కాలంలోనే ప్రారంభమైంది. మధుర శిల్పకళా శైలిని ప్రోత్సహించాడు.

కనిష్కుని తర్వాతి రాజులు

కనిష్కుడి అనంతరం వశిష్కుడు, హువిష్కుడు, రెండో కనిష్కుడు మొదలైన రాజులు పాలించారు. ఇతని తర్వాత కుషాణ సామ్రాజ్యాన్ని ససానియన్లు, నాగులు, భారశివులు ఆక్రమించారు. .

మాదిరి ప్రశ్నలు

1. అలెగ్జాండర్ తర్వాత భారతదేశ లోపలి ప్రాంతాలపై దండయాత్ర చేసిన గ్రీకు రాజు?
   ఎ) యూథిడిమస్ బి) యూక్రటైడ్స్
   సి) డెమిట్రియస్ డి) మినాండర్
2. మహేశ్వర అనే బిరుదు పొందిన విదేశీ రాజు?
   ఎ) కుజుల కాడ్‌ఫైసెస్
   బి) ఆంటియాల్ సిదాస్
   సి) వీమా కాడ్‌ఫైసెస్
   డి) హెలియో డోరస్
3. వీమా కాడ్‌ఫైసెస్ ఆదరించిన శైవమత శాఖ?
   ఎ) పాశుపతం బి) కాపాలికం
   సి) కాలాముఖం డి) అఘోర శైవం
4. పాంచావొ అనే చైనా సేనాని చేతిలో ఓడిన కుషాణ చక్రవర్తి?
   ఎ) కుజుల కాడ్‌ఫైసెస్ బి) కనిష్కుడు
   సి) వీమా కాడ్‌ఫైసెస్ డి) హువిష్కుడు
5. కనిష్కుడు ఎవరి సలహా వల్ల కుందల వనంలో నాలుగో బౌద్ధ సంగీతిని నిర్వహించాడు?
   ఎ) వసుమిత్రుడు బి) అశ్వఘోషుడు
   సి) శీలభద్రుడు డి) పార్శ్వ
6. శివుడు, నంది గుర్తు కలిగిన నాణేలను జారీ చేసిన కుషాణ చక్రవర్తి?
   ఎ) హువిష్కుడు బి) వాసుదేవుడు
   సి) రెండో కనిష్కుడు డి) వశిష్కుడు
7. కశ్యపమాతంగ ఎవరి పాలనా కాలంలో చైనాలో బౌద్ధాన్ని ప్రవేశపెట్టారు?
   ఎ) మౌర్యుల కాలంలో
   బి) శుంగుల కాలంలో
   సి) శకుల కాలంలో
   డి) కుషాణుల కాలంలో
8. మహారాజ మహాత్మా అనే బిరుదున్న శకరాజు?
   ఎ) రుద్ర దమనుడు బి) భూమకుడు
   సి) మోగా డి) నహపాణుడు
9. అభిషేక లక్ష్మీ అనే భారతీయ దేవతను తన నాణేలపై ముద్రించిన శకరాజు?
   ఎ) చష్టానుడు బి) ఏజెస్
   సి) నహపాణుడు డి) అజిలిసెస్
10. 'పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ' గ్రంథంలో మంబారాస్ అనే పేరుతో ఎవరిని పేర్కొన్నారు?
    ఎ) మిళిందుడు బి) నహపాణుడు
    సి) రుద్ర దమనుడు డి) భూమకుడు
11. తన నాణేల మీద గ్రీకు, ఖరోష్టి, బ్రాహ్మీ లిపులను ఉపయోగించిన శకరాజు?
    ఎ) చష్టానుడు బి) భూమకుడు
    సి) మోగా డి) రుద్రదమనుడు
12. మహాక్షాత్రప అనే బిరుదు పొందిన రాజు?
    ఎ) నహపాణుడు బి) రుద్రదమనుడు
    సి) ఉషవదత్తుడు
    డి) భూమకుడు
13. భారతదేశంలో తొలి సంస్కృత శాసనాన్ని ఎవరి కాలంలో జారీ చేశారు?
    ఎ) సముద్రగుప్తుడు బి) కనిష్కుడు
    సి) రుద్రదమనుడు
    డి) గౌతమీపుత్ర శాతకర్ణి
14. ధర్మతిడ, సచధర్మతిడ అనే బిరుదులు ఉన్న కుషాణ చక్రవర్తి?
    ఎ) కనిష్కుడు
    బి) హువిష్కుడు
    సి) కుజుల కాడ్‌ఫైసెస్
    డి) వీమా కాడ్‌ఫైసెస్
15. సెల్యూసిడ్ రాజు 2వ ఆంటియోకస్ చేతిలో ఓడిన భారతీయ రాజు?
    ఎ) సుభాగ సేనుడు
    బి) బిందుసారుడు
    సి) భాగభద్రుడు డి) పుష్య మిత్రుడు

సమాధానాలు

1) సి; 2) సి; 3) ఎ; 4) బి; 5) డి; 6) బి; 7) డి; 8) సి; 9) డి; 10) బి; 11) ఎ; 12) బి; 13) సి; 14) సి; 15) ఎ.

మొక్కలు ఆకుపచ్చని రంగులో ఉండడానికి కారణం?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

బయాలజీ - ప్రాక్టీస్ టెస్ట్

1. రాజుకు రే చీకటి ఉందని డాక్టర్ నిర్ధారించాడు. మరి రాజు కిందివాటిలో దేనికి సంబంధించి ఉంటాడు?
   1) ఎక్కువ వెలుతురు, రాత్రుల్లో వస్తువు లను చూడలేడు.
   2) రంగు వస్తువులను, పగటిపూట వస్తువులను చూడలేడు.
   3) తక్కువ వెలుతురులో, రాత్రిపూట వస్తువులను చూడలేడు.
   4) రాత్రిపూట వస్తువులను చూస్తాడు, పగటిపూట వస్తువులను చూడలేడు.
2. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రానికి సంబంధించి సరైంది?
   1) లైంగిక చక్రం దోమలో జరుగుతుంది. అలైంగిక చక్రం మానవుడిలో జరుగుతుంది.
   2) లైంగిక, అలైంగిక చక్రాలు మానవుడి లో జరుగుతాయి.
   3) అలైంగిక చక్రం దోమలో జరుగుతుంది. లైంగిక చక్రం మానవుడిలో జరుగు తుంది.
   4) లైంగిక, అలైంగిక చక్రాలు అవకాశాన్ని బట్టి వేటిలోనైనా జరగవచ్చు.
3. అండకోశానికి సంబంధించిన కణాలే ఒక దానితో ఒకటి సంయోగం చెంది ఏర్పడే కణం?
   1) సంయుక్త బీజం
   2) ద్వితీయ కేంద్రకం
   3) అంకురచ్ఛదం
   4) ప్రతిపాద కణం
4. మొక్క ఆహార కర్మాగారంగా దేన్ని పేర్కొంటారు?
   1) విత్తనం 2) అండకోశం
   3) వేరు 4) పత్రం
5. ప్రొజెస్టిరాన్ హార్మోన్ పని?
   1) గ్లైకోజన్‌ను గ్లూకోజ్‌గా మార్చడం.
   2) గాయిటర్ రాకుండా కాపాడడం.
   3) గర్భాశయ పెరుగుదల, జరాయువు ఏర్పడడం.
   4) నపుంసకత్వం రాకుండా ఉండడం.
6. సహజ శత్రువులైన కీటకాలను ప్రవేశపెట్టి కలుపు మొక్కలను నాశనం చేసే పద్ధతి?
   1) బ్రాడ్‌కాస్టింగ్ పద్ధతి
   2) జీవక్రియా విధాన పద్ధతి
   3) భౌతిక పద్ధతి
   4) రసాయన పద్ధతి
7. స్పర్శ గ్రాహకాలు ఏ భాగాలపై ఎక్కువగా ఉంటాయి?
   1) వేళ్ల కొనలపై
   2) నొసటి ప్రాంతంలో
   3) పెదవులపై 4) 1, 3
8. కిందివాటిలో ఏ రుచికి చెందిన గ్రాహకాలు నాలుక వెనుక భాగంలో ఉంటాయి?
   1) తీపి 2) ఉప్పు
   3) పులుపు 4) చేదు
9. పాములు వాటి శాస్త్రీయ నామాలకు సంబంధించి సరైన జత?
   ఎ) తాచుపాము – రస్సెల్స్ వైపర్
   బి) కట్లపాము – ఓఫియోఫెగస్ హెన్న
   సి) ఎకిస్ కారినేటా– సాస్కేల్ వైపర్
   డి) రక్తపింజర– బంగారస్ ఫాసియేటస్
   1) ఎ, సి 2) సి, డి
   3) బి, డి 4) ఎ, డి
10. చిన్న పిల్లల్లో అతి సామాన్యంగా కలిగే చర్మ వ్యాధి గజ్జిని కలిగించే క్రిమి ఏ వర్గానికి చెందింది?
    1) ప్లాటి హెల్మింథిస్ 2) ప్రోటోజోవా
    3) ఆర్థ్రోపొడా
    4) నిమాటిహెల్మింథిస్
11. కిందివాటిలో వేటిని బయోఎరువులుగా ఉపయోగిస్తారు?
    1) ఆకుపచ్చ శైవలాలు
    2) నీలి ఆకుపచ్చ శైవలాలు
    3) గోధుమ వర్ణపు శైవలాలు
    4) పైవన్నీ
12. 'రూబియోలా' అనే మరో పేరు కలిగిన వ్యాధి?
    1) ఆటలమ్మ
    2) తట్టు (పొంగు)
    3) పోలియో (శిశు పక్షవాతం)
    4) గవద బిళ్లలు
13. అలిసిపోవడం, శ్లేష్మంతో కూడిన దగ్గు, బరువు తగ్గడం వంటి లక్షణాలను గుర్తించిన డాక్టర్ ఆ వ్యాధిగ్రస్తుడికి ఏ వ్యాధి ఉంది అని నిర్ధారిస్తాడు?
    1) కుష్టు 2) క్షయ
    3) మలేరియా 4) కోరింత దగ్గు
14. కిందివాటిలో ఏ రెండు ప్రవచనాలు సరైనవి?
    ఎ)చింతకాయ, మామిడి, నిమ్మ మొదలైన వాటిని పొగబెట్టడం ద్వారా నిల్వ చేస్తారు.
    బి) బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందడానికి తగిన ఉష్ణోగ్రత 20°C- 40°C
    సి) ఈస్ట్‌లు ఆమ్ల ద్రావణంలో వృద్ధి చెందుతాయి.
    డి) ఎఫ్లోటాక్సిన్ కాలేయాన్ని పాడు చేస్తుంది.
    1) ఎ, బి 2) సి, డి
    3) బి, డి 4) ఎ, సి
15. మంచి కలపను ఇచ్చే ఇండియన్ రోజ్‌వుడ్ శాస్త్రీయ నామం?
    1) టిక్టోనియా గ్రాండిస్
    2) షొరియా రొబస్టా
    3) డాల్ బర్జియాలాటి పోలియా
    4) అజార్డికా ఇండికా
16. కేన్సర్‌కు సంబంధించి కిందివాటిలో ఏది సరైన జత?
    1) మాలిగ్నెంట్ – ఊపిరితిత్తులు ప్రమాదకరం కావు.
    2) కార్సినోమా– ఉపకళా కణాలకు వచ్చే కాన్సర్
    3) అపాయం చేయని వ్రణాలు – కార్సినోమా
    4) ఇతర భాగాలకు సోకే గడ్డలు– బిలైన్ గడ్డలు.
17. గోళ్లు, రోమాలు, కొమ్ములు వంటి జంతు నిర్మాణాలు ఏ కణజాలం నుంచి తయారవుతాయి?
    1) సంయోజక కణజాలం
    2) కండర కణజాలం
    3) అస్థి కణజాలం
    4) ఉపకళా కణజాలం
18. ప్రౌఢ మానవుడిలో ఉండే కుంతకాల సంఖ్య?
    1) 4 2) 8
    3) 10 4) 12
19. మానవుడి జీర్ణ క్రియలో సెల్యులోజ్ తంతువుల ఉపయోగం కానిది?
    1) ఆహారానికి బరువును చేకూర్చడం.
    2) పేగులో ఆహారం సులువుగా జారేట్లు చేయడం.
    3) ప్రొటీన్ల జీర్ణ క్రియలో ఉపయోగపడడం.
    4) జీర్ణమైన పోషకాలను సమర్థవంతంగా పీల్చుకునేటట్లు చేయడం.
20. ఇతర జంతువులతో పోల్చినప్పుడు నెమరువేసే జంతువుల్లో గ్లూకోజ్ మట్టం ఏ విధంగా ఉంటుంది?
    1) అతి ఎక్కువగా 2) సమానంగా
    3) అతి తక్కువగా 4) కొలవలేం
21. ఈ కిందివాటిలో ఏది ఆంత్ర రసంలో మాత్రమే ఉంటుంది?
    1) ఎమిలాప్సిన్ 2) ట్రిప్సిన్
    3) ఎంటిరోకైనేస్ 4) కీమోట్రిప్సిన్
22. కిందివాటిలో ఏ జీవి నీలం రంగు రక్తాన్ని కలిగి ఉంటుంది?
    1) వానపాము 2) కప్ప
    3) నత్త 4) బొద్దింక
23. కిందివాటిలో కీటకాహారి మొక్క కానిది?
    1) డ్రాసిరా 2) నెపంథిస్
    3) డైమోనియా 4) కస్కుటా
24. పత్ర రంధ్రాలు తెరుచుకోవడం, మూసు కోవడం కిందివాటిలో ఏ చర్యపై ఆధారపడి ఉంటాయి?
    1) విసరణ 2) బాష్పోత్సేకం
    3) కిరణజన్యసంయోగక్రియ
    4) వేరు పీడనం
25. కిందివాటిలో ఏ జీవి ద్రవ రూపంలో ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకుంటుంది?
    1) నత్త 2) వానపాము
    3) ఈగ 4) చేప
26. సాధారణంగా శాఖాహార జంతువుల్లో ఏ దంతాలు లోపిస్తాయి?
    1) కుంతకాలు 2) రదనికలు
    3) చర్వణకాలు 4) అగ్రచర్వణకాలు
27. కిందివాటిలో ఏ జీవి విసర్జక పదార్థంగా యూరికామ్లాన్ని విసర్జిస్తుంది?
    1) కప్ప 2) చేప
    3) వానపాము 4) బొద్దింక
28. పట్టుపురుగులు – గొంగళి పురుగులు కిందివాటిలో ఏ రకం భక్షక విధానానికి ఉదాహరణ?
    1) ఏకరక భక్షణ 2) బహుళరక భక్షణ
    3) జాంతవ భక్షణ 4) సర్వ భక్షణ
29. అతినీలలోహిత కిరణాలను శోషణం చేసుకునే వాయువు?
    1) ఆక్సిజన్ 2) ఆర్గాన్
    3) నత్రజని 4) ఓజోన్
30. సముద్రంలో ఎంత లోతు వరకు కిరణజన్య సంయోగక్రియ జరపడానికి అవసరమయ్యే కాంతి ఉంటుంది?
    1) 500 మీటర్లు 2) 2000 మీటర్లు
    3) 1000 మీటర్లు 4) 200 మీటర్లు
31. ఎడారి మొక్కల ఆకు ఉపరితలం ద్వారా నీరు ఆవిరి రూపంలో ఎందుకు బయటకు పోదు?
    1) పత్రరంధ్రాలు ఉపరితలంపై ఉండవు.
    2) ఈ మొక్కలన్నింటిలో పత్రాలే ఉండవు
    3) ఆకులపై మైనపుపూత ఉండడం వల్ల
    4) పత్రరంధ్రాలు పెద్దవిగా ఉండడం వల్ల
32. శీతాకాలంలో వలస వెళ్లే పక్షులకు ఉదాహరణ?
    1) ఆస్ట్రిచ్
    2) సైబీరియా కొంగ
    3) ఆఫ్రికన్ చిలుకలు 4) పెంగ్విన్‌లు
33. చేప కాలేయ నూనెలో ఉండే విటమిన్‌లు?
    1) A, D 2) B, C
    3) E, K 4) C, D
34. ఒక రైతు బ్రీడర్ విత్తనాలను ఎంచుకున్నాడు. వాటికి కిందివాటిలో ఏ లేబుల్ ఉంటుంది?
    1) నీలం రంగు 2) తెలుపు రంగు
    3) బంగారు పసుపు
    4) ఆకుపచ్చ (ముదురు)
35. కోళ్ల పెంపకంలో డీబేకింగ్ అంటే?
    1) కోళ్లు గుడ్లను పెట్టకుండా చేయడం.
    2) కోళ్లు కాలిగోళ్లను తీసివేయడం.
    3)కోళ్లలో వ్యాధులు రాకుండా వ్యాక్సినేషన్ చేయించడం.
    4) కోళ్ల ముక్కుల చివరలను కత్తిరించడం
36. రక్తంలో ప్రతిరక్షకాలు ఉండే స్థానం?
    1) ఎర్రరక్త కణాలు 2) ఇస్‌నోఫిల్స్
    3) ప్లాస్మా 4) బేసోఫిల్స్
37. నిష్కాంతి చర్యలో క్షయకరణం చెందే వాయువు?
    1) O_2 2) CO_2
    3) H_2 4) N
38. మొక్కలు ఆకుపచ్చని రంగులో ఉండడానికి కారణం?
    1) ఆకుపచ్చని కాంతిని వక్రీభవించడం.
    2)ఆకుపచ్చని కాంతిని పరావర్తనం చేయడం.
    3) ఆకుపచ్చని కాంతిని శోషించడం.
    4) అన్ని రంగుల కాంతిని పరావర్తనజ చేయడం.
39. కంఠ బిలంపై మూతలా పని చేసే నిర్మాణం?
    1) నాలుక 2) పటలిక
    3) కొండ నాలుక 4) ఉపరికుల

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4
5) 3	6) 2	7) 4	8) 4
9) 2	10) 3	11) 2	12) 2
13) 2	14) 3	15) 3	16) 2
17) 4	18) 2	19) 3	20) 3
21) 3	22) 3	23) 4	24) 2
25) 3	26) 2	27) 4	28) 1
29) 4	30) 4	31) 3	32) 2
33) 1	34) 3	35) 4	36) 3
37) 2	38) 2	39) 3..	

విద్య, ఉద్యోగ సమాచారం

సీసీఎంబీ హైదరాబాద్‌లో వివిధ ఉద్యోగాలు

హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్–సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయాలజీ(సీసీఎంబీ).. ఒప్పంద ప్రాతిపదికన వివిధ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 05.
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్1(నాన్ మెడికల్)–01, ప్రాజెక్ట్ అసోసియేట్1–04.
- **అర్హత:** పోస్టును అనుసరించి బయెటెక్నాలజీలో పీజీ, లైఫ్ సైన్సెస్, వైల్డ్ లైఫ్ సైన్స్, అగ్రికల్చర్ లేదా బయోటెక్నాలజీలో మాస్టర్ డిగ్రీ(55% మార్కులు)తో ఉత్తీర్ణులవ్వాలి. దీనితోపాటు పని అనుభవం ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లు ఉండాలి.
- **వేతనం:** నెలకు ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్–1(నాన్ మెడికల్)కు రూ.56,000+హెచ్ఆర్ఏ, ప్రాజెక్ట్ అసోసియేట్–1కు రూ.31,000 నుంచి రూ.37,000.
- **ఎంపిక విధానం:** పర్సన/ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 23.02.2026.
- **వెబ్‌సైట్:** www.ccmb.res.in

ముంబై పోర్టులో హిందీ ట్రాన్స్‌లేటర్ పోస్టులు

ముంబై పోర్టు అథారిటీ రెగ్యులర్ ప్రాతిపదికన హిందీ ట్రాన్స్‌లేటర్ గ్రేడ్–2 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 04.
- **అర్హత:** సంబంధిత విభాగంలో డిగ్రీ(హిందీ, ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి) ఉత్తీర్ణులవ్వాలి. దీనితోపాటు ట్రాన్స్‌లేషన్ అనుభవం ఉండాలి.
- **వయసు:** 30 ఏళ్లు మించకూడదు.
- **వేతనం:** నెలకు రూ.41,800 నుంచి రూ.1,17,600.
- **ఎంపిక విధానం:** రాతపరీక్ష ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరితేది:** 18.03.2026.
- **వెబ్‌సైట్:** mumbaiport.gov.in

హైదరాబాద్ ఇనాం భూముల రద్దు చట్టం ఎప్పుడు తెచ్చారు?

స్వాతంత్ర్యానికి పూర్వం తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల మధ్య భౌగోళిక, పరిపాలనా వైరుధ్యాలు ఉన్నప్పటికీ రెండు ప్రాంతాల్లోనూ జమీందారీ, జాగీర్దారీ వ్యవస్థలు ఉన్నాయి. వాణిజ్య పంటల సాగు, నీటి పారుదల సౌకర్యాలు అధికంగా ఉండటం, నూతన ఉత్పాదక వస్తువులను వినియోగించడం, రవాణా, విద్య సౌకర్యాలు ఆంధ్ర ప్రాంతంలో అధికంగా కనిపించాయి. అక్కడ పెట్టుబడిదారీ విధాన దోపిడీ ఉంటే, తెలంగాణలో ఫ్యూడల్ విధాన దోపిడీ ఉండేది. ఈ విధంగా రెండు ప్రాంతాల్లోనూ రైతాంగం దోపిడీకి గురైంది.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
ఎకానమీ

భూ సంస్కరణలు- చరిత్రాత్మక పరిశీలన

వ్యవస్థాపూర్వక అవరోధాల కారణంగా తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధి సన్నగిల్లింది. అనుస్థాపిత భూస్వామ్య వ్యవస్థ రెండు ప్రాంతాల్లోనూ బలపడింది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రజల ఆర్థిక జీవనంలో మార్పులు తీసుకురావడానికి భూస్వామ్య వ్యవస్థలో, కౌలు విధానంలో మార్పులు అవసరమయ్యాయి. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కొన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో తిరుగుబాట్లు జరిగాయి. ఈ క్రమంలో భూసంస్కరణల చట్టాల ఆవశ్యకత ఏర్పడింది.

తెలంగాణ ప్రాంతంలో జాగీర్దారీ, ఇనాంల రద్దు

తెలంగాణలో కౌలుదార్లలో ఉన్న అశాంతిని తొలగించడానికి మేజర్ జనరల్ చౌదరి పరిపాలన అధికారాలు చేపట్టిన తర్వాత 'హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ' ఏర్పాటు చేశారు. వ్యవసాయరంగ స్థితి గతులను పరిశీలించిన కమిటీ భూసంస్కరణల చట్టాలను రూపొందించడానికి అవసరమైన సూచనలను 1949లో అందించింది. తర్వాత 1949 ఆగస్టు 15న హైదరాబాద్ జాగీర్ల రద్దు రెగ్యులేషన్ 1358 ఫసలీ చట్టాన్ని ప్రకటించారు. దీని ప్రకారం మొదట జాగీరు భూములను, అనంతరం సర్ఫేఖాస్ భూములను రైత్వారీ భూములుగా ప్రకటించారు. 1949 సెప్టెంబరు 14న మరో హైదరాబాద్ జాగీర్ రద్దు నిబంధనల చట్టాన్ని రూపొందించారు. మొత్తం 7866 గ్రామాల్లో ఫ్యూడల్ దోపిడీకి కారణమైన 975 జాగీర్దార్లను తొలగించి వ్యవసాయం చేసే రైతులకు యాజమాన్య హక్కులు కల్పించారు. దీంతో పాటు జాగీర్దారీ భూముల శిస్తులో 12.5 శాతం రాయితీ ఇచ్చారు.

ఇనాం భూములను సాగు చేసే రైతాంగానికి లాభం చేకూర్చేలా ఇనాంలను రద్దు చేశారు. మొదటగా 1955లో హైదరాబాద్ ఇనాం భూముల రద్దు చట్టాన్ని రూపొందించారు. మత సంబంధిత చారిటబుల్ సంస్థల ఆధీనంలో ఉన్న ఇనాం భూములు మినహా మిగిలినవి రద్దవుతాయని ఈ చట్టంలో పేర్కొన్నారు. న్యాయ సంబంధ అడ్డంకుల కారణంగా వీటి అమలు సాధ్యం కాలేదు. కానీ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత 1967లో (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతం) ఇనాంల రద్దు చట్టాన్ని అన్ని రకాలైన ఇనాం భూములకు వర్తింపజేస్తున్నట్లు ప్రకటించారు.

ఆంధ్ర ప్రాంతంలో మధ్యవర్తుల తొలగింపు

స్వాతంత్ర్యానికి పూర్వం 1938లో ప్రకాశం కమిటీ రిపోర్టు ఆధారంగా రూపొందించిన బిల్లును మద్రాస్ రాష్ట్ర అసెంబ్లీ చర్చించింది. జమీందారీ రద్దు కోసం, జమీందారీ ప్రాంతాల్లో భూమి శిస్తు క్రమబద్ధీకరణ కోసం ఉద్దేశించిన రెండు బిల్లులను 1948లో శాసన సభలో ప్రవేశపెట్టారు. మద్రాస్ ఎస్టేట్ బిల్లు 1949 ఏప్రిల్ 19న శాసనసభ, 1950లో భారత రాష్ట్రపతి ఆమోదం పొంది చట్టంగా మారింది. దీని ప్రకారం పర్మినెంట్ సెటిల్‌మెంట్ ఎస్టేట్‌లు, గ్రామీణ భూములు, అడవులు, గనులు, ఖనిజాల భూములన్నీ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చాయి.

ఈ చట్టం ద్వారా తొలగించిన జమీందారులకు నష్టపరిహారాన్ని పొందే హక్కు కల్పించారు. 1949 సెప్టెంబరు వరకు పెద్ద జమీందారీ ప్రాంతాలైన విజయ నగరం, వేంకటగిరి, పిఠాపురం, బొబ్బిలి, శివగంగ, రామినీడు ప్రాంతాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ చట్టం ఇనాం ఎస్టేట్‌లకు కూడా వర్తించేలా ఉన్నందువల్ల రాష్ట్రంలోని 7,423 ఇనాం గ్రామాల్లో 4,157 గ్రామాలకు ఈ చట్టాన్ని వర్తింపచేసింది. అనంతరం 3,300 ఇనాం ఎస్టేట్‌లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. 1956 చట్ట ప్రకారం ఖండిక ఇనాం ఎస్టేట్‌లు రద్దయ్యాయి. మొత్తం 11,126 ఇనాం ఎస్టేట్‌లను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని 20.25 లక్షల రైతులకు యాజమాన్య హక్కులు కల్పించింది.

తెలంగాణలో కౌలుదారీ చట్టాలు

- రాష్ట్ర ప్రభుత్వం 1950 జూన్ 10న హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ సూచన అనుసరించి హైదరాబాద్ (తెలంగాణ ప్రాంతం)కౌలు వ్యవసాయ భూముల చట్టాన్ని ప్రకటించింది. మత సంబంధ ఇనాం భూములకు తప్ప మిగిలిన భూములకు ఈ చట్టం వర్తిస్తుంది.
- 1949 నుంచి ఆరేళ్లు కౌలుదార్లుగా ఉన్న వారిని రక్షిత కౌలుదార్లుగా గుర్తిస్తారు.
- భవిష్యత్తులో (కొన్ని పరిమితుల్లో, మినహాయింపులతో) ఇతరులకు భూములను కౌలుకు ఇవ్వడాన్ని చట్టం వచ్చిన మూడేళ్ల తర్వాత నిషేధించారు.
- కౌలు సమయంలో కౌలుదారుడు భాటకాన్ని సక్రమంగా చెల్లిస్తున్నప్పుడు అతడిని కౌలు నుంచి తొలగించడానికి వీలు లేదు.
- కౌలుదారుడు తన ఇష్ట ప్రకారం తన హక్కులను భూస్వామిపరం చేయాలనుకుంటే నెల రోజుల ముందు రాత పూర్వకంగా తహసీల్దారు సమక్షంలో నోటీసు ఇవ్వాలి. ఈ విషయంలో తహసీల్దారు సంతృప్తి చెందితేనే చట్టరీత్యా చెల్లుతుంది.
- కౌలుకు తీసుకున్న భూమిని ఉప విభజన చేసినా లేదా ఆ భూమిని ఇతరులకు కౌలుకు ఇచ్చినా కౌలు ఒప్పందం రద్దవుతుంది.
- కౌలుదారుడు కౌలు భూమిని దుర్వినియోగం చేసినప్పుడు, భూమికి నష్టం కలిగించినప్పుడు, వ్యవసాయేతర కార్యకలాపాలకు వినియోగించుకున్నప్పుడు భూస్వామి తన భూమి స్వాధీనం చేసుకోవచ్చు.
- కౌలు పరిమాణం భూమి శిస్తు కంటే మెట్ట భూములకు 4 నుంచి 5 రెట్లు, మాగాణి భూములకు 3 నుంచి 4 రెట్లు వరకు ఉండొచ్చు.
- రక్షిత కౌలుదారుడు తాను సేద్యం చేస్తున్న భూమిని ప్రభుత్వానికి, భూ తనఖా బ్యాంకులకు, సహకార సంఘాలకు తనఖా పెట్టుకోవచ్చు.

ఆంధ్ర ప్రాంతంలో కౌలుదారీ చట్టాలు

- ఆంధ్ర ప్రాంతంలో 1949లో మద్రాస్ ప్రభుత్వం జారీచేసిన 'ఆంధ్ర ప్రాంత కౌలుదార్ల, రైతురక్షణ చట్టం'వల్ల కొన్ని వర్గాల కౌలుదార్లకు, రైతులకు తాత్కాలిక రక్షణ కల్పించారు.
- ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూసంస్కరణల కోసం లక్కరాజు సుబ్బారావు అధ్యక్షతన ఏర్పడిన కమిటీ భూ యాజమాన్య మార్పులను నిరోధించడం, కౌలు రక్షణ, కౌలు భూములకు కనిష్ట, గరిష్ట పరిమితులను నిర్దేశించడంపై అధ్యయనం చేసి 1955 అక్టోబర్ 30న కొన్ని సూచనలతో నివేదిక అందించింది. దీనికి అనుగుణంగా 1956 జూలైలో ఆంధ్ర వ్యవసాయ కౌలుదార్ల రక్షణ ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం జారీ చేసింది.
- ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) కౌలుచట్టాన్ని 1956లో ఏర్పాటు చేశారు. దీని ప్రకారం వివిధ రకాల భూముల కౌలు పరిమాణం స్థూల ఉత్పత్తిలో 28.3శాతం నుంచి 50శాతం వరకు ఉండొచ్చు.
- హైదరాబాద్ రాష్ట్రంలో కౌలు భూములను స్వాధీనం చేసుకోవడానికి వివిధ నిబంధనలు ఉంటే, ఆంధ్ర రాష్ట్రంలో నిర్దిష్టమైన నిబంధనలేవీ లేవు. సొంత వ్యవసాయ నిర్వచనం కట్టుదిట్టంగా లేకపోవడంతో కౌలు పరిమాణాన్ని ప్రణాళిక సంఘ సూచనలకు వ్యతిరేకంగా నిర్ణయించారు.
- 'ఆంధ్రరాష్ట్రంలో కౌలు చట్టాలు కౌలుదార్లకు రాయితీ హక్కులు కల్పించలేద'ని వావిలాల గోపాలకృష్ణయ్య వ్యాఖ్యానించారు.
- ఆంధ్రరాష్ట్రంలో కౌలుదారీ బిల్లును భూస్వాముల రక్షణ బిల్లుగా గుర్తించవచ్చని వి. కుమరయ్య వ్యాఖ్యానించారు.
- 'తెలంగాణ ప్రాంతంలోని రైత్వారీ, జాగీర్దారీ ప్రాంతాల్లో వేలకొద్దీ రక్షిత కౌలు దారులను వెళ్లగొట్టారని, ఇది జాగీర్దారీ ప్రాంతంలో అధికంగా ఉంది' అని ఖుస్రో అభిప్రాయపడ్డారు.

మాదిరి ప్రశ్నలు

1. తెలంగాణలో పోలీసు చర్య తర్వాత ఎవరు పరిపాలన అధికారాలు చేపట్టారు?
ఎ) కారన్ వాలీస్
బి) మేజర్ జనరల్ చౌదరి
సి) కొండా రంగారెడ్డి
డి) కొండా లక్ష్మణ్ బాపూజీ
2. హైదరాబాద్ (తెలంగాణ ప్రాంతం) కౌలువ్యవసాయ భూముల చట్టాన్ని ఎప్పుడు చేశారు?
ఎ) 1949 జూన్ 5 బి) 1949 జూన్ 8
సి) 1950 జూన్ 10 డి) 1951 జూన్ 10
3. హైదరాబాద్ (తెలంగాణ ప్రాంతం) కౌలు వ్యవసాయ భూముల చట్టం - 1950ను ఏ కమిటీ సూచనల ఆధారంగా ఏర్పాటు చేశారు?
ఎ) హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ
బి) హైదరాబాద్ కౌలుదార్ల పరిరక్షణ కమిటీ
సి) హైదరాబాద్ భూగరిష్ట పరిమితి కమిటీ
డి) పైవేవీ కావు
4. హైదరాబాద్ జాగీర్ల రద్దు రెగ్యులేషన్‌ను ఎప్పుడు ప్రకటించారు?
ఎ)1947 ఆగస్టు 15 బి)1948 ఆగస్టు 15
సి)1949 ఆగస్టు 15 డి)1950 ఆగస్టు 15
5. హైదరాబాద్ జాగీర్ రద్దు నిబంధన చట్టాన్ని రూపొందించినది?
ఎ) 1949 సెప్టెంబర్ 14
బి) 1949 సెప్టెంబర్ 30
సి) 1950 సెప్టెంబర్ 30
డి) 1955 సెప్టెంబర్ 30
6. మద్రాస్ ఎస్టేట్ బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొంది, చట్టంగా ఎప్పుడు రూపొందింది?
ఎ) 1949 బి) 1950
సి) 1951 డి) 1952
7. ఇనాంల రద్దు చట్టాన్ని అన్ని రకాలైన ఇనాం భూములకు వర్తింపజేస్తున్నట్లు ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 1966 బి) 1965
సి) 1967 డి) 1957
8. ఆంధ్ర ప్రాంత కౌలుదార్ల, రైతురక్షణ చట్టాన్ని మద్రాస్ ప్రభుత్వం ఏ సంవత్సరంలో జారీ చేసింది?
ఎ) 1949 బి) 1950
సి) 1952 డి) 1953
9. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూసంస్కరణల కోసం ఏర్పాటైన కమిటీకి అధ్యక్షుడు ఎవరు?
ఎ) ప్రకాశం పంతులు
బి) లక్కరాజు సుబ్బారావు
సి) నీలం సంజీవరెడ్డి
డి) దామోదరం సంజీవయ్య
10. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) కౌలు చట్టం తీసుకొచ్చిన సంవత్సరం?
ఎ) 1953 బి) 1954
సి) 1955 డి) 1956
11. హైదరాబాద్ కౌలు వ్యవసాయ భూముల చట్టం ప్రకారం మెట్ట భూములకు సంబంధించి కౌలు పరిమాణం భూమి రెవెన్యూ కంటే ఎన్ని రెట్లు ఉండొచ్చు?
ఎ) 2 రెట్లు బి) 3 రెట్లు
సి) 3.5 రెట్లు డి) 4 నుంచి 5 రెట్లు
12. ఎవరి అభిప్రాయంలో తెలంగాణ ప్రాంతంలోని రైత్వారీ ప్రాంతంతో పోల్చినపుడు జాగీర్దారీ ప్రాంతంలో అధికంగా రక్షిత కౌలుదార్లను వెళ్లగొట్టారు?
ఎ) ఖుస్రో బి) గున్నార్ మిర్డల్
సి) ఆర్థర్ కాటన్
డి) థామస్ మన్రో
13. ఆంధ్ర రాష్ట్రంలో కౌలు చట్టాలు కౌలుదారులకు రాయితీ హక్కులు కల్పించలేదని ఎవరు వ్యాఖ్యానించారు?
ఎ) గున్నార్ మిర్డల్
బి) వావిలాల గోపాలకృష్ణయ్య
సి) బెజవాడ గోపాలరెడ్డి
డి) వి. కుమరయ్య
14. ఆంధ్ర రాష్ట్రంలో కౌలుదారీ బిల్లును భూస్వాముల రక్షణ బిల్లుగా గుర్తించవచ్చని వ్యాఖ్యానించినది?
ఎ) వి. కుమరయ్య
బి) దామోదరం సంజీవయ్య
సి) ఆనం సుబ్బారెడ్డి
డి) ప్రకాశం పంతులు
15. అఖిల భారత కిసాన్ సభను 1936లో ఏ కాంగ్రెస్ మహాసభలో ఏర్పాటు చేశారు?
ఎ) కాన్పూర్ బి) లక్నో
సి) మద్రాస్ డి) హైదరాబాద్
16. 1920లో ఎవరికి వ్యతిరేకంగా ముస్లిం రైతులు పోరాటం చేశారు?
ఎ) చల్లపల్లి జమీందారు
బి) పిఠాపురం జమీందారు
సి) విసునూరు దేశ్‌ముఖ్
డి) గద్వాల దివాని
17. జాగీర్దార్లకు, దేశ్‌ముఖ్‌లకు, నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించాలని 1945లో వామపక్షవాదులు ఏ మహాసభలో తీర్మానించారు?
ఎ) నల్గొండ బి) ఖమ్మం
సి) వరంగల్ డి) ఆదిలాబాద్

సమాధానాలు

1) బి; 2) సి; 3) ఎ; 4) సి; 5) ఎ; 6) బి; 7) సి; 8) ఎ; 9) బి; 10) డి; 11) డి; 12) ఎ; 13) బి; 14) ఎ; 15) బి; 16) సి; 17) బి.

Teenagers without guidance can be easily..

BANK EXAMS
GENERAL ENGLISH

Directions (Q. 1 - 5): Which of the phrases (1), (2), (3), (4) and (5) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct?

1. The footprints might be done by burglars.
1) Doing 2) made 3) worked 4) put 5) post
2. This problem can be solved by control pollution.
1) controlled 2) controlling 3) continuous 4) continuing 5) controls
3. Manohar woke up late. Consequent he missed the train.
1) Subsequent 2) Concurrent 3) In addition 4) Consequently 5) In spite of
4. They thanked to the family for helping them.
1) thanks 2) thank 3) thank you 4) thanked 5) thanking
5. Teenagers without guidance can be easily influence.
1) influences 2) were influenced 3) was influence 4) influenced 5) influencing

Directions (Q. 6-10): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

6. In all (1)/ that excitement. (2)/ I had forgotten (3)/ to take my present for him. (4)/ No error (5)
7. The magic show last night (1)/ was a great success. (2)/ The news was published on the newspaper this morning. (3)/ It was well-written. (4)/ No error (5)
8. The teacher let us paint with our pencils. (1)/ But she did not allow us (2)/ to do exercises in the same way. (3)/ Instead, she wanted us to write with ink. (4)/ No error (5)
9. Last week, an unemployed man killed self (1)/ by jumping down from the roof of a flat. (2)/ He was stupid. (3)/ He must face up to realities. (4)/ No error (5)
10. Feeling bored after a day's work, (1)/ I and my friend decided (2)/ to go for a film (3)/ show at the INOX that night. (4) / No error (5)

Directions (Q. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The court _____ all the three accused setting _____ the earlier order sentencing them to four years in prison.
1) convicted, ahead 2) acquitted, aside 3) charged, above 4) demanded, forth 5) ruled, forward
12. Chandrayaan II the _____ project would be another _____ in the history of the country's space ventures.
1) ambivalent, historical 2) ambiguous, milestone 3) ambitious, landmark 4) ambition, rarity 5) ambidextrous, feather
13. The bank _____ agricultural growth to be lower due to _____ an uneven rains.
1) experience, lower 2) predicts, heavy 3) expects, deficit 4) foretell, scarce 5) outlooks, surplus
14. Foreign _____ look at India as one among _____ markets.
1) business, many 2) employees, growing 3) employers, subsidiary 4) tourists, sample 5) investors, emerging
15. Excavations had ____ the _____ significance of the cannons.
1) exposed, mastery 2) rejoiced, importance 3) told, prominent 4) reformed, pointed 5) revealed, historical

Directions (Q. 16-20): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A. CO and H_2 are the most common molecules in interstellar gas clouds.
B. Stars from inside relatively dense concentrations of interstellar gas and dust known as molecular clouds.
C. When the density reaches a certain point, stars form.
D. The deep cold also causes the gas to clump to high densities.
E. At these temperatures, gases become molecular meaning that atoms bind together.
F. These regions are extremely cold temperature about 10 to 20K, just above absolute zero.

16. What is the LAST sentence after rearrangement?
1) C 2) B 3) D 4) E 5) F
17. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) E 4) F 5) C
18. What is the FIRST sentence after rearrangement?
1) A 2) C 3) B 4) E 5) D
19. What is the FIFTH sentence after rearrangement?
1) B 2) C 3) D 4) E 5) F
20. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

Directions (Q. 21-25): Read the following passage carefully and answer the questions given below it.

For many people the first primitive testimonies of magnetite started from Peter Peregrinus in 1269 and it might be true but let me know about the person who has first found that stone that we now call a magnet, the story goes round a shepherd named Magnet and he first of all discovered the magnet when an iron tip of his crook was pulled towards the stone which we now call as a magnet. The magnetic field around our planet earth was measured to be 4.0 Gauss about 4,000 years and it is same even today so it can be said that it is one of the first natural force which man had discovered years ago. Cleopatra who is still remembered as the beautiful women of the world has been reported to wear a magnet on her forehead to avoid the signs of aging. And at that time the magnet was called as Lodestone. Scientists believe that birds are the only creatures that can see the magnetic field of earth and this force helps them in finding their home in the long distance flights. Usually the magnets are made up of iron or steel but we can also make very powerful magnets through special alloys of nickel, copper, cobalt and aluminum. Hammering a magnet results in demagnetization because the molecules inside the magnet gets scattered and thus lose their North and South Pole's alignment. The same phenomenon occurs when a magnet is heated on a flame. The modern medical science has also observed magnets to be quite affective in curing different diseases and thus for the treatment of many major diseases like cancer the affect of magnetism are utilized. Some veterinarians use magnets to retrieve a wire or any other metal body from the stomach of an animal. The earth magnet is also like a long bar of magnet that is located at the center of earth. The study of ocean floor core samples was carried out by some scientists and it was found that the giant vertebrates of our earth like dinosaurs died due to the decline of earth's magnetic field. So these were some interesting facts about magnets that have been found by many scientists after series of researches. The more the researches were carried on magnets and magnetic field the more fields of life started getting benefits from the magnets, till now all the industries including medical to latest technologies are getting benefits from magnets.

21. In ancient times magnet was also called as:
1) a healing stone 2) a powerful stone 3) a miracle stone 4) a lodestone 5) mystery stone
22. Demagnetization occurs through
1) hammering and heating 2) lose of south pole 3) loss of north pole 4) repulsion between the molecules 5) attraction between the molecules
23. Veterinarian is
1) using his powers to remove wire 2) cleans animals 3) who treats animals 4) recognize diseases 5) cures cancer
24. The extinction of dinosaurs happened because
1) man used his intelligence 2) survival of the fittest 3) struggle for existence 4) decline of earth's magnetic field 5) series of researches were carried
25. The natural force which man had discovered years ago
1) was powerful in curing many diseases 2) was not realized for a longer period of time 3) still research is needed in this area 4) enhanced its value over the years 5) remains the same even after so many years

ANSWERS

1) 2	2) 2	3) 4	4) 4	5) 4
6) 4	7) 3	8) 4	9) 1	10) 2
11) 2	12) 3	13) 3	14) 5	15) 5
16) 1	17) 3	18) 3	19) 3	20) 5
21) 4	22) 1	23) 3	24) 4	25) 5

నాలుగో బౌద్ధ సంగీతిని నిర్వహించిన రాజు ?

మౌర్యుల అనంతర యుగం -2

మౌర్యుల అనంతరం క్రీ.పూ 200 – క్రీ.శ 300 మధ్య కాలంలో భారతదేశంలో అనేక విదేశీ రాజ్యాలు ఏర్పడ్డాయి. మధ్యాసియా, ఇరాన్ నుంచి వచ్చిన విదేశీ తెగలు స్థానిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేశాయి. వారిలో ముఖ్యమైన వారు ఇండో గ్రీకులు, శకులు లేదా స్కైథియన్లు, పార్థియన్లు, యూచీలు.

ఇండో గ్రీకులు

వీరు మౌర్యానంతర యుగంలో భారతదేశంపై దండెత్తిన తొలి విదేశీయులు. వీరినే యవనులని, బాక్ట్రియా గ్రీకులని పిలుస్తారు. భారత్‌లో శకాల కేంద్రంగా యూథిడిమస్, తక్షశిల కేంద్రంగా యూక్రటైడ్స్ అనే రెండు రాజ్యాలు ఏర్పడ్డాయి.

డియోడోటస్: ఇతడు మొదట సెల్యూసిడ్ సామ్రాజ్యంలో బాక్ట్రియాకు గవర్నర్‌గా ఉండేవాడు. సెల్యూసిడ్ రాజు రెండో ఆంటియోకస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి స్వతంత్ర ఇండో గ్రీకు రాజ్యాన్ని స్థాపించాడు.

యూథిడిమస్ వంశం

యూథిడిమస్: ఇతడు డియోడోటస్‌ను వధించి యూథిడిమస్ వంశ పాలనను ప్రారంభించాడు. ఇండో గ్రీకు సామ్రాజ్యానికి తొలి స్వతంత్ర రాజుగా ఇతణ్ని పరిగణిస్తారు.

డెమిట్రియస్-1: భారతదేశ భూభాగాలను జయించి ఇండోగ్రీకు సామ్రాజ్యంలో భాగంగా చేసినవాడు డెమిట్రియస్. తన సేనాపతి మినాండర్‌తో కలిసి తక్షశిలను జయించాడు. శకాలను నూతన రాజధానిగా చేసుకోవడమే కాక దాని పేరును యూథిడేమియాగా మార్చాడు.

మినాండర్: ఇతడు రెండో డెమిట్రియస్ తర్వాత శకాల రాజ్యాన్ని పరిపాలించాడు. భారతదేశాన్ని పాలించిన ఇండోగ్రీకు రాజులందరికంటే ఇతడు గొప్పవాడు. బౌద్ధ మతస్థుడు. 'మిళింద పన్హ' అనే గ్రంథంలో ఇతనికి, బౌద్ధ తత్త్వవేత్త నాగసేనునికి మధ్య జరిగిన సంభాషణల గురించి వివరంగా ఉంది.

యూక్రటైడ్స్ వంశం

యూక్రటైడ్స్: డెమిట్రియస్ భారతదేశ దండయాత్రలో ఉండగా, యూక్రటైడ్స్ బాక్ట్రియాను ఆక్రమించి తక్షశిల కేంద్రంగా తన పేరుతో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. తన కుమారుడు హీలియోకిల్స్ చేతిలో హత్యకు గురయ్యాడు.

ఆంటియాల్ సిదాస్: ఇతడు హెలియోడోరస్ అనే తన రాయబారిని మగధరాజు భాగభద్రుని వద్దకు పంపాడు. ఈ హీలియోడోరస్ వేయించినదే బేస్‌నగర్ స్తంభ శాసనం.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

హర్మయూస్: యూక్రటైడ్స్ వంశంలో చివరి రాజు. ఇతని తర్వాత వీరి సామ్రాజ్యాన్ని పహ్లవులు(పార్థియన్లు), శకులు ఆక్రమించారు.

శకులు

మధ్యాసియా నుంచి వచ్చి భారతదేశంపై దండెత్తిన మరో విదేశీ తెగ. వీరినే స్కైథియన్లు, క్షాత్రపులు అంటారు. భారతదేశంలో నాలుగు శకరాజ్యాలు ఏర్పడగా, ఆఫ్ఘానిస్తాన్‌లో ఒక రాజ్యం ఏర్పడింది. భారతదేశంలోని నాలుగు శకరాజ్యాల్లో అతి ముఖ్యమైనవి క్షహరాట, కార్ధమక.

తక్షశిల శకులు

మోగా (మౌయెస్): భారతదేశంలో శకుల అధికారాన్ని స్థాపించిన తొలిరాజు ఇతడు. తక్షశిల కేంద్రంగా క్రీ.పూ. 80 నుంచి 20 వరకు పాలించాడు. ఇతడు రాగి, వెండి నాణేలను జారీ చేశాడు. వాటిపై గ్రీకు దేవతలతోపాటు శివుడు, బుద్ధుడి బొమ్మలను ముద్రించాడు. మోగా తర్వాత ఏజెస్, ఎజిలిసెస్, ఏజెస్-2 అనే రాజులు పాలించారు.

క్షహరాట శకులు

వీరు మహారాష్ట్ర, గుజరాత్ మొదలైన ప్రాంతాలను పాలించిన పశ్చిమ క్షాత్రపులు. మొదట కుషాణులకు సామంతులుగా పాలించేవారు.

భూమకుడు: ఇతడు క్షహరాట వంశ స్థాపకుడు. మిన్నాగర (మాందసార్) వీరి రాజధాని. ఖరోష్టి, బ్రాహ్మీ లిపులను నాణేలపై ఉపయోగించాడు.

నహపాణుడు: ఈ వంశంలో అందరి కంటే గొప్పవాడు. అనేక రాగి, వెండి నాణేలు జారీ చేశాడు. ఇతడి అల్లుడు, సేనాధిపతి ఉషవదత్తుడు జారీ చేసిన శాసనాలు నహపాణుని విజయాలను, సామ్రాజ్య విస్తీర్ణం గురించి తెలుపుతున్నాయి. ఇతడు క్రీ.శ. 124లో శాతవాహన రాజు గౌతమీ పుత్ర శాతకర్ణి చేతిలో మరణించాడు. గౌతమీపుత్ర శాతకర్ణి పేరుతో పునర్ముద్రించిన నహపాణుని నాణేలు జోగల్‌తంబి అనే ప్రాంతంలో భారీ సంఖ్యలో లభించాయి.

కార్ధమక శకులు

వీరు ఉజ్జయినీ కేంద్రంగా పశ్చిమ భారతదేశాన్ని పాలించారు.

చష్టానుడు: ఇతడు కార్ధమక శకుల వంశంలో మొదటి రాజు. టాలమీ రాసిన 'జాగ్రఫీ' అనే గ్రంథంలో ఇతన్ని టియస్తనీస్ అని పేర్కొన్నారు.

రుద్రదమనుడు: భారతదేశంలోని శకులందరిలోకి అత్యంత గొప్పవాడు. ఇతడు జునాఘడ్ (గిర్నార్ శాసనం) వద్ద సంస్కృత శాసనాన్ని వేయించాడు. శాతకర్ణి అనే రాజును రెండుసార్లు ఓడించినట్లు ఇందులో ప్రస్తావించాడు. చంద్రగుప్త మౌర్యుడి కాలంలో నిర్మించిన సుదర్శన తటాకాన్ని మరమ్మతు చేయించాడు. తన కుమార్తె రుద్రదమనికకు వాశిష్ఠీపుత్ర శివశ్రీ శాతకర్ణితో వివాహం చేశాడు.

3వ రుద్ర సింహుడు: రుద్రదమనుడి అనంతరం అనేకమంది బలహీన రాజులు పాలించారు. మూడో రుద్ర సింహుడు ఈ వంశంలో చివరివాడు. ఇతడు గుప్తరాజు రెండో చంద్రగుప్తుడి చేతిలో మరణించడంతో భారతదేశంలో ఈ వంశ పాలన ముగిసింది.

పార్థియన్లు

వీరినే పహ్లవులు అని కూడా అంటారు. వీరు ఇరాన్ ప్రాంతానికి చెందినవారు.

గోండోఫెర్నెస్: భారతదేశాన్ని పాలించిన ఇతర పార్థియన్ రాజుల ఆధారాలు అంతగా లభించలేదు. 'తఖ్త్-ఇ-బాహి' అనే శాసనం గోండోఫెర్నెస్ విజయాలను తెలుపుతోంది. ఇతడు అఫ్ఘానిస్తాన్‌ను పాలించిన చివరి శకరాజు హెర్మాయూస్‌ను ఓడించి, రాజ్యాన్ని స్వాధీనం చేసుకున్నాడు. సెయింట్ థామస్ అనే క్రైస్తవ సన్యాసి... గోండోఫెర్నెస్‌ను క్రైస్తవంలోకి మార్చాడని 'యాక్ట్స్ ఆఫ్ జూడాస్ థామస్, ది అపోజిల్' అనే సిరియన్ గ్రంథం పేర్కొంటోంది.

కుషాణులు

మధ్యాసియాలోని యూచీ అనే తెగలోని 5 శాఖల్లో ఒక దానికి చెందిన వారు కుషాణులు. వీరినే తొచేరియన్లు అని కూడా పిలుస్తారు. చైనాపై దాడి ద్వారా జీవనాన్ని గడిపే ఈ తెగలు చైనా మహాకుడ్య నిర్మాణం వల్ల ఆ అవకాశం కోల్పోయారు. దీంతో భారతదేశంపై దాడి చేశారు. ఇక్కడ పాలకులుగా ఉన్న పార్థియన్లు, శకుల స్థానాలను కుషాణులు ఆక్రమించారు. ఫలితంగా భారతదేశంలో ఖొరసాన్ నుంచి వారణాసి వరకు వారి సామ్రాజ్యం విస్తరించింది. వీరి మొదటి రాజధాని పురుషపురం. రెండో రాజధాని మధుర.

కాడ్ ఫైసెస్-1: ఇతడినే కుజుల కాడ్‌ఫైసెస్ అంటారు. భారతదేశంలో కుషాణ సామ్రాజ్యాన్ని స్థాపించిన వాడు ఇతడే. చివరి గ్రీకురాజు హెర్మాయూస్‌కు సామంతుడిగా ఉండి తర్వాత పార్థియన్లను అంతం చేసి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. ఇతడు కేవలం రాగి నాణేలను మాత్రమే ముద్రించాడు. అవి అగస్టస్ చక్రవర్తి నాణేలను పోలి ఉండేవి. ఇతడికి 'మహా రాజాధిరాజా' అనే బిరుదు ఉంది. ఇతడు బౌద్ధ, శైవ మతాలను ఆదరించినట్లు తెలుస్తోంది.

కాడ్‌ఫైసెస్-2 (వీమా కాడ్‌ఫైసెస్): కుషాణ సామ్రాజ్యం భారతదేశం లోపలి ప్రాంతాల వరకు విస్తరించడానికి ఇతడు ప్రధాన కారకుడు. శైవమతాన్ని ఆదరించాడు. బంగారు నాణేలను ముద్రించాడు. శైవాభిమానాన్ని నాణేల ద్వారా ప్రకటించాడు.

కనిష్కుడు: భారతదేశాన్ని పాలించిన కుషాణ రాజుల్లో అందరికంటే గొప్పవాడు కనిష్కుడు. ఇతడు క్రీ.శ. 78లో 'శక' అనే పేరుతో భారతదేశంలో ఒక నూతన శకాన్ని ప్రారంభించాడు. ఇతడిని అశోకుడి తర్వాత అతిపెద్ద సామ్రాజ్య నిర్మాతగా భావిస్తారు. పాటలీపుత్రం మీద దాడి సందర్భంగా ఇతడు అశ్వఘోషుడనే ప్రముఖ బౌద్ధ పండితుడిని తనతో పాటు పురుషపురానికి తీసుకొని వెళ్లాడు. కాశ్మీర్‌లో తన పేరుతో కనిష్కపుర అనే నగరాన్ని నిర్మించాడు. కుందలవనంలో నాలుగో బౌద్ధ సంగీతిని నిర్వహించాడు. ఇతడి ఆస్థానంలో అనేకమంది పండితులకు ఆశ్రయం లభించింది. వారిలో ముఖ్యమైన వారు పార్శ్వ, వసుమిత్ర, అశ్వఘోష, నాగార్జున, చరకుడు, మాతర మొదలైనవారు. రాగి నాణేలు, బంగారు నాణేలు జారీ చేశాడు. బంగారు నాణేలపై ఒక వైపు రాజు, మరో వైపు దేవత గుర్తులుండేవి. కనిష్కుడు దేవపుత్ర, సీజర్ అనే బిరుదులు పొందాడు. గాంధార శైలిలో బోధిసత్త్వుల విగ్రహాలను చెక్కడం ఇతడి కాలంలోనే ప్రారంభమైంది. మధుర శిల్పకళా శైలిని ప్రోత్సహించాడు.

కనిష్కుని తర్వాతి రాజులు

కనిష్కుడి అనంతరం వశిష్కుడు, హువిష్కుడు, రెండో కనిష్కుడు మొదలైన రాజులు పాలించారు. ఇతని తర్వాత కుషాణ సామ్రాజ్యాన్ని ససానియన్లు, నాగులు, భారశివులు ఆక్రమించారు. .

మాదిరి ప్రశ్నలు

1. అలెగ్జాండర్ తర్వాత భారతదేశ లోపలి ప్రాంతాలపై దండయాత్ర చేసిన గ్రీకు రాజు?
ఎ) యూథిడిమస్ బి) యూక్రటైడ్స్
సి) డెమిట్రియస్ డి) మినాండర్

2. మహేశ్వర అనే బిరుదు పొందిన విదేశీ రాజు?
ఎ) కుజుల కాడ్‌ఫైసెస్
బి) ఆంటియాల్ సిదాస్
సి) వీమా కాడ్‌ఫైసెస్
డి) హెలియో డోరస్

3. వీమా కాడ్‌ఫైసెస్ ఆదరించిన శైవమత శాఖ?
ఎ) పాశుపతం బి) కాపాలికం
సి) కాలాముఖం డి) అఘోర శైవం

4. పాంచావొ అనే చైనా సేనాని చేతిలో ఓడిన కుషాణ చక్రవర్తి?
ఎ) కుజుల కాడ్‌ఫైసెస్ బి) కనిష్కుడు
సి) వీమా కాడ్‌ఫైసెస్ డి) హువిష్కుడు

5. కనిష్కుడు ఎవరి సలహా వల్ల కుందల వనంలో నాలుగో బౌద్ధ సంగీతిని నిర్వహించాడు?
ఎ) వసుమిత్రుడు బి) అశ్వఘోషుడు
సి) శీలభద్రుడు డి) పార్శ్వ

6. శివుడు, నంది గుర్తు కలిగిన నాణేలను జారీ చేసిన కుషాణ చక్రవర్తి?
ఎ) హువిష్కుడు బి) వాసుదేవుడు
సి) రెండో కనిష్కుడు డి) వశిష్కుడు

7. కశ్యపమాతంగ ఎవరి పాలనా కాలంలో చైనాలో బౌద్ధాన్ని ప్రవేశపెట్టారు?
ఎ) మౌర్యుల కాలంలో
బి) శుంగుల కాలంలో
సి) శకుల కాలంలో
డి) కుషాణుల కాలంలో

8. మహారాజ మహాత్మా అనే బిరుదున్న శకరాజు?
ఎ) రుద్ర దమనుడు బి) భూమకుడు
సి) మోగా డి) నహపాణుడు

9. అభిషేక లక్ష్మీ అనే భారతీయ దేవతను తన నాణేలపై ముద్రించిన శకరాజు?
ఎ) చష్టానుడు బి) ఏజెస్
సి) నహపాణుడు డి) అజిలిసెస్

10. 'పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ' గ్రంథంలో మంబారాస్ అనే పేరుతో ఎవరిని పేర్కొన్నారు?
ఎ) మిళిందుడు బి) నహపాణుడు
సి) రుద్ర దమనుడు డి) భూమకుడు

11. తన నాణేల మీద గ్రీకు, ఖరోష్టి, బ్రాహ్మీ లిపులను ఉపయోగించిన శకరాజు?
ఎ) చష్టానుడు బి) భూమకుడు
సి) మోగా డి) రుద్రదమనుడు

12. మహాక్షాత్రప అనే బిరుదు పొందిన రాజు?
ఎ) నహపాణుడు బి) రుద్రదమనుడు
సి) ఉషవదత్తుడు
డి) భూమకుడు

13. భారతదేశంలో తొలి సంస్కృత శాసనాన్ని ఎవరి కాలంలో జారీ చేశారు?
ఎ) సముద్రగుప్తుడు బి) కనిష్కుడు
సి) రుద్రదమనుడు
డి) గౌతమీపుత్ర శాతకర్ణి

14. ధర్మతిడ, సచధర్మతిడ అనే బిరుదులు ఉన్న కుషాణ చక్రవర్తి?
ఎ) కనిష్కుడు
బి) హువిష్కుడు
సి) కుజుల కాడ్‌ఫైసెస్
డి) వీమా కాడ్‌ఫైసెస్

15. సెల్యూసిడ్ రాజు 3వ ఆంటియోకస్ చేతిలో ఓడిన భారతీయ రాజు?
ఎ) సుభాగ సేనుడు
బి) బిందుసారుడు
సి) భాగభద్రుడు డి) పుష్య మిత్రుడు

సమాధానాలు

1) సి; 2) సి; 3) ఎ; 4) బి; 5) డి;
6) బి; 7) డి; 8) సి; 9) డి; 10) బి;
11) ఎ; 12) బి; 13) సి; 14) సి; 15) ఎ.

మొక్కలు ఆకుపచ్చని రంగులో ఉండడానికి కారణం?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

బయాలజీ - ప్రాక్టీస్ టెస్ట్

1. రాజుకు రే చీకటి ఉందని డాక్టర్ నిర్ధారించాడు. మరి రాజు కిందివాటిలో దేనికి సంబంధించి ఉంటాడు?
1) ఎక్కువ వెలుతురు, రాత్రుల్లో వస్తువు లను చూడలేడు.
2) రంగు వస్తువులను, పగటిపూట వస్తువులను చూడలేడు.
3) తక్కువ వెలుతురులో, రాత్రిపూట వస్తువులను చూడలేడు.
4) రాత్రిపూట వస్తువులను చూస్తాడు, పగటిపూట వస్తువులను చూడలేడు.

2. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రానికి సంబంధించి సరైంది?
1) లైంగిక చక్రం దోమలో జరుగుతుంది. అలైంగిక చక్రం మానవుడిలో జరుగుతుంది.
2) లైంగిక, అలైంగిక చక్రాలు మానవుడి లో జరుగుతాయి.
3) అలైంగిక చక్రం దోమలో జరుగుతుంది. లైంగిక చక్రం మానవుడిలో జరుగు తుంది.
4) లైంగిక, అలైంగిక చక్రాలు అవకాశాన్ని బట్టి వేటిలోనైనా జరగవచ్చు.

3. అండకోశానికి సంబంధించిన కణాలే ఒక దానితో ఒకటి సంయోగం చెంది ఏర్పడే కణం?
1) సంయుక్త బీజం
2) ద్వితీయ కేంద్రకం
3) అంకురచ్ఛదం
4) ప్రతిపాద కణం

4. మొక్క ఆహార కర్మాగారంగా దేన్ని పేర్కొంటారు?
1) విత్తనం 2) అండకోశం
3) వేరు 4) పత్రం

5. ప్రొజెస్టిరాన్ హార్మోన్ పని?
1) గ్లైకోజన్‌ను గ్లూకోజ్‌గా మార్చడం.
2) గాయిటర్ రాకుండా కాపాడడం.
3) గర్భాశయ పెరుగుదల, జరాయువు ఏర్పడడం.
4) నపుంసకత్వం రాకుండా ఉండడం.

6. సహజ శత్రువులైన కీటకాలను ప్రవేశపెట్టి కలుపు మొక్కలను నాశనం చేసే పద్ధతి?
1) బ్రాడ్‌కాస్టింగ్ పద్ధతి
2) జీవక్రియా విధాన పద్ధతి
3) భౌతిక పద్ధతి
4) రసాయన పద్ధతి

7. స్పర్శ గ్రాహకాలు ఏ భాగాలపై ఎక్కువగా ఉంటాయి?
1) వేళ్ల కొనలపై
2) నొసటి ప్రాంతంలో
3) పెదవులపై 4) 1, 3

8. కిందివాటిలో ఏ రుచికి చెందిన గ్రాహకాలు నాలుక వెనుక భాగంలో ఉంటాయి?
1) తీపి 2) ఉప్పు
3) పులుపు 4) చేదు

9. పాములు వాటి శాస్త్రీయ నామాలకు సంబంధించి సరైన జత?
ఎ) తాచుపాము – రస్సెల్స్ వైపర్
బి) కట్లపాము – ఓఫియోఫెగస్ హెన్న
సి) ఎకిస్ కారినేటా– సాస్కేల్ వైపర్
డి) రక్తపింజర– బంగారస్ ఫాసియేటస్
1) ఎ, సి 2) సి, డి
3) బి, డి 4) ఎ, డి

10. చిన్న పిల్లల్లో అతి సామాన్యంగా కలిగే చర్మ వ్యాధి గజ్జిని కలిగించే క్రిమి ఏ వర్గానికి చెందింది?
1) ప్లాటి హెల్మింథిస్ 2) ప్రోటోజోవా
3) ఆర్థ్రోపొడా
4) నిమాటిహెల్మింథిస్

11. కిందివాటిలో వేటిని బయోఎరువులుగా ఉపయోగిస్తారు?
1) ఆకుపచ్చ శైవలాలు
2) నీలి ఆకుపచ్చ శైవలాలు
3) గోధుమ వర్ణపు శైవలాలు
4) పైవన్నీ

12. 'రూబియోలా' అనే మరో పేరు కలిగిన వ్యాధి?
1) ఆటలమ్మ
2) తట్టు (పొంగు)
3) పోలియో (శిశు పక్షవాతం)
4) గవద బిళ్లలు

13. అలిసిపోవడం, శ్లేష్మంతో కూడిన దగ్గు, బరువు తగ్గడం వంటి లక్షణాలను గుర్తించిన డాక్టర్ ఆ వ్యాధిగ్రస్తుడికి ఏ వ్యాధి ఉంది అని నిర్ధారిస్తాడు?
1) కుష్ఠు 2) క్షయ
3) మలేరియా 4) కోరింత దగ్గు

14. కిందివాటిలో ఏ రెండు ప్రవచనాలు సరైనవి?
ఎ)చింతకాయ, మామిడి, నిమ్మ మొదలైన వాటిని పొగబెట్టడం ద్వారా నిల్వ చేస్తారు.
బి) బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందడానికి తగిన ఉష్ణోగ్రత 20°C- 40°C
సి) ఈస్ట్‌లు ఆమ్ల ద్రావణంలో వృద్ధి చెందుతాయి.
డి) ఎఫ్లోటాక్సిన్ కాలేయాన్ని పాడు చేస్తుంది.
1) ఎ, బి 2) సి, డి
3) బి, డి 4) ఎ, సి

15. మంచి కలపను ఇచ్చే ఇండియన్ రోజ్‌వుడ్ శాస్త్రీయ నామం?
1) టిక్టోనియా గ్రాండిస్
2) షొరియా రొబస్టా
3) డాల్ బర్జియాలాటి పోలియా
4) అజార్డికా ఇండికా

16. కేన్సర్‌కు సంబంధించి కిందివాటిలో ఏది సరైన జత?
1) మాలిగ్నెంట్ – ఊపిరితిత్తులు ప్రమాదకరం కావు.
2) కార్సినోమా– ఉపకళా కణాలకు వచ్చే కాన్సర్
3) అపాయం చేయని వ్రణాలు – కార్సినోమా
4) ఇతర భాగాలకు సోకే గడ్డలు– బిలైన్ గడ్డలు.

17. గోళ్లు, రోమాలు, కొమ్ములు వంటి జంతు నిర్మాణాలు ఏ కణజాలం నుంచి తయారవుతాయి?
1) సంయోజక కణజాలం
2) కండర కణజాలం
3) అస్థి కణజాలం
4) ఉపకళా కణజాలం

18. ప్రౌఢ మానవుడిలో ఉండే కుంతకాల సంఖ్య?
1) 4 2) 8
3) 10 4) 12

19. మానవుడి జీర్ణ క్రియలో సెల్యులోజ్ తంతువుల ఉపయోగం కానిది?
1) ఆహారానికి బరువును చేకూర్చడం.
2) పేగులో ఆహారం సులువుగా జారేట్లు చేయడం.
3) ప్రొటీన్‌ల జీర్ణ క్రియలో ఉపయోగపడడం.
4) జీర్ణమైన పోషకాలను సమర్థవంతంగా పీల్చుకునేటట్లు చేయడం.

20. ఇతర జంతువులతో పోల్చినప్పుడు నెమరువేసే జంతువుల్లో గ్లూకోజ్ మట్టం ఏ విధంగా ఉంటుంది?
1) అతి ఎక్కువగా 2) సమానంగా
3) అతి తక్కువగా 4) కొలవలేం

21. ఈ కిందివాటిలో ఏది ఆంత్ర రసంలో మాత్రమే ఉంటుంది?
1) ఎమిలాప్సిన్ 2) ట్రిప్సిన్
3) ఎంటిరోకైనేస్ 4) కీమోట్రిప్సిన్

22. కిందివాటిలో ఏ జీవి నీలం రంగు రక్తాన్ని కలిగి ఉంటుంది?
1) వానపాము 2) కప్ప
3) నత్త 4) బొద్దింక

23. కిందివాటిలో కీటకాహారి మొక్క కానిది?
1) డ్రాసిరా 2) నెపంథిస్
3) డైమోనియా 4) కస్కుటా

24. పత్ర రంధ్రాలు తెరుచుకోవడం, మూసు కోవడం కిందివాటిలో ఏ చర్యపై ఆధారపడి ఉంటాయి?
1) విసరణ 2) బాష్పోత్సేకం
3) కిరణజన్యసంయోగక్రియ
4) వేరు పీడనం

25. కిందివాటిలో ఏ జీవి ద్రవ రూపంలో ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకుంటుంది?
1) నత్త 2) వానపాము
3) ఈగ 4) చేప

26. సాధారణంగా శాఖాహార జంతువుల్లో ఏ దంతాలు లోపిస్తాయి?
1) కుంతకాలు 2) రదనికలు
3) చర్వణకాలు 4) అగ్రచర్వణకాలు

27. కిందివాటిలో ఏ జీవి విసర్జక పదార్థంగా యూరికామ్లాన్ని విసర్జిస్తుంది?
1) కప్ప 2) చేప
3) వానపాము 4) బొద్దింక

28. పట్టుపురుగులు – గొంగళి పురుగులు కిందివాటిలో ఏ రకం భక్షక విధానానికి ఉదాహరణ?
1) ఏకరక భక్షణ 2) బహుళరక భక్షణ
3) జాంతవ భక్షణ 4) సర్వ భక్షణ

29. అతినీలలోహిత కిరణాలను శోషణం చేసుకునే వాయువు?
1) ఆక్సిజన్ 2) ఆర్గాన్
3) నత్రజని 4) ఓజోన్

30. సముద్రంలో ఎంత లోతు వరకు కిరణజన్య సంయోగక్రియ జరపడానికి అవసరమ య్యే కాంతి ఉంటుంది?
1) 500 మీటర్లు 2) 2000 మీటర్లు
3) 1000 మీటర్లు 4) 200 మీటర్లు

31. ఎడారి మొక్కల ఆకు ఉపరితలం ద్వారా నీరు ఆవిరి రూపంలో ఎందుకు బయటకు పోదు?
1) పత్రరంధ్రాలు ఉపరితలంపై ఉండవు.
2) ఈ మొక్కలన్నింటిలో పత్రాలే ఉండవు
3) ఆకులపై మైనపుపూత ఉండడం వల్ల
4) పత్రరంధ్రాలు పెద్దవిగా ఉండడం వల్ల

32. శీతాకాలంలో వలస వెళ్లే పక్షులకు ఉదాహరణ?
1) ఆస్ట్రిచ్
2) సైబీరియా కొంగ
3) ఆఫ్రికన్ చిలుకలు 4) పెంగ్విన్‌లు

33. చేప కాలేయ నూనెలో ఉండే విటమిన్‌లు?
1) A, D 2) B, C
3) E, K 4) C, D

34. ఒక రైతు బ్రీడర్ విత్తనాలను ఎంచుకున్నాడు. వాటికి కిందివాటిలో ఏ లేబుల్ ఉంటుంది?
1) నీలం రంగు 2) తెలుపు రంగు
3) బంగారు పసుపు
4) ఆకుపచ్చ (ముదురు)

35. కోళ్ల పెంపకంలో డీబీకింగ్ అంటే?
1) కోళ్లు గుడ్లను పెట్టకుండా చేయడం.
2) కోళ్ల కాలిగోళ్లను తీసివేయడం.
3)కోళ్లలో వ్యాధులు రాకుండా వ్యాక్సినేషన్ చేయించడం.
4) కోళ్ల ముక్కుల చివరలను కత్తిరించడం

36. రక్తంలో ప్రతిరక్షకాలు ఉండే స్థానం?
1) ఎర్రరక్త కణాలు 2) ఇస్నోఫిల్స్
3) ప్లాస్మా 4) బేసోఫిల్స్

37. నిష్కాంతి చర్యలో క్షయకరణం చెందే వాయువు?
1) O_2 2) CO_2
3) H_2 4) N

38. మొక్కలు ఆకుపచ్చని రంగులో ఉండడానికి కారణం?
1) ఆకుపచ్చని కాంతిని వక్రీభవించడం.
2)ఆకుపచ్చని కాంతిని పరావర్తనం చేయడం.
3) ఆకుపచ్చని కాంతిని శోషించడం.
4) అన్ని రంగుల కాంతిని పరావర్తనజ చేయడం.

39. కంఠ బిలంపై మూతలా పని చేసే నిర్మాణం?
1) నాలుక 2) పటలిక
3) కొండ నాలుక 4) ఉపరికుల

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4
5) 3	6) 2	7) 4	8) 4
9) 2	10) 3	11) 2	12) 2
13) 2	14) 3	15) 3	16) 2
17) 4	18) 2	19) 3	20) 3
21) 3	22) 3	23) 4	24) 2
25) 3	26) 2	27) 4	28) 1
29) 4	30) 4	31) 3	32) 2
33) 1	34) 3	35) 4	36) 3
37) 2	38) 2	39) 3..	

విద్య, ఉద్యోగ సమాచారం

సీసీఎంబీ హైదరాబాద్‌లో వివిధ ఉద్యోగాలు

హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయాలజీ(సీసీఎంబీ).. ఒప్పంద ప్రాతిపదికన వివిధ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 05.
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్1(నాన్ మెడికల్)-01, ప్రాజెక్ట్ అసోసియేట్1-04.
- **అర్హత:** పోస్టును అనుసరించి బయెటెక్నాలజీలో పీజీ, లైఫ్ సైన్సెస్, వైల్డ్ లైఫ్ సైన్స్, అగ్రికల్చర్ లేదా బయోటెక్నాలజీలో మాస్టర్ డిగ్రీ(55% మార్కులు)తో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లు ఉండాలి.
- **వేతనం:** నెలకు ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్-1(నాన్ మెడికల్)కు రూ.56,000+హెచ్ఆర్ఏ, ప్రాజెక్ట్ అసోసియేట్-1కు రూ.31,000 నుంచి రూ.37,000.
- **ఎంపిక విధానం:** పర్సన/ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 23.02.2026.
- **వెబ్‌సైట్:** www.ccmb.res.in

ముంబై పోర్టులో హిందీ ట్రాన్స్‌లేటర్ పోస్టులు

ముంబై పోర్టు అథారిటీ రెగ్యులర్ ప్రాతిపదికన హిందీ ట్రాన్స్‌లేటర్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 04.
- **అర్హత:** సంబంధిత విభాగంలో డిగ్రీ(హిందీ, ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి) ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ట్రాన్స్‌లేషన్ అనుభవం ఉండాలి.
- **వయసు:** 30 ఏళ్లు మించకూడదు.
- **వేతనం:** నెలకు రూ.41,800 నుంచి రూ.1,17,600.
- **ఎంపిక విధానం:** రాతపరీక్ష ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరితేది:** 18.03.2026.
- **వెబ్‌సైట్:** mumbaiport.gov.in

హైదరాబాద్ ఇనాం భూముల రద్దు చట్టం ఎప్పుడు తెచ్చారు?

స్వాతంత్ర్యానికి పూర్వం తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల మధ్య భౌగోళిక, పరిపాలనా వైరుధ్యాలు ఉన్నప్పటికీ రెండు ప్రాంతాల్లోనూ జమీందారీ, జాగీర్దారీ వ్యవస్థలు ఉన్నాయి. వాణిజ్య పంటల సాగు, నీటి పారుదల సౌకర్యాలు అధికంగా ఉండటం, నూతన ఉత్పాదక వస్తువులను వినియోగించడం, రవాణా, విద్య సౌకర్యాలు ఆంధ్ర ప్రాంతంలో అధికంగా కనిపించాయి. అక్కడ పెట్టుబడిదారీ విధాన దోపిడీ ఉంటే, తెలంగాణలో ఫ్యూడల్ విధాన దోపిడీ ఉండేది. ఈ విధంగా రెండు ప్రాంతాల్లోనూ రైతాంగం దోపిడీకి గురైంది.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఎకానమీ

భూ సంస్కరణలు- చరిత్రాత్మక పరిశీలన

వ్యవస్థాపూర్వక అవరోధాల కారణంగా తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధి సన్నగిల్లింది. అనుస్థాపిత భూస్వామ్య వ్యవస్థ రెండు ప్రాంతాల్లోనూ బలపడింది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రజల ఆర్థిక జీవనంలో మార్పులు తీసుకురావడానికి భూస్వామ్య వ్యవస్థలో, కౌలు విధానంలో మార్పులు అవసరమయ్యాయి. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కొన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో తిరుగుబాట్లు జరిగాయి. ఈ క్రమంలో భూసంస్కరణల చట్టాల ఆవశ్యకత ఏర్పడింది.

తెలంగాణ ప్రాంతంలో జాగీర్దారీ, ఇనాంల రద్దు

తెలంగాణలో కౌలుదార్లలో ఉన్న అశాంతిని తొలగించడానికి మేజర్ జనరల్ చౌదరి పరిపాలన అధికారాలు చేపట్టిన తర్వాత 'హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ' ఏర్పాటు చేశారు. వ్యవసాయరంగ స్థితి గతులను పరిశీలించిన కమిటీ భూసంస్కరణల చట్టాలను రూపొందించడానికి అవసరమైన సూచనలను 1949లో అందించింది. తర్వాత 1949 ఆగస్టు 15న హైదరాబాద్ జాగీర్ల రద్దు రెగ్యులేషన్ 1358 ఫసలీ చట్టాన్ని ప్రకటించారు. దీని ప్రకారం మొదట జాగీరు భూములను, అనంతరం సర్ఫేఖాస్ భూములను రైత్వారీ భూములుగా ప్రకటించారు. 1949 సెప్టెంబరు 14న మరో హైదరాబాద్ జాగీర్ రద్దు నిబంధనల చట్టాన్ని రూపొందించారు. మొత్తం 7866 గ్రామాల్లో ఫ్యూడల్ దోపిడీకి కారణమైన 975 జాగీర్దార్లను తొలగించి వ్యవసాయం చేసే రైతులకు యాజమాన్య హక్కులు కల్పించారు. దీంతో పాటు జాగీర్దారీ భూముల శిస్తులో 12.5 శాతం రాయితీ ఇచ్చారు.

ఇనాం భూములను సాగు చేసే రైతాంగానికి లాభం చేకూర్చేలా ఇనాంలను రద్దు చేశారు. మొదటగా 1955లో హైదరాబాద్ ఇనాం భూముల రద్దు చట్టాన్ని రూపొందించారు. మత సంబంధిత చారిటబుల్ సంస్థల ఆధీనంలో ఉన్న ఇనాం భూములు మినహా మిగిలినవి రద్దవుతాయని ఈ చట్టంలో పేర్కొన్నారు. న్యాయ సంబంధ అడ్డంకుల కారణంగా వీటి అమలు సాధ్యం కాలేదు. కానీ ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత 1967లో (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతం) ఇనాంల రద్దు చట్టాన్ని అన్ని రకాలైన ఇనాం భూములకు వర్తింపజేస్తున్నట్లు ప్రకటించారు.

ఆంధ్ర ప్రాంతంలో మధ్యవర్తుల తొలగింపు

స్వాతంత్ర్యానికి పూర్వం 1938లో ప్రకాశం కమిటీ రిపోర్టు ఆధారంగా రూపొందించిన బిల్లును మద్రాస్ రాష్ట్ర అసెంబ్లీ చర్చించింది. జమీందారీ రద్దు కోసం, జమీందారీ ప్రాంతాల్లో భూమి శిస్తు క్రమబద్ధీకరణ కోసం ఉద్దేశించిన రెండు బిల్లులను 1948లో శాసన సభలో ప్రవేశపెట్టారు. మద్రాస్ ఎస్టేట్ బిల్లు 1949 ఏప్రిల్ 19న శాసనసభ, 1950లో భారత రాష్ట్రపతి ఆమోదం పొంది చట్టంగా మారింది. దీని ప్రకారం పర్మినెంట్ సెటిల్‌మెంట్ ఎస్టేట్‌లు, గ్రామీణ భూములు, అడవులు, గనులు, ఖనిజాల భూములన్నీ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చాయి.

ఈ చట్టం ద్వారా తొలగించిన జమీందారులకు నష్టపరిహారాన్ని పొందే హక్కు కల్పించారు. 1949 సెప్టెంబరు వరకు పెద్ద జమీందారీ ప్రాంతాలైన విజయ నగరం, వేంకటగిరి, పిఠాపురం, బొబ్బిలి, శివగంగ, రామినీడు ప్రాంతాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ చట్టం ఇనాం ఎస్టేట్‌లకు కూడా వర్తించేలా ఉన్నందువల్ల రాష్ట్రంలోని 7,423 ఇనాం గ్రామాల్లో 4,157 గ్రామాలకు ఈ చట్టాన్ని వర్తింపచేసింది. అనంతరం 3,300 ఇనాం ఎస్టేట్‌లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. 1956 చట్ట ప్రకారం ఖండిక ఇనాం ఎస్టేట్‌లు రద్దయ్యాయి. మొత్తం 11,126 ఇనాం ఎస్టేట్‌లను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని 20.25 లక్షల రైతులకు యాజమాన్య హక్కులు కల్పించింది.

తెలంగాణలో కౌలుదారీ చట్టాలు

- రాష్ట్ర ప్రభుత్వం 1950 జూన్ 10న హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ సూచన అనుసరించి హైదరాబాద్ (తెలంగాణ ప్రాంతం)కౌలు వ్యవసాయ భూముల చట్టాన్ని ప్రకటించింది. మత సంబంధ ఇనాం భూములకు తప్ప మిగిలిన భూములకు ఈ చట్టం వర్తిస్తుంది.
- 1949 నుంచి ఆరేళ్లు కౌలుదార్లుగా ఉన్న వారిని రక్షిత కౌలుదార్లుగా గుర్తిస్తారు.
- భవిష్యత్తులో (కొన్ని పరిమితుల్లో, మినహాయింపులతో) ఇతరులకు భూములను కౌలుకు ఇవ్వడాన్ని చట్టం వచ్చిన మూడేళ్ల తర్వాత నిషేధించారు.
- కౌలు సమయంలో కౌలుదారుడు భాటకాన్ని సక్రమంగా చెల్లిస్తున్నప్పుడు అతడిని కౌలు నుంచి తొలగించడానికి వీలు లేదు.
- కౌలుదారుడు తన ఇష్ట ప్రకారం తన హక్కులను భూస్వామిపరం చేయాలనుకుంటే నెల రోజుల ముందు రాత పూర్వకంగా తహసీల్దారు సమక్షంలో నోటీసు ఇవ్వాలి. ఈ విషయంలో తహసీల్దారు సంతృప్తి చెందితేనే చట్టరీత్యా చెల్లుతుంది.
- కౌలుకు తీసుకున్న భూమిని ఉప విభజన చేసినా లేదా ఆ భూమిని ఇతరులకు కౌలుకు ఇచ్చినా కౌలు ఒప్పందం రద్దవుతుంది.
- కౌలుదారుడు కౌలు భూమిని దుర్వినియోగం చేసినప్పుడు, భూమికి నష్టం కలిగించినప్పుడు, వ్యవసాయేతర కార్యకలాపాలకు వినియోగించుకున్నప్పుడు భూస్వామి తన భూమి స్వాధీనం చేసుకోవచ్చు.
- కౌలు పరిమాణం భూమి శిస్తు కంటే మెట్ట భూములకు 4 నుంచి 5 రెట్లు, మాగాణి భూములకు 3 నుంచి 4 రెట్లు వరకు ఉండొచ్చు.
- రక్షిత కౌలుదారుడు తాను సేద్యం చేస్తున్న భూమిని ప్రభుత్వానికి, భూ తనఖా బ్యాంకులకు, సహకార సంఘాలకు తనఖా పెట్టుకోవచ్చు.

ఆంధ్ర ప్రాంతంలో కౌలుదారీ చట్టాలు

- ఆంధ్ర ప్రాంతంలో 1949లో మద్రాస్ ప్రభుత్వం జారీచేసిన 'ఆంధ్ర ప్రాంత కౌలుదార్ల, రైతురక్షణ చట్టం'వల్ల కొన్ని వర్గాల కౌలుదార్లకు, రైతులకు తాత్కాలిక రక్షణ కల్పించారు.
- ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూసంస్కరణల కోసం లక్కరాజు సుబ్బారావు అధ్యక్షతన ఏర్పడిన కమిటీ భూ యాజమాన్య మార్పులను నిరోధించడం, కౌలు రక్షణ, కౌలు భూములకు కనిష్ఠ, గరిష్ఠ పరిమితులను నిర్దేశించడంపై అధ్యయనం చేసి 1955 అక్టోబర్ 30న కొన్ని సూచనలతో నివేదిక అందించింది. దీనికి అనుగుణంగా 1956 జూలైలో ఆంధ్ర వ్యవసాయ కౌలుదార్ల రక్షణ ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం జారీ చేసింది.
- ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) కౌలుచట్టాన్ని 1956లో ఏర్పాటు చేశారు. దీని ప్రకారం వివిధ రకాల భూముల కౌలు పరిమాణం స్థూల ఉత్పత్తిలో 28.3శాతం నుంచి 50శాతం వరకు ఉండొచ్చు.
- హైదరాబాద్ రాష్ట్రంలో కౌలు భూములను స్వాధీనం చేసుకోవడానికి వివిధ నిబంధనలు ఉంటే, ఆంధ్ర రాష్ట్రంలో నిర్దిష్టమైన నిబంధనలేవీ లేవు. సొంత వ్యవసాయ నిర్వచనం కట్టుదిట్టంగా లేకపోవడంతో కౌలు పరిమాణాన్ని ప్రణాళిక సంఘ సూచనలకు వ్యతిరేకంగా నిర్ణయించారు.
- 'ఆంధ్రరాష్ట్రంలో కౌలు చట్టాలు కౌలుదార్లకు రాయితీ హక్కులు కల్పించలేద'ని వావిలాల గోపాలకృష్ణయ్య వ్యాఖ్యానించారు.
- ఆంధ్రరాష్ట్రంలో కౌలుదారీ బిల్లును భూస్వాముల రక్షణ బిల్లుగా గుర్తించవచ్చని వి. కుమరయ్య వ్యాఖ్యానించారు.
- 'తెలంగాణ ప్రాంతంలోని రైత్వారీ, జాగీర్దారీ ప్రాంతాల్లో వేలకొద్దీ రక్షిత కౌలు దారులను వెళ్లగొట్టారని, ఇది జాగీర్దారీ ప్రాంతంలో అధికంగా ఉంది' అని ఖుస్రో అభిప్రాయపడ్డారు.

మాదిరి ప్రశ్నలు

1. తెలంగాణలో పోలీసు చర్య తర్వాత ఎవరు పరిపాలన అధికారాలు చేపట్టారు?
   ఎ) కారన్ వాలీస్
   బి) మేజర్ జనరల్ చౌదరి
   సి) కొండా రంగారెడ్డి
   డి) కొండా లక్ష్మణ్ బాపూజీ
2. హైదరాబాద్ (తెలంగాణ ప్రాంతం) కౌలువ్యవసాయ భూముల చట్టాన్ని ఎప్పుడు చేశారు?
   ఎ) 1949 జూన్ 5 బి) 1949 జూన్ 8
   సి) 1950 జూన్ 10 డి) 1951 జూన్ 10
3. హైదరాబాద్ (తెలంగాణ ప్రాంతం) కౌలు వ్యవసాయ భూముల చట్టం - 1950ను ఏ కమిటీ సూచనల ఆధారంగా ఏర్పాటు చేశారు?
   ఎ) హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ
   బి) హైదరాబాద్ కౌలుదార్ల పరిరక్షణ కమిటీ
   సి) హైదరాబాద్ భూగరిష్ఠ పరిమితి కమిటీ
   డి) పైవేవీ కావు
4. హైదరాబాద్ జాగీర్ల రద్దు రెగ్యులేషన్‌ను ఎప్పుడు ప్రకటించారు?
   ఎ)1947 ఆగస్టు 15 బి)1948 ఆగస్టు 15
   సి)1949 ఆగస్టు 15 డి)1950 ఆగస్టు 15
5. హైదరాబాద్ జాగీర్ రద్దు నిబంధన చట్టాన్ని రూపొందించినది?
   ఎ) 1949 సెప్టెంబర్ 14
   బి) 1949 సెప్టెంబర్ 30
   సి) 1950 సెప్టెంబర్ 30
   డి) 1955 సెప్టెంబర్ 30
6. మద్రాస్ ఎస్టేట్ బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొంది, చట్టంగా ఎప్పుడు రూపొందింది?
   ఎ) 1949 బి) 1950
   సి) 1951 డి) 1952
7. ఇనాంల రద్దు చట్టాన్ని అన్ని రకాలైన ఇనాం భూములకు వర్తింపజేస్తున్నట్లు ఎప్పుడు ప్రకటించారు?
   ఎ) 1966 బి) 1965
   సి) 1967 డి) 1957
8. ఆంధ్ర ప్రాంత కౌలుదార్ల, రైతురక్షణ చట్టాన్ని మద్రాస్ ప్రభుత్వం ఏ సంవత్సరంలో జారీ చేసింది?
   ఎ) 1949 బి) 1950
   సి) 1952 డి) 1953
9. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూసంస్కరణల కోసం ఏర్పాటైన కమిటీకి అధ్యక్షుడు ఎవరు?
   ఎ) ప్రకాశం పంతులు
   బి) లక్కరాజు సుబ్బారావు
   సి) నీలం సంజీవరెడ్డి
   డి) దామోదరం సంజీవయ్య
10. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) కౌలు చట్టం తీసుకొచ్చిన సంవత్సరం?
    ఎ) 1953 బి) 1954
    సి) 1955 డి) 1956
11. హైదరాబాద్ కౌలు వ్యవసాయ భూముల చట్టం ప్రకారం మెట్ట భూములకు సంబంధించి కౌలు పరిమాణం భూమి రెవెన్యూ కంటే ఎన్ని రెట్లు ఉండొచ్చు?
    ఎ) 2 రెట్లు బి) 3 రెట్లు
    సి) 3.5 రెట్లు డి) 4 నుంచి 5 రెట్లు
12. ఎవరి అభిప్రాయంలో తెలంగాణ ప్రాంతంలోని రైత్వారీ ప్రాంతంతో పోల్చినపుడు జాగీర్దారీ ప్రాంతంలో అధికంగా రక్షిత కౌలుదార్లను వెళ్లగొట్టారు?
    ఎ) ఖుస్రో బి) గున్నార్ మిర్డల్
    సి) ఆర్థర్ కాటన్
    డి) థామస్ మన్రో
13. ఆంధ్ర రాష్ట్రంలో కౌలు చట్టాలు కౌలుదారులకు రాయితీ హక్కులు కల్పించలేదని ఎవరు వ్యాఖ్యానించారు?
    ఎ) గున్నార్ మిర్డల్
    బి) వావిలాల గోపాలకృష్ణయ్య
    సి) బెజవాడ గోపాలరెడ్డి
    డి) వి. కుమరయ్య
14. ఆంధ్ర రాష్ట్రంలో కౌలుదారీ బిల్లును భూస్వాముల రక్షణ బిల్లుగా గుర్తించవచ్చని వ్యాఖ్యానించినది?
    ఎ) వి. కుమరయ్య
    బి) దామోదరం సంజీవయ్య
    సి) ఆనం సుబ్బారెడ్డి
    డి) ప్రకాశం పంతులు
15. అఖిల భారత కిసాన్ సభను 1936లో ఏ కాంగ్రెస్ మహాసభలో ఏర్పాటు చేశారు?
    ఎ) కాన్పూర్ బి) లక్నో
    సి) మద్రాస్ డి) హైదరాబాద్
16. 1920లో ఎవరికి వ్యతిరేకంగా ముస్లిం రైతులు పోరాటం చేశారు?
    ఎ) చల్లపల్లి జమీందారు
    బి) పిఠాపురం జమీందారు
    సి) విసునూరు దేశ్‌ముఖ్
    డి) గద్వాల దివాని
17. జాగీర్దార్లకు, దేశ్‌ముఖ్‌లకు, నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించాలని 1945లో వామపక్షవాదులు ఏ మహాసభలో తీర్మానించారు?
    ఎ) నల్గొండ బి) ఖమ్మం
    సి) వరంగల్ డి) ఆదిలాబాద్

సమాధానాలు

1) బి; 2) సి; 3) ఎ; 4) సి; 5) ఎ; 6) బి; 7) సి; 8) ఎ; 9) బి; 10) డి; 11) డి; 12) ఎ; 13) బి; 14) ఎ; 15) బి; 16) సి; 17) బి.

Teenagers without guidance can be easily..

BANK EXAMS

GENERAL ENGLISH

Directions (Q. 1 - 5): Which of the phrases (1), (2), (3), (4) and (5) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct?

1. The footprints might be done by burglars.
   1) Doing 2) made 3) worked 4) put 5) post
2. This problem can be solved by control pollution.
   1) controlled 2) controlling 3) continuous 4) continuing 5) controls
3. Manohar woke up late. Consequent he missed the train.
   1) Subsequent 2) Concurrent 3) In addition 4) Consequently 5) In spite of
4. They thanked to the family for helping them.
   1) thanks 2) thank 3) thank you 4) thanked 5) thanking
5. Teenagers without guidance can be easily influence.
   1) influences 2) were influenced 3) was influence 4) influenced 5) influencing

Directions (Q. 6-10): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

6. In all (1)/ that excitement. (2)/ I had forgotten (3)/ to take my present for him. (4)/ No error (5)
7. The magic show last night (1)/ was a great success. (2)/ The news was published on the newspaper this morning. (3)/ It was well-written. (4)/ No error (5)
8. The teacher let us paint with our pencils. (1)/ But she did not allow us (2)/ to do exercises in the same way. (3)/ Instead, she wanted us to write with ink. (4)/ No error (5)
9. Last week, an unemployed man killed self (1)/ by jumping down from the roof of a flat. (2)/ He was stupid. (3)/ He must face up to realities. (4)/ No error (5)
10. Feeling bored after a day's work, (1)/ I and my friend decided (2)/ to go for a film (3)/ show at the INOX that night. (4) / No error (5)

Directions (Q. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The court _____ all the three accused setting _____ the earlier order sentencing them to four years in prison.
    1) convicted, ahead 2) acquitted, aside 3) charged, above 4) demanded, forth 5) ruled, forward
12. Chandrayaan II the _____ project would be another _____ in the history of the country's space ventures.
    1) ambivalent, historical 2) ambiguous, milestone 3) ambitious, landmark 4) ambition, rarity 5) ambidextrous, feather
13. The bank _____ agricultural growth to be lower due to _____ an uneven rains.
    1) experience, lower 2) predicts, heavy 3) expects, deficit 4) foretell, scarce 5) outlooks, surplus
14. Foreign _____ look at India as one among _____ markets.
    1) business, many 2) employees, growing 3) employers, subsidiary 4) tourists, sample 5) investors, emerging
15. Excavations had ____ the _____ significance of the cannons.
    1) exposed, mastery 2) rejoiced, importance 3) told, prominent 4) reformed, pointed 5) revealed, historical

Directions (Q. 16-20): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A. CO and H_2 are the most common molecules in interstellar gas clouds.
B. Stars from inside relatively dense concentrations of interstellar gas and dust known as molecular clouds.
C. When the density reaches a certain point, stars form.
D. The deep cold also causes the gas to clump to high densities.
E. At these temperatures, gases become molecular meaning that atoms bind together.
F. These regions are extremely cold temperature about 10 to 20K, just above absolute zero.

16. What is the LAST sentence after rearrangement?
    1) C 2) B 3) D 4) E 5) F
17. What is the THIRD sentence after rearrangement?
    1) A 2) B 3) E 4) F 5) C
18. What is the FIRST sentence after rearrangement?
    1) A 2) C 3) B 4) E 5) D
19. What is the FIFTH sentence after rearrangement?
    1) B 2) C 3) D 4) E 5) F
20. What is the SECOND sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) E 5) F

Directions (Q. 21-25): Read the following passage carefully and answer the questions given below it.

For many people the first primitive testimonies of magnetite started from Peter Peregrinus in 1269 and it might be true but let me know about the person who has first found that stone that we now call a magnet, the story goes round a shepherd named Magnet and he first of all discovered the magnet when an iron tip of his crook was pulled towards the stone which we now call as a magnet. The magnetic field around our planet earth was measured to be 4.0 Gauss about 4,000 years and it is same even today so it can be said that it is one of the first natural force which man had discovered years ago. Cleopatra who is still remembered as the beautiful women of the world has been reported to wear a magnet on her forehead to avoid the signs of aging. And at that time the magnet was called as Lodestone. Scientists believe that birds are the only creatures that can see the magnetic field of earth and this force helps them in finding their home in the long distance flights. Usually the magnets are made up of iron or steel but we can also make very powerful magnets through special alloys of nickel, copper, cobalt and aluminum. Hammering a magnet results in demagnetization because the molecules inside the magnet gets scattered and thus lose their North and South Pole's alignment. The same phenomenon occurs when a magnet is heated on a flame. The modern medical science has also observed magnets to be quite affective in curing different diseases and thus for the treatment of many major diseases like cancer the affect of magnetism are utilized. Some veterinarians use magnets to retrieve a wire or any other metal body from the stomach of an animal. The earth magnet is also like a long bar of magnet that is located at the center of earth. The study of ocean floor core samples was carried out by some scientists and it was found that the giant vertebrates of our earth like dinosaurs died due to the decline of earth's magnetic field. So these were some interesting facts about magnets that have been found by many scientists after series of researches. The more the researches were carried on magnets and magnetic field the more fields of life started getting benefits from the magnets, till now all the industries including medical to latest technologies are getting benefits from magnets.

21. In ancient times magnet was also called as:
    1) a healing stone 2) a powerful stone 3) a miracle stone 4) a lodestone 5) mystery stone
22. Demagnetization occurs through
    1) hammering and heating 2) lose of south pole 3) loss of north pole 4) repulsion between the molecules 5) attraction between the molecules
23. Veterinarian is
    1) using his powers to remove wire 2) cleans animals 3) who treats animals 4) recognize diseases 5) cures cancer
24. The extinction of dinosaurs happened because
    1) man used his intelligence 2) survival of the fittest 3) struggle for existence 4) decline of earth's magnetic field 5) series of researches were carried
25. The natural force which man had discovered years ago
    1) was powerful in curing many diseases 2) was not realized for a longer period of time 3) still research is needed in this area 4) enhanced its value over the years 5) remains the same even after so many years

ANSWERS

1) 2	2) 2	3) 4	4) 4	5) 4
6) 4	7) 3	8) 4	9) 1	10) 2
11) 2	12) 3	13) 3	14) 5	15) 5
16) 1	17) 3	18) 3	19) 3	20) 5
21) 4	22) 1	23) 3	24) 4	25) 5